అబిడ్స్

మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..

అబిడ్స్:	97053 48171
అఫ్జల్‌గంజ్:	97040 97897
నాంపల్లి:	97053 47216
సుల్తాన్‌బజార్:	90101 21388
జియాగూడ:	72071 58183
గన్‌ఫౌండ్రీ:	90005 35830
కలెక్టరేట్:	90005 35830



ఏపీకి కేటాయించిన ఉద్యోగులను రప్పించాలి



గడ్డం జ్ఞానేశ్వర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ట్రిబ్యునల్ ఉద్యోగులు

నాంపల్లి: తెలంగాణ ట్రిబ్యునల్ రద్దు చేయడంతో తెలంగాణ ఉద్యోగులు ఏపీకి కేటాయించారని, త్వరలోనే హైదరాబాద్‌లో ఉన్న ఏపీ ట్రిబ్యునల్‌ను అమరావతికి తరలిస్తున్నందున నాల్గవ తరగతి ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేశారు. స్టేట్ క్యాడర్‌గా పరిగణించి తమను ఏపీకి అశాస్త్రీయంగా కేటాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేసి ఏపీకి కేటాయించిన ఉద్యోగులను స్వరాష్ట్రానికి తేవాలన్నారు. ఈ మేరకు బుధవారం నాంపల్లిలోని నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం జ్ఞానేశ్వర్‌కు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వంతో చర్చించి ట్రిబ్యునల్ ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. ఏపీకి ఎట్టి పరిస్థితిలో వెళ్లలేమని నాల్గవ తరగతి ఉద్యోగులు స్పష్టం చేశారు. ఉద్యోగుల వినతి పత్రాన్ని స్వీకరించిన గడ్డం జ్ఞానేశ్వర్ సానుకూలంగా స్పందించారు. ఈ విషయంపై ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటోందని, ఏపీకి కేటాయించిన తెలంగాణ ఉద్యోగులను స్వరాష్ట్రానికి తీసుకువస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో ఏపీకి కేటాయించిన ట్రిబ్యునల్ ఉద్యోగులు శ్రీశైలం, మహ్మద్ యూసుఫ్, కె.రవీందర్, ఎ.సత్యనారాయణ, ఎ.మహేష్, డి.కిరణ్ కుమార్, గణేష్, సీఎన్ నాగరాజు పాల్గొన్నారు.

ట్రాఫిక్‌తో పరేషాన్..!

- అసంపూర్తి రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభం ఎన్నడో..
- అక్రమ పార్కింగ్‌తో పరేషాన్..


జాతీయ రహదారిపై నిలిపి ఉంచిన చెత్త ట్రాలీ, లారీ


బైక్‌జోన్‌లో అక్రమంగా నిలిపి ఉంచిన భారీ లారీల నుంచి గొర్రెలు, మేకలను ఎగుమతి దిగుమతి చేస్తున్న దృశ్యం

జియాగూడ: జాతీయ రహదారిని అన్ని హంగులతో పూర్తి చేయాల్సి ఉంది. రహదారిలో బైక్‌జోన్ డ్రైనేజీమయం, చెత్తాచెదారం, ఏపుగా పెరిగిన ముళ్ల చెట్లు, రాత్రివేళల్లో పలుచోట్ల అంధకారం లాంటి అసంపూర్తి సమస్యలతో పురానాపూల్ నుంచి రాంసింగ్‌పురా వరకు గల జాతీయ రహదారి నెలకొంది. చెప్పుకోవడానికి జాతీయ రహదారి అయినా ఈ రహదారిలో సమస్యలు కోకొల్లలు. జాతీయ రహదారి కావడంతో రోజురోజుకూ ట్రాఫిక్ పెరుగుతున్నప్పటికీ రహదారిలో ఉన్న సమస్యలను మాత్రం పరిష్కరించడానికి ప్రభుత్వ విభాగాలు ముందుకు రావడంలేదు. అసలే రహదారిలో సమస్యలు ఎక్కువగా ఉండగా, దానికి తగ్గట్లుగానే దుమ్ము, ధూళి, పలుచోట్ల రహదారి వంకర టింకరగా ఉండడంతో పరిస్థితి మరింత జఠిలంగా మారింది. పురానాపూల్ నుంచి రాంసింగ్‌పురా మీదుగా అత్తాపూర్–శంషాబాద్ రహదారి, రాంసింగ్‌పురా రింగ్‌రోడ్ మీదుగా హైటెక్‌సిటీ మాదాపూర్‌కు వెళ్లే ఈ రహదారిలో సమస్యలు ఉండడం వల్ల తీవ్రంగా ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది.

కోర్టు వివాదంలో రహదారి..

రాంసింగ్‌పురా వద్ద జాతీయ రహదారి పూర్తి చేయాల్సి ఉండగా, వక్ఫ్‌బోర్డ్, దేవాలయాలకు సంబంధించినవారు ఈ స్థలం తమదేనంటూ కోర్టులో పిటిషన్లు వేశారు. దీంతో రహదారి పూర్తి కావాల్సిన సందర్భంలో రాంసింగ్‌పురా వద్ద నిలిచిపోయింది. దీంతో దుమ్మూ, ధూళి లేస్తోంది. ట్రాఫిక్ తీవ్రంగా ఉండడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కూడా కనిపించకపోవడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. వాస్తవానికి రహదారి నిర్మాణంలో ఎవరి స్థలాలు ఉన్నా స్వాధీనం చేసుకునే హక్కు ప్రభుత్వానికి ఉంటుంది. కానీ కాలయాపన చేస్తుండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

రహదారిలోనే మేకలమండి అక్రమ పార్కింగ్...

జాతీయ రహదారిలో రెండవ ప్రధాన సమస్య జియాగూడ మేకలమండి. అనధికారింగా కొనసాగుతున్న జియాగూడ స్లాటర్‌హౌస్ స్లాటరింగ్ పనులు జాతీయ రహదారి మూసీనది ఒడ్డున కొనసాగుతుండడంతో కొనుగోలుదారులు, అమ్మకందారులు జాతీయ రహదారిని పూర్తిగా ఉపయోగించుకుంటున్నారు. లారీలతో పాటు ద్విచక్ర వాహనాలు కూడా జాతీయ రహదారిలో నిలిపివేస్తున్నారు.

చెత్తసమస్య తీవ్రం..

జాతీయ రహదారిలో చెత్త సమస్య తీవ్రంగా ఉంది. రహదారి మూసీనది ఒడ్డున కేవలం బస్తీలకు సంబంధించిన చెత్తను మాత్రమే డంప్ చేసి ఇక్కడి నుంచి వేరేచోటుకు తరలిస్తున్నట్లు అధికారులు తెలియజేస్తున్నప్పటికీ వాస్తవానికి బంజారాహిల్స్, బేగంబజార్ నగరంలోని తదితర ప్రాంతాలకు సంబంధించిన చెత్తాచెదారాన్ని ఇక్కడే డంప్ చేస్తున్నారు. దీంతో చెత్త వాహనాలు జాతీయ రహదారిపై నిలిచిపోతున్నాయి. అలాగే రహదారి ఇరుపక్కలా బైక్‌రోడ్లలో కూడా చెత్తచెదారం పేరుకుపోతోంది.

అసంపూర్తి రోడ్డు పనులను పూర్తి చేయాలి..



రాంసింగ్‌పురా వద్ద జాతీయ రహదారి నిర్మాణ పనులు మిగిలిఉన్నాయి. పనులు పూర్తి చేసినట్లయితే ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడదు. వివాదాల్లో ఉన్న ఈ రహదారి సమస్యను పరిష్కరించాలి. దీంతో పాటు వీధిదీపాలు ఏర్పాటు చేయాలి.

– సత్యనారాయణ, రంగనాథ్‌నగర్

చెత్త డంపింగ్‌ను తరలించాలి..



జీహెచ్‌ఎంసీ గత ఏడాది నుంచి ఇక్కడ చెత్త డంపింగ్ చేస్తోంది. దీంతో దోమల వృద్ధి చెంది కంటిమీది కునుకులేకుండా పోయింది. డంపింగ్‌యార్డ్‌ను వెంటనే ఇక్కడి నుంచి తరలించాలి. చెత్త గాలిలో తేలుతూ వచ్చి బస్తీల్లోని నివాసాలపై పడుతోంది.

– స్వామియాదవ్, నవోదయనగర్, జియాగూడ

న్యూస్ బాక్స్

పార్టీలో కష్టపడేవారికే పదవులు

కార్పొరేటర్ మిత్ర కృష్ణ


శంకర్‌రావుకు నియామకపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ మిత్ర కృష్ణ

జియాగూడ: డివిజన్‌లో పార్టీని మరింత పటిష్ట పరచడంతో పాటు కష్టపడి పని చేసే కార్యకర్తలను గుర్తించి పదవులు ఇస్తున్నట్లు జియాగూడ కార్పొరేటర్ మిత్ర కృష్ణ అన్నారు. బుధవారం జియాగూడలోని జీహెచ్‌ఎంసీ డెవలప్‌మెంట్ కార్యాలయంలో నూతనంగా టీఆర్‌ఎస్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్‌గా పి.శంకర్‌రావు, మైనార్టీ సెల్ విభాగంలో మైనార్టీ కార్యదర్శులుగా యూసుఫ్ బి, తాహెరా, ప్రధాన కార్యదర్శులుగా మల్లైక, రజియాబేగంను నియమించారు. ఈ సందర్భంగా మిత్ర కృష్ణ నూతనంగా నియమితులైన వారికి నియామకపత్రం అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీని పటిష్ట పరచడంతో పాటు ప్రజా సమస్యలు పరిష్కరించడానికి నూతనంగా నియమితులైన వారు కృషి చేయాలన్నారు. పార్టీ అన్ని విభాగాలను పటిష్ట పరిచి, ప్రజా సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

ఇంటినుంచి బయటకు వెళ్లిన వ్యక్తి అదృశ్యం


మహ్మద్ సాదిక్

నాంపల్లి: ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన నాంపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని బజార్‌ఘాట్‌లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బజార్‌ఘాట్‌కు చెందిన మహ్మద్ సాదిక్ (35), మెహర్ ఉన్నీసాలు భార్యాభర్తలు. సాదిక్ డిసెంబర్ 28న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో భార్య మంగళవారం నాంపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఆలయాల అభివృద్ధికి కేసీఆర్ ప్రభుత్వం కృషి

మూసీ రివర్ ఫ్రంట్ చైర్మన్ ప్రేమ్‌సింగ్ రాథోడ్


కాశీబుగ్గ శివాలయం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రేమ్‌సింగ్ రాథోడ్ తదితరులు

అబిడ్స్: ఆలయాల అభివృద్ధికి టీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోందని మూసీ రివర్ ఫ్రంట్ చైర్మన్ ప్రేమ్‌సింగ్ రాథోడ్ పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడుతోందన్నారు. పాతబస్తీలోని కాశీబుగ్గ శివాలయం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ప్రేమ్‌సింగ్‌రాథోడ్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ప్రతి వర్గం ప్రజల పండుగలను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం స్వయంగా చేపట్టడం గర్వకారణమన్నారు.

కార్యక్రమంలో చీలంపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన ఆట పాటలు


నృత్యం చేస్తున్న చిన్నారులు



గన్‌ఫౌండ్రీ: చిన్నారులు ఆటపాటలతో అలరించారు. బుధవారం గన్‌ఫౌండ్రీలోని లిటిల్‌ఫ్లవర్ స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు దిషాన్ ఫార్మాస్యూటికల్ ఎండీ షుజా, లిటిల్ ఫ్లవర్ స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ ఆంటోనిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై చిన్నారులను అభినందించారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే



సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఆచార్య ఎస్వీ సత్యనారాయణ, తదితరులు



సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న టీ మాస్ ప్రతినిధులు



సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న మనోహర్ గైక్వాడ్, రాజు సోని తదితరులు

నాంపల్లి: సావిత్రిబాయి పూలే సామాజిక ఉద్యమకారిణి అని అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఆచార్యులు, అకడమిక్ సెల్ డైరెక్టర్ ఇ. సుధారాణి అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సభ బుధవారం నాంపల్లిలోని తెలుగు విశ్వవిద్యాలయం సమావేశ మందిరంలో జరిగింది. సమావేశానికి సుధారాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటంవద్ద ఆమె నివాళులర్పించి ప్రసంగించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 1848 నాటికే స్త్రీల విద్యావశ్యకతను గుర్తించి వారి కోసం ప్రత్యేకంగా పాఠశాలలను స్థాపించడంలో భర్త జ్యోతిరావు పూలేకు సహకరించడమే కాకుండా దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయినిగా గుర్తింపు పొందారన్నారు. అలాగే సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. సమావేశానికి అధ్యక్షత వహించిన తెలుగువర్సిటీ ఉపాధ్యక్షుడు ఆచార్య ఎస్వీ సత్యనారాయణ మాట్లాడుతూ పూలే స్థాపించిన సత్య శోధక్ సమాజ్ భారత సమాజంలో పెను మార్పులు రావడానికి తోడ్పడిందని, ఆమె ఆశయాలను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. రిజిస్ట్రార్ ఆచార్య అలేఖ్య పుంజాల మాట్లాడుతూ... స్ఫూర్తివంతమైన సావిత్రిబాయి పూలే జీవితం అందరికి ఆదర్శమన్నారు. విశ్వవిద్యాలయ ఎస్సీ, ఎస్టీ సెల్ అధ్యక్షులు డాక్టర్ నూనె వెంకటయ్య నిర్వహణలో జరిగిన సమావేశంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మల్లన్నగుడి ప్రాంతంలో..

జియాగూడ: మహిళలు చదువుకున్నప్పుడే దేశం పురోగతి సాధిస్తుందని సావిత్రిబాయి పూలే నిరంతరం పాటుపడ్డారని జియాగూడ డివిజన్ టీమాస్ కమిటీ కన్వీనర్ పి. నాగేశ్వర్‌రావు అన్నారు. బుధవారం జియాగూడలోని మల్లన్నగుడి ప్రాంతంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు జి. సాంబశివరావు, శశికళ, సి. నర్సింహ్మ, సాంబయ్య, అండాలు, నిర్మల, రవి, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

మంగళ్‌హాట్ టీఆర్ఎస్ నేతల ఆధ్వర్యంలో..

అబిడ్స్: సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళ్‌హాట్ టీఆర్ఎస్ నాయకులు మనోహర్ గైక్వాడ్ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. కార్యక్రమంలో రాజు సోని, బాబురావు, డి. శ్రీనివాస్, యు. పాండు తదితరులు పాల్గొన్నారు.

జీవితంపై విరక్తితో యువకుడి ఆత్మహత్య



నాంపల్లి: జీవితంపై విరక్తి చెందిన ఓ గుర్తు తెలియని యువకుడు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నారు. ఈ సంఘటన నాంపల్లి రైల్వే పోలీసు స్టేషన్ పరిధిలోని లింగంపల్లి-చందానగర్ రైల్వే స్టేషన్ల మధ్య చోటుచేసుకుంది. ఎస్సై మల్లారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. సుమారు 25 సంవత్సరాల వయస్సు గల ఓ గుర్తు తెలియని యువకుడు బుధవారం లింగంపల్లి-చందానగర్ రైల్వే స్టేషన్ల మధ్యలో అటుగా వచ్చిన ఓ గుర్తు తెలియని రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నారు. స్థానికులు అందించిన సమాచారంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించి భద్రపరిచారు. మృతుడి ఒంటిపై నీలం రంగు బనియన్, నలుపు రంగు ప్యాంటు ధరించినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. సంబంధీకులెవరైనా ఉంటే నాంపల్లి రైల్వే పోలీసులను లేదా 040-23202238 ఫోన్ నంబరులో సంప్రదించవచ్చును.

అంగన్‌వాడీపై మరో రెండు అంతస్తులు



జియాగూడ: రంగనాథ్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంపైన రెండు అంతస్తుల నిర్మాణం చేపట్టి యువతకు వ్యాయామశాల, మహిళలకు సంక్షేమ భవనాన్ని నిర్మిస్తున్నట్లు జియాగూడ కార్పొరేటర్ మిత్రకృష్ణ అన్నారు. బుధవారం జియాగూడలోని రంగనాథ్‌నగర్‌లో ఉన్నటువంటి అంగన్‌వాడీ కమ్యూనిటీ హాల్‌లో రెండు అంతస్తుల భవన నిర్మాణంకు జీహెచ్ఎంసీ ద్వారా మంజూరైన రూ.10 లక్షలతో భూమి పూజలు చేసి లాంఛనంగా పనులను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ... గత రెండు సంవత్సరాల క్రితమే అదనంగా భవనం నిర్మాణం కోసం అంచనాలు, కొలతలు వేయించడం జరిగిందని, కొన్ని కారణాల వల్ల నిధులు సరిపోకపోవడంతో తిరిగి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయించి పనులను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. త్వరలో జియాగూడ మేకలమండిని మోడ్రన్ స్లాటర్ హౌస్‌గా తీర్చిదిద్దేందుకు కూడా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగనాథ దేవాలయం ప్రతినిధి శేషాచార్యులు, వార్డు కమిటీ సభ్యులు పి. ముకుందరావు పాల్గొన్నారు.

వక్ఫ్ భూములను పరిరక్షించాలి

సుల్తాన్‌బజార్: రాష్ట్రంలోని ముస్లింల అభ్యున్నతి కోసం 12 శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలని ఆల్ ఇండియా ముస్లిం మైనార్టీ ఆర్గనైజేషన్ చైర్మన్ సయ్యద్ ముక్తార్ ఉస్సేన్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఎం.ఎ. సిద్ధీక్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీలు విద్య, ఉద్యోగ, రాజకీయ, సామాజిక వర్గాల్లో వెనుకబడిపోయారని, వారి అభివృద్ధి కోసం గతంలో ఏర్పాటు చేసిన సచార్ కమిషన్, రంగనాథ్ మిశ్రా కమిషన్‌ల నివేదికను అమలు చేయాలని ప్రభుత్వాలను వారు కోరారు. కొన్ని వేల కోట్ల రూపాయల వక్ఫ్ భూములు, ఆస్తులు ఇప్పటికే ఆక్రమణకు గురికావడం జరిగిందని, వీటిపై పూర్తిస్థాయి విచారణ జరిపించి అక్రమంగా వక్ఫ్‌బోర్డ్ భూములను ఆక్రమించుకున్నవారిపై తగినచర్యలు తీసుకోవాలని కోరారు. ఆ సంఘం నాయకులు మహ్మద్ జహిరోద్దీన్ సమ్మర్, రఫియా ఖాయుమి, ఎస్.కె. రబ్బానీలు పాల్గొన్నారు.

మాలలపై వ్యతిరేక వైఖరి సరికాదు

సుల్తాన్‌బజార్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాలల పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నాయని మాల సంఘాల ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు ఆవుల బాలనాథం అన్నారు. బుధవారం కోఠిలోని సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మాలలను అణచివేయాలని బీజేపీ, ఆర్ఎస్ఎస్‌తో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రపన్నుతున్నాయని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను నియమించడం, సభ్యులుగా మాదిగలను నియమించడం పట్ల తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. మాలలను కేసీఆర్ అవమానిస్తున్నారన్నారు. అనంతరం మాల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బేరా బాలకిషన్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళితుల మధ్య చిచ్చుపెట్టి తమాషా చూస్తున్నాయన్నారు. త్వరలో అన్ని వర్గాల వారితో కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో మహిళా విభాగం అధ్యక్షురాలు లక్ష్మీదేవి, యూత్‌వింగ్ అధ్యక్షులు మాదల అభినవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి

కార్పొరేటర్ మమతాగుప్తా



చాదర్‌ఘాట్ ప్రభుత్వ పాఠశాలలో సమస్యలను తెలుసుకుంటున్న కార్పొరేటర్ మమతాగుప్తా

అబిడ్స్: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని గన్‌ఫౌండ్రీ కార్పొరేటర్ మమతాగుప్తా పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరుస్తున్నట్లు ఆమె వివరించారు. బుధవారం చాదర్‌ఘాట్ ప్రభుత్వ పాఠశాలను విద్యాశాఖ డిప్యూటీ ఐఓఎస్ ఓంప్రకాష్‌తో కలిసి ఆమె సందర్శించారు. అక్కడి సమస్యలు తెలుసుకున్నారు. విద్యార్థులు, సిబ్బంది, ఉపాధ్యాయులతో మాట్లాడి పాఠశాల అభివృద్ధిపై చర్చించారు. అనంతరం మమతాగుప్తా మాట్లాడుతూ.. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సంబంధిత అధికారులతో కలిసి తరచూ సందర్శించి అక్కడి సమస్యలను వేగవంతంగా పరిష్కరిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల రూపకల్పనకు కేసీఆర్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు శిరీష్, కిరణ్, వాటర్‌వర్క్స్ మేనేజర్ జగదీష్ పాల్గొన్నారు.

సీఎస్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఉద్యోగులు



ఎస్పీ సింగ్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న గడ్డం జ్ఞానేశ్వర్

నాంపల్లి: తెలంగాణ ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్‌ను తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం జ్ఞానేశ్వర్ కలిశారు. బుధవారం సచివాలయంలో గడ్డం జ్ఞానేశ్వర్ నేతత్వంలో ప్రతినిధి బృందం కలిసింది. ఈ మేరకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కేంద్ర సంఘం గౌరవ అధ్యక్షుడు కోడి లింగయ్య, ఉపాధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.నర్సయ్య, కోశాధికారి ధన్‌రాజ్, కార్యదర్శి ఖాదర్ బిన్ హసన్, సంయుక్త కార్యదర్శి రాజేందర్, రషీద్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



ప్రగతిభవన్‌లో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సీఎం కేసీఆర్ తదితరులు

నాంపల్లి: తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నగర శాఖ నూతన ఆంగ్ల సంవత్సరం కాల నిర్ణయ పట్టిక -2018ను సీఎం కేసీఆర్ ఆవిష్కరించారు. ఈ మేరకు సీఎం క్యాంపు కార్యాలయంలో నగర శాఖ అధ్యక్షుడు పెగడ రాజు అధ్యక్షతన ఆవిష్కరణ జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు కె.గంగాధర్, ఉపాధ్యక్షులు కృష్ణ, నగర శాఖ నేతలు సీతమ్మ, దుర్గా ప్రసాద్, కిరణ్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింగ్‌లాల్ పాల్గొన్నారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టీవీలో ఇవ్వదలచుకుంటే సంప్రదించండి. 9553955684
సాక్షి క్లాసిఫైడ్స్
రియల్ ఎస్టేట్, ఎడ్యుకేషన్, ఆటోమొబైల్స్, సర్వీసెస్, బిజినెస్ ఆఫర్, హెల్త్‌కేర్, జాబ్స్ మొదలగు అన్ని రకముల క్లాసిఫైడ్స్ ప్రకటనల కొరకు సంప్రదించండి 9010244403



సాయి సంస్థాన్ సేవా కార్యక్రమాలు అభినందనీయం



ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి, గద్దర్‌లతో నూతన కార్యవర్గ సభ్యులు

నల్లకుంట: సాయి బాబా సంస్థాన్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని ఎమ్మెల్యే జి.కిషన్ రెడ్డి అన్నారు. ప్రధానంగా ఉదయం, మధ్యాహ్నం సమయంలో దాదాపు 1000 మంది పేదలకు నిత్యాన్నదానం చేయడం వారి సేవా నిరతికి నిదర్శనమని కొనియాడారు. శివం రోడ్డు సాయినగర్ కాలనీలో గల శ్రీ శిరిడీ సాయి బాబా సంస్థాన్ సొసైటీ నూతన కార్య వర్గం ఎన్నికలు డిశంబర్ 17న జరిగాయి. కాగా, కొత్త కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం మంగళవారం రాత్రి సాయి బాబా మందిరంలో జరిగింది. చైర్మన్ ఎస్.రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కిషన్ రెడ్డి, ప్రజాగాయకుడు గద్దర్, జేబీ రాజు, దళిత సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ముత్తన్న, ఆలిండియా ఎస్సీ ప్రొటక్షన్ కామ్ అధ్యక్షుడు సురేందర్, తహశీల్దార్ శంకర్ విచ్చేసి నూతన కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు.

కార్యవర్గం ఇదే...

చైర్మన్ ఎస్.రాజు, అధ్యక్షుడు పి.కృష్ణ, ఉపాధ్యక్షుడు ప్రముఖ న్యాయవాది టి.శంకర్, ప్రధాన కార్యదర్శి పీవీ సాయిలుతో పాటు మరో 18 మంది .

స్త్రీ శక్తికి కేరాఫ్ 'కిట్టీ'

- సేవా కార్యక్రమాల్లో ముందంజ
- మహిళల్లో పెరుగుతున్న ఆత్మ విశ్వాసం



సమావేశంలో పాల్గొన్న సభ్యులు (ఫైల్)



పార్టీలో తడి, పొడి చెత్తపై మహిళలకు అవగాహన కల్పిస్తున్న కార్పొరేటర్ ఎక్కాల చైతన్య

కాచిగూడ: ఒకప్పుడు వంటింటికే పరిమితమయ్యే మహిళలు నేడు అన్ని రంగాల్లోనూ దూసుకుపోతున్నారు. స్వశక్తితో ఎదుగుతూ సమాజసేవలో భాగస్వాములవుతున్నారు. పొదుపు చేసిన దాంట్లో కొంత మొత్తాన్ని ఆపదలో ఉన్నవారికి అందజేస్తున్నారు. మొదటగా 1978లో 30 మంది సభ్యులతో ఉషా అనే మహిళ బర్కత్‌పుర పార్కులో యోగా చేయడం ప్రారంభించారు. ఆ యోగా మహిళా సభ్యులే నేడు బృందంగా ఏర్పడి కిట్టీ పార్టీని ఏర్పాటు చేశారు. మహిళల్లో ఆత్మస్థయిర్యాన్ని నింపి వారికి సమాజంపై ఎప్పటికప్పుడు సరైన అవగాహన కల్పిస్తూ ఆర్థికంగా, సామాజికంగా ముందడుగు వేసే విధంగా కృషి చేస్తున్నట్లు కిట్టి పార్టీ ప్రతినిధి గాయిత్రి తెలిపారు. కిట్టి పార్టీని పదేళ్లుగా విజయవంతంగా నిర్వహిస్తున్నాం. సభ్యులు అందరూ సమానులే అనే విధంగా ప్రతి నెల మొదటి మంగళవారం పార్కులో సమావేశమై వనభోజనాలు చేస్తూంటారు. ఏయే రంగాల్లో ఆసక్తి ఉన్న మహిళలకు ఆయా రంగాల్లో తోడ్పాటు నందించే విధంగా సభ్యులు వారికి చేయూతనందిస్తున్నారు.

కిట్టీ అంటే..

కిట్టీ అంటే కొంత మంది నుంచి పోగుజేసిన మొత్తం. కుటుంబ ఖర్చులు పోను పొదుపు చేసిన సొమ్మును మహిళలందరూ ఒక చోట చేర్చుతారు. కిట్టీ పార్టీలోని సభ్యుల అవసరాలకు అనుగుణంగా ఒక్కొక్కరూ ఒక్కోనెల తీసుకుంటారు. దీనికి వడ్డీ ఉండదు. ఇందులో పేద, గొప్ప తారతమ్యాలు ఉండవు.

స్థాయి భేదం ఉండదు



స్థాయి భేదం లేకుండా అంతా కలిసిమెలిసి జీవించాలనే ఆలోచనతో మొదటగా యోగా ప్రారంభించి తర్వాత కిట్టి ఏర్పాటు చేశా. మహిళలకు సమాజంపై అవగాహన కల్పించడంతో పాటు అందరం ఒకే కుటుంబంగా కలిసిమెలిసి ఉంటున్నాం.

– ఉషా, బర్కత్‌పుర

విహారయాత్రలు..



మేమంతా కలిసి విహారయాత్రలు చేస్తూంటాం. ఎప్పటికప్పుడు ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించేందుకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నాం. ఎవరి ఇంట్లో శుభ కార్యం జరిగినా అందరం కలిసి సహకరిస్తాం.

– విజితారెడ్డి, బర్కత్‌పుర

చాలా బాగుంది



మహిళందరం ఒకచోట నెలనెలా కలుసుకోవడం చాలా ఆనందంగా ఉంది. దీనివల్ల మాకు ఉండే చిన్నచిన్న సమస్యలను చర్చించుకుంటూ పరిష్కార మార్గాలు చూసుకుంటున్నాం. కుటుంబం సాఫీగా సాగాలంటే ఇటువంటి చర్చలు చాలా అవసరం.

– భారతమ్మ, బర్కత్‌పుర

న్యూస్ బాక్స్

రాజ్యాధికారం దిశగా బీసీలు సంఘటితం కావాలి

కాచిగూడ: సమాజంలో వెనుక బడిన వర్గాలు రాజకీయంగా ఎదగాలని, అప్పుడే సమసమాజం ఏర్పాటుకు అవకాశాలు ఉంటాయని ప్రజా స్వరాజ్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు కట్టెల సుభాష్ తెలిపారు. బుధవారం కాచిగూడలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. జనాభాలో 92శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లింలు సంఘటితమై రాజ్యాధికారం దిశగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. బీసీలకు రాజకీయంగా అన్యాయం జరుగుతోందని, పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల కోసం త్వరలోనే గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అన్ని నియోజకవర్గాలకు తమ పార్టీ అభ్యర్థులను ప్రకటిస్తామన్నారు.

పేద పిల్లలకు గిఫ్ట్స్ పంపిణీ



కాచిగూడ: సేవా కార్యక్రమాల్లో భాగంగా కాచిగూడ నింబోలిఅడ్డ ప్రాంతానికి చెందిన సంస్కార ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితి సహకారంతో పేద పిల్లలకు గిఫ్ట్ ఆర్టికల్స్, నోట్‌బుక్స్, స్పోర్ట్ కిట్స్, పండ్లు, చాక్‌లెట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్కార ఫౌండేషన్ అధ్యక్షురాలు ప్రొ టి.జ్యోత్స్న, డాక్టర్ శ్రీధర్, క్రితిక, కార్తీక్, కిరణ్, అఫ్రోజ్, సంజీవ, హరీష్, రాజు, సందీప్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఈడీ బల్బులు చోరీ

కాచిగూడ: నెహ్రూనగర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టోరేజీ చేసిన 4 ఎల్ఈడీ బల్బులు చోరీకి గురయ్యాయి. కాచిగూడ ఇన్‌స్పెక్టర్ కె.సత్యనారాయణ కథనం ప్రకారం. అంబర్‌పేటలోని వివిధ ప్రాంతాల్లో బి గించేందుకు తీసుకొచ్చిన ఎల్ఈడీ బల్బులను నెహ్రూనగర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉంచారు. వాటిలో నాలుగు బల్బులు చోరీకి గురైనట్టు సూపర్‌వైజర్ మన్సూర్ అహ్మద్ కాచిగూడ ఠాణాలో ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉంది.

సావిత్రిబాయి పూలే అవార్డు ప్రదానం



లక్ష్మికి అవార్డు ప్రదానం చేస్తున్న దృశ్యం

కాచిగూడ: సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా జాహ్నవి విద్యాసంస్థల వైస్ చైర్మన్ ఎ.లక్ష్మిని బుధవారం బర్కత్‌పురలో ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే అవార్డుతో సత్కరించారు. మహిళా విద్యాభివృద్ధికి లక్ష్మి చేస్తున్న సేవలకు గుర్తింపుగా అవార్డును అందజేసినట్లు ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి, నగర అధ్యక్షురాలు శారద తెలిపారు. కార్యక్రమంలో జాహ్నవి విద్యాసంస్థల చైర్మన్ ఎ.పరమేశ్వర్, అడ్మిన్ ఎన్.రవి, ప్రిన్సిపాల్ వి.శాంతి, డీవైఎఫ్ఐ నగర కార్యదర్శి కె.విజయ్‌కుమార్, ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి జావిద్, అశోక్, కళాశాల విద్యార్థినులు, మహిళా అధ్యాపకులు పాల్గొన్నారు.

ఐపీఎం క్యాజువల్ లేబర్స్‌ను పర్మనెంట్ చేయాలి



స్వామిగౌడ్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న క్యాజువల్ లేబర్స్

కాచిగూడ: నారాయణగూడలోని ఐపీఎం (ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్)లో 25 ఏళ్లుగా క్యాజువల్ లేబర్‌గా పని చేస్తున్న తమ సరీ్వసును రెగ్యులర్ చేయాలని క్యాజువల్ లేబర్లు సత్తయ్య, భూషణ్, లక్ష్మమ్మలు కోరారు. ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్, ఎస్సీ కార్పొరేషన్ల ద్వారా 1992లో ఐపీఎంలో 18 మందిని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం క్యాజువల్ లేబర్లుగా నియమించిందన్నారు. రూ.24 దినసరి వేతనంతో ఉద్యోగంలో చేరిన తమకు ప్రస్తుతం రోజుకు రూ.100 మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం భర్తీ చేస్తున్న ఉద్యోగ ఖాళీల్లో తమను నియమించి కనీస వేతనాలు ఇవ్వాలన్నారు. ఈ మేరకు వీరు శాసనమండలి చైర్మన్ కె.స్వామిగౌడ్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బుధవారం క్యాజువల్ లేబర్స్ విలేకరులతో మాట్లాడుతూ.. ధరలు ఆకాశాన్నంటుతున్న ప్రస్తుత తరుణంలో ఈ అరకొర జీతం తమకు ఏమాత్రం సరిపోవటం లేదన్నారు. అడ్డాకూలీలకు సైతం రోజుకూ రూ.4 వందలు లభిస్తుండగా తమకు రోజుకూ రూ.100 మాత్రమే చెల్లిస్తున్నారని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

మహిళోద్ధారకురాలు సావిత్రిబాయి పూలే

అంబర్‌పేట: సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షుడు కె.మురళీకృష్ణ డిమాండ్ చేశారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా బుధవారం అంబర్‌పేటలోని బీసీ జాగృతి కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ... సావిత్రిబాయిపూలే తన భర్త మహాత్మా జ్యోతిరావ్ పూలే సహకారంతో మహిళలను జాగృతి పరిచారన్నారు. బడుగు, బలహీన వర్గాల మహిళలను విద్య వైపు మళ్లించిన మహోన్నత వ్యక్తిగా సావిత్రిబాయి పూలే చరిత్రలో నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో బీసీ జాగృతి రాష్ట్ర నాయకులు బి.లింగంగౌడ్, సుదర్శన్, పి.యాదగిరి, పి.మహేష్, వేణుగోపాలాచారి, పి.అంజయ్య, విజయ్, వెంకటేశ్‌చారి తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు విద్యే ఆభరణం

కాచిగూడ: మహిళలకు విద్యే ఆభరణం కావాలని బీసీ కమిషన్ సభ్యుడు వకులాభరణం కృష్ణమోహన్ అన్నారు. అఖిల భారత ఓబీసీ మహిళా సమాఖ్య జాతీయ అధ్యక్షురాలు ఎం.భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం కాచిగూడలో సావిత్రి బాయిపూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రతి మహిళ విద్యావంతురాలు కావాలని కలలు కన్న ధీర వనిత సావిత్రి బాయి పూలే అని కొనియాడారు. కార్యక్రమంలో ఓబీసీ మహిళా సమాఖ్య ప్రతినిధులు దశరథ లక్ష్మి, డి.కవిలత, శివకుమారి తదితరులు పాల్గొన్నారు.



సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మురళీకృష్ణ తదితరులు


మాట్లాడుతున్న వకులాభరణం కృష్ణమోహన్


నారాయణగూడలోని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ కార్యాలయంలో సావిత్రి బాయిపూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బండా ప్రకాష్ ముదిరాజ్, ప్రధానకార్యదర్శి చొప్పరి శంకర్ ముదిరాజ్.


చెప్పల్‌బజార్ మహేంద్ర గార్డెన్స్‌లో నివాళులర్పిస్తున్న బీజేపీ ఓబీసీ నగర అధ్యక్షుడు వినోద్‌యాదవ్, దశరథలక్ష్మి తదితరులు

- కాచిగూడ

గాయత్రి వైద్యానికి 'సహజ' చేయూత



కాచిగూడ: అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గాయత్రి చమారియా (51)కు వైద్య ఖర్చుల నిమిత్తం అంబర్‌పేటకు చెందిన సహజ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేశారు. రూ. 5 వేల చెక్కును గాయిత్రి కుటుంబసభ్యులకు బుధవారం అందజేశారు. గాయిత్రి వైద్యానికి రూ.4.75 లక్షల ఖర్చు అవుతుందని బేగంపేటలోని వివేకానంద ఆసుపత్రి వర్గాలు తెలిపాయని, ఎవరైనా దాతలు ఉంటే ముందుకు వచ్చి ఆదుకోవాలని ఫౌండేషన్ అధ్యక్షురాలు శైలజ కోరారు.

కాచిగూడలో ట్విన్ బిన్స్ ఏర్పాటు



కాచిగూడ: స్వచ్ఛత దిశగా కాచిగూడ డివిజన్‌ను తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు కాచిగూడ కార్పొరేటర్ ఎక్కాల చైతన్య తెలిపారు. బుధవారం కాచిగూడ డివిజన్‌లోని వివిధ కమర్షియల్ ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్న తడి, పొడి చెత్తకు సంబంధించిన ట్విన్ బిన్స్‌ను ఆమె ప్రారంభించారు. మొదటి విడతగా డివిజన్‌లో గుర్తించిన 25 ప్రాంతాల్లో ఈ ట్విన్ బిన్స్‌ను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. చెత్తను ఎవరూ రోడ్లపై వేయవద్దని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రేటర్ పరిధిలోనే మొట్ట మొదట కాచిగూడలో ఈ ట్విన్ బిన్స్ ఏర్పాటును చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఏఎంఓహెచ్ డాక్టర్ హేమలత, టీఆర్ఎస్ నేతలు ఎక్కాల కన్నా, దాత్రిక్ నాగేందర్ బాబ్జీ, కిట్టు, శేషు,కె.సదానంద్. లావణ్య, శివ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

శబరికి బయలుదేరిన స్వాములు


శబరిమలకు వెళ్తున్న అయ్యప్ప స్వాములు

కాచిగూడ: శ్రీ శ్యామ్‌మందిర్ ఆలయం అయప్పస్వాముల శరణుఘోషతో బుధవారం మార్మోగింది. రత్నానగర్ ప్రాంతానికి చెందిన అయ్యప్ప స్వాములు బుధవారం శ్యామ్‌మందిర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇరుముడి కట్టుకుని శబరికి బయలుదేరి వెళ్లారు. గురుస్వాములు సుదగాని లక్ష్మణ్‌గౌడ్, దూసరి శ్రీనివాస్‌గౌడ్, గుట్ట శ్రీనివాస్, సతీస్‌చంద్రగౌడ్, వెంకటేష్ గౌడ్, మహేష్, రాజు, ఎన్.కార్తీక్, నవీన్, వంశీచందర్ తదితర 20 మంది స్వాముల బృందంతో కలిసి వెళ్లారు.

స్వాములకు అన్నదానం

కాచిగూడ: శబరిమలకు బయలుదేరి వెళ్లుతున్న అయ్యప్ప స్వాములకు, భక్తులకు బుధవారం కాచిగూడలోని శ్రీ శ్యామ్‌మందిర్‌లో అన్నదానం (భిక్ష) ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భక్తులు, అయ్యప్పస్వాములు శ్యామ్‌మందిర్‌లో ప్రత్యేక పూజలు చేశారు. శబరిమల వెళ్తున్న స్వాముల పాదాలకు మొక్కి తమ భక్తిని చాటుకున్నారు.



ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

నల్లకుంట: స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వం ఏర్పాటు చేసే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కిషన్ రెడ్డి సూచించారు. చలి కాలలోం ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బుధవారం నల్లకుంట డివిజన్ కార్ఖాన గల్లీలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. ఉరుకులు, పరుగుల, జీవితంలో నగర ప్రజలు తీవ్రమైన మానసిక, శారీరక ఒత్తిడికి గురవుతున్నారన్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు వాకింగ్, యోగా, ధ్యానం చేయడం అలవర్చుకోవాలని ప్రజలకు సూచించారు. శిబిరంలో వైద్యులు ఉమాపతి, రుక్మారెడ్డి, నిరంజన్, బీజేపీ నల్లకుంట డివిజన్ అధ్యక్షుడు ఎం.శ్యామ్‌రాజ్, నగర నాయకులు ఎం.మధే యాదవ్, భి, సురేశ్ యాదవ్, ధర్మేందర్, శివరాజ్, బీజేవైఎం నగర నాయకులు ఎస్.రాంజగదీశ్ ముదిరాజ్, మాచర్ల అర్జున్, కేజే బాబు, డివిజన్ అధ్యక్షుడు సంజయ్ కుమార్, లక్షణ్, మహేశ్, కిశోర్, సుమన్, మల్లికార్జున్, సుధాకర్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.


వైద్య శిబిరంలో మందులు అందజేస్తున్న కిషన్ రెడ్డి

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగస్వాములు కావాలి

అంబర్‌పేట: సంపూర్ణ స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో హోటళ్లు, ఫంక్షన్ హాళ్ల నిర్వాహకులు భాగస్వాములు కావాలని స్థానిక కార్పొరేటర్ కాలేరు పద్మ పిలుపునిచ్చారు. బుధవారం స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా మహారాణా ప్రతాప్ ఫంక్షన్ హాల్‌తో పాటు షెర్టన్ హోటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వ్యర్థాలతో ఎరువును తయారు చేసే కంపోస్ట్ యూనిట్ నిర్మాణ పనులను ఎఎంహెచ్‌ఓ హేమలత, క్షత్రియరాజ్‌పుత్ ట్రస్ట్ ప్రతినిధి బి.మోహన్‌సింగ్ తదితరులతో కలిసి ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా తడి,పొడి చెత్త వేర్వేరు సేకరణతో గల ప్రయోజనాలను ఆమె వివరించారు. ముఖ్యంగా ఫంక్షన్ హాళ్లతో పాటు హోటళ్లలో మిగిలిన వ్యర్థాలను ఒక చోటికి చేర్చి కంపోస్ట్ యూనిట్‌తో తయారు చేసిన ఎరువు వల్ల ఎంతో ప్రయోజనం చేకూరుతోందన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఏలు తారకరాజు, శ్రీధర్, ప్రవీణ్, శ్రీకాంత్, టీఆర్ఎస్ నాయకులు ఉమాదేవి, ధనలక్ష్మి,రాజ్యలక్ష్మి, పల్లవి, లక్ష్మి, భరత్‌రాజ్, నరేష్, జనార్దన్, ఆర్‌కే బాబు, లింగంగౌడ్, బుచ్చిరెడ్డి, జగన్‌యాదవ్, వెంకులు, సంతోష్, విజయలక్ష్మి, విజయ పాల్గొన్నారు.


మహారాణా ప్రతాప్ ఫంక్ష హాల్‌లో ఎరువుల తయారీ యూనిట్‌ను పరిశీలిస్తున్న కాలేరు పద్మ

అభినందనలు



గొల్ల, కురుమల సంక్షేమ భవన నిర్మాణానికి ముఖ్యమంత్రిని ఒప్పించి పనులను ప్రారంభించేలా కృషి చేసినందుకు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు మంగళవారం సాయంత్రం టీఆర్ఎస్ నేత గడ్డం శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో కలిసి అభినందనలు తెలుపుతున్న ప్రతినిధులు. - నల్లకుంట

సాక్షి మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టీవీలో ఇవ్వదలచుకుంటే సంప్రదించండి. 9912220383
సాక్షి క్లాసిఫైడ్స్ రియల్ ఎస్టేట్, ఎడ్యుకేషన్, ఆటోమొబైల్స్, సర్వీసెస్, బిజినెస్ ఆఫర్, హెల్త్‌కేర్, జాబ్స్ మొదలగు అన్ని రకముల క్లాసిఫైడ్స్ ప్రకటనల కొరకు సంప్రదించండి 9010188892

సాక్షి
హైదరాబాద్
గురువారం | జనవరి | 4 | 2018

చార్మినార్


మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..




చార్మినార్:	97053 48168		
చాంద్రాయణగుట్ట:	95055 07579		
బహదూర్‌పురా:	95336 34927		
యాకుత్‌పురా:	94415 10402		
దూద్‌బౌలీ:	94409 69183	డబీర్‌పురా:	92930 57491
శాలిబండ:	90002 62795	సంతోష్‌నగర్:	97006 37617

ఆకట్టుకుంటున్న వెరైటీ పతంగులు

చార్మినార్: పాతబస్తీలో పతంగుల గిరాకీ జోరందుకుంది. మార్కెట్లో వివిధ రకాల పతంగులు అందుబాటులో ఉన్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం కేసీఆర్, కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ..ఇలా పలు రాజకీయ నాయకుల ఫొటోలతో కూడిన పతంగులు చిన్నారులతో పాటు యువ నాయకులను కట్టిపడేస్తున్నాయి. కీప్ ఇండియా క్లీన్ పేరుతో మార్కెట్లో అందుబాటులో ఉన్న మోదీ పతంగ్‌తో పాటు మోదీ వర్సెస్ రాహుల్ ఫొటోలతో 'కిస్ మే కిత్నా హై దమ్' పతంగ్, మోదీజీ కీ బుల్లెట్ ట్రైన్..పతంగ్‌లు ఆకట్టుకుంటున్నాయి. దేశ రాజకీయాలు ఎలా ఉన్నాయనే వివరాలను తెలియజేసే పతంగులు మార్కెట్లో సందడి చేస్తున్నాయి. ఈ పతంగులు చిన్నారులను సైతం ఆలోచింపజేస్తున్నాయి. పతంగులు ఎగుర వేసేటప్పుడు ప్రత్యర్థి పతంగ్ తెగిపోతే..మోదీ ఖతం...రాహుల్ ఖతం అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేస్తున్నారు. క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకలు ముగియడంతో అందరి దృష్టి పతంగులపై పడింది. దీంతో పాతబస్తీలోని పతంగుల దుకాణాల వద్ద రద్దీ పెరిగింది.







పేట్లబురుజులో వైద్యం..
గర్భిణులకు వరం

- పేట్లబురుజు ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో గర్భిణులకు ఆధునిక వైద్యం
- వైఎస్సార్ హయంలో ప్రారంభం
- 497 పడకల ఈ ఆస్పత్రిలో రౌండ్ ది క్లాక్ వైద్య సేవలు

చార్మినార్: పాతబస్తీలో గర్భిణుల కోసం అధునాతనమైన వైద్య సేవలు అందించడానికి పేట్లబురుజులో ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి ఉంది. పాతబస్తీ పేద మహిళలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలనే ఉద్దేశంతో దివంగత నేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి పేట్ల బురుజులో ఈ ఆస్పత్రిని ప్రారంభించారు. 467 పడకల ఈ ఆస్పత్రిలో రౌండ్ ది క్లాక్ వైద్య సేవలు అందుతాయి. గతంలో ఈ ఆస్పత్రి నయాపూల్ బ్రిడ్జి సమీపంలోని హైకోర్టు భవనం పక్కన ఉండేది. అప్పట్లో దీనిని జడ్జీఖానా అనే వారు. నగరంలోని అన్ని ప్రాంతాలకు చెందిన గర్భిణులు ప్రసూతి ఆస్పత్రిలో వైద్య సేవలు పొందుతారు. ఆస్పత్రిని ఆధునీకరించిన అనంతరం పాతబస్తీ రోగులతో పాటు శివారు ఉమ్మడి జిల్లాలైన రంగారెడ్డి, మెదక్, నల్లగొండ, మహబూబ్‌నగర్ తదితర జిల్లాల గర్భిణులు ఎక్కువగా వైద్య సేవలు పొందుతున్నారు.



పేట్లబురుజులోని ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి

రోజు రోజుకు పెరుగుతున్న రోగులు..

ప్రసూతి ఆస్పత్రికి ప్రతి రోజు రోగుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. రోజుకు 600–800 వరకు వైద్య సేవల కోసం గర్భిణులు ప్రసూతి ఆస్పత్రికి వస్తుంటారు. కేటాయించిన సమయం ప్రకారం వచ్చిన వారందరికీ రిజిస్ట్రేషన్ టోకెన్లను జారీ చేసి వైద్య సేవలు అందిస్తున్నారు. గత పదేళ్లతో పోల్చితే...ప్రస్తుతం రోగుల సంఖ్య 30 శాతానికి పైగా పెరిగిందని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాగమణి తెలిపారు. రోగుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుండటంతో అసౌకర్యాలు కూడా పెరుగుతున్నాయి.

అందుబాటులో వైద్య సేవలు..

- గర్భిణులకు అత్యవసర వైద్య సేవలు.
- ఇన్ పేషంట్, అవుట్ పేషంట్ సౌకర్యం.
- ప్రతి రోజు ఉదయం అవుట్ పేషంట్‌లకు వైద్య సేవలు అందుతాయి.
- అవుట్ పేషంట్ విభాగం మూసిన అనంతరం అత్యవసర కేసులను రౌండ్ ది క్లాక్ తీసుకుంటారు.
- సాధారణ ప్రసవాలు
- గర్భిణుల అవసరం మేరకు అత్యవసర శస్త్ర చికిత్సలు
- కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు కూడా చేస్తారు.
- మల, మూత్ర, రక్త పరీక్షలతో పాటు ఎక్స్–రేలను ఉచితంగా నిర్వహిస్తారు.

ఆస్పత్రి వివరాలు

ఆస్పత్రి ఎక్కడుంది: సిటీ కాలేజి చౌరస్తాలో (పేట్లబురుజు చౌరస్తా)
అవుట్ పేషంట్ విభాగం: ప్రతి రోజు ఉదయం– 8.30 గంటల నుంచి 10.30 వరకు పాత పేషంట్స్, 11 గంటల వరకు కొత్త పేషంట్స్‌కు టోకెన్స్ జారీ.
అత్యవసర సేవలు: రౌండ్ ది క్లాక్
ఆదివారం: అవుట్ పేషెంట్ విభాగం ఉండదు.
ప్రత్యేకం: ప్రసవం, కుటుంబ నియంత్రణ, గైనిక్ సంబంధ వ్యాధులు, గర్భిణుల కోసం.
ప్రత్యేక విభాగం: రాజీవ్ ఆరోగ్యశ్రీ
ఆక్సిడెంట్ కేసులు: స్వీకరించబడవు.
రవాణ సౌకర్యం: నగరంలోని అన్ని ప్రాంతాల నుంచి ఆర్టీసీ బస్ సౌకర్యం.
ఆస్పత్రి సూపరింటెండెంట్: ఫోన్ నంబర్: 9849902991
ఆస్పత్రి ఆర్ఎంఓ: ఫోన్ నంబర్: 9849902992

న్యూస్ బాక్స్

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

చాంద్రాయణగుట్ట: సుల్తాన్‌షాహి విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా పలు బస్తీల్లో గురువారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని చార్మినార్ సీబీడీ ఏడీఈ ఓ ప్రకటనలో తెలిపారు. సుల్తాన్‌షాహి విద్యుత్ ఫీడర్ పరిధిలోని సుల్తాన్‌షాహి, తలాబ్‌కట్టా, కాన్‌నగర్, నషేమాన్‌నగర్ ప్రాంతాల్లో ఈ అంతరాయం కొనసాగుతుందన్నారు.

పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించండి

యాకుత్‌పురా: గౌలిపురా డివిజన్‌లోని మేకలమండి బస్తీలో కొన్ని నెలలుగా నెలకొన్న పారిశుద్ధ్య సమస్యపై సీఎం కేసీఆర్, అధికారులు పర్యటించి సమస్యను పరిష్కరించాలని తెలంగాణ దళిత జనసేవా సంఘం అధ్యక్షుడు కృష్ణారావు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ..కొన్ని రోజులుగా గౌలిపురా మేకలమండి వద్ద అపరిశుభ్రత నెలకొనడంతో భరించరాని దుర్వాసన వెదజల్లుతుందన్నారు. కుక్కలు, పందులు సంచరిస్తూ చెత్తను చెల్లా చెదురు చేస్తున్నాయన్నారు. అపరిశుభ్రంగా మారిన ఈ ప్రాంతంలో అధికారులు వెంటనే పర్యటించి సమస్యను పరిష్కరించాలన్నారు.

7న ముగ్గుల పోటీలు

యాకుత్‌పురా: పాతనగర మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీన గౌలిపురా బతుకమ్మ బావి వద్ద మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని సంఘం అధ్యక్షుడు సుంకరి రంగారావు తెలిపారు. బుధవారం ఛత్రినాకలోని సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... తమ కులానికి చెందిన మహిళలకు ప్రత్యేకంగా సంక్రాంతిని పురస్కరించుకొని ముగ్గుల పోటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఉదయం నిర్వహించే ఈ కార్యక్రమానికి మహిళలు ముందుగానే తమ పేర్లను నమోదు చేయించుకోవాలన్నారు. సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఈ నెల 14న ఆవిష్కరించనున్నామన్నారు.

సీపీపీపై జడ్సీ సమీక్ష సమావేశం


సమావేశంలో జోనల్ కమిషనర్, నగర ట్రాఫిక్ అదనపు డీసీపీ

చార్మినార్: చార్మినార్ కాలిబాట పథకం పనులపై జీహెచ్ఎంసీ దక్షిణ మండలం జోనల్ కమిషనర్ ఎస్.శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం చార్మినార్ సర్దార్ మహల్ భవనంలో సమీక్ష సమావేశం జరిగింది. చార్మినార్ కాలిబాట పథకం (సీపీపీ–చార్మినార్ పెడస్ట్రియన్ ప్రాజెక్ట్) పనుల్లో భాగంగా తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలపై ట్రాపిక్ పోలీసు అధికారులతో కలిసి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. చార్మినార్, లాడ్ బజార్, మక్కామసీదు, గుల్జార్‌హౌజ్, చార్ కమాన్, పత్తర్‌గట్టి తదితర రోడ్డుకిరువైపు ఉన్న దుకాణాల బోర్డులన్నీ కామన్ సైజ్‌లో ఒకేవిధంగా ఉండేటట్లు, విద్యుత్, టెలిఫోన్ వైర్లు అడ్డదిడ్డంగా కాకుండా క్రమపద్ధతిలో ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోనున్నారు. ప్రస్తుతం చార్మినార్ కట్టడం చుట్టూ జరుగుతున్న గ్రానైట్ పనులను విస్తరించడానికి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన ముందు జాగ్రత్త చర్యలపై చర్చించారు. కార్యక్రమంలో నగర ట్రాఫిక్ అదనపు డీసీపీ మహ్మద్ తాజుద్దీన్ అహ్మద్, చార్మినార్ ట్రాఫిక్ ఏసీపీ గంధం నాగన్న, దక్షిణ మండలం విద్యుత్ ఈఈ గణేష్‌తో పాటు జీహెచ్‌యంసీ ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

ఆంగ్ల భాష పరిజ్ఞానంపై విద్యార్థులకు మాసోత్సవం


సర్టిఫికెట్లు ప్రదానం చేస్తున్న ప్రిన్సిపాల్ సంధ్యారాణి

యాకుత్‌పురా: ఆంగ్ల భాష పరిజ్ఞానంపై విద్యార్థులకు మాసోత్సవాలు నిర్వహిస్తూ మరింత మెరుగు పరుస్తున్నామని రవీంద్రభారతి స్కూల్ చార్మినార్ బ్రాంచ్ ప్రిన్సిపాల్ సంధ్యారాణి తెలిపారు. మొఘల్‌పురా ఫైర్ స్టేషన్ సమీపంలోని బ్రాంచ్ పాఠశాలలో గురువారం విద్యార్థులకు ఆంగ్ల భాష పరిజ్ఞానంపై మాసోత్సవాలు నిర్వహించారు. ఆంగ్ల భాషలో అనర్గళంగా మాట్లాడుతూ ఉత్తమ ప్రదర్శన నిర్వహించిన విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ప్రతి నెల ఆంగ్ల భాష పరిజ్ఞానంపై ప్రత్యేక మాసోత్సవాలు నిర్వహిస్తూ విద్యార్థులకు ప్రోత్సాహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పాఠశాల డీన్ అర్చన సురేశ్, ఇన్‌చార్జి దయాకర్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.


ఓటర్ల జాబితాలో పేర్లు గల్లంతు

- బతికున్న వారిని చనిపోయినట్లుగా ఓటర్ జాబితా నమోదు
- ఓటర్ల తొలగింపుపై ఆందోళనకు దిగిన బాధితులు

యాకుత్‌పురా: జీహెచ్ఎంసీ ఇటీవల చేపట్టిన ఇంటెన్సీవ్ రివిజన్ ఆఫ్ ఎలక్టోరల్స్ (ఐఆర్ఈఆర్)–2017 సర్వేను సక్రమంగా నిర్వహించకపోవడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాతబస్తీలోని పలు ప్రాంతాల్లో చేపట్టిన ఈ సర్వేలో ఓట్లు గల్లంతయ్యాయి. జీహెచ్ఎంసీ దక్షిణ మండలం పరిధిలోని సర్కిల్ 6, 7, 8, 9, 10 లోని మలక్‌పేట్, యాకుత్‌పురా, చాంద్రాయణగుట్ట, చార్మినార్, బహదూర్‌పురా నియోజకవర్గాల్లో ఓట్లు తొలగింపునకు గురవడంతో ప్రజలు, మాజీ కార్పొరేటర్లు, రాజకీయ నాయకులు సమస్యను అధికారులకు వివరించారు. ఓటర్ల జాబితా నమోదు ప్రక్రియను ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించారు. ఏజెన్సీల నిర్వాహకులు కళాశాల విద్యార్థులు, ఏ మాత్రం పరిజ్ఞానం లేని వారితో పనులు చేయిస్తున్నారు. యాకుత్‌పురా నియోజకవర్గంలోని గౌలిపురా, తలాబ్‌చంచలం, కుర్మగూడ, రెయిన్‌బజార్ తదితర డివిజన్లలో ఓటర్లు బతికి ఉండగానే తొలగించారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. సర్వేను సిబ్బంది సక్రమంగా నిర్వహించకపోవడంతో బతికి ఉన్న వారు చనిపోయినట్లుగా..ఏళ్ల తరబడి ఉంటున్న వారు షిఫ్టెడ్ అంటూ నమోదు చేశారు. పూర్తైన జాబితాను ఓటర్లు పరిశీలించగా వారి పేర్లు లేకపోవడంతో ఆందోళనకు గురయ్యారు. తమ పేర్లు తొలగించడంపై వారు సర్దార్ మహల్‌లోని జీహెచ్ఎంసీ సర్కిల్ 7 కార్యాలయంలో తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో కంటే ఈ సర్వే అనంతరం ఓట్లు పెద్ద ఎత్తున గల్లంతైనట్లు బాధితులు వాపోతున్నారు.

ఓటర్ల వివరాలు..

ఐఆర్ఈఆర్ సర్వేకు ముందు సర్కిల్ 7 పరిధిలో మొత్తం 3,12,509 మంది ఓటర్లు ఉండగా సర్వే అనంతరం 3, 61,192 మంది ఉన్నారు. సర్వే అనంతరం 48,683 మంది పేర్లను ఓటర్లుగా నమోదు చేశారు. కొన్ని ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఉన్న ఓట్లను తొలగించడంతో బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



ఓటర్ల జాబితా పనులు చేయిస్తున్న దృశ్యం

అధికారుల నుంచి సరైన స్పందన లేదు



ఓటర్లుగా నమోదైన ఉన్న తమ పేర్లను చనిపోయినట్లుగా ఓటర్ల జాబితాలో నమోదు చేశారు. సర్వే చేపట్టేందుకు మా ఇంటి వద్దకు ఎవరూ రాలేదు. మమ్మల్ని సంప్రదించకుండానే చనిపోయినట్లు నిర్ధారిస్తారా. దీనిపై అధికారులను ఆరా తీయగా సరైన స్పందన లేదు.

– నిర్మల, బాధితురాలు, రెయిన్‌బజార్

మాకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు



ఓటు హక్కు వచ్చినప్పటి నుంచి ఎన్నికల్లో ఓటు వేస్తున్నా. ఇటీవల జీహెచ్ఎంసీ అధికారులు నిర్వహించిన సర్వేలో చనిపోయినట్లుగా నమోదు చేశారు. సర్వే చేసిన బీఎల్ఓలు తమకు ఎలాంటి సమాచారం లేకుండానే చనిపోయినట్లు ఎలా పొందుపరుస్తారు. నిజ నిర్ధారణ చేయకుండా ఇష్టానుసారంగా సర్వేలు చేపట్టి బతికి ఉన్న వారిని చనిపోయినట్లు ఓటర్ జాబితా నుంచి తొలగించడం సరైంది కాదు.

– హరీష్, బాధితుడు, కుర్మగూడ

వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరి అదృశ్యం



అస్మా (ఫైల్)

యాకుత్‌పురా: శిక్షణ కేంద్రానికని వెళ్తున్నానని చెప్పి బయటికి వెళ్లిన బాలిక అదృశ్యమైన సంఘటన భవానీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బుధవారం ఎస్సై ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం..తలాబ్‌కట్టా రోడ్డు 11 భవానీనగర్‌కు చెందిన మహ్మద్ కలాం కూతురు ఆయేషా పర్వీన్ (16) కొన్ని రోజులుగా చాచా గ్యారేజీలోని ఒవైసీ శిక్షణ కేంద్రంలో మెహందీ డిజైనింగ్ నేర్చుకుంటుంది. గత నెల 28న ఉదయం 9 గంటలకు శిక్షణ కేంద్రానికి ఇంట్లో నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

చాంద్రాయణగుట్టలో..

చాంద్రాయణగుట్ట: మార్కెట్‌లో ఇంటి సామగ్రి కొనుగోలు చేసేందుకు వచ్చిన ఓ బాలిక కనిపించకుండా పోయిన సంఘటన చాంద్రాయణగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై శివతేజ బుధవారం తెలిపిన వివరాల ప్రకారం.. వెంకటాపూర్‌కు చెందిన వాహెదా బీ గతేడాది అక్టోబర్ 5న సాయంత్రం 4 గంటల సమయంలో తన మనుమరాలు అస్మా(11)తో కలిసి బార్కాస్ బజార్‌కు ఇంటి సామగ్రి కొనుగోలు చేసేందుకు వెళ్లింది. అరగంట అనంతరం అస్మా కనిపించకుండా పోయింది. దీంతో బాలిక కోసం సాధ్యమైన అన్ని ప్రాంతాల్లో వెతికినా ప్రయోజనం లేకుండా పోయింది. ఈ విషయమై వాహెదా బి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

ఆర్థిక ఇబ్బందులు తాళలేక వ్యక్తి ఆత్మహత్య

బహదూర్‌పురా: ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఓ వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన కామాటిపురా పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం ఉదయం చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ సుదర్శన్ తెలిపిన వివరాల ప్రకారం..కామాటిపురా ఘాజీబండకు చెందిన సయ్యద్ ఖాజా (36) బావర్చీగా పని చేస్తున్నాడు. సయ్యద్ ఖాజాకు 18 ఏళ్ల క్రితం వివాహమై ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఫంక్షన్ హాల్, క్యాటరింగ్‌లో కుకింగ్ కోసం అడ్వాన్స్‌గా తీసుకున్న నగదును సొంతానికి వినియోగించుకొని తిరిగి ఇవ్వలేకపోవడం..అప్పులు చేయడంతో ఆర్థికంగా ఇబ్బందుల పాలయ్యాడు. దీంతో అప్పులు తీరకపోవడంతో మనోవేదనకు గురై బుధవారం ఉదయం 7.30 గంటలకు ఇంట్లోని ఫ్యాన్ కొండికి చున్నీతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయాన్ని గమనించిన తల్లి కుటుంబ సభ్యులు, పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు సయ్యద్ ఖాజాను పరిశీలించగా అప్పటికే మృతి చెంది ఉన్నాడు. దీంతో మృతదేహాన్ని ఉస్మానియాకు తరలించారు. సయ్యద్ ఖాజా సోదరుడు మోజం ఫిర్యాదు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

చాంద్రాయణగుట్ట: ఫలక్‌నుమాలోని సీపీఐ కార్యాలయంలో టీ మాస్ ఫోరం జంగమ్మెట్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీ మాస్ కమిటీ నాయకులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని.. అమ్మాయిలకు రక్షణ కల్పించాలని నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణ, గణేష్ రాథోడ్, సురేశ్ నాయక్, లచ్చిరామ్, చంద్రు కిషన్, బలరాం, శ్రీను, లక్ష్మీకళ, వినోద్, జావీద్, నరేశ్, రాజు పాల్గొన్నారు.



సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



చెక్కులను అందజేస్తున్న సమద్ బిన్ అబ్దాద్

చాంద్రాయణగుట్ట: కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం పేదలకు వరంగా మారిందని ఉప్పుగూడ డివిజన్ మాజీ కార్పొరేటర్ సమద్ బిన్ అబ్దాద్ అన్నారు. ఉప్పుగూడ అశోక్‌నగర్‌లో 23 మంది లబ్ధిదారులకు బుధవారం ఆయన బండ్లగూడ మండలం డీఆర్ఓ సలీంతో కలిసి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సమద్ బిన్ అబ్దాద్ మాట్లాడుతూ..బండ్లగూడ మండల పరిధిలో అధికారులు దరఖాస్తులను పెండింగ్‌లో లేకుండా ఎప్పటికప్పుడు విచారణ చేపట్టి లబ్ధిదారులకు అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో మజ్లిస్ పార్టీ నాయకులు వర్కల నాగరాజు, కిషన్, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

తెలంగాణ స్టేట్ పోలీసు పతకం పొందిన కాలాపత్తర్ సీఐ, ఏఎస్సై



బహదూర్‌పురా: తెలంగాణ స్టేట్ పోలీసు పతకం కాలాపత్తర్ ఇన్‌స్పెక్టర్ రుద్రభాస్కర్, ఏఎస్సై మీర్జా హైదర్ బేగ్‌లకు లభించింది. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న తెలంగాణ స్టేట్ పోలీసు పతకం పాతబస్తీలోని కాలాపత్తర్ ఇన్‌స్పెక్టర్, ఏఎస్సైకు లభించడం పాతబస్తీకే ప్రత్యేక గుర్తింపు అన్నారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ రుద్రభాస్కర్, ఏఎస్సై మీర్జా హైదర్ బేగ్‌లను మంగళవారం కాలాపత్తర్ పోలీస్‌స్టేషన్‌లో స్థానిక నాయకులు, పోలీసు సిబ్బంది సన్మానిస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఇన్‌స్పెక్టర్ హబీబుల్లా ఖాన్, ఎస్సై సందీప్, రైటర్ యాదగిరి పాల్గొన్నారు.

బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా మహేశ్‌రావు



యాకుత్‌పురా: బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా గౌలిపురా డివిజన్ మక్తాంపురాకు చెందిన కె.మహేశ్‌రావు నియమితులయ్యారు. బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు భరత్ గౌడ్ బుధవారం ఆయనకు నియమాక పత్రం అందజేశారు. ఆయనతో పాటు బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి జి.ధీరజ్‌లాల్, సుమన్ కుమార్, శివచంద్ర ఉన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



చాంద్రాయణగుట్ట: గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన బుధవారం చాంద్రాయణగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ ప్రకాశ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..స్టేషన్ పరిధిలోని చాంద్రాయణగుట్ట చౌరస్తా వద్ద బుధవారం గుర్తు తెలియని 60–65 ఏళ్ల వృద్ధుడు మృతి చెంది ఉన్నట్లు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో సంఘటన ఇన్‌స్పెక్టర్ ప్రకాశ్ రెడ్డి, ఎస్సై శివతేజ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించారు. మృతుడిపై ఉన్న ఆనవాళ్ల ప్రకారం మృతుడు ముస్లిం మతానికి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టీవీలో ఇవ్వదలచుకుంటే సంప్రదించండి. 9010221230
సాక్షి క్లాసిఫైడ్స్
రియల్ ఎస్టేట్, ఎడ్యుకేషన్, ఆటోమొబైల్స్, సర్వీసెస్, బిజినెస్ ఆఫర్, హెల్త్‌కేర్, జాబ్స్ మొదలగు అన్ని రకముల క్లాసిఫైడ్స్ ప్రకటనల కొరకు సంప్రదించండి 9951602993

సాక్షి
హైదరాబాద్
గురువారం | జనవరి | 4 | 2018

కంటోన్మెంట్

మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..

కంటోన్మెంట్	90100 66754
మారేడుపల్లి	98496 08147
రసూల్‌పురా	90105 01031
బొల్లారం	94400 03908



సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటాం

మారేడుపల్లి: ఐదో వార్డులోని పలు కాలనీల్లో డ్రైనేజీ సమస్య పరిష్కరిస్తామని బోర్డు ఉపాధ్యక్షుడు రామకృష్ణ తెలిపారు. బుధవారం సంజీవయ్యనగర్ వీకర్ సెక్షన్‌లో రూ.2 లక్షలతో చేపట్టిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ(యూజీడీ) పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కంటోన్మెంట్‌లోని వార్డుల్లో సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఐదో వార్డులో నీటి సమస్యను అధిగమించామని, సమస్యాత్మకంగా ఉన్న ప్రాంతాల్లో పవర్‌బోర్లు ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్తీనాయకులు రాజయ్య, భూమయ్య, శ్రీహరి, అనిల్, భాస్కర్ పలువురు పాల్గొన్నారు.



యూజీడీ పనులు ప్రారంభిస్తున్న బోర్డు ఉపాధ్యక్షుడు రామకృష్ణ

ఉద్యమకారుల్లో చిగురిస్తున్న ఆశలు

- నామినేటెడ్ పదవులు దక్కించుకునేందుకు పావులు కదుపుతున్న ఉద్యమకారులు
- కంటోన్మెంట్ ఉద్యమ నాయకుడికి ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ పదవి
- హర్షం వ్యక్తం చేస్తున్న తోటి ఉద్యమకారులు

మారేడుపల్లి: తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించి తమకంటూ ఓ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్న ఉద్యమకారుల్లో నామినేటెడ్ పదవులపై ఆశలు చిగురిస్తున్నాయి. తోటి ఉద్యమ కారులకు పదవులు దక్కుతుండడంతో సీనియర్ ఉద్యమకారులు పదవులు కోసం ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. కంటోన్మెంట్‌కు చెందిన ఉద్యమ నాయకుడికి ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర కమిషన్ చైర్మన్ పదవి కేటాయించడం పట్ల తోటి ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరికొందరు ఉద్యమకారులు మాత్రం పదవులు దక్కక, గుర్తింపు లభించక నిరాశకు లోనవుతున్నారు. సీనియర్ నాయకులు మాత్రం ఏదో ఒక రోజు తమ న్యాయం జరుగుతుందనే ఆశాభావంతో ముందుకు సాగుతున్నారు. రెండో దఫా నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియ ప్రారంభం కావడంతో ఉద్యమకారులు తమదైన శైలిలో బయోడేటాను అధిష్టానానికి అందజేస్తున్నారు.

సీనియర్ నాయకుల మనో వేదన...

నియోజకవర్గంలో పదుల సంఖ్యలో ఉద్యమకారులు ఉన్నారు. తెలంగాణ ఉద్యమం సమయంలో అనేక పోరాటాలు చేసి ఎన్నోసార్లు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లొచ్చిన సందర్భాలూ ఉన్నాయి. కంటోన్మెంట్‌లో 2001 సెప్టెంబర్‌లో మారేడుపల్లి బూసారెడ్డిగూడలో మొట్టమొదటిసారిగా బొట్టు ప్రభాకర్ టీఆర్‌ఎస్ జెండాను ఆవిష్కరించారు. అప్పటి ప్రభుత్వాలు, మంత్రులు, పోలీస్ యంత్రాంగం ఎన్నో వేధింపులకు గురిచేసినప్పటికీ ఒక్కొక్కరిని టీఆర్‌ఎస్ కార్యకర్తలుగా చేరుస్తూ ఉద్యమకారుల అవతారం ఎత్తారు. ఉద్యమం ఉగ్రరూపం దాల్చుతున్న సమయంలో అనేక ధర్నాలు, ఆందోళనలు చేశారు. మొదటి దఫా నామినేటెడ్ పదవులు భర్తీ అయినప్పటికీ నామమాత్రంగా ఉద్యమకారులకు అవకాశం దక్కిందన్న విమర్శలు వచ్చాయి. పార్టీలు మారినా నేతల అనుచరులకే ఎక్కువగా ఉన్నతమైన పదవులు దక్కాయని ఉద్యమకారులు విమర్శలు చేస్తున్నారు. మరోసారి నామినేటెడ్ పదవుల ప్రసక్తి తెరపైకి రావడంతో ఉద్యమకారుల్లో ఉత్కంఠ నెలకొంది.



ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర కమిషన్ చైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా ఉద్యమకారులతో కలిసి హరీష్‌రావుకు కృతజ్ఞతలు తెలుపుతున్న ఎర్రోళ్ళ శ్రీనివాస్

ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర కమిషన్ చైర్మన్‌గా ఎర్రోళ్ళ శ్రీనివాస్...

కంటోన్మెంట్ నియోజకవర్గం సంజీవయ్యనగర్‌కు చెందిన ఎర్రోళ్ళ శ్రీనివాస్ 2004 నుంచి తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. కింది స్థాయి నుంచి టీఆర్‌ఎస్‌వీ అధ్యక్షుడిగా మూడుసార్లు ఎన్నికయ్యారు. అనంతరం టీఆర్‌ఎస్ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా నియమితులయ్యారు. 2018లో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా ఎర్రోళ్ళ శ్రీనివాస్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది.

సీనియర్ ఉద్యమకారులను గుర్తించాలి



తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారికి ప్రత్యేక గుర్తింపును ఇస్తూ వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఉద్యమంలో పాల్గొన్న సీనియర్ నాయకులకు ప్రభుత్వ పెద్దలు సముచిత స్థానం కల్పించి అవకాశాలు ఇవ్వాలి. ఎందరో ఉద్యమకారులు గుర్తింపు లేక మనోవేదనకు గురవుతున్నారు. తోటి ఉద్యమకారుడికి కమిషన్ చైర్మన్ నామినేటెడ్ పదవి రావడం ఆనందంగా ఉంది.

– బొట్టు ప్రభాకర్, సీనియర్ ఉద్యమకారుడు

ఆశతో ఎదురు చూస్తున్నాం



నామినేటెడ్ పదవుల ఆశలు రోజురోజుకు పెరుగుతున్నాయి. మొదటి దఫా కేటాయించిన నామినేటెడ్ పదవుల్లో ఉద్యమకారులకు న్యాయం జరగలేదు. అధిష్టానం వద్ద తమ సమస్యలు చెప్పుకున్నాం. వీలైనంత త్వరగా ఉద్యమకారులకు గుర్తింపు ఇచ్చి ఆదుకోవాలి. ఎన్నో కేసులతో సతమతమయ్యాం. ఉద్యమకారులకు సరైన న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నాం.

– గంధం దయామణి, సీనియర్ ఉద్యమకారిణి

గుర్తింపు లభిస్తోంది



రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు నామినేటెడ్ పదవుల్లో అవకాశాలు కల్పిస్తూ ముందుకు సాగుతుంది. తోటి ఉద్యమకారుడు శ్రీనివాస్‌కు పదవి దక్కడం సంతోషంగా ఉంది. మిగిలిన ఉద్యమకారులకు వీలైనంత త్వరగా పదవులు దక్కుతాయనే ఆశతో ఉన్నాం.

– షర్విన్, మార్కెట్ డైరెక్టర్,

న్యూస్ బాక్స్

స్కాలర్స్ ఫోరం ఆవిర్భావం

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ అర్థశాస్త్రం విభాగం ఆధ్వర్యంలో స్కాలర్స్ ఫోరం ఆవిర్భవించింది. బుధవారం జరిగిన కార్యక్రమంలో వీసీ ప్రొ.రాంచంద్రం ఫోరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఎకనమిక్స్ హెడ్ ప్రొ. వాసుదేవచారి నేతృత్వంలో ఫోరం పని చేయనుంది. ఓయూ వీసీ రూ.100 చెల్లించి ఫోరంలో తొలి సభ్యునిగా చేరారు. పరిశోధన విద్యార్థులు ఆర్‌ఎన్ శంకర్, రంజిత్, జగన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీ ఆస్పత్రి నుంచి మహిళ అదృశ్యం



లత (ఫైల్)

చిలకలగూడ: చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి వచ్చిన మహిళ అదృశ్యమైంది. చిలకలగూడ పోలీసులు తెలిపిన వివరాలు.. కస్తూరిబా గాంధీ నేషనల్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గౌలిపురలో నిర్వహిస్తున్న రెస్క్యూ హోంలో జూబ్లీహిల్స్ పోలీసులు నంది లత (35)అనే సెక్స్ వర్కర్‌ను ఆరునెలల క్రితం చేర్పించారు. ఆమెకు ప్రాణాంతకమైన వ్యాధి ఉండడంతో ప్రతినెల గాంధీ ఆస్పత్రి ఏఆర్‌టీ సెంటర్‌కు వచ్చి వైద్య సేవలు పొందుతోంది. ఈ క్రమంలో ఈనెల 2న హోం కౌన్సిలర్ శ్రీధరణీ చికిత్స నిమిత్తం ఆమెను గాంధీకి తీసుకువచ్చింది. వైద్య పరీక్షల అనంతరం లత కనిపించలేదు. దీంతో హోం కౌన్సిలర్ ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని చిలకలగూడ పోలీసులు తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



సికింద్రాబాద్: భాగ్యనగర్ మున్సిపల్ ఎంప్లాయిూస్ యూనియన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను బుధవారం జీహెచ్ఎంసీ కార్యాలయం ఆవరణలో ఆవిష్కరించారు. బీఎంఎస్ అధ్యక్షుడు కె.శంకర్, నార్త్‌జోన్ కార్యదర్శి కొడారి రాజు, హన్మంతు, ప్రకాశ్, ఎల్లయ్య, సాయిబాబా, జంగయ్య, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఓయూకు చేరిన రజకుల మహా పాదయాత్ర



ఓయూలో మాట్లాడుతున్న శ్రీలక్ష్మీ

ఉస్మానియా యూనివర్సిటీ: రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ కొత్తకొండ శ్రీలక్ష్మి గత ఏడాది జూలై 2న భద్రాచలం నుంచి చేపట్టిన మహాపాదయాత్ర బుధవారం ఓయూకు చేరుకుంది. శ్రీలక్ష్మి బృందానికి ఆర్ట్స్ కళాశాల ఎదుట రజక విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. అనంతరం శ్రీలక్ష్మి మాట్లాడుతూ అన్ని రంగాలలో వెనుకబడిన రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ నెల 7న సరూర్‌నగర్‌లో జరిగే చాకలి పోరు గర్జన సభను విజయవంతం చేయాలని కోరారు. ఎంబీసీ, డీఎన్‌టీ విద్యార్థి, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దత్తాత్రేయ, శ్రీనివాస్, పోశెట్టి, వెంకటప్పయ్య, మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం మహాదానం

రసూల్‌పురా: కంటోన్మెంట్ బోర్డు 2వవార్డు గన్‌బజార్ మినీ ఫంక్షన్‌హాల్‌లో క్రియా సంఘ్ సొసైటీ ఆధ్వర్యంలో గత 21 రోజులుగా పేదలకు జరుగుతున్న నిత్యాన్నదాన కార్యక్రమంలో బుధవారం బేగంపేట సీఐ జగన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదానం మహాదానమని ఈ స్వచ్ఛంద సంస్థ పేదల కోసం ఒక పూట భోజనాన్ని ఏర్పాటు చేయడం మహత్కార్యామని అభినందించారు. మిగతా స్వచ్ఛంద సంస్థలు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సొసైటీ ప్రధాన కార్యదర్శి షేక్‌నయిం మాట్లాడుతూ... ఎంబీ ఖాన్ చారీటబుల్ ట్రస్ట్, సానీ వెల్ఫేర్ ఫౌండేషన్ సహకారంతో పేదలకు ఒకపూట కడుపునిండా భోజనం పెడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి దాతలు తమవంతు సహకారం అందించాలని కోరారు. 21 రోజుల్లో 1550 మంది పేదలు భోజనం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సుదర్శన్‌యాదవ్, క్రియాసంఘ్ సొసైటీ ప్రతినిధులు ఎండి.జహంగీర్, ఎండి.ఇలియాస్, సయిద్ ఇర్ఫాన్, ఎస్‌కె.ఇమ్రాన్, ఎండి.మజహర్ తదితరులు పాల్గొన్నారు.



అన్నం వడ్డిస్తున్న సీఐ జగన్

రెండో రోజు సందర్శన



రాష్ట్రపతి నిలయంలో సెల్ఫీ దిగుతున్న విద్యార్థులు

బొల్లారం: బొల్లారంలోని రాష్ట్రపతి నిలయాన్ని రెండో రోజు 1998 మంది విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సెల్ఫీలు దిగుతూ సందడిగా గడిపారు.

ఆర్టీసీ బస్సు దహనం కేసులో ఇద్దరి అరెస్టు

రాంగోపాల్‌పేట్: జామై ఉస్మానియా ప్రాంతంలో నిలిపి ఉంచిన ఆర్టీసీ బస్సును దహనం చేసిన కేసులో ఇద్దరు విద్యార్థులను చిలకలగూడ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. బుధవారం ఉత్తర మండలం డీసీపీ సుమతి విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. హన్మకొండ ప్రాంతానికి చెందిన గోవింద్ నరేష్(29)ఉస్మానియా యూనివర్శిటీలో పీహెచ్‌డీ చేస్తూ ఎన్‌ఆర్‌ఎస్ హాస్టల్‌లో నివసిస్తున్నాడు. కరీంనగర్ జిల్లా గంగాధర మండలం, రాయలపల్లి గ్రామానికి చెందిన బెజ్జంకి అనిల్ (29) చాదర్‌ఘాట్‌లోని ఎంఎస్‌ఎస్‌ఎల్ కాలేజ్‌లో ఎల్‌ఎల్‌బీ తృతీయ సంవత్సరం చదువుతున్నాడు. గతనెల 21వ తేదీన ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగను పోలీసులు అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ఇద్దరు కలిసి జామై ఉస్మానియా ప్రాంతంలో నిలిపి ఉంచిన ఆర్టీసీ బస్సు (ఏపీ28 జడ్130)లికి వెళ్లి తమ వెంట తెచ్చుకున్న కిరోసిన్‌ను చల్లి నిప్పంటించారు. అటు తర్వాత ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ అక్కడి నుంచి వెళ్లిపోయారు. డ్రైవర్ కృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న చిలకలగూడ పోలీసులు దర్యాప్తు చేపట్టి సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను గుర్తించి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ సమావేశంలో గోపాలపురం ఏసీపీ శ్రీనివాసరావు, ఇన్‌స్పెక్టర్ కే శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

మాదిగ విద్యార్థుల వినూత్న నిరసన

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట మాదిగ విద్యార్థులు ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ అరెస్ట్‌ను నిరసిస్తూ వినూత్న నిరసన తెలిపారు. బుధవారం ఎంఎస్‌ఎఫ్ ఓయూ ఇన్‌చార్జి పల్లెర్ల సుధాకర్ నేతృత్వంలో మందకృష్ణ అరెస్ట్‌ను నిరసిస్తూ తాళ్లతో చేతులు కట్టుకొని, నోటికి నల్ల రిబ్బన్ ధరించి నిరసన వ్యక్తం చేశారు. మంద కృష్ణపై సీఎం కేసీఆర్ కక్షపూరిత ధోరణి విడనాడాలని డిమాండ్ చేశారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలి



బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఇటుక రాజు

రసూల్‌పురా: ఎస్సీ వర్గీకరణను ఏబీసీడీలుగా చేపట్టాలని అప్పటి కేంద్ర ప్రభుత్వానికి ఉషామెహ్రా కమిషన్ నివేదిక అందజేసి తొమ్మిదేళ్లు పూర్తయ్యిందని టీఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ తెలిపారు. అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న బీజేపీ ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపిందని అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం ఏలాంటి నిర్ణయం తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ అపాయింట్‌మెంట్ ఇప్పించాల్సిందిగా కోరుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, శాసనసభ్యులు లక్ష్మణ్‌ను బుధవారం రాజు కలసి వినతిపత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండో బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఎస్సీ వర్గీకరణ విషయమై శాసనసభ ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రప్రభుత్వానికి అందజేసిందన్నారు. ఈ కార్యక్రమంలో టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గడ్డ యాదయ్య, జాతీయ మహిళా అధ్యక్షులు నల్ల శివమాదిగ, హైదరాబాద్ ఇన్‌చార్జీ రాములు, ఇటుక గోపీ, అనిల్, రామారావు, ప్రశాంత్, రాజు, ధీరజ్ తదితరులు పాల్గొన్నారు.

పవర్ బోర్ పనులు ప్రారంభం



తిరుమలగిరిలో పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సాయన్న

బొల్లారం: కంటోన్మెంటు అభివృద్ధే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నట్లు కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న అన్నారు. బుధవారం తిరుమలగిరిలోని ఓల్డ్ డైరీఫాం కాలనీలో రూ.4.5 లక్షలతో చేపట్టే పవర్ బోర్ పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వ హయాంలో ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా అన్ని వార్డులలో పవర్ బోర్లు వెస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కంటోన్మెంట్‌లో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ వార్డు అధ్యక్షులు కె.బి.శంకర్‌రావు, బోయిన్‌పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ వినిత, టీఆర్‌ఎస్ నాయకులు శ్రీనివాస్, అలెగ్జాండర్, అశోక్, బాబురావు, నాగేందర్ పాల్గొన్నారు.

నాలా పనులు వెంటనే పూర్తి చేయాలి



ఆందోళన చేస్తున్న టీడీపీ, సీపీఎం నాయకులు

రాంగోపాల్‌పేట్: సికింద్రాబాద్ 31 నంబర్ బస్టాప్ ప్రాంతంలో చేపట్టిన నాలా పునర్ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని టీడీపీ, సీపీఎం నాయకులు ఆందోళన నిర్వహించారు. బుధవారం నాలా పనులు జరుగుతున్న ప్రాంతంలో ఆ పార్టీల నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మోండా డివిజన్ టీడీపీ అధ్యక్షులు గౌరిశంకర్ యాదవ్ మాట్లాడుతూ... దాదాపు రెండు నెలల క్రితం రూ.50లక్షల వ్యయంతో పనులు ప్రారంభించి గాలికి వదిలేశారని ఆరోపించారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. జీహెచ్‌ఎంసీలో అధికారులకు ఏ మాత్రం అవగాహన లేకుండానే పనులు చేస్తున్నారన్నారు. ప్రజలు బాధల గురించి వినతి పత్రాలు ఇచ్చినా, పత్రికల్లో కథనాలు వచ్చినా వారిలో చలనం రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడే బస్టాప్ ఉండటంతో ట్రాఫిక్ జామ్ అవుతోందన్నారు. వెంటనే అధికారులు స్పందించి పనులు చేపట్టకపోతే కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేష్, సాయికుమార్, వెంకటస్వామి, అప్పారావు, శ్రీనివాస్, బాబా, మధు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పడిపూజ



పడిపూజలో పాల్గొన్న బోర్డు ఉపాధ్యక్షుడు రామకృష్ణ

మారేడుపల్లి: కంటోన్మెంట్ ఐదో వార్డు మహేంద్రహిల్స్‌లోని రాజరాజేశ్వర ఆలయంలో ప్రధాన పూజారి వేణుమాధవ శర్మ ఆధ్వర్యంలో బుధవారం అయ్యప్పస్వామి పడిపూజను నిర్వహించారు. భక్తులతో పాటు బోర్డు ఉపాధ్యక్షుడు రామకృష్ణ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం భిక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు.

మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు



మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్ ఆకుల రూప

రాంగోపాల్‌పేట్: మోండా మార్కెట్ కార్పొరేటర్ ఆకుల రూప బుధవారం మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ నివాసానికి వెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... కార్పొరేటర్లు ప్రజలకు మరింత చేరువై సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు ఆకుల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిపై దాడి చేసిన నిందితుల అరెస్టు



నిందితులను చూపిస్తున్న డీసీపీ సుమతి

రాంగోపాల్‌పేట్: ద్విచక్ర వాహనం పరస్పరం ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తిని తీవ్రంగా గాయపరిచిన ముగ్గురు వ్యక్తులను చిలకలగూడ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. బుధవారం సికింద్రాబాద్‌లోని డీసీపీ కార్యాలయంలో గోపాలపురం ఏసీపీ శ్రీనివాసరావు, ఇన్‌స్పెక్టర్ కావేటి శ్రీనివాస్‌తో కలిసి విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. సికింద్రాబాద్ సీతాఫల్‌మండి ప్రాంతానికి చెందిన నరేష్ ప్రైవేటు ఉద్యోగి. గతేడాది జనవరి 19వ తేదీన విధులు ముగించుకుని ఇంటికి వెళ్లే క్రమంలో చిలకలగూడ పెట్రోల్‌బంక్ సమీపంలోని పాన్‌షాపు వద్దకు రాగానే నామాలగుండు ప్రాంతానికి చెందిన వినయ్‌గౌడ్ (23) అనే వ్యక్తి వాహనాన్ని ఢీకొట్టాడు. దీంతో తన వాహనానికి జరిగిన నష్టానికి రూ.1000 చెల్లించాలని వినయ్ డిమాండ్ చేశారు. తన వద్ద అంత డబ్బులేదని క్షమాపణలు చెప్పాడు. ఈ క్రమంలో ఇరువురి మధ్య వాగ్వాదం జరగడంతో వినయ్‌గౌడ్ ఆ విషయాన్ని తన సోదరుడు విక్రాంత్‌గౌడ్‌కు ఫోన్‌లో తెలిపాడు. వెంటనే అతను తన స్నేహితుడైన వినయ్‌కుమార్‌ను తీసుకుని చిలకలగూడకు వెళ్లి ముగ్గురు కలిసి నరేష్‌పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. వెంటనే స్థానికులు 108కు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి అతడిని ఆస్పత్రికి తరలించారు. తీవ్ర గాయాలపాలైన వ్యక్తి పూర్తిగా కోలుకునేందుకు సుమారు 15 రోజుల సమయం పట్టింది. ఆ తర్వాత బాధితుడు చిలకలగూడ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో 108కు సమాచారం ఇచ్చిన వ్యక్తి ఫోన్ నంబర్ సహాయంతో నిందితులను గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకుని విచారించగా తామే దాడికి పాల్పడినట్లు ఒప్పుకున్నారు. దీంతో నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టీవీలో ఇవ్వదలచుకుంటే సంప్రదించండి. 9912220378
సాక్షి క్లాసిఫైడ్స్
రియల్ ఎస్టేట్, ఎడ్యుకేషన్, ఆటోమొబైల్స్, సర్వీసెస్, బిజినెస్ ఆఫర్, హెల్త్‌కేర్, జాబ్స్ మొదలగు అన్ని రకముల క్లాసిఫైడ్స్ ప్రకటనల కొరకు సంప్రదించండి 9010299013

మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..

పెద్దఅంబర్‌పేట:	94404 58155
హయత్‌నగర్:	97053 47240
తుర్కయంజాల్:	72878 70033
ఇబ్రహీంపట్నం:	94407 79512
ఇబ్రహీంపట్నం రూరల్:	97054 54553
యాచారం:	97053 47281
మంచాల:	96520 05350



ఉపాధి హామీ మేట్లను తొలగించొద్దు

ఎంపీడీఓ అనిల్‌కుమార్‌కు వినతి



ఎంపీడీఓకు వినతిపత్రం ఇస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నేతలు

ఇబ్రహీంపట్నం: జాతీయ ఉపాధి హామీ పథకం మేట్లను తొలగించే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీఓ అనిల్‌కుమార్‌కు బుధవారం వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సీహెచ్ జంగయ్య, మండల అధ్యక్షుడు మహేందర్, కార్యదర్శి పి. జంగయ్య మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో పనిచేసే కూలీలను గ్రూపులుగా విభజించి వారి చేత పని చేయించడంలో మేట్ల పాత్ర చాలా కీలకమైందన్నారు. కూలీలకు సూచనలిస్తూ పనిచేసే మేట్ల వ్యవస్థను తీసివేయాలని ప్రభుత్వం నిర్ణయించడం దారుణమన్నారు. మేట్ల తొలగింపు జీఓ 1958ను ఉపసంహరించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు జగన్, బాలమణి, యాదగిరి, రాజు, సురేష్, గణేష్ పాల్గొన్నారు.

ప్రయాణం.. జర పైలం

- ఏళ్లు గడుస్తున్నా మారని లింకు రోడ్లు
- కంకర తేలి, గుంతలు పడిన రహదారులు
- ఇబ్బందులు పడుతున్న గ్రామీణ ప్రజలు
- పట్టించుకోని అధికారులు

ప్రజల సౌకర్యార్థం కోసం రూ.కోట్లల్లో ఖర్చుపెట్టి నిర్మించిన లింకు రోడ్లు నేడు దయ్యనీయ స్థితిలో ఉన్నాయి. రోడ్లన్నీ గుంతలు పడి, కంకర తేలి ప్రమాదకరంగా మారాయి. ప్రస్తుతం ఆ రోడ్లపై ప్రయాణించాలంటే వాహనదారులు జంకుతున్నారు.

మంచాల:



కంకర తేలిన బుగ్గ తండా-ఎల్లమ్మ తండా రోడ్డు



గుంతలమయంగా నోముల- ఆగాపల్లి రోడ్డు

గత పదిహేను సంవత్సరాల క్రితం ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల మరమ్మతులకు శ్రీకారం చుట్టింది. అదే విధంగా దూర ప్రాంత గ్రామాలను కలుపుతూ లింకు రోడ్లను కూడా నిర్మాణం చేసింది. ప్రధానంగా పటేల్ చెరువు తండా-ఐదుదోనల తండా, బుగ్గ తండా-ఎల్లమ్మ తండా, నోముల-ఆగాపల్లి, లింగం పల్లి-తాళ్ల పల్లి గూడ,రంగాపూర్-జలాల్ మీయ పల్లె, జాపాల్-గున్‌గల్, కాగజ్ ఘట్-మంచాల, బండలేమూర్-పోర్లగడ్డ తండా ఇలా మండలంలో గ్రామాలను కలుపుతూ రోడ్లను నిర్మాణం చేశారు. ఈ రోడ్ల నిర్మాణం ద్వారా పదుల కిలో మీటర్ల దూరం ప్రయాణం చేసి చేరుకోవల్సిన గ్రామాలు కేవలం నాలుగైదు కిలో మీటర్ల దూరంలో చేరుకునే అవకాశం ఏర్పడింది. నల్గొండ, రంగారెడ్డి జిల్లాల సరిహద్దు గ్రామాలను కలుపుతూ ఏర్పాటు చేయడంతో ప్రజలకు ఎంతో ఉపయోగంగా మారాయి. కానీ ఆ రోడ్లకు నేటికీ మరమ్మతులు చేయకపోవడంతో కంకర తేలి, గుంతలమయంగా మారాయి. కనీసం ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లలేని దుస్థితి నెలకొంది. కొన్ని చోట్ల వర్షాలకు వర్రెలు కొట్టి రోడ్లు రాకపోకలకు ఇబ్బందిగా మారాయి. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు దృష్టి సారించి రోడ్లను పర్యవేక్షించి నిధులు మంజూరు చేసేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

నిధులు మంజూరు చేయాలి



నోముల-ఆగాపల్లి లింకు రోడ్లు ప్రజలకు చాలా ఉపయోగంగా ఉంటుంది. నోముల నుంచి మాల్, యాచారం వంటి గ్రామాలకు వెళ్లాలంటే తిరిగి ఇబ్రహీంపట్నం మీదుగా వెళ్లాలి. ఆగాపల్లి మీదుగా ఎంతో దగ్గర, సులభతరంగా ఉంటుంది. ఈ లింకు రోడ్డు పాడైపోయి ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలి.

– రంజిత్ కుమార్, నోముల

రాకపోకలకు ఇబ్బందిగా మారింది



మండలంలో ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. లింకు రోడ్ల మరమ్మతుల కోసం ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలి. గ్రామీణ ప్రాంతాల్లో తండాలను, చిన్న గ్రామాలను కలుపుతూ ఎంతో సౌకర్యవంతంగా ఉన్న ఈరోడ్లను ప్రభుత్వం పట్టించుకోక పోవడం దారుణం. ప్రభుత్వం స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలి.

– వస్పరి కుమార్, ఆరుట్ల

న్యూస్ బాక్స్

వైద్య శిబిరానికి విశేష స్పందన



వైద్యపరీక్షలు చేస్తున్న వైద్యులు

ఇబ్రహీంపట్నం: 60 సంవత్సరాలు పైబడిన బీపీఎల్ కుటుంబాల వారికి బుధవారం స్థానిక ప్రభుత్వాస్పత్రిలో నిర్వహించిన మెడికల్ క్యాంపునకు 52 మంది హాజరై పరీక్షలు చేయించుకున్నారు. వనస్థలిపురం ఏరియా ఆస్పత్రి నుంచి 8 మందితో కూడిన ప్రత్యేక వైద్య బృందం వీరికి పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ఎంపీపీ మర్రి నిరంజన్‌రెడ్డి, ఎంపీడీఓ అనిల్‌కుమార్, కౌన్సిలర్ ఆకుల యాదగిరి, ఐకేపీ ఏపీఎం రవీందర్, వైద్యులు సుదీర్, లక్ష్మి, ప్రవీణ్, ధీరాజ్, అభిషేక్ శర్మ, శివశంకర్, వికాస్ పాల్గొన్నారు.



పొల్కంపల్లి ఎస్సీ కాలనీలో పాడైన బోరును బాగుచేయక వదిలేశారు. దీంతో కాలనీవాసులు తాగునీటి కోసం ఇబ్బందులు పడతున్నారు. *- ఇబ్రహీంపట్నంరూరల్:*

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9440779512

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి



క్రికెట్ కిట్టు అందజేస్తున్న కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి

పెద్దఅంబర్‌పేట: యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని నియోజకవర్గం టీఆర్ఎస్ ఇన్‌చార్జి కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం లష్కర్‌గూడ గ్రామానికి చెందిన యువకులకు బుధవారం కేసీఆర్ (కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి) ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో గ్రామీణ ప్రాంతాల్లోని యువకులు క్రీడలపై నిరాసక్తి చూపుతున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వ హయాంలో గ్రామీణ క్రీడలకు ప్రాధాన్యత పెరిగిందన్నారు. క్రీడల్లో రాణించే యువకులకు ప్రభుత్వం ప్రోత్సాహాన్ని అందిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మూల కిరణ్‌గౌడ్, సీక సాయిగౌడ్, సుర్వి వెంకటేష్, యువకులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలని వినతి



ఎమ్మెల్యేను కలిసిన రాయపోల్ గ్రామస్తులు

ఇబ్రహీంపట్నం : రాయపోల్ గ్రామ హరిజనవాడ నుంచి మందగూడెం వరకు రోడ్డు సరిగా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో శ్రీధర్, చంద్రశేఖర్‌రెడ్డి, అంజిరెడ్డి, బాల్‌రెడ్డి, జంగారెడ్డి, రవీందర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి ఉన్నారు.

లోకల్ వాయిస్

ఫసల్ బీమా గడువు పెంచాలి



కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం అందిస్తున్న ఫసల్‌బీమా యోజన పథకం గడువు పొడగించాలి. పంటల రక్షణ కోసం తీసుకొచ్చిన ఈ పథకం గత సంవత్సరం 25 శాతం కూడ సద్వినియోగం చేసుకోలేదు. రైతులు సద్వినియోగం చేసుకోవడానికి అధికారులు ప్రచారం చేయాలి. ముగిసిన గడువు పొడగిస్తే రైతులకు మేలు చేసిన వారవుతారు.

– గంట రాంరెడ్డి, పొల్కంపల్లి రైతు

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టీవీలో ఇవ్వదలుచుకుంటే సంప్రదించండి.
కిరణ్‌కుమార్
9912220386

కూరగాయల ధరలు

టమాట	రూ.10
బెండకాయ	రూ.40
ఆలుగడ్డ	రూ.20
బీరకాయ	రూ.40
కాకరకాయ	రూ.40
చిక్కుడుకాయ	రూ.50
క్యాబేజీ	రూ.40
దొండకాయ	రూ.30
చామగడ్డ	రూ.40
పచ్చిమిర్చి	రూ.40

చిల్లర దుకాణాల్లో ధరల్లో కొంత మార్పు వుంది.

ఆస్పత్రి సమాచారం

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం ప్రభుత్వాస్పత్రిలో గురువారం డా.హరినాథ్ విధులను నిర్వర్తించనున్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓపీ పరీక్షలు నిర్వహించనున్నారు.

గ్యాస్ సమాచారం

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నంలోని భారత్ వంట గ్యాస్‌ను బుక్ చేసుకున్న వారికి మూడు రోజుల్లో సిలిండర్లను పంపిణీ చేస్తున్నట్లు డీలర్ వసంత తెలిపారు. ఏజెన్సీ వద్దకు వచ్చి బుక్ చేసుకుంటే ఒక్కరోజులోనే ఇస్తున్నట్లు తెలిపారు. గ్యాస్ బుకింగ్‌కు 9440156789ను సంప్రదించాలన్నారు.

గ్రామాభివృద్ధికి సహకరించాలి

మంచాల: గ్రామాభివృద్ధికి ప్రజలందరూ పూర్తి సహకారం అందించాలని జాపాల సర్పంచ్ నాగరాజు అన్నారు. బుధవారం జాపాల గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు నిర్వహించిన గ్రామ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఇంటికి మరుగు దొడ్డి తప్పక ఉండాలన్నారు. అదే విధంగా గ్రామంలో కొనసాగుతున్న ఈజీఎస్, హరితాహారం, పౌష్టికాహారం పథకాలపై గ్రామ సభలో చర్చించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్, సీసీ సుజాత పాల్గొన్నారు.

సామాజిక బాధ్యతతో విధులు నిర్వర్తించాలి



పోలీసులను సన్మానిస్తున్న సర్పంచ్

ఇబ్రహీంపట్నంరూరల్: సామాజిక బాధ్యతతో విధులు నిర్వర్తిస్తే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని ఎంపీ పటేల్‌గూడ సర్పంచ్ పొట్టి రాములు అన్నారు. ఆదిబట్ల పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా పనిచేస్తున్న కృష్ణంరాజుకు సీఐగా ప్రమోషన్ రావడంతో బుధవారం ఘనంగా సన్మానించారు. ఆయనతో పాటు సీఐ గోవింద్‌రెడ్డి ఉన్నారు. కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి



ఇబ్రహీంపట్నం : నివాళులర్పిస్తున్న టీఆర్ఎస్ నాయకులు



ఆరుట్ల పాఠశాలలో నివాళులర్పించిన ఉపాధ్యాయులు



అవార్డు అందుకుంటున్న భిక్షపతి

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

ఇబ్రహీంపట్నం : మొదటి మహిళ ఉపాధ్యాయురాలు, సామాజిక విప్లవకారిని సావిత్రి బాయిపూలే జయంతిని ఇబ్రహీంపట్నంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పక్షాలు, విద్యార్థి సంఘాల నేతలు, టీమాస్ ఫోరం నాయకులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక ఎంపీ క్యాంపు కార్యాలయంలో టీఆర్ఎస్ నాయకులు ఈసీ శేఖర్‌గౌడ్, శ్రీహరి, గణేష్, స్వామి, అరవింద్, అజయ్, మహేష్ పాల్గొన్నారు.

టీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో....

టీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో స్థానిక వసుంధర మహిళ జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు రాజ్‌కుమార్, జేర్కొని రాజు, భగీరథ్, శేఖర్, మహేశ్, నరేష్, చందు, వెంకటేష్, ప్రదీప్ పాల్గొన్నారు.

టీ-మాస్ ఆధ్వర్యంలో...

ప్రజా సంఘాల ఐక్యవేదిక(టీమాస్) పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక డాగ్‌బంగ్లాలో, మండల స్థాయిలో స్థానిక పాషనరహరి స్మారక కేంద్రంలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఆ సంఘం జిల్లా నాయకులు అరుణ్‌కుమార్, సామేల్, శేఖరచారి, చంద్రకాంత్, పురుషోత్తం, ఉదయ్, ఎల్లేష్, రవీందర్, బుగ్గరాములు, ప్రభాకర్, జంగయ్య, సంజీవరెడ్డి, సరేందర్, జగన్ పాల్గొన్నారు.

బీవీఎఫ్ ఆధ్వర్యంలో....

స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద సావిత్రి బాయి పూలే చిత్రపటాన్ని ఏర్పాటు చేసి బీవీఎఫ్ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గ్యార జగన్, రాములు, బాబు, శివకుమార్, కొండ్రు కరుణాకర్, మహేష్, శ్రీనివాస్, నాగేష్ పాల్గొన్నారు.

ఆశ్రిత డిగ్రీ కళాశాలలో...

ఆశ్రిత డిగ్రీ మహిళా కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతిని నిర్వహించారు. టీఎస్‌యూటీఎఫ్ నాయకురాలు కల్పన, స్టాలిన్, దయాకర్ పాల్గొన్నారు.

మహిళా ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో..

మంచాల: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి సావిత్రిబాయి పూలే అని మంచాల ఎంపీపీ గుండెమోని జయమ్మ, జెడ్పీటీసీ మహిపాల్ అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గిరిజన బాలిక హాస్టల్‌లో బుధవారం జాతీయ మహిళా ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. సావిత్రి బాయి పూలే జయంతి రోజును జాతీయ మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని జాతీయ మహిళ ఉపాధ్యాయ ఫోరం రాష్ట్ర కన్వీనర్ ఎం. సంయుక్త డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దన్నె భాషయ్య, జాతీయ మహిళ ఉపాధ్యాయుల ఫోరం జిల్లా కన్వీనర్ కల్పన, కో-కన్వీనర్ విజయలక్ష్మి, నాయకులు సుగంధ, సుమలత, స్వాతి, రమాదేవి, సుధారాణి, మాధురి, శైలజ, లక్ష్మి, అమృత, గిరిజారాణి, విశారద, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆంజనేయులు, గాలయ్య, మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శి అజ్మత్‌ఖాన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఆరుట్లలో....

ఆరుట్ల ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. అనంతరం ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

నోములలో....

నోముల గ్రామంలో టీమాస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రజింత్‌కుమార్, శివకుమార్ నాయకులు పాల్గొన్నారు.

పలు ప్రభుత్వ పాఠశాలల్లో

యాచారం: మండల పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నల్లవెల్లి ఉన్నత పాఠశాలలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో, కస్తూర్బాగాంధీ విద్యాలయంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో, సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. కొత్తపల్లి ప్రాథమిక ఎ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో చందునాయక్, జంగయ్య, శివకుమార్ పాల్గొన్నారు.

పూలే అవార్డు అందుకున్న భిక్షపతి

ఇబ్రహీంపట్నం : సావిత్రిబాయిపూలే అవార్డును బజారు భిక్షపతి బుధవారం అందుకున్నారు. సావిత్రిబాయి పూలే ప్రజా సంక్షేమ సంఘం ఈ అవార్డుకు ఆయనను ఎంపికచేసింది. హన్మకొండలోని అంబేద్కర్ ఆడిటోరియంలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో భిక్షపతిని సన్మానించి, ప్రశంసాపత్రాన్ని, అవార్డును ఆ సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షుడు క్రిష్ణమూర్తి అందజేశారు. ఎల్మినేడు గ్రామానికి చెందిన భిక్షపతి ఇబ్రహీంపట్నం డిపోలో ఆర్టీసీ కండక్టర్‌గా పనిచేస్తూ సమాజ సేవలో తన వంతు పాత్ర పోషిస్తున్నాడు.

దళితులపై దాడులను అరికట్టాలి: టీమాస్

మంచాల: దళితులపై దాడులను పాలక ప్రభుత్వాలు అరికట్టాలని టీమాస్, అంబేద్కర్ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం జాపాలలో వారు విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర సర్కార్ అగ్రవర్ణాల కొమ్ము కాస్తుందని విమర్శించారు. దేశంలో నిత్యం ఏదో ఒక్క చోట దళితులపై దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. ముంబైలో భీమా-కోరేగావ్ సంఘటన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మనువాద రాజకీయాలు నడుపుతూ దేశంలో దళితులను అణదొక్కే విధంగా పాలక వర్గాలు వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకుడు ఆవుల మల్లేష్, టీమాస్ జిల్లా నాయకులు సీహెచ్ సంజీవ, మండల నాయకులు కుకుడాల పాపిరెడ్డి, లింగంపల్లి ప్రభాకర్, ఆశ్వల బాలరాజు, అంబేద్కర్ సంఘం నాయకులు జంగయ్య, శంకర్, జలధర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీమాస్ నాయకులు

ప్రజలు లేక వెలవెలబోయిన గ్రామసభలు



తుర్కయంజాల్ : వెలవెలబోయిన గ్రామసభ

తుర్కయంజాల్: గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దుతానని తుర్కయంజాల్ సర్పంచ్ కొత్తకుర్మ మంగమ్మ అన్నారు. బుధవారం అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తుర్కయంజాల్ గ్రామ పంచాయితీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్శి తేజ్‌సింగ్‌నాయక్ గ్రామ ఆదాయ, వ్యయాలను చదివి వినిపించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ చెవుల దశరథ్, వార్డు సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్తకుర్మ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి వేదిక కావాల్సిన గ్రామసభలు ప్రజలు లేక వెలవెలబోతున్నాయి. దీర్ఘకాలికంగా పరిష్కారం కాని సమస్యలను ఆయా గ్రామాల ప్రజలు గ్రామసభలో ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకోని వచ్చి పరిష్కారించుకోవడానికి గ్రామసభలు గతంలో సరైన వేదికలుగా ఉండేవి. బుధవారం తుర్కయంజాల్‌లో ఏర్పాటు చేసిన గ్రామసభలో ప్రజలు లేక గ్రామసభ వెలవెలబోయింది. కనీసం 20 మంది కూడా హాజరు కాకపోవడంతో సమస్యల ప్రస్తావనే రాకుండా పోయింది.

కుర్మిద్ద గ్రామంలో...

యాచారం: మండల పరిధిలోని కుర్మిద్ద గ్రామంలో బుధవారం గ్రామ సభ జరిగింది. సర్పంచ్ విజయనాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో పలు అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కేసీఆర్‌కు తగిన గుణపాఠం చెబుతాం



ధర్నా నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

యాచారం: ఎస్సీ రిజర్వేషన్ ఏబీసీడీ వర్గీకరణకు కృషి చేయక పోతే సీఎం కేసీఆర్‌కు తగిన గుణపాఠం చెబుతామని ఎమ్మార్పీఎస్ నాయకులు హెచ్చరించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అరెస్టును నిరసిస్తూ బుధవారం ఎమ్మార్పీఎస్ నాయకులు యాచారం తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. కార్యక్రమంలో నాయకులు జోగు యాదయ్య, జోగు అంజయ్య, శ్రీకాంత్, మస్కు నర్సింహ, ప్రవీణ్‌కుమార్, బద్రీ, లింగం పాల్గొన్నారు. ఎమ్మార్పీఎస్ ధర్నాకు మద్దతుగా దెంది రాంరెడ్డి, షేక్ దావుద్ పాల్గొన్నారు.

సానుకూలంగా వ్యవహరించాలి: ఎమ్మార్పీఎస్

మంచాల: ఎస్సీ వర్గీకరణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సానుకూలంగా వ్యవహరించాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఏర్పుల మల్లేష్ మాదిగ డిమాండ్ చేశారు. బుధవారం తహసీల్దార్ సుచరితకు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు శివ కృష్ణ ,ఎంఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రవి, మండల ఉపాధ్యక్షుడు లింగం, సడివల కుమార్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



కృష్ణకాంత్ పార్కులో రాజకీయ కార్యకలాపాలపై ఫిర్యాదు

బంజారాహిల్స్: వెంగల్‌రావునగర్ డివిజన్‌లోని కృష్ణకాంత్ పార్కులో కొంత మంది జీహెచ్‌ఎంసీ ప్రజాప్రతినిధులు సొంత కార్యక్రమాలు నిర్వహిస్తూ పార్కును రాజకీయ పార్టీలకు కేంద్రంగా మారుస్తున్నారని ఆరోపిస్తూ సెంట్రల్ జోనల్ కమిషనర్ రఘు ప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు. దానివల్ల సందర్శకులతో పాటు వాకర్లు, సీనియర్ సిటిజన్లు ఆహ్లాదాన్ని కోల్పోతున్నారని సంబంధిత ప్రజాప్రతినిధులపై చర్యలు తీసుకోవాలంటూ వందలాది మంది సీనియర్ సిటిజన్లు, వాకర్లు, సందర్శకులు బుధవారం ఆయన వినతిపత్రం అందజేశారు. గత నెల 31న రాత్రి, ఈ నెల 1న స్థానికంగా కొందరు ప్రజాప్రతినిధులు బలవంతంగా వాకర్లను ఆపుతూ, సందర్శకులను ఇబ్బందులకు గురి చేస్తూ న్యూ ఇయర్ కేక్‌లు కట్ చేసి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడటం వల్ల అనేక మంది ఇబ్బందులకు గురయ్యారని ఆరోపించారు. పార్కులో రచ్చరచ్చ చేశారని దుయ్యబట్టారు. మరోసారి ఇలాంటి చర్యలకు పాల్పడకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. పబ్లిక్‌పార్కులను ప్రైవేట్‌ఫంక్షన్లకు వాడుతున్న ప్రజాప్రతినిధులపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఈ విషయాన్ని మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్తున్నామన్నారు. సీనియర్ సిటిజన్లు కృష్ణ, బాలసత్తి, అంజయ్య, జనార్ధన్ తదితరుల ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు.



జీహెచ్‌ఎంసీ జెడ్‌సీ రఘు ప్రసాద్‌కు ఫిర్యాదు చేస్తున్న సీనియర్ సిటిజన్లు

కాలుష్యపు కోరల్లో కొత్త చెరువు

- చెరువులోకి చేరుతున్న మురుగు
- పరిసరాల్లో చెత్త డంపింగ్
- వెదజల్లుతోన్న దుర్వాసన
- తప్పని దోమలు, ఈగల బెడద
- ఆందోళనలో చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు

జూబ్లీహిల్స్: విశ్వనగరం అంటూ ఊదరగొడుతూ ప్రజలను మాయ చేస్తున్న మన నాయకులు, అధికారులకు ఈ చెరువు కనిపించదు.. చుట్టుపక్కల వారి గోస వినిపించదు. నగరం నడిబొడ్డులో చుట్టూ హైటెక్ భవనాల మధ్య కొలువుదీరిన షేక్‌పేట డివిజన్‌లోని కొత్త చెరువు మురుగుతో కంపుకొడుతోంది. కాలుష్యకాసారంగా మారి దుర్వాసన వెదజల్లుతోంది. ఒకప్పుడు మంచినీటితో చేపలు, పక్షులతో కళకళలాడిన ఈ చెరువు మానవ నిర్లక్ష్యంతో దుర్గంధంతో మురికిగుంటగా మారిపోయింది. అప్పట్లో చుట్టుపక్కల దశాబ్దాలుగా ఉంటున్న పలు గంగపుత్రుల కుటుంబాలకు ఈ చెరువు ఆదాయ వనరుగా ఉండేది. ప్రతి ఏడాది భారీసంఖ్యలో చేపలు పడుతూ జీవనం సాగించేవారు. కాని నేడు అదంతా ఒక గతంగా మారిపోయింది.



చెరువు పక్కన చెత్త కుప్పలు



కాలుష్యకాసారంగా మారిన కొత్త చెరువు

శాపంగా మారిన నగరీకరణ...

రెండు దశాబ్దాలుగా వేగంగా సాగుతున్న అర్బనైజేషన్ చెరువులకు శాపంగా మారింది. అడ్డదిడ్డంగా విస్తరణ, పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన అపార్ట్‌మెంట్లు చెరువులకు ముప్పుగా మారిపోయాయి. ముఖ్యంగా జూబ్లీహిల్స్, ప్రశాసన్‌నగర్, అంబేద్కర్‌నగర్, సినోర్‌వ్యాలి తదితర ప్రాంతాల నుంచి నిత్యం వచ్చే మురుగు చెరువులో కలుస్తోంది. దీనిని నియంత్రించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో అడ్డుఅదుపు లేకుండా చెరువు కాలుష్య కోరల్లో చిక్కుకుంది. అంతేకాకుండా నగరంలోని పలు ప్రాంతాల్లో చెత్తను సేకరించి చెరువు పరిసరాలను డంపింగ్ యార్డ్‌గా మార్చేస్తున్నారు. చెత్త, మురుగు సహజీవనంతో మరిన్ని సమస్యలు ఏర్పడుతున్నాయి. ఎక్కడ రోగాల బారిన పడతామోనని పరిసర ప్రాంతాలో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



చెరువులో కలుస్తున్న మురుగునీరు

సాఫ్ట్‌వేర్ కంపెనీలకు దత్తత ఇస్తే బాగుంటుంది



స్కై స్క్రాపర్లు, ఎలివేటెడ్ ఎక్స్‌ప్రెస్‌వేలు. మల్టిలెవెల్ ఫ్లైవోవర్లు అంటూ ఊదరగొట్టే మన పాలకులు వీటి దుష్ఫలితాలు పట్టించుకోకపోవడంతో నగరం కాలుష్య కోరల్లో చిక్కుకుంది. ముఖ్యంగా జీవవైవిద్యంతో అలరారే మన చెరువులు మురుగు గుంటలుగా మారిపోయాయి. సరైన డ్రైనేజీ వ్యవస్థలు ఏర్పాటు చేయడం, మురుగునీటిని ఎప్పటికప్పుడు ఫిల్టర్ చేసి వదలడం ద్వారా ఫలితం ఉంటుంది. అలాగే చుట్టు పక్కల ఉన్న సాఫ్ట్‌వేర్ కంపెనీలతో మాట్లాడి చెరువులను దత్తత ఇస్తే మంచి ఫలితం ఉంటుంది. సీఎస్ఆర్ కింద వారు శ్రద్ధతో చెరువును పరిశుభ్రం చేసి పచ్చదనంతో నిర్వహించే అవకాశం ఉంది. అడ్డగోలుగా మురుగు వదిలేయకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాల్సిన అవసరముంది. దీని కోసం 'సోషల్ వాచ్‌డాగ్' సంస్థల సేవలు వినియోగించుకోవాలి.

–పురుషోత్తంరెడ్డి, పర్యావరణ ఉద్యమకారుడు

దుర్గంధం వెదజల్లుతోంది



చెరువులోకి నిరంతరంగా మురుగునీరు వచ్చి చేరుతోంది. ముఖ్యంగా జూబ్లీహిల్స్ కొండల్లో నుంచి వచ్చే మురుగు చెరువులో కలుస్తోంది. తిరిగి చెరువు నుంచి అవుట్‌ఫ్లో లేకపోవడంతో నీరు నిలువ ఉంటుంది. చుట్టుపక్కల తీవ్రమైన దుర్గంధం వెదజల్లుతోంది. ఇక దోమల బెడద వర్ణణాతీతంగా ఉంటుంది. ప్రభుత్వాలకు ఎలాగూ చేత కాదు కాబట్టి సమీపంలోని ఏదైనా సాఫ్ట్‌వేర్ సంస్థను ఎంపిక చేసి అప్పగిస్తే వారు బాగుచేసి నిర్వహించే అవకాశం ఉంది.

– కంది మోహన్‌రెడ్డి, బీజేపీ నేత, షేక్‌పేట

న్యూస్ బాక్స్

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌కే పట్టం: వారాల

శ్రీనగర్‌కాలనీ: కాంగ్రెస్‌కు కొత్త సంవత్సరంలో కొత్త నీరు చేరి పార్టీ మరింతగా బలోపేతమవుతుందని టీపీసీసీ కార్యదర్శి వారాల జగదీశ్వరరావు అన్నారు. బుధవారం ఎల్లారెడ్డిగూడలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలు, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించకపోవడం, దళితుల పట్ల చిన్నచూపు లాంటి అంశాలను ప్రజలు గమనించారని, కాంగ్రెస్ పార్టీ పట్ల ఆకర్షితులవుతున్నారని అన్నారు. రేవంత్‌రెడ్డి రాకతో పార్టీలోని యువత హర్షిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

కమలానగర్ బస్తీ నాయకుడు మృతి



వెంకటయ్య (ఫైల్)

రహమత్‌నగర్: ఎస్పీఆర్ హిల్స్ కమలానగర్ బస్తీ నాయకుడు వెంకటయ్య(58) అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం రాత్రి మృతి చెందాడు. సమాచారం అందుకున్న స్థానిక కార్పొరేటర్ షఫీ, టీఆర్ఎస్ నేతలు ఎక్బాల్, నాయకులు సాయిలు, నాగరాజు, అశోక్, యాదగిరి, నాగరాజు, జ్ఞానేశ్వర్, గ్యారే నాగరాజు, ఎమ్మార్పీఎస్ నాయకుడు జగన్ తదితరులు మృతదేహానికి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబానికి ప్రభుత్వపరంగా ఆదుకుంటామని కార్పొరేటర్ షఫీ హామీ ఇచ్చారు.

ప్రభుత్వ పాఠశాల చిన్నారులకు వైద్య పరీక్షలు

వెంగళరావునగర్: బస్తీల్లో నివసించే ప్రతి చిన్నారి క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని పలువురు ప్రభుత్వ వైద్యశాల డాక్టర్లు తెలిపారు. డివిజన్ పరిధిలోని జవహర్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం శ్రీరామ్‌నగర్ ప్రభుత్వ వైద్యశాలకు చెందిన వైద్యులు విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు కళ్లు, ముక్కు, గొంతు, దంత, చెవి పరీక్షలతో పాటు సాధారణ రోగాలకు పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రాష్ట్రీయ బాల స్వాస్థ్ (ఆర్‌బీఎస్‌కె) ప్రోగ్రామ్‌ను జవహర్‌నగర్ పాఠశాలలో ఏర్పాటు చేశామని తెలిపారు. ఎవరికైనా రోగాలు ముదిరాయని తెలిస్తే వారిని అదనపు చికిత్సల కోసం నీలోఫర్ ఆసుపత్రికి పంపనున్నామన్నారు.డాక్టర్లు వెంకటేశ్వర్లు, రాజేశ్వరిలు వైద్య పరీక్షలు చేశారు.



జవహర్‌నగర్‌లోని పాఠశాల విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలి: బాబా

వెంగళరావునగర్: డివిజన్‌లో ఎక్కడా చెత్త చెదారం నిల్వ ఉండటానికి వీలులేదని జీహెచ్‌ఎంసీ నగర డిప్యూటీ మేయర్ బాబా ఫసీయుద్దీన్ చెప్పారు. బోరబండ డివిజన్ భరత్‌నగర్‌బస్తీలో బుధవారం ఆయన జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్, శానిటేషన్ అధికారులతో కలిసి పర్యటించారు. ఇందులో భాగంగా స్థానికులు పలు సమస్యలను డిప్యూటీ మేయర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రతిరోజు పారిశుధ్య సిబ్బంది చెత్తను తొలగించడంలేదని, ఒకరోజు విధులకు వస్తే మరో రోజు కనిపించడం లేదన్నారు. వారాల తరబడి చెత్త నిల్వ ఉండటం వల్ల దోమలు చేరి రాత్రివేళల్లో నిద్ర రావడంలేదన్నారు. అలాగే ఇళ్లల్లోకి దుర్వాసన, ఈగలు, దోమల బెడద ఎక్కువగా ఉంటుందని వాపోయారు. స్పందించిన డిప్యూటీ మేయర్ శానిటేషన్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పటికప్పుడు అదనపు సిబ్బందిని పిలిపించి భరత్‌నగర్‌బస్తీలో ఉన్న చెత్తను, వ్యర్థాలను పూర్తిగా తొలగింపజేశారు. కార్యక్రమంలో అధికారులతో పాటు టీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కృష్ణమోహన్, నాయకులు పాల్గొన్నారు.



బోరబండలో డెబ్రీస్‌ను తొలగింపజేయిస్తున్న డిప్యూటీ మేయర్ బాబా

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న బోర్డు డెరెక్టర్ సుధాకర్

రహమత్‌నగర్: రికగ్నైజెడ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్(ఆర్ఎస్ఎంఏ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను పదవ తరగతి బోర్డు డెరెక్టర్ సుధాకర్ బుధవారం ఆవిష్కరించారు. అసోసియేషన్ అధ్యక్షుడు ఉమామహేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శి ప్రసాద్, ఉపాధ్యక్షులు దస్తగీర్ ఖాన్, సలీం జావేద్, నరసింహారావు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

పేదలకు తక్కువ ఖర్చుతో వైద్యం అందించాలి



మైహోం గ్రూప్ అధినేత డా. రామేశ్వర రావును సత్కరిస్తున్న డాక్టర్ ఫెమ్మిదాభాను

జూబ్లీహిల్స్: పేదలకు అతి తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం అందించేందుకు కార్పొరేట్ సంస్థలు మరింత చొరవ తీసుకుని ముందుకురావాలని, ఈ మేరకు ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని, ఇందులో భాగంగా తమ వంతు బాధ్యతగా పలు కార్యక్రమాలు చేపడుతున్నామని మైహోం గ్రూప్ చైర్మన్ డాక్టర్ జూపల్లి రామేశ్వరరావు పేర్కొన్నారు. యూసుఫ్‌గూడలోని ఫెమీ కేర్ ఆసుపత్రిలో మహా సిమెంట్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రిలో కొత్తగా ఏర్పాటు చేసిన అత్యాధునిక అల్ట్రాసౌండ్ స్కానింగ్ యంత్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఎండి డాక్టర్ ఫెమ్మిదాభాను ఆయనను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ సయ్యద్‌గౌస్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పద్మారావుగౌడ్‌ను కలిసిన సత్యాగౌడ్



వెంగళరావునగర్: వెనుకబడిన కులాల వారి సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని టీఆర్ఎస్ జూబ్లీహిల్స్ సీనియర్ నాయకుడు తీగెల సత్యాగౌడ్ అన్నారు. రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి టి.పద్మారావుగౌడ్‌ను బుధవారం ఆయన మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ధీర వనిత సావిత్రిబాయి పూలే



నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ కిలారి



ఎస్పీఆర్ హిల్స్‌లో....

జయంతి వేడుకల్లో నివాళులర్పించిన పలువురు నాయకులు

వెంగళరావునగర్: దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలేను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని స్థానిక కార్పొరేటర్ కిలారి మనోహర్ చెప్పారు. బీసీ చైతన్య వేదిక నగర మహిళా అధ్యక్షురాలు బి.రూప ఆధ్వర్యంలో కళ్యాణ్‌నగర్‌కాలనీ చౌరస్తాలోని కార్పొరేటర్ కార్యాలయంలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కార్పొరేటర్ మాట్లాడుతూ దురాచారాలు పెరిగి, మహిళలను తక్కువగా చూస్తున్న బ్రిటీష్ కాలంలో మహిళా సమస్యలపై ఎలుగెత్తి పోరాడిన వీరవనిత సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. మహిళలు చదువుకుంటేనే సమాజంలో గుర్తింపు, అభివృద్ధి లభిస్తుందని దేశ ప్రజలందరికీ చాటి చెప్పి, మహిళలకు చదువును నేర్పించిన తొలి గురువు ఆమె అని అన్నారు. ఆమె చూపిన బాటలో నేటి మహిళలు, యువత అందరూ నడవాని, అప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. బీసీ చైతన్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు వీరవల్లి శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షుడు యోగేందర్ చారి, వార్డుకమిటీ మెంబర్లు శంకర్ ముదిరాజ్, హరీష్, నాయకులు బుజ్జినాయక్, సాయి యాదవ్, సమద్, సత్యనారాయణ, కుటుంబరావు, వరలక్ష్మి, హేమ, వాణీ తదితరులు పాల్గొన్నారు. ఎన్ఆర్ఆర్‌పురం సైట్–1లో ఓబీసీ మహిళా నగర ప్రధాన కార్యదర్శి పి.బి.రాణి సురేష్ ఆధ్వర్యంలో పూలే జయంతి నిర్వహించారు.

రహమత్‌నగర్: అణగదొక్కబడుతున్న దళిత వర్గాల మహిళల అభ్యున్నతి కోసం సావిత్రి బాయి పూలే అందించిన సేవలు ఎనలేనివని టీ–మాస్ నేతలు కొనియాడారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఎస్పీఆర్ హిల్స్‌లో బుధవారం ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించారు. టీ–మాస్ నేతలు అశోక్, యాదగిరి జేపీ జ్ఞానేశ్వర్, శివశంకర్, భాగ్యరాజ్, శ్రీను, నరసింహాపాల్గొన్నారు.

సేవా పతకాలు సాధించడం అభినందనీయం



పోలీస్ పతకాలు సాధించిన సిబ్బంది, అధికారులతో యూసుఫ్‌గూడ బెటాలియన్ కమాండెంట్ శ్రీనివాసరావు

జూబ్లీహిల్స్: పోలీసుశాఖకు విశిష్టమైన సేవలు అందిస్తూ రాష్ట్ర ప్రభుత్వ సేవా పతకాలు సాధించడం అభినందనీయమని, సంతోషదాయకమని యూసుఫ్‌గూడ పోలీస్ బెటాలియన్ కమాండెంట్ వై. శ్రీనివాసరావు అన్నారు. బుధవారం బెటాలియన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పతకాలు సాధించిన పలువురు సిబ్బంది, అధికారులను ఆయన అభినందించారు. పతకాల సాధించిన వారు వీరే.

ముఖ్యమంత్రి సర్వోన్నత సేవా పతకం: బెటాలియన్ కమాండెంట్– వై.శ్రీనివాసరావు, **ఉత్తమ సేవా పతకం:** అసిస్టెంట్ కమాండెంట్–పీవీ.నారాయణ స్వామి, ఏఆర్ఎస్ఐ–బాలకృష్ణ, హెడ్ కానిస్టేబుల్–థామస్.సేవా పతకం: అసిస్టెంట్ కమాండెంట్ –డీవీ. నర్సింహరాజు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్స్– వి.ఏడుకొండలు, కే.బాలయ్య, రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్స్– ఎన్.నర్సయ్య, తసీపుల్లా, ఏఆర్ఎస్ఐ– టీ.శ్రీనివాసులు, చెట్ బహదూర్, హెడ్ కానిస్టేబుల్స్– వెంకటేశ్వర్లు, ఖలీల్ అహ్మద్, హరాక్‌సింగ్, మన్ బహదూర్.

ఎస్సీ వర్గీకరణకు మద్దతివ్వండి



డాక్టర్ లక్ష్మణ్‌కు వినతిని అందజేస్తున్న టీఎమ్మార్పీఎస్ నేత ఇటుకరాజు మాదిగ తదితరులు

శ్రీనగర్‌కాలనీ: ఎస్సీ వర్గీకరణ అంశంపై రెండు దశాబ్దాలుగా పోరాటం కొనసాగుతోందని, ఇందుకోసం దళితులు ప్రాణాలు కోల్పోతున్నారని, వర్గీకరణ అంశంపై సీఎం కేసీఆర్‌కు ప్రధాన మంత్రి అపాయింట్ ఇప్పించి మద్దతు ఇవ్వాలని తెలంగాణా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇటుకరాజు మాదిగ, యువసేన రాష్ట్ర అధ్యక్షుడు నల్లశివ బీజేపీ రాష్ట అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్‌ను కోరారు. బుధవారం ఆయన కార్యాలయంలో కలిసి సీఎం కేసీఆర్‌కు అపాయింట్‌మెంట్ ఇప్పించి, ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలపాలని వినతిని అందించారు. టీఆర్ఎస్ పార్టీ రెండవ బడ్జెట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా శాసనసభ ఏకగ్రీవ తీర్మాణం చేసి కేంద్రానికి పంపారని అన్నారు. పోరాటంలో భారతి మరణించిన రోజు సీఎం కేసీఆర్ ప్రధానమంత్రి మోదీతో చర్చించి వర్గీకరణకు దోహదపడతానని చెప్పారని వారు గుర్తుచేశారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డ యాదయ్య, పెబ్బ జీవమాదిగ, ఉష, రాజు, కొమ్మల రాజు, ఇటుక గోపీ, జాన్సన్ పాల్గొన్నారు.

ప్రభుత్వమే వేడుకలను నిర్వహించాలి: ప్రజాసంఘాలు



నాట్కో ప్రభుత్వ పాఠశాల టీచర్లను సన్మానిస్తున్న ప్రజాసంఘాల నేతలు

వెంగళరావునగర్: మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించడమే కాకుండా వేడుకలను సైతం నిర్వహించాలని యూటీఎఫ్ నాయకులు జితిన్ ప్రసాద్ చెప్పారు. జ్యోతిబాయి పూలే జయంతి వేడుకలు బోరబండ డివిజన్ ఎన్ఆర్ఆర్‌పురం సైట్–3లోని ప్రభుత్వ నాట్కో ఉన్నత పాఠశాలలో బుధవారం తెలంగాణా సామాజిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా నాట్కో హైస్కూల్‌తో పాటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల టీచర్లకు శాలువాలను కప్పి, పుష్పగుచ్చాలను అందజేసి ఘనంగా సన్మానించారు. ప్రజాసంఘాల నాయకులు శ్యాంసుందర్, టి.సాయిశేషగిరిరావు, రాజు, కిరణ్, సత్తి, బాలరాజు, జ్ఞానేశ్వర్, ప్రకాశ్, రవి, భగవాన్ దాస్, స్కూల్ ఇన్‌చార్జి నర్సింహా, కళాశాల ప్రిన్సిపాల్ ఆనంద్, లెక్చరర్లు సరళా, షాకీరా బేగం, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.





సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టీవీలో ఇవ్వదలచుకుంటే సంప్రదించండి. 9912225447

సాక్షి క్లాసిఫైడ్స్
రియల్ ఎస్టేట్, ఎడ్యుకేషన్, ఆటోమొబైల్స్, సర్వీసెస్, బిజినెస్ ఆఫర్, హెల్త్‌కేర్, జాబ్స్ మొదలగు అన్ని రకముల క్లాసిఫైడ్స్ ప్రకటనల కొరకు సంప్రదించండి 9505507563

సాక్షి

హైదరాబాద్

గురువారం | జనవరి | 4 | 2018

6

ఖైరతాబాద్

మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..

బంజారాహిల్స్: 95055 07523

పంజగుట్ట: 98482 74231

ఖైరతాబాద్: 96525 66828

సోమాజిగూడ: 97053 47234

హిమాయత్‌నగర్: 9505590393



కృష్ణకాంత్ పార్కులో రాజకీయ కార్యకలాపాలపై ఫిర్యాదు

బంజారాహిల్స్: వెంగల్‌రావునగర్ డివిజన్‌లోని కృష్ణకాంత్ పార్కులో కొంత మంది జీహెచ్ఎంసీ ప్రజాప్రతినిధులు సొంత కార్యక్రమాలు నిర్వహిస్తూ పార్కును రాజకీయ పార్టీలకు కేంద్రంగా మారుస్తున్నారని ఆరోపిస్తూ సెంట్రల్ జోనల్ కమిషనర్ రఘు ప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు. దానివల్ల సందర్శకులతో పాటు వాకర్లు, సీనియర్ సిటిజన్లు ఆహ్లాదాన్ని కోల్పోతున్నారని సంబంధిత ప్రజాప్రతినిధులపై చర్యలు తీసుకోవాలంటూ వందలాది మంది సీనియర్ సిటిజన్లు, వాకర్లు, సందర్శకులు బుధవారం ఆయన వినతిపత్రం అందజేశారు. గత నెల 31న రాత్రి, ఈ నెల 1న స్థానికంగా కొందరు ప్రజాప్రతినిధులు బలవంతంగా వాకర్లను ఆపుతూ, సందర్శకులను ఇబ్బందులకు గురి చేస్తూ న్యూ ఇయర్ కేక్‌లు కట్ చేసి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడటం వల్ల అనేక మంది ఇబ్బందులకు గురయ్యారని ఆరోపించారు. పార్కులో రచ్చరచ్చ చేశారని దుయ్యబట్టారు. మరోసారి ఇలాంటి చర్యలకు పాల్పడకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. పబ్లిక్‌పార్కులను ప్రైవేట్‌ఫంక్షన్లకు వాడుతున్న ప్రజాప్రతినిధులపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఈ విషయాన్ని మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్తున్నామన్నారు. సీనియర్ సిటిజన్లు కృష్ణ, బాలసత్తి, అంజయ్య, జనార్ధన్ తదితరుల ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు.



జీహెచ్ఎంసీ జెడీసీ రఘు ప్రసాద్‌కు ఫిర్యాదు చేస్తున్న సీనియర్ సిటిజన్లు

అక్షర ప్రగతిపై అంచనా

- సర్కారు బడుల్లో అభ్యసనాభివృద్ధి కార్యక్రమం అమలు
- విద్యార్థులను సన్నద్ధం చేస్తున్న టీచర్లు
- నేడు, రేపు రాష్ట్ర తనిఖీ బృందాల పరిశీలన

బంజారాహిల్స్: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల సామర్థ్యాలను పెంచేందుకు ఈ ఏడాది 60 రోజుల పాటు విద్యాశాఖ అభ్యసనాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసింది. 60 రోజుల ప్రణాళిక రూపొందించి ఆగస్టు నుంచి సెప్టెంబర్ దాకా మూడు నెలలు పాటు నిర్వహించింది. బడుల్లో విద్యాప్రమాణాలను మెరుగుపరిచేందుకు అధికారులు ఈ చర్యలు తీసుకున్నారు. విద్యార్థులు చదవడం, రాయడం, చతుర్విధ ప్రక్రియల్లో వెనుకబడినట్లు గుర్తించి అభ్యసనాభివృద్ధి కార్యక్రమాన్ని అమలు చేశారు. పాఠశాలల్లో ప్రవేశ పెట్టిన ఈ విధానం అమలు తీరును రాష్ట్ర పర్యవేక్షణ కమిటీ పరిశీలించనున్నారు. గురు, శుక్రవారాల్లో ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ నియోజక వర్గాల్లో ఉన్న 17 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, 42 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఈ పరిశీలన జరగనున్నది. విద్యార్థుల అక్షర ప్రగతిపై ఆరా తీయనున్నారు.

ఉద్దేశం ఏమిటంటే...

సంపూర్ణ అక్షరాస్యత సాధించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం 60 రోజల పాటు అభ్యసనాభివృద్ధి కార్యక్రమాన్ని నిర్వహించింది. చదవడం, రాయడం, గణితంలో కనీస సామర్థ్యాలు సాధించేలా కార్యక్రమాలు తీర్చిదిద్దారు. ప్రాథమిక స్థాయిలో 3, 4, 5 తరగతులు, ఉన్నత పాఠశాలల్లోని 6 నుంచి 9 తరగతుల విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలను పెంచాలన్నదే దీని లక్ష్యం. ఇందు కోసం విద్యార్థులను రెండు గ్రూపులుగా విభజించారు. ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు నిత్యం మధ్యాహ్నం 6, 7, 8 పిరియడ్‌లను, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్నం 6, 7 పిరియడ్‌లలో త్రీ ఆర్‌సి విధానం అమలు చేశారు. ఇందులో ఉన్నత పాఠశాలల్లోని 3500 మంది, ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న 8,796 మంది విద్యార్థులు పాల్గొన్నారు. సర్కారు బడులను బలోపేతం చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు. చదవడంతో పాటు గణిత చతుర్విధ ప్రక్రియలైన జమ, తీసివేత, గుణకారం, భాగహారాలపై సాధన చేయించారు. గత తప్పిదాలను దృష్టిలో ఉంచుకుని పకడ్బందీగా అమలు చేశారు. ఇప్పుడు ఆ ఫలితాలను పరిశీలించనున్నారు. రాష్ట్ర స్థాయి బృందాలు ఆయా పాఠశాలల్లో ఈ పరిశీలన చేపడతాయి. ఇతర జిల్లాల నుంచి ప్రధానోపాధ్యాయులు, డీఈఓలతో కూడిన ఎనిమిది బృందాలు పాఠశాలల్లో పర్యటించి విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షిస్తారు. ఇప్పటికే పాఠశాలల్లో విద్యార్థులను అందుకు సన్నద్ధం చేశారు. త్రీఆర్‌సీలో విద్యార్థులు నేర్చుకున్న అంశాలను నమోదు చేస్తారు. లోపాలు ఉంటే గుర్తిస్తారు. అన్ని పాఠశాలల్లో ఈ విధానం అమలు జరిగిందో లేదో తేల్చనున్నారు.



ఫిలింనగర్ రౌండ్‌టేబుల్ స్కూల్ విద్యార్థులు

న్యూస్ బాక్స్

కారు ధ్వంసం, ల్యాప్‌టాప్ చోరీ

బంజారాహిల్స్: జూబ్లిహిల్స్ రోడ్ నెం.45 లో పార్కింగ్ చేసి ఉన్న కారు అద్దాలు ధ్వంసం చేసి అందులో ఉన్న ల్యాప్‌టాప్ చోరీ చేసిన ఘటన జూబ్లీహిల్స్ పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. జూబ్లీహిల్స్ రోడ్ నెం.71లోని నవనిర్మాణ్‌నగర్‌లో నివసించే వి.వంశీకృష్ణ(36) మంగళవారం సాయంత్రం రోడ్ నెం.45లోని మెక్సికన్ గ్రిల్ సమీపంలో తన వెంటో కారును పార్కింగ్ చేసి లోనికి వెళ్లాడు. బయటకు వచ్చి చూసేసరికి కారు అద్దాలు ధ్వంసం చేసి ఉన్నాయి. అందులో ఉండాల్సిన ల్యాప్‌టాప్ చోరీకి గురైంది. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనా స్థలంలో సీసీ ఫుటేజి పరిశీలిస్తున్నారు.

త్వరలో పైప్‌లైన్ పనులు ప్రారంభిస్తాం



అధికారులతో కలిసి పరిశీలిస్తున్న కార్పొరేటర్ విజయారెడ్డి

ఖైరతాబాద్: డివిజన్‌లో సీవరేజి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కార్పొరేటర్ విజయారెడ్డి బుధవారం వాటర్ వర్క్స్ జీఎం రఘుతో కలిసి పర్యటించారు. డివిజన్‌లోని ఇందిరానగర్, మహాభారత్‌నగర్, లేక్‌వ్యూ పార్క్ తదితర ప్రాంతాల్లో సీవరేజి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు రూ.43 లక్షలతో చేపట్టనున్న పనులను అధికారులతో పరిశీలించారు. మరో రెండు రోజుల్లో పనులు ప్రారంభిస్తామని ఆమె తెలిపారు. వాటర్‌వర్క్స్ మేనేజర్ సలోమి, నాయకులు పాల్గొన్నారు.

సినిమా సెట్ నిర్మాణ పనులకు భూమిపూజ

బంజారాహిల్స్: సినీ నటుడు విజయ్‌చందర్ నటన, నిర్మాణంలో తెరకెక్కుతున్న సాయిలీలలు అనే చిత్రానికి సంబంధించి శ్రీ సాయిబాబా మందిరం సెట్ నిర్మాణ పనులకు జూబ్లీహిల్స్ కార్పొరేటర్ కాజా సూర్యనారాయణ బుధవారం భూమి పూజ నిర్వహించారు. నటుడు విజయ్‌చందర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సినిమా విజయవంతం కావాలని ఈ సందర్భంగా సూర్యనారాయణ ఆకాంక్షించారు.



భూమి పూజ చేస్తున్న కార్పొరేటర్ కాజా

'మా ఫొటోలు టీఆర్ఎస్ బ్యానర్‌లో పెట్టిన వారిపై చర్యలు తీసుకోండి'

బంజారాహిల్స్: వాట్సాప్‌లలో తమ ఫొటోలను తస్కరించి తమ ప్రతిష్టకు భంగం కలిగించే రీతిలో టీఆర్ఎస్ బ్యానర్‌లో ఫొటోలను ఉంచారని వారిపై చర్యలు తీసుకోవాలంటూ పలువురు బీజేపీ నేతలు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో, బంజారాహిల్స్ ఏసీపీకి ఫిర్యాదు చేశారు. ఫిలింనగర్ పద్మాలయ అంబేద్కర్ బస్తీకి చెందిన బీజేపీ నేతలు మోహన్, పవన్, రుద్రయ్య, అరవింద్‌రెడ్డి, రవీందర్, నవీన్, తదితరులు ఫిర్యాదు చేస్తూ తమకు తెలియకుండానే రెండు రోజుల క్రితం మన్నె గోవర్ధన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకల బ్యానర్‌లో తమ ఫొటోలు పెట్టారని ఆరోపించారు. ఫొటోలు తస్కరించిన వారి పేర్లను కూడా అందులో పొందుపర్చారు. తాము బీజేపీలో ఉన్నామని టీఆర్ఎస్ పోస్టర్‌లో వేసిన వారిపై చర్యలు తీసుకుని చీటింగ్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇంకోవైపు టీఆర్ఎస్ పోస్టర్‌లో తమకు తెలియకుండా ఫొటోలను చింపివేశారంటూ కొందరు టీఆర్ఎస్ కార్యకర్తలు కూడా పోలీసులకు ఫిర్యాదు చేశారు. పరస్పర ఫిర్యాదులపై పోలీసులు విచారణ చేపట్టారు.



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న బీజేపీ నాయకులు

టీఆర్ఎస్‌లోకి యువత

బంజారాహిల్స్: వెంకటేశ్వరకాలనీ డివిజన్ బంజారాహిల్స్ రోడ్ నెం.10లోని సింగాడి కుంటకు చెందిన 50 మంది యువకులు బుధవారం టీఆర్ఎస్ ఖైరతాబాద్ నియోజక వర్గం ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. యువతకు పెద్ద పీట వేస్తున్న పార్టీ కేవలం టీఆర్ఎస్ మాత్రమేనని గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. మళ్లీ టీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని అన్నారు.



టీఆర్ఎస్‌లో చేరిన కార్యకర్తలతో మన్నె గోవర్ధన్ రెడ్డి

బీఎస్ఎన్ఎల్ ఉద్యోగులకు వైద్యశిబిరం

ఖైరతాబాద్: మాక్స్‌క్యూర్ హాస్పిటల్స్ మాదాపూర్ ఆధ్వర్యంలో బుధవారం లక్డీకాపూల్‌లోని బీఎస్ఎన్ఎల్ క్వార్టర్స్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. బీఎస్ఎన్ఎల్ అధికారులు, వారి కుటుంబ సభ్యుల కోసం నిర్వహించిన శిబిరంలో బీపీ, షుగర్, ఈసీజీ, బీఎంఐ వంటి పరీక్షలను నిర్వహించడంతో పాటు జనరల్ ఫిజీషియన్ పరీక్షించి అవసరమైన వారికి మందులు అందజేశారు. శిబిరంలో హాస్పిటల్స్ వీపీ రంగారావు, జీఎం రవికుమార్, బీఎస్ఎన్ఎల్ అధికారులు రామచంద్రులు, యూనియన్ నాయకులు శేషయ్య, రఘువీర్ తదితరులు పాల్గొన్నారు.



మాక్స్‌క్యూర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో పరీక్షలు చేస్తున్న వైద్యులు

కేబీఆర్ పార్కులో వాకర్లకు మెరుగైన సేవలు అందిస్తాం

బంజారాహిల్స్: రోడ్ నెం.3లోని కాసు బ్రహ్మానందరెడ్డి నేషనల్ పార్కులో బుధవారం జిల్లా అటవీ శాఖాధికారి శివయ్య పర్యటించారు. పార్కు వాక్‌వేలో పర్యటించిన ఆయన వాక్‌వేకు ఇరువైపులా ఉన్న సిమెంటు దిమ్మెలకు రంగులు వేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఏవైనా సమస్యలున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వాకర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మరింత మెరుగైన సేవలు అందించేందుకు, మరిన్ని సౌకర్యాలు కల్పించే దిశలో కృషి చేస్తానని ఆయన వెల్లడించారు.

అదుపు తప్పిన కారు


డివైడర్ ఎక్కిన కారు

బంజారాహిల్స్: మితిమీరిన వేగంతో వచ్చిన కారు అదుపుతప్పి డివైడర్ ఎక్కిన సంఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు... బంజారాహిల్స్ రోడ్ నెం.12 నుంచి మాజీ మంత్రి జానారెడ్డి ఇంటి మీదుగా జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు వైపు వెళ్తున్న తెలుపురంగు షెవర్లెట్ కారు అదుపు తప్పింది. ఎదురుగా ఉన్న డివైడర్‌ను ఎక్కడంతో అందులో ఉన్న ముగ్గురు యువకులకు స్వల్ప గాయాలు అయ్యాయి. వెంటనే ముగ్గురు అక్కడి నుంచి తప్పించుకున్నారు. అయితే కారు వెనుక టైరు పగిలిపోవడం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది. కారు నంబర్‌ప్లేట్‌ను కూడా తొలగించి వెళ్లడంతో ఈ కారు ఎవరిదైంది పోలీసులు ఆరా తీస్తున్నారు.

సావిత్రిబాయి పూలే ఆశయాలను సాధిద్దాం


పూలే చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న నేతలు


ఉపాధ్యాయులకు సన్మానం చేస్తున్న నాయకులు

పంజగుట్ట: సావిత్రిబాయి పూలే ఆశయాలను ముందుకు తీసుకువెళ్లినప్పుడే ఆమెకు అసలైన నివాళి అని పలువురు వక్తలు అన్నారు. సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకుని బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మహాత్మా పూలే ఫౌండేషన్ ట్రస్ట్, ఎంబీసీ టైమ్స్ సంయుక్త ఆధ్వర్యంలో జయంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. 25 మంది విద్యార్థి, యువజన నాయకులకు ఆత్మీయ సత్కారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మాజీ ఐఏఎస్ అధికారి కాకి మాధవరావు, ఓయూ ప్రొఫెసర్ పార్థసారధి, జైళ్లశాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ నరసింహ్మ హాజరై మాట్లాడారు. మహిళలు చైతన్యవంతులు, అక్షరాస్యులైతే వారి కుటుంబమేకాదు, సామాజం బాగుపడుతుదని పేర్కొన్నారు. కార్యక్రమం సీనియర్ పాత్రికేయులు, ట్రస్ట్ వ్యవస్థాపకులు సంగం సూర్యారావు అధ్యక్షతన నిర్వహించగా, ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక అధ్యక్షులు విజయ్‌కుమార్, సత్యభూషన్ పాల్గొన్నారు. బంజారాహిల్స్ రోడ్ నెం.3లోని గ్రీన్‌మాస్క్ వద్ద అరుంధతి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వీధి వ్యాపారులంతా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులు అర్పించారు.

పార్లమెంట్‌లో మహిళా బిల్లు ప్రవేశపెట్టాలి

హిమాయత్‌నగర్: పార్లమెంట్‌లో తక్షణం మహిళా బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపజేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ కృష్ణ డిమాండ్ చేశారు. జీవితాన్నే త్యాగం చేసిన సావిత్రిబాయి పూలేకు భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. సావత్రిబాయి పూలే జయంతని పురస్కరించుకుని బషీర్‌బాగ్‌లోని దేశోద్ధారక భవన్‌లో బీసీ సంఘాల నేతలు నివాళులు అర్పించి సేవలను కొనియాడారు. నాయకులు భూపేష్‌సాగర్, రామలింగం, నవీన, రమ్య, నందగోపాల్, హరికిషన్, రాంబాబు, పద్మావతి, రాధిక తదితరులు పాల్గొన్నారు. అలాగే బీసీ సాధికారిత సంస్థలో సావిత్రిబాయి పూలేకు నివాళులు అర్పించారు. రిటైర్డ్ జస్టిస్ బి.చంద్రకుమార్ మాట్లాడుతూ 200 ఏళ్ల క్రితమే మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయిపూలేలు సమాజానికి ఆదర్శంగా కుటుంబంగా నిలిచారన్నారు. సంస్థ ప్రధాన కార్యదర్శి జయప్రసాద్, ప్రొఫెసర్ తిరుమలి, మురళీ నివాళులు అర్పించారు.

మహిళా టీచర్లకు సన్మానం


మహిళా ఉపాధ్యాయనీలను సన్మానిస్తున్న విద్యార్థులు

బంజారాహిల్స్: మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు బంజారాహిల్స్ రోడ్ నెం.14 నందినగర్‌లోని ఖుష్బూ విద్యానికేతన్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు తమ తమ ఉపాధ్యాయులను పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా సత్కరించారు. స్కూల్ ప్రిన్సిపాల్ రాజ్‌దేవి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సావిత్రి బాయి పూలే సమాజానికి, మహిళల చదువుల కోసం చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు.



టీఆర్‌టీలో హిందీ అభ్యర్థులకు అవకాశం కల్పించాలి: ఆర్‌యూపీపీటీఎస్

హిమాయత్‌నగర్: టీఆర్‌టీలో హిందీ పండిట్ అభ్యర్థులకు అవకాశం కల్పించాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు (ఆర్‌యూపీపీటీఎస్) ప్రభుత్వాన్ని కోరింది. ప్రభుత్వం విడుదల చేసిన జీఓ 25లో సవరణలు తీసుకొచ్చి 50 వేల మంది నిరుద్యోగ అభ్యర్థులకు ఉపాధి అవకాశం కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం బషీర్‌బాగ్‌లోని దేశోద్ధారక భవన్‌లో విలేకరులతో ఆర్‌యూపీపీటీఎస్ అధ్యక్షుడు మహ్మద్ అబ్దుల్లా మాట్లాడుతూ హిందీలో విద్వాన్, విశారద, ప్రవీణ, హెచ్‌పీటీ పూర్తి చేసిన అభ్యర్థులకు టీఆర్‌టీలో అవకాశం కల్పించకపోవడంతో 50 వేల మంది హిందీ అభ్యర్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు జీఓ 14, 15లను విడుదల చేసి హిందీ అభ్యర్థులు టీచర్ రిక్రూట్‌మెంట్‌కు అర్హులని ప్రకటించారని గుర్తు చేశారు. ప్రధాన కార్యదర్శి విశ్వరూపం మాట్లాడుతూ ఎన్‌సీటీఈ నామ్స్ పేరుతో హిందీ అభ్యర్థులకు టీఆర్‌టీలో అవకాశం కల్పించకపోవడం దారుణమని, ప్రభుత్వం స్పందించి వారికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కోశాధికారి వెంకటేశ్వర్లు, వేణుగోపాలచారి, మురళీకృష్ణ, శశికళ, హైమావతి, సుజాత పాల్గొన్నారు.



మార్చి 31లోపు శ్రీవారి ఆలయ నిర్మాణం పూర్తి

టీటీడీ టీకల్యాణ మండపాల లోకల్ అడ్వయిజరీ కమిటీ అధ్యక్షుడు చింతల


ఆలయ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చింతల

బంజారాహిల్స్: జూబ్లీహిల్స్ రోడ్ నెం.92లో సుమారు మూడున్నర ఎకరాల విస్తీర్ణంలో రూ.18 కోట్ల వ్యయంతో తిరుమల తిరుపతి దేవస్థానం నిర్మిస్తున్న శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థాన నిర్మాణ పనులను టీటీడీ తెలంగాణ కల్యాణ మండపాల లోకల్ అడ్వయిజరీ కమిటీ అధ్యక్షుడు, ఖైరతాబాద్ ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి బుధవారం పరిశీలించారు. ఆలయ నిర్మాణ పనులను డీఈ రాధాకృష్ణ, ఏఈ చలమానాయక్, స్తపతి కృష్ణారావు, స్తపతి కాంట్రాక్టర్ నటరాజన్ ఎమ్మెల్యేతో కలిసి సమీక్షించారు. ఇక్కడ ఆలయ నిర్మాణానికి రూ.32 కోట్లు కేటాయించారని, మొదటి దశ కింద రూ.18 కోట్లతో వేంకటేశ్వరస్వామి దేవస్థానంతో పాటు మహాగణపతి ఆలయాన్ని నిర్మిస్తున్నామన్నారు. పార్కింగ్, సెల్లార్, ఇతరత్రా పనుల కోసం ఇంకో రూ.2.5 కోట్లు వెచ్చిస్తున్నా మన్నారు. ఈ ఏడాది మార్చి 31లోపు పనులు పూర్తి చేయాలని ఇప్పటికే టీటీడీ ఈఓ సంబంధిత కాంట్రాక్టర్‌కు నోటీసు కూడా ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. ఆలయ నిర్మాణానికి వాడుతున్న రాళ్లను సేలం దగ్గర ఉన్న నాయక్‌కల్ గ్రామంలో 200 మంది శిల్పులు రేయింబవళ్లు ఆధ్యాత్మికవాతావరణంలో తయారు చేస్తున్నారని వెల్లడించారు. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామితో పాటు గరుడ ఆళ్వార్ నిర్మాణం చేపడతామన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఇంత పెద్దస్థలంలో శ్రీవారి ఆలయ నిర్మాణం జరగడం తిరుమల తర్వాత ఇదేనన్నారు. సుమారుగా రూ.200 కోట్ల విలువ చేసే ఈ స్థలంలో శ్రీవారి ఆలయం నగరానికే తలమానికంగా నిలుస్తుందని ఆయన అన్నారు.



సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు
మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టీవీలో ఇవ్వదలచుకుంటే సంప్రదించండి. 9912225447

సాక్షి క్లాసిఫైడ్స్
రియల్ ఎస్టేట్, ఎడ్యుకేషన్, ఆటోమొబైల్స్, సర్వీసెస్, బిజినెస్ ఆఫర్,
హెల్త్‌కేర్, జాబ్స్ మొదలగు అన్ని రకముల క్లాసిఫైడ్స్ ప్రకటనల కొరకు సంప్రదించండి 9505507563

సాక్షి
హైదరాబాద్
గురువారం | జనవరి | 4 | 2018
6
కూకట్‌పల్లి

మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..

కూకట్‌పల్లి:	97053 48167
బాలానగర్:	92905 93520
మూసాపేట:	90100 14344
కేపీహెచ్‌బీ కాలనీ:	97058 57777
మలేసియా టౌన్‌షిప్:	90101 13337
ఆల్విన్‌కాలనీ:	90102 02317
మోతీనగర్:	99083 62320
భాగ్యనగర్ కాలనీ:	90100 13692
ఓల్డ్ బోయిన్‌పల్లి:	97053 47205



చినజీయర్ స్వామి మంగళ శాసనాలు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం పునఃనిర్మాణ పనులు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం రామాలయం గర్భాలయం పనులు నూతనంగా చేపట్టేందుకు పరమహంస పరివ్రాజకులు శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీన్నారాయణ రామానుజ చినజీయర్ స్వామివారు విచ్చేసి మంగళశాసనాలు అందజేశారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, ఆలయ చైర్మన్ మొలుగు ఆనందరావు, సూర్యారావు, యాదగిరిరావు తదితరులు పాల్గొన్నారు.



మంగళశాసనం అందజేస్తున్న చినజీయర్ స్వామి, పూజల్లో పాల్గొన్న భక్తులు



సర్దార్‌పటేల్‌నగర్‌లో అంతర్గతరోడ్ల దుస్థితి



కేపీహెచ్‌బీ డివిజన్ 6వ ఫేజ్‌లో గుంతల మయంగా అంతర్గతరోడ్డు

ఇదిగో.. అదిగో అంటూ..

ఉసూరుమనించారు

రోడ్ల నిర్మాణానికి కావాల్సిన నిధులు మంజూరయ్యాయి.. ప్రజాప్రతినిధులు వచ్చి కొబ్బరికాయకొట్టి శంకుస్థాపన చేశారు.. ఇక పనులను చేపట్టడమే తరువాయి అని ప్రజలు అనుకున్నారు.. కానీ అందరి ఆశలు అడియాశలు చేస్తూ టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు ఇదిగో.. అదిగో అంటూ ఊరించి పనులు చేపట్టకుండా ఉసూరుమనించారు.

అధ్వానంగా అంతర్గతరోడ్లు
పనులు దక్కించుకొని పత్తాలేని కాంట్రాక్టర్లు
చోద్యం చూస్తున్న అధికారులు

కేపీహెచ్‌బీకాలనీ: డివిజన్‌లో అంతర్గత రోడ్ల నిర్మాణ పనుల టెండర్లు దక్కించుక్ను కాంట్రాక్టర్లు పత్తాలేకుండా పోయారు. కొందరు కాంట్రాక్టర్‌లు కనీసం అగ్రిమెట్లు కూడా చేసుకోకుండా చేతులెత్తేయగా.. మరికొందరు పనులను చేపట్టే స్థోమత లేక తమకు వచ్చిన పనులకు సబ్ కాంట్రాక్టులను ఎతుక్కునే పనిలో పడ్డారు. వెరసి రేపోమాపో పనులు మొదలవుతాయనుకున్న స్థానికుల ఆశలు అడియాశలుగానే మిగిలిపోతున్నాయి. మూసాపేట సర్కిల్ పరిధిలోని కేపీహెచ్‌బీకాలనీ డివిజన్‌లో కాంట్రాక్టర్‌ల నిర్లక్ష్యంతో నెలల కొద్ది పనులు పెండింగ్‌లో పడ్డాయి. ప్రధానంగా కేపీహెచ్‌బీ కాలనీ 6వ ఫేజ్‌లో రూ. 54 లక్షలతో అంతర్గత రోడ్ల నిర్మాణానికి పనులను దక్కించుకున్న ఓ కాంట్రాక్టర్ కనీసం అగ్రిమెంట్ కూడా చేసుకోకపోవడం గమనార్హం. అదేవిధంగా సర్దార్‌పటేల్ నగర్, భగత్ సింగ్ నగర్, సీబీసీఐడీకాలనీలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి రూ.1.60 కోట్లతో పనులకు శంకుస్థాపన చేయగా పనులను దక్కించుకున్న కాంట్రాక్టర్ ఇదిగో అదిగో చేతులెత్తేశాడు. రోడ్డు పనులను చేపట్టేందుకు ఆర్థిక ఇబ్బందులు దురవుతున్నాయంటూ మరో కాంట్రాక్టర్‌కు ఇచ్చేందుకు ఎదురుచూస్తున్నట్లు తెలిసింది. ఆన్‌లైన్ ఈ ప్రొక్యూర్‌మెంట్ విధానంలో జీహెచ్ఎంసీ స్థాయిలో పనులకు టెండర్లను పిలవడంతో ఆర్థిక స్థోమతలేని అనేక మంది కాంట్రాక్టర్‌లు టెండర్లను దక్కించుకొని పనులు చేపట్టకుండా మొఖం చాటేస్తుండం గమనార్హం.

కాంట్రాక్టర్‌లపై చర్యలు

కేపీహెచ్‌బీ డివిజన్‌లో పనులను దక్కించుకొని మొదలుపెట్టని కాంట్రాక్టర్‌లకు నోటీసులు జారీచేసి చర్యలు తీసుకుంటాం. ఒకే కాంట్రాక్టర్‌కు డివిజన్ పరిధిలో పలు పనులు రావడంతో మొదలుపెట్టడంలో ఆలస్యం జరిగినట్లు తెలిసింది. కాంట్రాక్టర్‌లు నిర్లక్ష్యం వీడకపోతే పనులను రద్దు చేసి తిరిగి ఇతరులకు అప్పగిస్తాం.

– ఈఈ బాలనర్సయ్య

న్యూస్ బాక్స్

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

మూసాపేట: మోతీనగర్ 11 కేవీ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎలక్ట్రికల్ ఏడీఈ రాఘవేందర్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి 5 గంటల వరకు గౌతంపురికాలనీ, బీఎస్‌పురికాలనీ, నట్రాజ్‌నగర్, రాజీవ్‌నగర్, మోతీనగర్ సిండికేట్ బ్యాంక్, ఎన్ఆర్ఆర్ పురం, బబ్బుగూడ, కబీర్‌నగర్, అవంతీనగర్, స్నేహాపురికాలనీ, గణేశ్‌నగర్, హనుమాన్ దేవాలయం, కల్యాణ్‌నగర్, జయంతినగర్, పీఆర్‌నగర్, అవంతీనగర్ ఈస్ట్, మోతీనగర్ ఎక్స్‌టెన్షన్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామన్నారు.

సోషల్ మీడియాలో ఎమ్మెల్యే వీడియోపై ఫిర్యాదు

భాగ్యనగర్‌కాలనీ: కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుపై సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోపై టీఆర్ఎస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వివిధ వాట్సప్ గ్రూపుల్లో కృష్ణారావుపై అసత్య కథనాలతో కూడిన వీడియోలను పోస్టు చేయడంపై కూకట్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వాట్సప్ గ్రూపుల్లో వీడియోను పోస్ట్ చేసిన కాంగ్రెస్ యువ నాయకుడు మొహిజ్, జి.కృష్ణలపై కూకట్‌పల్లి వెంకటేశ్వరనగర్‌కు చెందిన బిక్కినేని రాధాకృష్ణారావు చేసిన ఫిర్యాదుమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. తప్పుడు కథనాలు సృష్టించి ఎమ్మెల్యే ఇమేజ్‌ను దెబ్బతీసేందుకే కొంతమంది పనిగట్టుకుని ఇలాంటి వీడియోలను క్రియేట్ చేసి అసత్య ప్రచారాలకు తెగబడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు ఐటీయాక్ట్ ఐపీసీ 500, 65, 66–ఏల కింద కేసు నమోదు చేసినట్లు కూకట్‌పల్లి సీఐ ప్రసన్నకుమార్ తెలిపారు.

చిల్డ్రన్స్ ఆస్పత్రి ప్రారంభం

నిజాంపేట: నిజాంపేట గ్రామంలోని చిల్డ్రన్స్ ప్రైవేటు ఆస్పత్రిని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, సర్పంచ్ ప్రమీల సాయిలు బుధవారం ప్రారంభించారు. టీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాసరెడ్డి, నాగేష్ చారి ఉన్నారు.

సన్మానం

భాగ్యనగర్‌కాలనీ: ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా నియామితులైన ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను కూకట్‌పల్లి సర్కిల్ ఆల్విన్‌కాలనీకి చెందిన టీఆర్ఎస్ యువ నాయకుడు నిమ్మల సంతోష్‌రావు బుధవారం సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



సిల్వర్ జూబ్లీ వేడుకలు

న్యూ ఎరా హైస్కూలులో సిల్వర్ జూబ్లీ వేడుకల్లో చిన్నారులు



ఆల్విన్‌కాలనీ: కూకట్‌పల్లి వివేకానందనగర్‌లోని న్యూ ఎరా హైస్కూలు సిల్వర్ జూబ్లీ వేడుకలు బుధవారం స్కూలు ప్రాంగణంలో నిర్వహించారు. దేశభక్తి గేయాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, దేశ స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలతో చిన్నారులు అలరించారు. కరస్పాండెంట్ ఎ.వేణుగోపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అదే విధంగా పాఠశాల వ్యవస్థాపకురాలు, స్ఫూర్తి దాత శివకుమారి పుట్టిన రోజు వేడుకలను వేద మంత్రాల మధ్యన ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పాదాభివందనం చేసి ఆశీర్వాదం పొందారు.

చదువుల తల్లి సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి


సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టీఆర్ఎస్‌వీ నేతలు

కేపీహెచ్‌బీకాలనీ: మహిళల చదువుల కోసం పోరాడిన తొలి మహిళామణి సావిత్రిబాయి పూలే అని, ఆమెను ఆదర్శంగా తీసుకొని మహిళలు సమానత్వం కోసం పాటుపడాలని టీఆర్ఎస్‌వీ జేఎన్‌టీయూహెచ్ శాఖ అధ్యక్షుడు ఒడపల్లి మధు సూచించారు. బుధవారం జేఎన్‌టీయూహెచ్‌లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

కూకట్‌పల్లిలో..

కూకట్‌పల్లి: జైభీమ్ కూకట్‌పల్లి అంబేడ్కర్ సంఘము అధ్యక్షుడు, దళిత రత్న అవార్డు గ్రహీత సింగూరి పాండు ఆధ్వర్యంలో దయార్‌గూడలో అంబేడ్కర్ విగ్రహం వద్ద చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతోత్సవం వేడుకలు నిర్వహించారు. అనంతరం మండల ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు ఎం.సరేందర్, మహిళా ఉపాధ్యాయురాలు వి.శివకుమారి, బి.చంద్రరాణిలను సింగూరి నపాండు పూర్ణిమ ఘనంగా సత్కరించారు.

ఫతేనగర్‌లో..

బాలానగర్: ఫతేనగర్‌లో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఫతేనగర్ డివిజన్ టీమాస్ కన్వీనర్ శ్రీనివాసచారి పాల్గొన్నారు. అదే విధంగా బాలానగర్‌లోని శ్రీశ్రీ నగర్‌లోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.


నివాళులర్పిస్తున్న సింగూరి పాండు తదితరులు



నివాళులర్పిస్తున్న శ్రీనివాసచారి తదితరులు

కార్పొరేటర్ విస్తృత పర్యటన


పైపులైను పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ సబిహా బేగం

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్ వ్యాప్తంగా కార్పొరేటర్ సబిహా బేగం బుధవారం విస్తృతంగా పర్యటించారు. తులసినగర్‌లో స్థానిక నాయకులతో కలిసి పాదయాత్ర నిర్వహించి యూజీడీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అదే విధంగా కాలనీలో సీసీ రోడ్డు లేకపోవటంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. ఆమె వెంట సంక్షేమ సంఘం అధ్యక్షుడు బొమ్మగాని సాంబయ్య గౌడ్, నాయకులు పి.కిషన్ సింగ్, ప్రారం రెడ్డి, వర్క్ ఇన్‌స్పెక్టర్ వినాయకరావు తదితరులు ఉన్నారు.

సఫ్దార్ నగర్‌లో...

గత కొన్ని రోజుల నుంచి మంజీరా వాటర్ ప్రధాన పైపులైను లీకు అవుతుండటంతో తాగునీరు వృథాగా పోతోందని స్థానికులు కార్పొరేటర్ సబిహా బేగం దృష్టికి తీసుకువచ్చారు. లీకవుతున్న పైపులైనుకు మరమ్మతులు చేయించాలని ఆమె అధికారులను కోరారు. ఆమె వెంట సంక్షేమ సంఘం అధ్యక్షుడు మహ్మద్ అబ్దుల్ హమీద్, ప్రధాన కార్యదర్శి సలీమ్, నాయకులు ఉన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో జైలు

భాగ్యనగర్‌కాలనీ: మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారికి బుధవారం మియాపూర్ కోర్టు జరిమానాతో పాటు జైలు శిక్ష విధించింది. మందుబాబులతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారికి కూడా శిక్షలు ఖరారు చేసింది. 30 మంది వాహనదారుల్లో 21 మందికి 38 వేల రూపాయల జరిమానా, ఇద్దరికి ఒక రోజు జైలు శిక్ష, అయిదుగురికి రెండు రోజులు, ఒకరికి మూడు రోజులు, మరొకరికి ఐదు రోజులు జైలు శిక్ష విధించినట్లు కూకట్‌పల్లి ట్రాఫిక్ సీఐ సత్తయ్య తెలిపారు.

ఉరి వేసుకుని యువకుడి మృతి

భాగ్యనగర్‌కాలనీ: అనారోగ్యంతో బాధపడుతూ ఓ యువకుడు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదర్‌నగర్‌కు చెందిన సదా సత్తయ్య కుమారుడు సదా కిరణ్ (30) గత కొంతకాలంగా చికెన్‌ఫాక్స్ (పొంగు) వ్యాధితో బాధపడుతున్నాడు. ఆర్థిక స్థోమత లేకపోవటంతో, వ్యాధి తగ్గకపోవటంతో మనస్తాపానికి గురై కిరణ్ బుధవారం ఉదయం సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవటం చూసి ఇంటిపై కప్పు హుక్‌కు లుంగీతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన తల్లి లక్ష్మీ కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన



బాలానగర్: డివిజన్ పరిధిలోని గీతానగర్, వినాయక్‌నగర్, సాయినగర్‌లలో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను అధికారులతో కలిసి కార్పొరేటర్ కాండూరి నరేంద్రాచార్య బుధవారం పరిశీలించారు. ఇప్పటికే డ్రైనేజీ పైపులైను పనులు పూర్తయ్యాయని వినాయక్‌నగర్, సాయినగర్‌లలో డ్రైనేజీ పైపులైన్లు పనులు పూర్తి చేసి త్వరలో రోడ్డు నిర్మాణం చేపడతామన్నారు. డ్రైనేజీ పనులు పూర్తయిన గీతానగర్, నవజీవన్ నగర్‌లలో రోడ్డు పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఆయన వెంట ఏఈ రషీద్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాములు, వార్డు కమిటీ సభ్యులు వి.సులోచనా రెడ్డి, జె.చంద్రపాల్, ఆర్.శ్రీనివాస్ ముదిరాజ్, బి.నాగేందర్‌గౌడ్ ఉన్నారు.

గ్రంథాలయం ప్రారంభం

సనత్‌నగర్: బేగంపేట పాటిగడ్డలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బ్రెడ్ (బేసిక్ రీసెర్చ్ ఎడ్యుకేషన్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయం బుధవారం ప్రారంభమైంది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీవీ. ప్రవీణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి బ్రెడ్ సంస్థ ప్రతినిధి శశిభూషణ్ కాబే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రవాస భారతీయుడు డాక్టర్ అశోక్ కాబే ఆర్థిక సహాయంతో పాఠశాలకు ఒక అల్మారా, 649 పుస్తకాలను అందించారు.

గత విద్యా సంవత్సరంలో జాతీయ స్థాయి పోటీ పరీక్షలు, స్కాలర్‌షిప్ టెస్ట్‌లో ఆరుగురు విద్యార్థులు ఈ పాఠశాల నుంచి ఎంపికైన సందర్భంగా మరింత మంది చిన్నారులకు పుస్తక పరిజ్ఞానాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో గ్రంథాలయం ఏర్పాటు చేసినట్లు వివరించారు. పుస్తక పఠనం వల్ల జ్ఞానాన్ని సముపార్జించాలన్నారు. ఉపాధ్యాయులు రఘు సతీష్‌కుమార్, అశోక్‌కుమార్, విజయ్‌భాస్కర్, సునిల్ పాల్గొన్నారు.

జడ్సీకి శుభాకాంక్షలు


శుభాకాంక్షలు తెలుపుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

గచ్చిబౌలి: శేరిలింగంపల్లి వెస్ట్ జోనల్ కమిషనర్ హరిచందనను వైఎస్సార్ సీపీ శేరిలింగంపల్లి ఇంచార్జ్ బసిరెడ్డి బ్రహ్మానంద్‌రెడ్డి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ గ్రేటర్ హైదరాబాద్ జాయింట్ సెక్రెటరీ ఇమామ్ హుస్సేన్, డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ సత్యనారాయణ, నాయకులు అజయ్‌బాబు, నర్సింహా, వంశీకృష్ణ, జనార్దన్‌రెడ్డి, విక్రమ్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, డాక్టర్ వెంకట్రామ్‌రెడ్డి, హరి పాల్గొన్నారు.

వర్గీకరణ బిల్లు చట్టబద్ధతకు కృషి చేయండి


బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్‌కు వినతిపత్రం అందజేస్తున్న టీఎమ్మార్పీఎస్ నాయకులు

సనత్‌నగర్: శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించేందుకు కృషి చేయాల్సిందిగా టీఎమ్మార్పీఎస్ నాయకులు బుధవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె.లక్ష్మణ్‌కు వినతిపత్రం చేశారు. టీఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇటుక రాజుమాదిగ ఆధ్వర్యంలో ఆయనకు వినతిపత్రం సమర్పించారు. బీజేపీ అధికారంలోకి వస్తే ఎస్సీ వర్గీకరణకు పరిష్కారం చేస్తామని గత ఎన్నికల సమయంలో మాట ఇచ్చారని ఆయనకు గుర్తు చేశారు. 25 ఏళ్ల ఉద్యమాన్ని గుర్తించి వర్గీకరణకు బీజేపీ అండగా ఉండాలన్నారు. అధ్యక్షుడు గడ్డ యాదయ్య, జాతీయ మహిళా అధ్యక్షురాలు పెబ్బె జీవమాదిగ, హైదరాబాద్ అధ్యక్షుడు రాములుమాదిగ, టీఎమ్మార్పీఎస్ యువసేన అధ్యక్షులు నల్ల శివమాదిగ, అనిల్, ఇటుక గోపి, జాన్సన్, ఉషారాణి ఉన్నారు.

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో క్యాంపస్ డ్రైవ్

సనత్‌నగర్: బేగంపేటలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం ఇనిస్టిట్యూట్ ఆఫ్ లాంగ్వేజ్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ (ఐఎల్ఎం) ఆధ్వర్యంలో క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో కళాశాలకు చెందిన 175 మంది విద్యార్థినులు పాల్గొనగా 61 మంది ఉద్యోగ అర్హత సాధించారు. ఈ సందర్భంగా క్యాంపస్ డ్రైవ్ ద్వారా విద్యార్థినులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కృషి చేసిన టీఎస్‌కేసీ కో ఆర్డినేటర్ శ్రీదేవి, ఫుల్‌టైమ్ మెంటర్స్ వాజిద్, చరిష్మాలను కళాశాల ప్రిన్సిపాల్ డా. పి.రజని అభినందించారు.

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల క్రింది ఫోన్ నంబర్లకు ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
కూకట్‌పల్లి
9010808882, 9705144495
టోల్‌ఫ్రీ నం.: 1800 270 1083 (7 A.M. - 8 P.M.)

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టీవీలో ఇవ్వదలచుకుంటే సంప్రదించండి. 9912225462

సాక్షి క్లాసిఫైడ్స్
రియల్ ఎస్టేట్, ఎడ్యుకేషన్, ఆటోమొబైల్స్, సర్వీసెస్, బిజినెస్ ఆఫర్, హెల్త్‌కేర్, జాబ్స్ మొదలగు అన్ని రకముల క్లాసిఫైడ్స్ ప్రకటనల కొరకు సంప్రదించండి 9912220570



Complete Community

నూతన సంవత్సర శుభాకాంక్షలు



మంత్రి కల్వకుంట్ల తారక రామారావుకు మూసాపేట డివిజన్ వార్డు కమిటీ సభ్యులు స్నేహపురి కాలనీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్‌రెడ్డి నూతన శుభాకాంక్షలు తెలియజేశారు. మాదాపూర్‌లోని అయ్యప్ప సొసైటీ వద్ద నూతనంగా నిర్మించిన బ్రిడ్జిని ప్రారంభించేందుకు వచ్చిన మంత్రి కేటీఆర్‌ను ఈ సందర్భంగా కలిశారు.

– ఎం.వెంకటేశ్వర్‌రెడ్డి, స్నేహపురి కాలనీ
(మూసాపేట డివిజన్ వాట్సప్ గ్రూప్)



మంత్రి తుమ్మల నాగేశ్వరరావును బుధవారం నగరంలోని ఆయన నివాసంలో హైదర్‌నగర్ డివిజన్ అడ్డగుట్ట సొసైటీకి చెందిన పలువురు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కోడూరు రాధాకృష్ణారావు, హనుమంతరావు, రామాంజనేయరెడ్డి, టీవీ. సత్యనారాయణ, రమేష్‌బాబు, బోస్‌రెడ్డి, ప్రసాద్ బాబు, సాంబశివరావు ఉన్నారు.

– రాధాకృష్ణారావు, అడ్డగుట్ట సొసైటీ
(హైదర్‌నగర్ డివిజన్ వాట్సప్ గ్రూప్)

కేటీఆర్‌కు కృతజ్ఞతలు



మంత్రి కల్వకుంట్ల తారక రామారావును టీఆర్‌ఎస్ కూకట్‌పల్లి సీనియర్ నాయకుడు జనగాం సురేష్‌రెడ్డి కలిసి అభినందనలు తెలిపారు. ఇటీవల జాతీయస్థాయిలో పలు అవార్డులను పొందిన సందర్భంగా మంత్రిని కలిసి అభినందనలు తెలిపారు. మాదాపూర్‌లోని అయ్యప్ప సొసైటీ వద్ద నూతనంగా నిర్మించిన బ్రిడ్జిని ప్రారంభించేందుకు వచ్చిన మంత్రి కేటీఆర్‌ను ఈ సందర్భంగా కలిశారు.

– జనగాం సురేష్‌రెడ్డి (కేపీహెచ్‌బీకాలనీ డివిజన్ వాట్సప్ గ్రూప్)

ఐఎన్‌టీయూసీ డైరీ ఆవిష్కరణ



ఐఎన్‌టీయూసీ నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు జి.సంజీవరెడ్డి, రాష్ట్ర జనరల్ సెక్రటరీ వి.భాస్కర్‌రెడ్డి పాల్గొని డైరీని ఆవిష్కరించారు.

– భాస్కర్‌రెడ్డి, ఆల్విన్‌కాలనీ (ఆల్విన్‌కాలనీ డివిజన్ వాట్సప్ గ్రూప్)

శుభాకాంక్షలు



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని హైదర్‌నగర్‌లోని శేరిలింగంపల్లి, బాలానగర్ మైనార్టీస్ రెసిడెన్షియల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, శేఖర్‌బాబును టీఆర్‌ఎస్ మైనార్టీ సీనియర్ నాయకుడు ఎంఏ ఖదీర్ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

– ఎం.ఎ. ఖదీర్, హైదర్‌నగర్
(హైదర్‌నగర్ డివిజన్ వాట్సప్ గ్రూప్)

క్యాలెండర్ ఆవిష్కరణ



వివేకానందనగర్ శాంతినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆంగ్ల నూతన సంవత్సర క్యాలెండర్ సంక్షేమ సంఘం భవనలో సంఘం అధ్యక్షుడు మురళీగౌడ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సెక్రటరి అంజయ్య, ఏకాంత్‌గౌడ్, శ్రీనివాస్‌ఉన్నారు.

– ఏకాంత్‌గౌడ్, శాంతినగర్
(వివేకానందనగర్ డివిజన్ వాట్సప్ గ్రూప్)

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



హైదర్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. టీడీపీ హైదర్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు రంగరాయప్రసాద్, కాంగ్రెస్ అధ్యక్షుడు నక్క శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

– రంగరాయప్రసాద్, హైదర్‌నగర్
(హైదర్‌నగర్ డివిజన్ వాట్సప్ గ్రూప్)

నేడు ఉచిత వైద్య శిబిరం

శ్రీహరినగర్‌లోని వసుంధర ఆసుపత్రిలో గర్భిణులకు ఉచితంగా చికిత్సలు నిర్వహించడమే కాకుండా సలహాలు, సూచనలు ఇస్తామని ఆస్పత్రి ఎండీ రాజేంద్రప్రసాద్ తెలిపారు. గురువారం సాయంత్రం 6 నుంచి 9 గంటల వరకు చికిత్సలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. స్థానిక ప్రజలు అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. వివరాలకు ఫోన్: 040–23815947 9392794321 నంబర్‌లో సంప్రదించగలరు.

ఆపిల్ డయాగ్నస్టిక్ సెంటర్‌లో మెగా వైద్య పరీక్షలు

కూకట్‌పల్లి వివేకానందనగర్‌లోని ఆపిల్ డయాగ్నస్టిక్ సెంటర్‌లో నామమాత్రపు రుసుముతో మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ ప్రసాద్ తెలిపారు. ఈ నెల 5వ తేదీ వరకు వయోవృద్ధులు, చిన్నారులకు ఉదయం 7.30 నుంచి 11 గంటల వరకు లిపిడ్ ప్రొఫైల్, డయాబెటిక్, ఎస్‌బీఎస్, టీఎల్‌బీఎస్, సీబీటీ, హెచ్‌డీఏ 1, మలమూత్ర, రక్త పరీక్షలు, బీపీ చెకప్ వంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనుభవజ్ఞులైన డాక్టర్లచే సలహాలు, సూచనలు అందించనున్నట్లు ఆయన తెలిపారు. వివరాలకు ఫోన్: 9246590009 నెంబర్లో సంప్రదించగలరు.

10న పీఎఫ్ అదాలత్

కూకట్‌పల్లి ప్రావిడెంట్ ఫండ్(పీఎఫ్) కార్యాలయం ఆధ్వర్యంలో అదాలత్ నిర్వహించనున్నట్లు ప్రాంతీయ పీఎఫ్ కమిషనర్ ఈఎస్ సంజీవరావు తెలిపారు. ఈనెల 10వ తేదీన స్థానిక పీఎఫ్ కార్యాలయంలో ఉదయం 11 గంటల నుంచి అదాలత్ ఉంటుందని, ఖాతాదారుల సమస్యలు పరిష్కరించుకోవడమే కాకుండా సలహాలు, సూచనలు స్వీకరిస్తామన్నారు. కూకట్‌పల్లి, మియాపూర్, గచ్చిబౌలి, బీహెచ్‌ఈఎల్, లింగంపల్లి, సనత్‌నగర్, కుత్బుల్లాపూర్, జీడిమెట్ల ఖాతాదారులు హజరుకావచ్చన్నారు. నేరుగా రాలేని వారు ఫ్యాక్స్ నంబర్ 23156625 ద్వారా పంపవచ్చన్నారు.

కేపీహెచ్‌బీ రైతుబజార్‌లో కూరగాయల ధరలు



టమాటా 13, వంకాయ 19, బెండకాయ 34, పచ్చిమిరపకాయ 31, బజ్జీ మిర్చి 31, కాకరకాయ 31, బీరకాయ 31, క్యాబేజి 13, ఫ్రెంచిబీన్స్ 38, క్యారెట్ 48, క్యాలీఫ్లవర్ 31, దొండకాయ 28, ఎఫ్.బీన్స్ 38, సీ.బీన్స్ 31, బీట్‌రూట్ 19, క్యాప్సికమ్ 38, బంగాళదుంప 15, కీరా 9, దోస 20, సొరకాయ 15, పొట్లకాయ 11, కందగడ్డ 25, ఉల్లిపొరక 38, ఉల్లిగడ్డ 40, చింతపండు 23, జి.మ్యాంగో 20, అరటి 8–9, చామ 41, ర్యాడిష్ 3–4, ఎస్.పొటాటో 20, గుమ్మడికాయ 11, నిమ్మ 12–16, మునగ 10–12, జీ.పీస్ 44 ఈ విధంగా ఉన్నాయి.

జాలీగా గోవా ట్రిప్



మూసాపేటకు చెందిన ఇనుగంటి రాజు స్నేహితునితో కలిసి గోవాకు వెళ్లారు. గోవాలో బీచ్‌లో సందడి చేశారు. మిత్రులతో సెల్ఫీ దిగారు.

– ఇనుగంటి రాజు, మూసాపేట
(మూసాపేట డివిజన్ వాట్సప్ గ్రూప్)

వాల్వ్ లీకై రోడ్డంతా నీరే...



కూకట్‌పల్లి వివేకానందనగర్ కాలనీ కమాన్ వద్ద తాగునీటి పైప్‌లైన్ వాల్వు లీకై నీరు వృథాగా పోతోంది. స్థానికంగా ఉన్న చెత్తాచెదారం వాల్వులో చేరి కలుషిత జలాలు సరఫరా అవుతున్నాయి. సమస్య అధికంగా ఉత్పన్నం కాకుండానే అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలి.

– శంకర్, సుమిత్రానగర్
(వివేకానందనగర్ డివిజన్ వాట్సప్ గ్రూప్)

గుంతలకు ప్యాచ్‌వర్క్



మూసాపేట డివిజన్ పరిధిలోని మోతీనగర్, ఈ సేవ వద్ద, కబీర్‌నగర్‌తో పాటు పలు బస్తీలు, కాలనీల్లో ఎత్తులు గుంతలు ఉన్న రోడ్లకు జీహెచ్ఎంసీ సిబ్బంది ప్యాచ్ వర్కులను చేపట్టారు. వాటిని వార్డు కమిటీ సభ్యులు ఎం.వెంకటేశ్వర్‌రెడ్డి, వర్క్ ఇన్‌స్పెక్టర్ వినాయకరావు దగ్గరుండి పనులను చేయించారు.

– ఎం.వెంకటేశ్వర్‌రెడ్డి, స్నేహపురి కాలనీ
(మూసాపేట డివిజన్ వాట్సప్ గ్రూప్)

డివిజన్ గ్రూప్‌లో చేరండి...
మీ సమస్యలు, ప్రజోపయోగకర సూచనలు ఇతర అంశాలను
మా డివిజన్ గ్రూప్‌లో షేర్‌చేసుకోండి.
వివరాలకు 97053 48167 నంబర్‌లో సంప్రదించండి.

ఎల్‌బీ నగర్

మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..

ఎల్‌బీనగర్:	97053 48170
వనస్థలిపురం:	97053 47239
హస్తినాపురం:	98486 15080
నాగోలు:	97053 47243
హయత్‌నగర్:	97053 47240
చైతన్యపురి:	97053 47248
చంపాపేట:	97053 47247
లింగోజిగూడ:	99088 97830
మన్సూరాబాద్:	98663 67971
జిల్లాకోర్టు:	73965 07050



కాంగ్రెస్ బలోపేతానికి కృషి

- రంగారెడ్డి జిల్లా కార్యదర్శి అనంతుల రాజారెడ్డి
- నాగోలు డివిజన్ అధ్యక్షుడిగా చంద్రశేఖర్‌ఆజాద్



చంద్రశేఖర్ ఆజాద్‌కు నియామకపత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే

నాగోలు: నాగోలు డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కొలను చంద్రశేఖర్ ఆజాద్‌ను నియమితులయ్యారు. పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు క్యామ మల్లేష్ జారీ చేసిన నియామకపత్రాన్ని ఎల్‌బీనగర్ మాజీ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి బుధవారం ఆయనకు అందజేశారు. అనంతరం నాగోల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి అనంతుల రాజారెడ్డి మాట్లాడుతూ... బూత్ స్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న, కార్పొరేటర్ చేస్తున్న అరాచకాలను తిప్పి కొట్టాలని, ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తెచ్చేలా అందరూ సమష్టిగా పనిచేయాలన్నారు. 2019 ఎన్నికల్లో ఎల్‌బీనగర్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామన్నారు. నాగోలు డివిజన్ అధ్యక్షుడు కొలను చంద్రశేఖర్‌ఆజాద్ మాట్లాడుతూ... డివిజన్‌లో త్వరలోనే కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. కార్యకర్తలు, నాయకులను సమన్వయపరచి పార్టీని తిరుగులేని శక్తిగా మారుస్తామన్నారు. తన నియామకానికి సహకరించిన జిల్లా పార్టీ అధ్యక్షుడు క్యామ మల్లేష్, మాజీ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, డీసీసీ కార్యదర్శి అనంతుల రాజారెడ్డి, తూర్పాటి కృష్ణలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పోలేపల్లి చంద్రారెడ్డి, దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, కొప్పుల నరసింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముద్దగౌని సుమన్‌గౌడ్, బద్దం నరేందర్‌గౌడ్, గుత్తా భాస్కర్‌రెడ్డి, ముస్కు శేఖర్‌రెడ్డి, సాయిగౌడ్, ముస్కు సుధాకర్‌రెడ్డి, సిహెచ్.రమేష్, రావుల రంజిత్‌గౌడ్, చిత్రాల జగదీష్, శ్రీధర్‌గౌడ్, వినయ్, రంజిత్‌రెడ్డి, రామకృష్ణచారి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

'యోగా'నుబంధం!

ఎక్కడో పుట్టి, ఎక్కడో పెరిగి వనస్థలిపురంతోపాటు ఆయా పరిసర ప్రాంతాల్లో స్థిరపడ్డారు వారు. వివిధ ఉద్యోగాలు, వృత్తులు, వ్యాపారాలు, చదువులు కొనసాగిస్తున్నారు. అయితే వారందరినీ ఏక తాటిపై కలిపింది 'యోగా' నుబంధం. పతంజలి యోగా సాధన సమితి ఆధ్వర్యంలో యోగా శిక్షణను పొందుతూ ఇటు ఆరోగ్యపరంగా, అటు ఐకమత్యంగా ముందుకు సాగుతున్నారు పతంజలి యోగా సాధన సమితి సభ్యులు.



వనస్థలిపురం హుడా పార్కులో యోగా సాధన చేస్తున్న పతంజలి యోగా సాధన సమితి సభ్యులు

వనస్థలిపురం: యోగా గురువు, మింట్ కంపౌండ్ ఉద్యోగి పిల్లమర్రి శ్రీనివాస్ ఆధ్వర్యంలో 2005లో పతంజలి యోగా సాధన సమితి ఏర్పడింది. పుష్కర కాలంగా యోగా శిక్షకులు శ్రీనివాస్, మరో రిటైర్డు ఉద్యోగి యాదయ్యల పర్యవేక్షణలో వనస్థలిపురం రైతుబజార్ సమీపంలోని హుడా పార్కులో ఉదయం, సాయంత్రం వేళల్లో వందలాది మంది ఉచితంగా యోగా శిక్షణ పొందుతున్నారు. ప్రస్తుతం 500 మందికి పైగా యోగా సాధన సమితిలో సభ్యులుగా ఉన్నారు. యోగా సాధకులు ఒక కుటుంబంలా ఉంటూ సమితి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. పండుగలు, ఇతర సందర్భాల్లో కలివిడిగా ఉంటూ ఆత్మీయతను చాటుకుంటున్నారు. పలు సేవాకార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

ఉచితంగా శిక్షణ



పతంజలి యోగా సాధన సమితి ద్వారా వందలాది మందికి ఉచితంగా యోగా శిక్షణను అందించాం. ఉద్యోగం చేస్తున్నప్పటికీ ఉదయం, సాయంత్రం వేళల్లో క్రమం తప్పకుండా పార్కులో యోగా శిక్షణను ఇస్తున్నాను. శిక్షణ పొందినవారు నాపై చూపే ఆత్మీయత నాకు కొండంత సంపద.

– పి.శ్రీనివాస్, యోగా గురువు

పరిపూర్ణ ఆరోగ్యం



యోగా ద్వారా మానసికంగా, శారీరక ఆరోగ్యం లభిస్తుంది. యోగా శిక్షణ, ప్రాణాయామంతో జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతుంది. పతంజలి యోగా సాధన సమితి ఉచితంగా యోగా శిక్షణను అందిస్తోంది. యోగా శిక్షకులు కుటుంబసభ్యులుగా మెలగుతారు.

– ఎస్.ఎల్.యాదయ్యగౌడ్, సమితి అధ్యక్షుడు

న్యూస్ బాక్స్

అభివృద్ధికి సహకరించాలి

పద్మానాయక్

హస్తినాపురం: డివిజన్ పరిధిలోని చాలా కాలనీలలో కనీస వసతులు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని... వసతులు కల్పించి డివిజన్ అభివృద్ధికి సహకరించాలని హస్తినాపురం కార్పొరేటర్ రమావత్ పద్మానాయక్ ఈస్ట్‌జోనల్ ఇంచార్జి కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు కమిషనర్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో డీసీ విజయకృష్ణ, డీఈ దామోదర్‌రావు, నాయకులు భిక్షపతి ముదిరాజ్, సయ్యద్‌పాషా, రవీందర్‌రెడ్డి, రమావత్ శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి

లింగోజిగూడ: డివిజన్‌లో డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నామని, ఇప్పటికే పలు కాలనీలలో పనులను పూర్తి చేయించినట్లు కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు చెప్పారు. మాస్‌కాలనీలో రూ.6లక్షలతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణం పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సతీష్‌గౌడ్, టీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు కందికంటి శ్రీధర్‌గౌడ్, నేతలు పార్వతి, శ్రీధర్, నీలకంఠం, శోభారాణి, సుశీల, కుమార్, ఇంద్రాజీ, సరళ, రాంబాబు పాల్గొన్నారు.

వృద్ధుడి అదృశ్యం



నర్సింహ్మ

నాగోలు: ఇంటి నుంచి బయటకు వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన ఎల్‌బీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు.. ఎన్‌టీఆర్‌నగర్ ఫేజ్–3లో ఉండే పెద్దగోని వెంకన్నగౌడ్ మామ బోయపల్లి నర్సింహ్మ(72) ఈ నెల 2న దుకాణానికని ఇంట్లో చెప్పి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఆచూకీ కోసం వెతికినా ప్రయోజనం లేకపోవడంతో వెంకన్న ఎల్‌బీనగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

'నిషా'చరులకు పోలీసుల కౌన్సిలింగ్



కౌన్సిలింగ్ ఇస్తున్న ట్రాఫిక్ ఎడ్యుకేషనల్ వ్యాన్ ఇన్‌స్పెక్టర్ శ్రేయ

నాగోలు: మద్యం సేవించి వాహనాలు నడపరాదని ట్రాఫిక్ ఎడ్యుకేషనల్ వ్యాన్ ఇన్‌స్పెక్టర్ శ్రేయ అన్నారు. మద్యం సేవించి పట్టుబడిన 114 మందికి, లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన ఇద్దరికి ట్రాఫిక్ ట్రైనింగ్ ఎడ్యుకేషనల్ వ్యాన్‌లో బుధవారం కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల తాము ఇబ్బందులు పడుతూ ఇతరులకూ ఇబ్బందులు కలిగిస్తారన్నారు. లైసెన్సు లేకుండా వాహనాలు నడిపితే జైలుకు వెళ్లాల్సి వస్తుందన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని ఈ సందర్భంగా తల్లిదండ్రులు, ఇతరులకు సూచించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఎస్ఐ భిక్షపతి, అల్లూరయ్య, కానిస్టేబుల్ సోమనాథ్ పాల్గొన్నారు.

రోషన్‌దౌలా బస్తీని తరలించేందుకు నిధులివ్వాలని కేంద్ర మంత్రికి వినతి

హస్తినాపురం: రోషన్‌దౌలా బస్తీని తరలించేందుకు అవసరమైన నిధులను వెంటనే విడుదల చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపించాలని మల్కాజిగిరి ఎంపీ సి.హెచ్.మల్లారెడ్డి కేంద్ర రక్షణ శాఖ మంత్రి నిర్మలాసీతారామన్‌కు వినతిపత్రం సమర్పించారు. బుధవారం పార్లమెంటు ప్రాంగణంలో ఎంపీ మంత్రిని కలిసి బస్తీ వాసులకు కావాల్సిన అదనపు నిధులు రూ. 67 కోట్లను వెంటనే విడుదల చేసినట్లయితే అక్కడి నుంచి ఖాళీ చేసి వెళ్లేందుకు బస్తీవాసులు సిద్ధంగా ఉన్నారని అందులో పేర్కొన్నారు. దశాబ్ద కాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యను తీర్చాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. బస్తీని తరలించాలన్న ఉద్దేశంతో కాలనీలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగడం లేదని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రికి ఎంపీ వివరించారు. కనీస వసతులు లేక బస్తీ ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని ఈ నిధులను విడుదల చేస్తే అక్కడి నుంచి ఖాళీ చేస్తారని ఆయన తెలిపారు. ఈ విషయం అధికారులతో సమీక్షించి వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. నేతలు మల్లోజు రవి, మహేందర్, డేవిడ్, పెంటయ్య, పాండు, బాబు, వేణు, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

బాలికల హాస్టల్ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తా

హయత్‌నగర్ కార్పొరేటర్ సామ తిరుమల్‌రెడ్డి



సమస్యలను తెలుసుకుంటున్న కార్పొరేటర్ తిరుమల్‌రెడ్డి

హయత్‌నగర్: హయత్‌నగర్‌లోని ఎస్సీ బాలికల వసతి గృహాన్ని హయత్‌నగర్ కార్పొరేటర్ సామ తిరుమల్‌రెడ్డి బుధవారం తనిఖీ చేశారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తలుపులు లేని టాయిలెట్లు, వెలగని దీపాలు, అపరిశుభ్రంగా ఉన్న పరిసరాలపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల పరిస్థితి దారుణంగా ఉదని, వార్డెన్ పట్టించుకోవడం లేదని కార్పొరేటర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్టల్ పరిస్థితిపై వెంటనే కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

ధీరవనిత సావిత్రి బాయి పూలే





సావిత్రిబాయి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న టీఆర్ఎస్ ఇంచార్జి రాంమోహన్‌గౌడ్, కార్పొరేటర్లు, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సతీష్‌కుమార్‌గౌడ్..



హయత్‌నగర్‌లో జైభీమ్ సేన అధ్యక్షుడు ధన్‌రాజ్...



కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి తదితరులు...

ఎల్బీనగర్: మహిళల అభివృద్ధికి సావిత్రీబాయిపూలే ఎనలేని కృషి చేశారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ అన్నారు. సావిత్రిబాయిపూలే జయంతిని ఎల్బీనగర్ జోన్ పరిధిలో పలు ప్రాంతాల్లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... మహిళల విద్యావ్యాప్తికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఆమె స్ఫూర్తితో మహిళలు సమస్యలపై పోరాటం సాగించాలని పిలుపునిచ్చారు. సావిత్రీబాయి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

హక్కుల కోసం పోరాడిన వనిత.. మహిళా హక్కుల కోసం పోరాడిన ధీర వనిత సావిత్రి బాయి పూలే అని టీఆర్ఎస్ పార్టీ ఎల్బీనగర్ ఇంచార్జి ముద్దగౌని రాంమోహన్‌గౌడ్ కొనియాడారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ముద్రబోయిన శ్రీనివాసరావు, చెర్కు సంగీత ప్రశాంత్‌గౌడ్, కొప్పుల విఠల్‌రెడ్డి తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

సిరియా అనాథ ఆశ్రమం సీజ్

- చైల్డ్ హోంకు బాలుర తరలింపు
- అక్రమార్కులపై చర్యలు తీసుకోండి
- బాలల హక్కుల సంఘం గౌరవ అధ్యక్షుడు అచ్యుతరావు



సిరియా అనాథ ఆశ్రమం పిల్లలను చైల్డ్ హోంకు తరలిస్తున్న పోలీసులు

వనస్థలిపురం: వనస్థలిపురంలోని సిరియా అనాథ ఆశ్రమాన్ని బాలల పరిరక్షణ అధికారులు బుధవారం సీజ్ చేశారు. సిరియా అనాథ ఆశ్రమానికి ప్రభుత్వ పరంగా అనుమతులు లేకపోవడం, ఆశ్రమంలో అసాంఘిక కార్యక్రమాలు చోటు చేసుకుంటున్నాయన్న ఫిర్యాదుల నేపథ్యంలో బాలల పరిరక్షణ కమిటీ అధికారులు, బాలల హక్కుల సంఘం ప్రతినిధులు తనిఖీ నిర్వహించారు. ఆశ్రమానికి లైసెన్సు లేకపోవడం, అందులో ఉన్న విద్యార్థులకు సరైన వసతులు లేకపోవడంతో జిల్లా బాలల పరిరక్షణ అధికారి దేవేందర్ ఆశ్రమాన్ని సీజ్ చేశారు. అందులో ఉన్న 22 మంది బాలురను పోలీసుల సహకారంతో సైదాబాద్‌లోని చైల్డ్ హోంకు తరలించారు. ఈ సందర్భంగా బాలల హక్కుల సంఘం గౌరవ అధ్యక్షుడు అచ్యుతరావు మాట్లాడుతూ... ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఆశ్రమాలను నిర్వహిస్తు విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్న ఆశ్రమాలపై చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సమీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. సరూర్‌నగర్ వీఎం హోంలో అన్ని సౌకర్యాలతో అనాథ పిల్లల కోసం శరణాలయం నిర్మించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో బాలల హక్కుల సంఘం అధ్యక్షురాలు అనురాధారావు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్య సాధనకు నిరంతర కృషి అవసరం



కార్యక్రమంలో పాల్గొన్న మిస్ ఆస్ట్రేలియా ఎస్మా వల్డోర్...

వనస్థలిపురం: మిస్ వరల్డ్ ఆస్ట్రేలియా–2017 ఎస్మా వల్డోర్ వనస్థలిపురంలో సందడి చేశారు. వనస్థలిపురం క్రాంతిహిల్స్ కాలనీలోని సెయింట్ ఫ్రాన్సిస్ పాఠశాలలో మంగళవారం రాత్రి జరిగిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ... విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్ణయించుకుని.. ఆదిశగా నిరంతరం శ్రమించాలన్నారు. తాను సైకాలజీలో డిగ్రీ చేసి, మోడలింగ్‌లో రాణించి ప్రపంచస్థాయికి ఎదిగానని గుర్తుచేశారు. ఈ సందర్భంగా యువతరంగ్ సంస్థ నిర్వహించిన రాష్ట్ర స్థాయి పాఠశాలల డిబేట్ పోటీల్లో విజేతగా నిలచిన విద్యార్థిని పూజను ఆమె అభినందించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, సతీష్ శిఖా, పాఠశాల డైరెక్టర్లు డాక్టర్ వెంకటేశ్వర్లు, మూర్తి, రాజేశ్వర్, ప్రిన్సిపాల్ అరుణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చలానాలు విధించొద్దని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌కు వినతి



నాగోలు: ఎల్బీనగర్ రింగ్ రోడ్డులో పార్కు చేసిన ఆటోలు, టాటాఏస్ వాహనాలకు ట్రాఫిక్ పోలీసులు చాలాన్లు విధించి ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలంగాణ ఆటో రిక్షా డ్రైవర్స్ టాటా ఏస్ యూనియన్ ఎల్బీనగర్ రింగురోడ్డు స్టాండ్ అధ్యక్షుడు యాదయ్య ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నాగమల్లుకు ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి నర్సిరెడ్డితో కలిసి వినతిపత్రం అందజేశారు. పేద, మధ్య తరగతి ప్రజలు ఆటోలు, టాటా ఏస్ వాహనాలు నడుపుకొని జీవనోపాధి పొందుతున్నారన్నారు. ట్రాఫిక్ పోలీసులు వీరి వాహనాలకు చాలాన్లు విధిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన దృష్టికి తెచ్చారు. స్పందించిన ఇన్‌స్పెక్టర్ నాగమల్లు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

బహుజనులు ఏకం కావాలి



జాతాను ప్రారంభిస్తున్న సతీష్‌కుమార్‌గౌడ్

ఎల్బీనగర్: బహుజనులంతా ఏకం అయినప్పుడే పూలే, అంబేద్కర్ కలలు నిజం అవుతాయని బీసీ సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర అధ్యక్షుడు ముద్దగౌని సతీస్‌కుమార్‌గౌడ్ అన్నారు. పూలే–అంబేద్కర్ జాతాను ఆయన బుధవారం ఎల్బీనగర్‌లో బీసీ నాయకులతో కలసి జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలు కలపి 93 శాతం ఉండగా 7 శాతం ఉన్న వారు దేశాన్ని, రాష్ట్రాలను పాలిస్తున్నారన్నారు. బహుజనులను ఏకం చేసేందుకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలను పర్యటించి ఏప్రిల్‌లో 29న నగరంలోని నిజాం కాలేజీ గ్రౌండ్‌లో తెలంగాణ బహుజనల పవిత్రమైన పండుగను జురుపుకొటామని తెలిపారు. ఈ పండుగకు అందరు అధికసంఖ్యలో హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జ్యోతిరావుపూలే బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్, నేతలు శ్రీధర్, అచార్య ప్రభంజన్‌యాదవ్, సుధాకర్, జంగయ్య, వెంకటేష్, పరుశురాం, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఫీడర్‌లైన్ పనులకు శంకుస్థాపన

చైతన్యపురి: అర్బన్ మిషన్ భగీరథ పథకంలో బాగంగా గడ్డిఅన్నారం డివిజన్ కమలానగర్‌లోని డీసీబీ బ్యాంక్ వద్ద తాగునీటి ఫీడర్‌లైన్ పనులకు టీఆర్ఎస్ పార్టీ ఎల్బీనగర్ ఇంచార్జి ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, కార్పొరేటర్ భవాని ప్రవీణ్‌కుమార్ బుధవారం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... మిషన్ భగీరథతో ఎల్బీనగర్ నియోజకవర్గంలోని అన్ని కాలనీల్లో తాగునీటి సమస్య పరిష్కారం అవుతుందన్నారు. టీఆర్ఎస్ నాయకులు ప్రేమ్‌నాథ్‌గౌడ్, ఆనంద్‌గౌడ్, రమేష్‌ముదిరాజ్, బాలాగౌడ్, విజయమ్మ, బాలసుందరం, కమలానగర్ సంక్షేమ సంఘం నాయకులు అనంతరెడ్డి, సీతారాంరెడ్డి, గోపాల్, జనార్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

నాగోలు: జ్యోతి సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా నాగోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బాలిక విద్య అవసరం అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. సావిత్రి బాయి పూలే చేసిన సేవల గురించి క్లుప్తంగా వివరించిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను పాఠశాల ఉపాధ్యాయులు అందజేశారు.

వార్డు, ఏరియా కమిటీ సభ్యులతో సమావేశం

చైతన్యపురి: చైతన్యపురి డివిజన్‌లోని సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనులపై కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి వార్డు, ఏరియా కమిటీ సభ్యులతో బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. డివిజన్ పరిధిలో శుక్రవారం వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసేందుకు మంత్రి మహేందర్ రెడ్డి వస్తున్నందున చేయవలసిన ఏర్పాట్లను సమావేశంలో చర్చించారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టీవీలో ఇవ్వదలచుకుంటే సంప్రదించండి. 9912220363

సాక్షి క్లాసిఫైడ్స్
రియల్ ఎస్టేట్, ఎడ్యుకేషన్, ఆటోమొబైల్స్, సర్వీసెస్, బిజినెస్ ఆఫర్, హెల్త్‌కేర్, జాబ్స్ మొదలగు అన్ని రకముల క్లాసిఫైడ్స్ ప్రకటనల కొరకు సంప్రదించండి 9912225475



Complete Community

ఎల్‌బీ నగర్ | హైదరాబాద్ | గురువారం | జనవరి | 4 | 2018 | 14

చచ్చిపోతున్నా.. నీళ్లు పోయరా..?



అధికారుల నిర్లక్ష్యంతో హరితహారం నిర్వీర్యమవుతోంది. వర్షాకాలంలో జాతీయ రహదారి డివైడర్ మధ్యలో పూల మొక్కలు నాటిన అధికారులు తర్వాత వాటిని పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం అవి ఎండిపోయే పరిస్థితి వచ్చింది. జాతీయ రహదారి వెంట అనేక మంది అధికారులు, నాయకులు వెళ్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు.

– ఆకిటి మహేందర్ హయత్‌నగర్
(హయత్‌నగర్ వాట్సప్ గ్రూప్)

మేకల ముత్తన్నకు జన్మదిన శుభాకాంక్షలు



ఆల్ ఇండియా షెడ్యూల్డు క్యాస్ట్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ (ఎస్‌సీఆర్‌పీఎస్) జాతీయ అధ్యక్షుడు మేకల ముత్తన్న పుట్టినరోజును బుధవారం ఎల్‌బీనగర్ ఎస్‌సీఆర్‌పీఎస్ నాయకులు, బీఎన్‌రెడ్డినగర్ వార్డు కమిటీ సభ్యులు గంగం శివశంకర్ శుభాకాంక్షలు తెలిపారు. – గంగం శివశంకర్
(వనస్థలిపురం వాట్సప్ గ్రూప్)

మాధవికి సావిత్రీబాయి పూలే అవార్డు



సావిత్రీబాయి పూలే మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతి ఉత్సవాల అవార్డుల ప్రదానోత్సవం నగరంలోని సుందరయ్య కళా భవనంలో జరిగాయి. మన్సూరాబాద్ సరస్వతినగర్ కాలనీకి చెందిన చిల్కూరి మాధవికి సావిత్రీబాయి పూలే అవార్డును అందజేశారు.

– చిల్కూరి మాధవి, సరస్వతినగర్‌కాలనీ
(మన్సూరాబాద్ వాట్సప్ గ్రూప్)

ఘన నివాళి



మన్సూరాబాద్‌లోని సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి నివాళులర్పించారు.

– శ్రీకాంత్‌యాదవ్
(మన్సూరాబాద్ వాట్సప్ గ్రూప్)



సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు టీ-ఎమ్మార్పీఎస్ ఎల్‌బీనగర్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సంపత్ ఆధ్వర్యంలో నాగోలులోని ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు దాసరి బాలరాజు పాల్గొన్నారు. పీటర్, రంగారెడ్డి, ఉపాధ్యాయులు శ్రీదేవి, మంజుల, శివమంజరి, సరోజరాణి, స్వాతి, వీణ ఉన్నారు. – సంపత్, నాగోలు
(నాగోలు వాట్సప్ గ్రూప్)

ఈఈ శంకర్‌నాయక్‌కు సన్మానం



ఎల్‌బీనగర్ సర్కిల్ ఈఈ శంకర్‌నాయక్ బదిలీ అయిన సందర్భంగా హస్తినాపురం కార్పొరేటర్ రమావత్ పద్మానాయక్ శాలువా కప్పి ఘనంగా సన్మానించి మెమొంటోను అందజేశారు. కార్యక్రమంలో భిక్షపతి ముదిరాజ్, సయ్యద్‌పాషా, అరిగి మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

– పద్మానాయక్, కార్పొరేటర్
(హస్తినాపురం వాట్సప్ గ్రూప్)

ఇన్‌చార్జి జెడ్‌సీకి సన్మానం



ఈస్ట్ జోనల్ ఇన్‌చార్జి కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన పి.శ్రీనివాస్‌రెడ్డిని లింగోజిగూడ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు బుధవారం సన్మానించారు. డివిజన్ పరిధిలోని సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. డీసీ విజయకృష్ణ, ఏరియా కమిటీ సభ్యులు శ్రీధర్, ఇంద్రాజీ, కుమార్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

– చిట్టోజు శ్రీహరి, లింగోజిగూడ
(లింగోజిగూడ వాట్సప్ గ్రూప్)

వనదుర్గ అమ్మవారికి ప్రత్యేక పూజలు



బీఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లోని శ్రీకృష్ణదేవరాయనగర్‌కాలనీలో నివాసముంటున్న ఇందిరారెడ్డి తదితర కుటుంబ సభ్యులు ధనుర్మాస మహోత్సవం సందర్భంగా అందరూ కలిసి మెదక్ జిల్లాలో ఏడుపాయల జాతరకు వెళ్లారు. అక్కడ ఉన్న వనదుర్గ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

– ఇందిరారెడ్డి, శ్రీకృష్ణదేవరాయకాలనీ
(బీఎన్‌రెడ్డినగర్ వాట్సప్ గ్రూప్)

రవీంద్రభారతిలో ఇంగ్లిష్ క్లబ్



వనస్థలిపురం డివిజన్ వెంకటరమణకాలనీలోని రవీంద్ర భారతి పాఠశాలలో బుధవారం ఇంగ్లిష్ క్లబ్ నిర్వహించారు. 1 నుంచి 9వ తరగతి విద్యార్థులకు ఇంగ్లిష్ క్లబ్‌లో ప్రావీణ్యం పెంచేందుకు వివిధ అంశాలపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు.

– సూర్యనారాయణ, ప్రిన్సిపాల్
(వనస్థలిపురం వాట్సప్ గ్రూప్)

పచ్చదనాన్ని పెంపొందించాలి



ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచి పర్యావరణాన్ని కాపాడి కాలుష్యాన్ని నియంత్రించాలని హస్తినాపురం కార్పొరేటర్ రమావత్ పద్మానాయక్ సూచించారు. నూతన సంవత్సరం సందర్భంగా మొక్కలు అందజేసి పచ్చదనాన్ని పెంపొందించాలని ఆమె పిలుపునిచ్చారు.

– అరిగె మల్లేశ్, హస్తినాపురం
(హస్తినాపురం వాట్సప్ గ్రూప్)

కలర్‌ఫుల్... కల్చరల్ ఫెస్ట్



నాగోలు డివిజన్ శ్రీచైతన్య టెక్నో స్కూల్‌లో బుధవారం విద్యార్థులకు కల్చరల్ ఫెస్ట్ నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

– భారతి, సాయినగర్ (నాగోలు వాట్సప్ గ్రూప్)

డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి



మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులు చేపడుతున్న సమయంలో మా కాలనీలోని డ్రైనేజీ ఔట్‌లెట్‌ను ధ్వంసం చేశారు. మరమ్మతులు చేపట్టకపోవడంతో రోడ్ నెం-7లో మురుగు రోడ్లపై నిలుస్తోంది. ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు. వెంటనే సమస్యను పరిష్కరించాలి.

– రామచందర్, భాగ్యనగర్‌కాలనీ ప్రధాన కార్యదర్శి
(లింగోజిగూడ వాట్సప్ గ్రూప్)

రైతుబజార్లలో కూరగాయల ధరలు

వనస్థలిపురం/సరూర్‌నగర్ రైతు బజార్లలో కూరగాయల ధరలు... టమాటా 12, వంకాయ 19, బెండకాయ 34, పచ్చిమిర్చి 30, కాకరకాయ 30, బీరకాయ 30, క్యాబేజి 13, బీన్స్ 35, క్యారెట్ 48, దొండకాయ 13–28, చిక్కుడుకాయ 35, గోకరకాయ 30, బీట్‌రూట్ 19, క్యాప్సికం 38, ఆలుగడ్డ 15, దోసకాయ 20, సొరకాయ 15, పొట్లకాయ 11, ఉల్లిగడ్డ 38, చామగడ్డ 40

డివిజన్ గ్రూప్‌లో చేరండి...

మీ సమస్యలు, ప్రజోపయోగకర సూచనలు ఇతర అంశాలను మా డివిజన్ గ్రూప్‌లో షేర్‌చేసుకోండి. వివరాలకు 81859 09010 నంబర్‌లో సంప్రదించండి.

మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..

సరూర్‌నగర్:	97053 47246
హుడాకాంప్లెక్స్:	97053 47242
బడంగ్‌పేట్:	90102 77714
మీర్‌పేట:	93468 86687
పహడీషరీఫ్:	95055 07579
మహేశ్వరం:	98480 79560
కందుకూర్:	95055 07539



వచ్చే ఎన్నికల్లో గెలుపు మాదే

మాజీ హోంమంత్రి సబితాఇంద్రారెడ్డి

మహేశ్వరం: నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని మాజీ హోంమంత్రి పి.సబితాఇంద్రారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం మండల పరిధిలోని తుక్కుగూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బ్యాగరి యాదగిరి తుక్కుగూడ కాంగ్రెస్ కార్యవర్గంతో రూపొందించిన 2018క్యాలెండర్‌ను ఆమె చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2019లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు. ఎన్ని పార్టీలు కలిసి వచ్చిన కాంగ్రెస్ ముందు చిత్తు కావాల్సిందేనని అన్నారు. ప్రజలు టీఆర్ఎస్ పాలన పట్ల తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని అన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి తప్పా టీఆర్ఎస్ చేసిందేమీ లేదన్నారు. త్వరలో టీఆర్ఎస్ పార్టీకి, సీఎం కేసీఆర్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ మాజీ ఉపాధ్యక్షుడు కొమిరెడ్డి నర్సింహారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బ్యాగరి సురేష్, నిమ్మగూడెం శ్రీనివాస్‌గౌడ్, ముచ్చ జనార్దన్‌రెడ్డి జాపాల సుభాష్, సుధాకర్, భూమి యాదగిరి, పి.శ్రీనివాస్‌గౌడ్, సిహెచ్.కరుణాకర్‌రెడ్డి, రాజిరెడ్డి, రాజు ముదిరాజ్, నరేందర్, శ్రీధర్, నరేష్, ఎన్.మహేందర్ తదితరులు పాల్గొన్నారు.


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సబితారెడ్డి

జల్‌పల్లిని అగ్రస్థానంలో నిలుపుదాం

- స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగస్వాములవ్వాలి
- మహేశ్వరం ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి
- పలు అభివృద్ధి పనుల ప్రారంభం

పహడీషరీఫ్: స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వాములై జల్‌పల్లి మున్సిపాలిటీని అగ్ర స్థానంలో నిలపాలని మహేశ్వరం ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి అన్నారు. జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరాం కాలనీ రూ. 2 లక్షలతో నిర్మించిన మరుగుదొడ్లను ప్రారంభించడంతో పాటు రూ. 7 లక్షలతో నిర్మించనున్న డ్రైనేజీ పైప్‌లైన్ పనులు, జల్‌పల్లిలో రూ. 13 లక్షలతో చేపట్టనున్న శ్మశాన వాటిక అభివృద్ధి పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మరాఠ భవన్‌లో పొదుపు సంఘాల మహిళలకు రూ. 10 లక్షల రుణాలకు సంబంధించిన చెక్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... జల్‌పల్లి మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామన్నారు. పది రోజుల క్రితమే డిప్యూటీ సీఎం మహమూద్ అలీ, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిలతో కలిసి బస్తీలలో పర్యటించడం జరిగిందన్నారు. తాజాగా రూ. 20 లక్షల నిర్మాణ పనులను చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ పర్యవేక్షణలోని స్వచ్ఛ సర్వేక్షణ్‌లో జల్‌పల్లి మున్సిపాలిటీ కూడా పోటీలో ఉందన్నారు. ఇప్పటికే ఓడీఎఫ్‌గా ప్రకటించుకున్న ఈ మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడా కూడా బహిరంగ మల, మూత్ర విసర్జనకు తావుండరాదన్నారు. ఇళ్లల్లోని చెత్తను ఎక్కడ పడితే అక్కడ పడేయకుండా మున్సిపాలిటీ సిబ్బందికి అందించాలన్నారు. తడి, పొడి చెత్తను కూడా వేర్వేరుగా ఇచ్చి చెత్తను సద్వినియోగం చేసేలా సహకరించాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో నీటి సమస్యకు కూడా రెండు మూడు నెలల్లో శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. కోట్లాది రూపాయలతో మిషన్ భగీరథ పనులు చురుగ్గా సాగుతున్నాయని వెల్లడించారు. అనంతరం స్వచ్ఛ సర్వేక్షణ్‌కు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. అదేవిధంగా స్వచ్ఛ సర్వేక్షణ్ టీ-షర్ట్‌లను కూడా మున్సిపాలిటీ సిబ్బందికి అందజేశారు. జల్‌పల్లి మున్సిపాలిటీ కమిషనర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సరూర్‌నగర్ ఎంపీపీ తీగల విక్రం రెడ్డి, వైస్ ఎంపీపీ ఉమర్ బామ్, బడంగ్‌పేట నగర పంచాయతీ చైర్మన్ సామ నర్సింహ్మ గౌడ్, ఎంపీటీసీలు ఎం.వివేకానంద (కపిల్) గౌడ్, టీఆర్ఎస్ నాయకులు తీగల అనిత రెడ్డి, బొర్ర జగన్ రెడ్డి, దూడల సుధాకర్ గౌడ్, యాతం పవన్ కుమార్ యాదవ్, మక్దూం పటేల్, ఎక్బాల్ బిన్ ఖలీఫా తదితరులు పాల్గొన్నారు.



జల్‌పల్లిలో స్వచ్ఛ సర్వేక్షణ్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి

ఎమ్మెల్యేను అడ్డుకున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను అరెస్ట్‌కు నిరసనగా జల్‌పల్లి గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు యంజాల శివకుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డిని అడ్డుకున్నారు. మరాఠ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి వస్తుండగా ఎమ్మార్పీఎస్ గ్రామ గౌరవ అధ్యక్షుడు బొర్ర రవి మాదిగ, ఉపాధ్యక్షులు వై.అర్జున్ మాదిగ, మండల సీనియర్ నాయకులు యాదగిరి, దాస్ ప్రకాష్, గ్రామ యువకులు దేవేందర్, రాము, గణేష్, అశ్విన్, గిరి, సందీప్ తదితరులు అడ్డు తగిలారు. అసెంబ్లీ సాక్షిగా చెప్పిన మాట ప్రకారం అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి ఎస్సీ వర్గీకరణ జరిగేలా ముఖ్యమంత్రి చొరవ చూపాలని డిమాండ్ చేశారు. పోలీసులు జోక్యం చేసుకోవడంతో ఎమ్మెల్యే ముందుకు వెళ్లారు.

న్యూస్ బాక్స్

పశు ఆరోగ్యంపై రైతులు శ్రద్ధ తీసుకోవాలి

తుక్కుగూడ పశువైద్యాధికారి శ్రావణ్


గాలికుంటు టీకాలు వేస్తున్న డా.శ్రావణ్

మహేశ్వరం: పాడి పశువుల ఆరోగ్యంపై రైతులు శ్రద్ధతీసుకోవాలని తుక్కుగూడ పశువైద్యాధికారి శ్రావణ్‌కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఘట్టుపల్లి, మంఖాల్, కేసీ తండాలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి పశువుల ఆరోగ్యంపై అశ్రద్ధ చూపితే రోగాలు వచ్చి బలహీనంగా తయారై పాల దిగుబడి తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఘట్టుపల్లి సర్పంచ్ కె.రాకేష్‌రెడ్డి, జేవీఓ స్వాతి, ఝాన్సీ, ఎంఏ.షఫీ, సత్యనారాయణ, ఇతర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

దళిత సంక్షేమానికి కృషి

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు చిలకమర్రి నరసింహ


పుష్పగుచ్ఛం అందజేస్తున్న టీఆర్ఎస్ నాయకులు

మహేశ్వరం: ఉద్యమకారులకు టీఆర్ఎస్ పార్టీ గుర్తింపునిచ్చి గౌరవిస్తుందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు చిలకమర్రి నర్సింహ పేర్కొన్నారు. బుధవారం నగరంలోని ఆయన నివాసంలో స్థానిక టీఆర్ఎస్ నాయకులు ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ,ఎస్టీల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నరసింహను కలిసిన వారిలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎం.ఏ.సమీర్, అశోక్, ఠాగూర్‌నాయక్, కృష్ణ పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



మాట్లాడుతున్న మామిడిపల్లి వార్డు కౌన్సిలర్ వేణుకుమార్‌గౌడ్

పహడీషరీఫ్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యకర వాతావరణానికి బాటలు వేయాలని మామిడిపల్లి వార్డు కౌన్సిలర్ వేణుకుమార్ గౌడ్ అన్నారు. బండగ్‌పేట నగర పంచాయతీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన మామిడిపల్లిలో బుధవారం స్వచ్ఛ సర్వేక్షణ్ అవగాహన సదస్సును నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ బడంగ్‌పేట నగర పంచాయతీ పూర్తి స్థాయిలో ఓడీఎఫ్‌గా ప్రకటించామన్నారు. కౌన్సిలర్ ఈరంకి వేణుకుమార్ గౌడ్ మాట్లాడుతూ మామిడిపల్లి గ్రామం స్వచ్ఛతలో ఇప్పటికే ఎంతో ఆదర్శంగా ఉందన్నారు. ప్రజలంతా స్వచ్ఛ సర్వేక్షణ్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు.

పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని వినతి

కందుకూరు: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లోని సమస్యలను త్వరగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కోరుతూ ఎంఈఓ వేణుగోపాల్‌రెడ్డికి పీఆర్టీయూ ఆధ్వర్యంలో బుధవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ మండల అధ్యక్షుడు కె.రాంభూపాల్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి ఎన్.తిరుమలేష్ మాట్లాడుతూ మండలంలోని అన్ని పాఠశాలలకు మంజూరైన విద్యా వలంటీర్ల పోస్టులను భర్తీ చేసి విద్యా సంవత్సరం సక్రమంగా పూర్తయ్యేలా చూడాలన్నారు. 2018–19 ఏడాదిలో విద్యార్థుల సంఖ్య పెరిగి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలన్నారు. సకల జనుల సమ్మె ఈఎల్ఎస్ ఉత్తర్వులు ఇవ్వాలని, ఇంతకు ముందు పని చేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సకల జనుల సమ్మె ధృవీకరణ పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సర్వీస్ రిజిస్టర్‌లను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని కోరామన్నారు. వారి వెంట పీఆర్టీయూ సంఘం నాయకులు పాల్గొన్నారు.


ఎంఈఓకు వినతిపత్రం అందజేస్తున్న పీఆర్టీయూ నాయకులు

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టీవీలో ఇవ్వదలచుకుంటే సంప్రదించండి.
కిరణ్‌కుమార్
9912220386

పేదల 'సరస్వతి' సావిత్రిబాయి పూలే



మహేశ్వరం: ఎన్గుచెర్వు తండా పాఠశాలలో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు..



కొత్తగూడ కస్తూర్బాగాంధీ పాఠశాలలో నివాళ్లు అర్పిస్తున్న విద్యార్థులు



కందుకూరు చౌరస్తాలో....



పులిమామిడిలో....

ఘనంగా జయంతి

కందుకూరు: ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సావిత్రి బాయిపూలే జయంతిని మండల పరిధిలోని కొత్తగూడ కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి గూడూరు భాస్కర్ మాట్లాడుతూ భాతరదేశ తొలి మహిళా సంఘ సంస్కర్తగా, మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా స్త్రీల విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేసిన ఘనత సావిత్రి బాయి పూలేకే దక్కుతుందన్నారు. శూద్రులు, దళితుల కోసం పాఠశాలలను నడిపిన మానవతావాదన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు జి.ప్రశాంత్, ఎ.ప్రభాకర్, కె.మధు, టి.రవి, పి.తరుణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టీమాస్ ఆధ్వర్యంలో...

సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలో టీమాస్ మండల కన్వీనర్ ఆర్.చందు అధ్యక్షతన ఆమె చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె సేవలను కొనియాడారు. కార్యక్రమంలో టీమాస్ జిల్లా నాయకుడు డి.రాంచందర్, సర్పంచ్ జయేందర్, టీమాస్ నాయకులు ఎ.కుమార్, బి.శ్రీనివాస్, ఎగ్గిడి సత్తయ్య, ఎం.నర్సింహ, పి.సంజీవ, యాదగిరి, జి.యాదయ్య, బి.ఆంజనేయులు, జి.జైపాల్, డి.జంగయ్య, సీహెచ్ నర్సింహ, వి.రాములు, ముచ్చర్ల సర్పంచ్ కాస నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో...

మండల పరిధిలోని పులిమామిడి ప్రభుత్వ పాఠశాలలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు పాపగళ్ల మహేష్ ఆధ్వర్యంలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం విద్యార్థులకు ఆమె జీవిత చరిత్రపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు జనవరి 26న బహుమతులు అందిస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు ప్రవీణ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

నాగారం ఎన్గు చెర్వు తండా పాఠశాలలో....

మహేశ్వరం: సావిత్రీ బాయి పూలే సంఘ సంస్కరణలు, బడుగు బలహీనవర్గాలకు చేసిన సేవలు చీరస్మరణీయమని టీయూటీఎఫ్ మండల అధ్యక్షుడు మంఖాల నర్సింహ పేర్కొన్నారు.బుధవారం మండల పరిధిలోని నాగారం పంచాయతీ ఎన్గు చెర్వు తండాలో ఉన్న పాధమిక పాఠశాలలో సావిత్రీబాయి పూలే 187వ జయంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహిళా విభాగాలు ఏర్పాటు చేసి వితంతువు, కూలాంతర వివాహాలు జరిపిన ఘనత అమెకే దక్కుతుందన్నారు.1890లో ప్లేగు వ్యాధి బారిన పడిన పిల్లల కోసం ఉచితంగా వైద్య శిభిరాలు ఏర్పాటు చేసి ఎంతో మంది చిన్నారుల ప్రాణాలు కాపాడిందన్నారు. సావిత్రీబాయి పూలే జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. అంతకు ముందు ఆమె చిత్ర ఫటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో నాగారం ఎంపీటీసీ లచ్చిలక్ష్మణ్ నాయక్, డాక్టర్ తిరుపతి, ఉపాధ్యాయులు శ్రీను, శేఖర్, అంగన్‌వాడి టీచర్ సంగీత, శ్రీశైలం ఉపాధ్యాయులు, తండా వాసులు , విద్యార్థులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన



మాట్లాడుతున్న సర్పంచ్ గణేష్

కందుకూరు: మండల పరిధిలోని లేమూరు జిల్లా పరిషత్ పాఠశాలను స్థానిక సర్పంచ్ ఢిల్లీ గణేష్ సందర్శించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యాన్ని పంపిణీ చేయడం శుభ పరిణామమన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఇరుముడులతో శబరియాత్ర



ఇరుముడితో అయ్యప్ప స్వాములు

కందుకూరు: మండల కేంద్రంలోని సీతారామశాస్త్రినగర్‌లో బుధవారం అయ్యప్ప మహాపడి పూజ, ఇరుముడి పూజను ఘనంగా నిర్వహించారు. గురుస్వాములు రఘుమారెడ్డి, జగదీష్ సమక్షంలో గురుస్వాములు రామకృష్ణ, ధనుంజయ్‌చారి, శివ, శ్రావణ్, నర్సింహ తదితరులు ఆధ్వర్యంలో అయ్యప్పకు అభిషేకం నిర్వహించి పడిపూజ చేశారు. అనంతరం ఇరుముడులతో శబరి యాత్రకు తరలివెళ్లారు. సర్పంచ్ జయేందర్ తదితరులు హాజరై పూజల్లో పాల్గొన్నారు.

వర్గీకరణ బిల్లు కోసం పోరు



ధర్నాలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నేతలు

మలక్‌పేట: మాదిగ కులవృత్తులైన చెప్పుకు, డప్పుకు రూ. 2 వేలు పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ టీ ఎమ్మార్పీఎస్ బుధవారం హైదరాబాద్ కలెక్టరేట్ వద్ద చేపట్టిన ధర్నాకు మలక్‌పేట నుంచి టీ ఎమ్మార్పీఎస్ నాయకులు తరలివెళ్లారు. మలక్‌పేట ఇంచార్జి గంట సుదర్శన్‌మాదిగ మాట్లాడుతూ... వర్గీకరణ బిల్లును కేంద్రం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ అఖిల పక్షాన్ని ఢిల్లీ తీసుకెళ్లాలన్నారు. మాదిగల పట్ల కేసీఆర్ పక్షపాత ధోరణి అవలంభిస్తున్నారని ధ్వజమెత్తారు. వర్గీకరణ సాధనే లక్ష్యంగా పని చేస్తామన్నారు. నేతలు బట్టు రామకృష్ణ, కలకోట్ల రమేష్, ఇ.సైదులు, ఎం.నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణ బిల్లును వెంటనే ప్రవేశపెట్టాలి

- ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి బక్కని రవి మాదిగ
- తహసీల్దార్ కార్యాలయం ఎదుట దీక్ష చేపట్టిన ఎమ్మార్పీఎస్ నాయకులు



దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మహేశ్వరం: పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి బక్కని రవిమాదిగ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉపవాస దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ అఖిలపక్షాన్ని వెంటనే ఢిల్లీకి తీసుకెళ్లాలన్నారు. రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందన్నారు. మంద కృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వారం రోజుల పాటు ఉపవాస దీక్ష చేపడుతామన్నారు. ఈ దీక్ష కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ జి.ప్రశాంత్, నాయకులు ఎన్.నర్సింహ, నవీన్, రమేష్, గణేష, కృష్ణ, జగన్, మహేందర్, ఎన్.అర్జున్, నర్సింహ, రాకేష, శంకరయ్య, సందీప్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

సావిత్రి బాయి పూలే ఆశయాలు ఆదర్శప్రాయం



జల్‌పల్లి పాఠశాలలో నివాళులర్పిస్తున్న ఎంపీటీసీ షేక్ అఫ్జల్ తదితరులు

పహాడీషరీఫ్: జల్‌పల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలలో బుధవారం చదువుల తల్లి సావిత్రి బాయి పూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రి బాయి చిత్ర పటానికి ఎంపీటీసీ షేక్ అఫ్జల్ పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా షేక్ అఫ్జల్ మాట్లాడుతూ... సావిత్రి బాయి పూలే తన భర్త వద్ద విద్య నేర్చుకొని భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా కొనసాగారన్నారు. మహిళలను అక్షరాస్యులను చేస్తూ... వారి అభ్యున్నతికి ఆమె ఎంతో పాటు పడ్డారన్నారు. నేటితరం మహిళలు సావిత్రి బాయిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు జి.ఆర్. దానయ్య, మహేశ్వరం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి యంజాల వినోద్ కుమార్, నాయకులు మహేష్, దేవేందర్, రాము, అనిల్, గిరి, అర్జున్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీశైలం, ఉపాధ్యాయులు సుధాకర్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

'చలానాలు విధించొద్దు'

హుడాకాంప్లెక్స్: ఏఐటీయూసీ అనుబంధ సంఘం తెలంగాణ రాష్ట్ర ఆటో రిక్షా టాటా ఏస్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు యాదయ్య ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా యూనియన్ కార్యదర్శి పి.నర్సిరెడ్డితో కలిసి పలువురు బుధవారం ఎల్‌బీనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నాగమల్లును కలిసి వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు రాయబండి పాండురంగాచారి, మండల కార్యదర్శి బాతరాజు నర్సింహ, పూజారి శ్రీను, ఏఐటీయూసీ నాయకులు జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



అమీర్‌పేట్ గ్రామంలో చౌరస్తాలో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లు వెలగడం లేదు. మరమ్మతులు చేయాలని సర్పంచ్, అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదు.

- మహేశ్వరం:

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 98480 79560

మలక్‌పేట



మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..

దిల్‌సుఖ్‌నగర్:	97053 47246		
చాదర్‌ఘాట్:	97053 47241		
మలక్‌పేట్:	90101 55509		
సైదాబాద్:	98489 59485	పహాడీషరీఫ్:	95055 07579
బడంగ్‌పేట్:	90102 77714	మీర్‌పేట:	93468 86687
చంచల్‌గూడ:	92924 52225	హుడాకాంప్లెక్స్:	97053 47242

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

సైదాబాద్: ఆస్మాన్‌ఘడ్ విద్యుత్ డివిజన్ యాకుత్‌పుర సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ఫీడర్ల పరిధిలో విద్యుత్ సంబంధ మరమ్మతు పనుల కారణంగా గురువారం విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు ఏడీఈ తెలిపారు. ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

యాకుత్‌పుర ఫీడర్ పరిధిలో...

రేల్వేరిజర్వేషన్, దారుషప్వర్ పురాని హవేలీ, ప్రిన్స్ హోటల్, మటకి కిడ్కి, అల్కబిర్, పంచ రతన్ కాలనీ, డబీర్‌పుర దర్వాజ, హబీబ్ గుల్షన్, ముఖంజట్రస్ట్, సునార్‌గల్లీ, రహమ తల్లీ హాస్పిటల్ తదితర ప్రాంతాలు

బడభజార్ ఫీడర్ పరిధిలో...

గంగానగర్‌నాలా, బడాభజార్‌రోడ్, రెయిన్ బజార్ పోలీస్‌స్టేషన్, జాఫర్‌రోడ్, యాఖుత్‌పుర బ్రిడ్జ్, చంద్రానగర్, యకుత్‌పురా థియేటర్, గలిబ్‌హోటల్ తదితర ప్రాంతాలు

ముర్తుజానగర్ ఫీడర్ పరిధిలో..

గౌస్‌కేఫ్, యూనిక్‌స్కూల్, ఇమ్లిబన్, మూర్తుజనగర్, నదత్‌నగర్, ఖబరస్థాన్, మౌలనగర్, పీటీల, చెమ్లికామండ్వా, రహమానియ స్కూల్, అక్బర్‌దొడ్డి, సుల్తాన్ బేకరి, సోమనాథ్‌టెంపుల తదితర ప్రాంతాలు

ఖాన్‌నగర్ ఫీడర్ పరిధిలో...

పోస్ట్‌ఆఫీస్, సిద్దిఖీ ట్రాక్, సామ్లూకాటూన్, సిద్దిఖీనగర్, గౌసియాస్కూల్, అన్వర్ స్కూల్, ఖాన్‌నగర్, మహ్మద్‌నగర్, తలాబ్‌మజీద్, భవానినగర్ తదితర ప్రాంతాలు

సోమనాథ్‌టెంపుల్ ఫీడర్ పరిధిలో...

యశ్రఫ్‌నగర్, సమినా ఆస్పత్రి, ఫరాహోటల్, బియాబాని కమ్యూనిటీ హాలు, బాబా బాబు ద్దిన్, సిద్దికీ, పీటీ, సోమ్‌నాథ్, నర్సరీ పీటీ, ఈదిబజార్, ఏసీపీ ఆఫీస్ తదితర ప్రాంతాలు


శ్రావణి హాస్పిటల్ ఫీడర్ పరిధిలో...

ఫతేషానగర్, అక్బర్‌నగర్, మహమూద్‌నగర్‌నాలా, మోయిన్‌బాగ్, జావేద్‌నగర్, పీఎన్‌నగర్, ముబారక్, కుమ్మరివాడీ కాలనీ, శ్రావణి హాస్పిటల్, లలిత్‌బాగ్, జ్యోతిబాగ్, అలీబాగ్, అలీనగర్, అగ్రికల్చర్ ఏరియా


రెయిన్‌బజార్ ఫీడర్ పరిధిలో...

శాన్‌బాగ్ ఫంక్షన్‌హాల్, ఆర్‌కెహోటల్, మొగల్‌టీ పాయింట్, కుమ్మరివాడి, జ్యోతిబాగ్, రాజాబజార్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ ఉండదు.

మృతుల జాబితాలో 'ఓటర్లు'!



స్థానికుడు వెంకటరమణ కుటుంబ సభ్యులు మృతిచెందినట్లు ఉన్న జాబితా



బీజేపీ నేత సుధీర్ మృతిచెందినట్లు ఉన్న ఓటరు లిస్ట్



డీసీ రవీందర్‌కు ఫిర్యాదు చేస్తున్న బీజేపీ నాయకుడు సహదేవ్‌యాదవ్, ఆలె జితేంద్ర

గ్రేటర్ హైదరాబాద్‌లో ఓ పక్క అక్రమంగా ఓటర్లను తొలగించిన వైనం మరువకముందే మరో సంఘటన ముందుకు వచ్చింది. ఎవరి తప్పిదమో గానీ కొందరు ఓటర్లను మరణించిన వారి జాబితాలో చూపించారు. అయితే కంప్యూటర్ తప్పిదం కారణంగానే ఇలా జాబితాలో తప్పులు వచ్చాయని అధికారులు పేర్కొంటున్నారు.

చంచల్‌గూడ: అనర్హుల చేతిలో ట్యాబ్ పెట్టి ఓటర్ల పరిశీలనకు జనాలపై వదిలారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతి ఇంటికీ వెళ్లి స్వయంగా ఓటర్ల వివరాలను పరిశీలించాల్సిన సిబ్బంది ఏదో ఒక ప్రాంతంలో కూర్చుని ఇష్టం వచ్చినట్లు రికార్డు చేసేసుకున్నారంటూ ఓటర్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఓటర్ల జాబితా పరిశీలన పారదర్శకంగా జరగలేదని ఇటు జనాలు అటు రాజకీయ పార్టీలు ఆరోపిస్తున్నాయి. అనర్హులకు పని అప్పజెప్పి కనీసం పర్యవేక్షించకుండా సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు తెలుస్తున్నది. అక్రమంగా తొలగించిన ఓటర్లను జాబితాలో చేర్చి సరైన రిపోర్టు రాయాలని డిమాండ్ చేస్తున్నారు.

బీజేపీ నాయకులు మండిపాటు

యాకుత్‌పురా నియోజకవర్గంలో చాలా వరకు ఓట్లు తొలగించడమే కాకుండా బతికున్న ఓటర్లు చనిపోయినట్లు నమోదు చేశారని బీజేపీ నాయకులు సహదేవ్‌యాదవ్, ఆలె జితేంద్ర, వెంకట్‌రెడ్డి తాజాగా సర్కిల్–7 డిప్యూటీ కమిషనర్ రవీందర్‌కు ఫిర్యాదు చేశారు.

బతికున్నా.. చంపేశారు!



ఎవరూ కూడా ఓటరు పరిశీలనకు రాలేదు. కానీ ఓటరు జాబితాలో చనిపోయినట్లు ఉందని తెలుసుకున్నాను. ఇంత నిర్లక్ష్యం పనికి రాదు. బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి. ఇష్టం వచ్చినట్లు పరిశీలన నివేదికను నమోదు చేశారు.

– లక్ష్మీ, చంద్రయ్య హట్స్

ఈసీకి ఫిర్యాదు చేస్తాం



యాకుత్‌పురా నియోజకవర్గంలో వేల ఓట్లు తొలగించారు. ఉన్న ఓటర్లు చనిపోయినట్లు, ఇండ్లు మారినట్లు నమోదు చేశారు. ఓటరు పరిశీలన పేరుతో నిధులు దుర్వినియోగం స్పష్టంగా కనిపిస్తుంది. ఓటరు పరిశీలనలో జీహెచ్‌ఎంసీ తీవ్ర నిర్లక్ష్యం వహించింది. ఈ అంశంపై కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తాం.

– వెంకట్‌రెడ్డి, బీజేపీ నేత

న్యూస్ బాక్స్

కార్పొరేషన్ అభివృద్ధికి ఉద్యోగులు కృషి చేయాలి



జేఎండీని కలిసిన ప్రాజెక్ట్ ఆఫీసర్ శంకర్

చాదర్‌ఘాట్: ఉద్యోగులు కష్టపడి వికలాంగుల సహకార సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ జేఎండీ బి.శైలజ సూచించారు. వికలాంగుల కార్పొరేషన్ కార్యాలయంలో ఉద్యోగులు పీవో శంకర్ ఆధ్వర్యంలో బుధవారం ఆమెను కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కార్పొరేషన్ అభివృద్ధి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు వచ్చేలా సమిష్టిగా అందరూ కృషి చేయాలన్నారు. చిన్న చిన్న సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ఉద్యోగులు సంపత్, పోచయ్య, సురేందర్, నళిని, సుబ్బారావు, తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

వర్గీకరణ బిల్లు కోసం పోరు



ధర్నాలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నేతలు

మలక్‌పేట: మాదిగ కులవృత్తులైన చెప్పుకు, డప్పుకు రూ. 2 వేలు పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ టీ ఎమ్మార్పీఎస్ బుధవారం హైదరాబాద్ కలెక్టరేట్ వద్ద చేపట్టిన ధర్నాకు మలక్‌పేట నుంచి టీ ఎమ్మార్పీఎస్ నాయకులు తరలివెళ్లారు. మలక్‌పేట ఇంచార్జి గంట సుదర్శన్‌మాదిగ మాట్లాడుతూ... వర్గీకరణ బిల్లును కేంద్రం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ అఖిల పక్షాన్ని ఢిల్లీ తీసుకెళ్లాలన్నారు. మాదిగల పట్ల కేసీఆర్ పక్షపాత ధోరణి అవలంభిస్తున్నారని ధ్వజమెత్తారు. వర్గీకరణ సాధనే లక్ష్యంగా పని చేస్తామన్నారు. నేతలు బట్టు రామకృష్ణ, కలకోట్ల రమేష్, ఇ.సైదులు, ఎం.నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తి ప్రదాత సావిత్రిబాయి పూలే

మలక్‌పేట: సావిత్రి బాయి పూలే స్ఫూర్తితో స్త్రీ, పురుష సమానత్వం కోసం పోరాటం కొనసాగించాలని పీవోడబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు అనసూయ అన్నారు. పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో బుధవారం దిల్‌సుఖ్‌నగర్‌లో సావిత్రీబాయిపూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా సహాయ కార్యదర్శి రోజీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్, జానీ, రవీందర్, సాయికుమార్, శ్రీనాథ్, సంధ్య, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

కాలడేరా ప్రభుత్వ పాఠశాలలో...



నివాళులర్పిస్తున్న హెచ్ఎం వెంకట్‌రెడ్డి..

అక్బర్‌బాగ్ డివిజన్ కాలడేరా ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు. సావిత్రీబాయి చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు మండడి వెంకట్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీచర్లు అమ్మాజీ, జయలక్ష్మీ, సుజాత, రేష్మ పాల్గొన్నారు.

శబరికి తరలిన అయ్యప్ప స్వాములు

చంచల్‌గూడ: అయప్ప మాల ధరించి 41 రోజుల దీక్ష పూర్తి చేసుకున్న కుర్మగూడ డివిజన్ మాద్సపేట సభ్యులు బుధవారం శబరిమల యాత్రకు బయలుదేరారు. స్థానిక శివబాలాజీ దేవాలయంలో పద్మారెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో సామూహిక ఇరుముడి పూజ జరిగింది. అనంతరం అన్నదానం నిర్వహించారు. స్వాములు ఇరుముడి కట్టుకొని శబరికి బయలు దేరారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు మనోహర్, విశ్వనాథ్, సోను తదితరులు పాల్గొన్నారు.



శబరికి బయలుదేరుతున్న స్వాములు

పార్కు పనులు త్వరగా పూర్తి చేయండి

స్టాండింగ్ కమిటీ మెంబర్ సామ స్వప్నారెడ్డి

సైదాబాద్: పార్కులో జరుగుతున్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు సామ స్వప్న సుందర్‌రెడ్డి అన్నారు. ఐఎస్‌సదన్ డివిజన్ సుబ్రహ్మణ్యనగర్ కొత్త ఏర్పాటు చేస్తున్న పార్కును బుధవారం ఆమె కాలనీవాసులతో కలిసి పరిశీలించారు. పార్కులో అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌రావు, శేష గిరిరావు తదితరులు ఉన్నారు.



సుబ్రహ్మణ్యనగర్‌లో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ స్వప్నారెడ్డి

జల్‌పల్లిని అగ్రస్థానంలో నిలుపుదాం

- స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగస్వాములవ్వాలి
- మహేశ్వరం ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి
- పలు అభివృద్ధి పనుల ప్రారంభం

పహాడీషరీఫ్: స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వాములై జల్‌పల్లి మున్సిపాలిటీని అగ్ర స్థానంలో నిలపాలని మహేశ్వరం ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి అన్నారు. జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరాం కాలనీ రూ. 2 లక్షలతో నిర్మించిన మరుగుదొడ్లను ప్రారంభించడంతో పాటు రూ. 7 లక్షలతో నిర్మించనున్న డ్రైనేజీ పైప్‌లైన్ పనులు, జల్‌పల్లిలో రూ. 13 లక్షలతో చేపట్టనున్న శ్మశాన వాటిక అభివృద్ధి పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మరాఠ భవన్‌లో పొదుపు సంఘాల మహిళలకు రూ. 10 లక్షల రుణాలకు సంబంధించిన చెక్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... జల్‌పల్లి మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామన్నారు. పది రోజుల క్రితమే డిప్యూటీ సీఎం మహమూద్ అలీ, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిలతో కలిసి బస్తీలలో పర్యటించడం జరిగిందన్నారు. తాజాగా రూ. 20 లక్షల నిర్మాణ పనులను చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ పర్యవేక్షణలోని స్వచ్ఛ సర్వేక్షణ్‌లో జల్‌పల్లి మున్సిపాలిటీ కూడా పోటీలో ఉందన్నారు. ఇప్పటికే ఓడీఎఫ్‌గా ప్రకటించుకున్న ఈ మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడా కూడా బహిరంగ మల, మూత్ర విసర్జనకు తావుండరాదన్నారు. ఇళ్లల్లోని చెత్తను ఎక్కడ పడితే అక్కడ పడేయకుండా మున్సిపాలిటీ సిబ్బందికి అందించాలన్నారు. తడి, పొడి చెత్తను కూడా వేర్వేరుగా ఇచ్చి చెత్తను సద్వినియోగం చేసేలా సహకరించాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో నీటి సమస్యకు కూడా రెండు మూడు నెలల్లో శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. కోట్లాది రూపాయలతో మిషన్ భగీరథ పనులు చురుగ్గా సాగుతున్నాయని వెల్లడించారు. అనంతరం స్వచ్ఛ సర్వేక్షణ్‌కు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. అదేవిధంగా స్వచ్ఛ సర్వేక్షణ్ టి–షర్ట్‌లను కూడా మున్సిపాలిటీ సిబ్బందికి అందజేశారు. జల్‌పల్లి మున్సిపాలిటీ కమిషనర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సరూర్‌నగర్ ఎంపీపీ తీగల విక్రం రెడ్డి, వైస్ ఎంపీపీ ఉమర్ బామ్, బడంగ్‌పేట నగర పంచాయతీ చైర్మన్ సామ నర్సింహ్మా గౌడ్, ఎంపీటీసీలు ఎం.వివేకానంద (కపిల్) గౌడ్, టీఆర్ఎస్ నాయకులు తీగల అనితా రెడ్డి, బొర్ర జగన్ రెడ్డి, దూడల సుధాకర్ గౌడ్, యాతం పవన్ కుమార్ యాదవ్, మక్దూం పటేల్, ఎక్బాల్ బిన్ ఖలీఫా తదితరులు పాల్గొన్నారు.


జల్‌పల్లిలో స్వచ్ఛ సర్వేక్షణ్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి

ఎమ్మెల్యేను అడ్డుకున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను అరెస్ట్‌కు నిరసనగా జల్‌పల్లి గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు యంజాల శివకుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డిని అడ్డుకున్నారు. మరాఠ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి వస్తుండగా ఎమ్మార్పీఎస్ గ్రామ గౌరవ అధ్యక్షుడు బొర్ర రవి మాదిగ, ఉపాధ్యక్షులు వై.అర్జున్ మాదిగ, మండల సీనియర్ నాయకులు యాదగిరి, దాస్ ప్రకాష్, గ్రామ యువకులు దేవేందర్, రాము, గణేష్, అశ్విన్, గిరి, సందీప్ తదితరులు అడ్డు తగిలారు. అసెంబ్లీ సాక్షిగా చెప్పిన మాట ప్రకారం అఖిల పక్షాన్ని డిల్లీకి తీసుకెళ్లి ఎస్సీ వర్గీకరణ జరిగేలా ముఖ్యమంత్రి చొరవ చూపాలని డిమాండ్ చేశారు. పోలీసులు జోక్యం చేసుకోవడంతో ఎమ్మెల్యే ముందుకు వెళ్లారు.

'ప్రేయర్ డే' రద్దుకు హైకోర్టులో రిట్

చంచల్‌గూడ: మత ప్రచారమే లక్ష్యంగా ఈ నెల 5న నిర్వహింపతలపెట్టిన నేషనల్ ప్రేయర్ డే సమావేశాన్ని రద్దు చేయాలని కుర్మగూడకు చెందిన న్యాయవాది కాశింపెట్టి కరుణాసాగర్ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో బుధవారం హైకోర్టులో రిట్ పిటీషన్ వేస్తామన్నారు. బంగారు తెలంగాణ, స్వచ్ఛ భారత్ కార్యక్రమం పేరుతో కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు పొంది హైదరాబాద్‌లో మతప్రచారం చేసేందుకు మతప్రచారకురాలు అన్నీ గ్రాహం లాట్స్ ప్రేయర్ డేను నిర్వహించాలని చూస్తున్నారని తెలిపారు. విదేశీ వీసా నియమాలను ఉల్లంఘిస్తున్న లాట్స్‌పై చర్యలు తీసుకుని ఆమె వీసా రద్దు చేయాలని కోరారు. ఇదే విషయమై బుధవారం రాష్ట్ర హైకోర్టులో రిట్ పిటీషన్ దాఖలు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కేసు గురువారం విచారణకు రానుందని ఆయన వివరించారు.

ఇసుక వ్యాపారుల నుంచి నగదు లాక్కెళ్లిన దుండగులు

చాదర్‌ఘాట్: ఇసుక వ్యాపారుల నుంచి గుర్తు తెలియని వ్యక్తులు నగదును లాక్కెళ్లిన ఘటన బుధవారం తెల్లవారుజామున చాదర్‌ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ సత్తయ్య సమాచారం మేరకు... భువనగిరికి చెందిన యాదగిరి, వినయ్ కుమార్ ఇసుక వ్యాపారులు. వీరిరువురూ కోఠీ నుంచి ఇసుక కాంటా వేయటానికి చాదర్‌ఘాట్‌కు వచ్చారు. కాంటా అనంతరం ఇసుక కొనుగోలుదారులు యాదగిరి రూ. 31,300 వ్యాపారులకు ఇచ్చారు. యాదగిరి, వినయ్ కుమార్ ఇద్దరు కలిసి డబ్బు లెక్కిస్తుండగా గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు హీరో హోండా వాహనంపై వచ్చి నగదును లాక్కొని క్షణాల్లో అదృశ్యమయ్యారు. దీంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ సత్తయ్య తెలిపారు.

కలుషిత నీటి నివారణకు చర్యలు

మలక్‌పేట: కలుషిత నీటి సమస్యకు పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని మూసారంబాగ్ కార్పొరేటర్ తీగల సునరితారెడ్డి అన్నారు. బుధవారం కలుషిత నీరు సరఫరా అవుతున్న సలీంనగర్, మూసారంబాగ్ ప్రాంతాలలో జలమండలి, హార్టికల్చర్ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా తాగు నీరు కలుషితం కావడానికి గల కారణాలను తెలుసుకున్నారు. చెట్ల వేర్లు లోపలికి చొచ్చుకొని పోయి పైపులైన్ లీకేజ్ అవుతున్నట్లు గుర్తించామన్నారు. వెంటనే సమస్యను పరిష్కారం అయ్యేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశాంచారు. లేకీజీల పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో హార్టికల్చర్ ఏడీ శ్రీనివాస్, ఏఈ సుబూర్, వాటర్ వర్క్స్ ఏఈ కలీముద్దీన్, నాయకులు అజీత్‌రెడ్డి, ధర్మేందర్ దితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

పహాడీషరీఫ్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యకర వాతావరణానికి బాటలు వేయాలని మామిడిపల్లి వార్డు కౌన్సిలర్ ఈరంకి వేణుకుమార్ గౌడ్ అన్నారు. బండగ్‌పేట నగర పంచాయతీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన మామిడిపల్లిలో బుధవారం స్వచ్ఛ సర్వేక్షణ్ అవగాహణ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... బడంగ్‌పేట నగర పంచాయతీ పూర్తి స్థాయిలో ఓడీఎఫ్‌గా ప్రకటించామన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు.

సమస్యల సత్వర పరిష్కారానికి కృషి

సైదాబాద్: ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు సైదాబాద్ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతరెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని పూసలబస్తీలో బుధవారం ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలు మంచినీరు లోప్రెషర్‌తో వస్తున్నాయని దీంతో మేము ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. వెంటనే జలమండలి అధికారులను పిలిపించిన కార్పొరేటర్ లోప్రెషర్ సమస్యను పరిష్కరించాలని సూచించారు. బస్తీలో సీసీ రోడ్లు తర్వలో ఏర్పాటు చేస్తామని కార్పొరేటర్ తెలిపారు. ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో నేతలు మనోహర్, బాలాజీ, పవన్, పక్కిర యాదమ్మ, భాను, విక్రం, ఉమ తదితరులు ఉన్నారు.

ఉన్నత సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

మలక్‌పేట: ఉన్నతమైన సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని తెలంగాణ ప్రైవేట్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ నోముల మల్లేష్ అన్నారు. తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్, తెలంగాణ ప్రైవేట్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం సావిత్రీబాయిపూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా దిల్‌సుఖ్‌నగర్‌లోని సాయిచైతన్య కళాశాలలో మహిళా లెక్చరర్లను ఘనంగా సన్మానించి ప్రశాంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రీబాయిపూలే జయంతిని సర్కార్ అధికారంగా నిర్వహించాలని, జనవరి 3న టీచర్స్‌డేగా గుర్తించి సెలవుదినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బడేసాబ్, తెలంగాణ రాష్ట్ర ఎడ్యుకేషనల్ ఎంప్లాయిస్ సొసైటీ అధ్యక్షుడు బొడ సైదులు, ప్రిన్సిపాల్ సురేష్‌బాబు, చంద్రయ్య, సి.హెచ్ శ్రీనివాస్, ప్రసాద్‌బాబు, నర్సింహ్మా పాల్గొన్నారు.


లెక్చరర్లను సన్మానిస్తున్న మల్లేష్, బాడేసాబ్ తదితరులు

సావిత్రి బాయి పూలే ఆశయాలు ఆదర్శప్రాయం

పహాడీషరీఫ్: జల్‌పల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం చదువుల తల్లి సావిత్రి బాయి పూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రి బాయి చిత్ర పటానికి ఎంపీటీసీ షేక్ అఫ్జల్ పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా షేక్ అఫ్జల్ మాట్లాడుతూ... సావిత్రి బాయి పూలే తన భర్త వద్ద విద్య నేర్చుకొని భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా కొనసాగారన్నారు. మహిళలను అక్షరాస్యులను చేస్తూ... వారి అభ్యున్నతికి ఆమె ఎంతో పాటు పడ్డారన్నారు. నేటితరం మహిళలు సావిత్రి బాయిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు జి.ఆర్.దానయ్య, మహేశ్వరం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి యంజాల వినోద్ కుమార్, నాయకులు మహేష్, దేవేందర్, రాము, అనిల్, గిరి, అర్జున్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీశైలం, ఉపాధ్యాయులు సుధాకర్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.


జల్‌పల్లి పాఠశాలలో నివాళులర్పిస్తున్న ఎంపీటీసీ షేక్ అఫ్జల్ తదితరులు

'చలానాలు విధించొద్దు'

హుడాకాంప్లెక్స్: ఏఐటీయూసీ అనుబంధ సంఘం తెలంగాణ రాష్ట్ర ఆటో రిక్షా టాటా ఏస్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు యాదయ్య ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా యూనియన్ కార్యదర్శి పి.నర్సిరెడ్డితో కలిసి పలువురు బుధవారం ఎల్బీనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నాగమల్లును కలిసి వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు రాయబండి పాండురంగాచారి, మండల కార్యదర్శి బాతరాజు నర్సింహ, పూజారి శ్రీను, ఏఐటీయూసీ నాయకులు జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టీవీలో ఇవ్వదలచుకుంటే సంప్రదించండి. 9912220364
సాక్షి క్లాసిఫైడ్స్
రియల్ ఎస్టేట్, ఎడ్యుకేషన్, ఆటోమొబైల్స్, సర్వీసెస్, బిజినెస్ ఆఫర్, హెల్త్‌కేర్, జాబ్స్ మొదలగు అన్ని రకముల క్లాసిఫైడ్స్ ప్రకటనల కొరకు సంప్రదించండి 9912225453

మల్కాజిగిరి

మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..
అల్వాల్: 95539 55674
మల్కాజిగిరి: 97053 47199
నేరేడ్‌మెట్: 95539 55674
మౌలాలి: 81213 14143
గౌతంనగర్: 90102 62686, యాప్రాల్: 96034 62713



అభివృద్ధి పనులు ప్రారంభం

మల్కాజిగిరి: మల్కాజిగిరి డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి పనులను స్థానిక కార్పొరేటర్ నిరుగొండ జగదీశ్‌గౌడ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎల్.బి.నగర్ కాలనీలో రూ.30 లక్షలతో సీసీ రోడ్డు పనులు, భగత్‌సింగ్‌నగర్‌లో రూ.10 లక్షలతో యూజీడీ నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని అన్నారు. ప్రతి కాలనీలో ఓపెన్‌నాలా స్థానంలో యూజీడీ నిర్మాణం చేపడుతామన్నారు. డీఈ నాగేందర్, టీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, వినయ్‌గౌడ్, జ్ఞానేశ్వర్, ప్రవీణ్‌గౌడ్, నిరంజన్, గంగాధర్‌కృష్ణ, మీనాకుమారి, శారద, అంజమ్మ పాల్గొన్నారు.



ఎల్‌బీనగర్ కాలనీలో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్

తూకంలో మోసం

వినియోగదారుల బెంబేలు
- పట్టించుకోని తూనికలు కొలతల శాఖ అధికారులు

అల్వాల్: తగ్గింపు ధరలు, ఒకటి కొంటే మరొకటి ఉచితం అంటూ వినియోగదారులను ఆకట్టుకోవడానికి వ్యాపారులు పలు రకాల ప్రకటనలతో ఆకట్టుకుంటూ మరో వైపు తూనికలు, కొలతలతో వినియోగదారులను సొమ్ము చేసుకుంటున్నారు. ఇటీవల తూనికలు కొలతల శాఖ అధికారులు అల్వాల్‌లో నిర్వహించిన తనిఖీలలో వెలుగుచూసిన మోసాలు వినియోగదారులను ఆశ్చర్యానికి గురిచేశాయి.

డిజిటల్ వేయింగ్ మిషన్లలో సైతం అక్రమాలు

గతంలో ఉన్న (కాంటాలు) త్రాసులు లోపభూయిష్టంగా ఉన్నాయని వాటి స్థానంలో ఎలక్ట్రానిక్, డిజిటల్ వేయింగ్ మిషన్‌లు అందుబాటులతోకి వచ్చాయి. దీంతో వినియోగదారులు తాము చెల్లించే సొమ్ముకు సరిపడా సరుకులు వస్తున్నాయని నమ్మకంతో ఉన్నారు. కానీ డిజిటల్ వేయింగ్ మిషన్లలో సైతం వ్యాపారులు అవకతవకలకు పాల్పడుతుండడంతో వినియోగదారుల పరిస్థితి అయోమయంగా మారింది. 15 రోజుల క్రితం అల్వాల్‌లోని మాంసాహార దుకాణాలలో జరిపిన తనిఖీలలో కిలోకు 110 గ్రాములు తక్కువ రావడం జరిగింది. దీంతో ఒక కిలో చికెన్‌కు రూ.25, మటన్‌కు రూ.60 వరకు వినియోదారులు మోసపోవాల్సి వస్తుంది. పేరుకు మాత్రం అసలు రేటుకు తగ్గింపు ధరలకు ఇస్తున్నట్లు ప్రకటనలు చేస్తున్నప్పటికి దొడ్డిదారిలో వినియోగదారులను మోసగించడం ఎంతవరకు సమంజసమని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి ఘటనలు మాంసాహార దుకాణాలలో కాకుండా పలు వ్యాపార సంస్థలలో చోటు చేసుకుంటున్నాయి. ఇక వారంతపు సంతలలో తూనికలు కొలతలలో తేడాలు అధికంగా ఉంటున్నాయని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. అధికారుల నిఘా వైఫల్యం తనిఖీలు చేయకపోవడమే కారణమని ఇప్పటికైనా స్పందించి తనిఖీలను ముమ్మరం చేయాలని వినియోగదారులు కోరుతున్నారు.


మటన్‌షాపులో తనిఖీలు చేస్తున్న తూనికలు కొలతల శాఖ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్‌రెడ్డి (ఫైల్)

అనుమానం వస్తే ఫిర్యాదు చేయండి..



తూనికలు కొలతలలో వ్యాపారులు మోసాలకు పాల్పడుతున్నారని ఏ మాత్రం అనుమానం వచ్చినా వెంటనే తూనికలు కొలతల శాఖ అధికారులకు 9490165619 వాట్సప్ లేదా ఎస్ఎమ్ఎస్ చేయాలి. తనిఖీలలో వ్యాపారులు మోసాలకు పాల్పడుతున్నారని తేలితే జరిమానా, లైసెన్స్ రద్దుచేసే అవకాశం ఉంటుంది. ఇప్పటి వరకు మేడ్చల్ జిల్లాలో గత 8 నెలల నుంచి 280 కేసులు నమోదు చేశాం.

– కరుణాకర్, తూనికలు కొలతల శాఖ అధికారి

తనిఖీలు నిర్వహించాలి..



అధికారులు తరుచూగా తనిఖీలు నిర్వహిస్తే మోసాలు తగ్గే అవకాశం ఉంది. డిజిటల్ తూనికలలోనే ఎక్కువగా మోసాలు జరుగుతున్నాయి. తక్కువ ధరలు, ఆఫర్లు ప్రకటించిన చోట వినియోగదారులు జాగ్రత్తగా ఉండాలి.

–వర్మ, అల్వాల్

న్యూస్ బాక్స్

తైబజార్

మల్కాజిగిరి పరిధిలోని నేరేడ్‌మెట్ జేజేనగర్, వీవీఎన్ కాలనీలలో గురువారం తైబజార్(వారాంతపు సంత) జరుగుతుంది.

వైద్యసేవలు

అల్వాల్, మల్కాజిగిరి, జవహర్‌నగర్, మౌలాలి ప్రభుత్వ ఆస్పత్రులలో గురువారం కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, దంతపరీక్షలు నిర్వహిస్తారు. తాత్కాలిక గర్భనిరోధానికి సలహాలు, సూచనలు అందజేస్తారు.

'ఆసరా'వెరిఫికేషన్‌కు సహకరించండి

అల్వాల్: సర్కిల్‌లోని ఆసరా పథకం కింద పెన్షన్ పొందుతున్న లబ్ధిదారులు యాప్రాల్‌లో ఫిజికల్ వెరిఫికేషన్ నిమిత్తం తమ ఒరిజినల్ ఆధార్ కార్డు, పెన్షన్ బ్యాంక్ పాస్‌బుక్‌ను లబ్ధిదారులు అల్వాల్ కార్యాలయంలో ఫిజికల్ వెరిఫికేషన్ కోసం హాజరు కావాలని అధికారులు తెలిపారు. జనవరి 4 నుంచి 20 లోపు ఫిజికల్ వెరిఫికేషన్ చేసుకోవాలని కోరారు.

సన్మానం


పదోన్నతి పొందిన శంకరయ్యను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

మల్కాజిగిరి: సీఐలుగా పదోన్నతి పొందిన ఎస్సైలు శంకరయ్య, మురళీమోహన్, జేమ్స్‌బాబులను బీజేపీ నాయకులు సదానంద్‌గౌడ్, రామకృష్ణ, ధర్మతేజ, వంశీ బుధవారం సన్మానించారు.

నేడు ధనుర్మాస ప్రత్యేక పూజలు

మల్కాజిగిరి: ధనుర్మాస పూజల్లో భాగంగా గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ అర్చకులు ముడుంబై వెంకటరమణాచార్యులు, మేనేజర్ చంద్రమోహన్ తెలిపారు. ఉదయం 5.30 గంటలకి తిరుప్పావై సేవ, తిరుప్పావడ సేవ, సాత్తుమొర అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ఆకట్టుకుంటున్న చేనేత, హస్తకళల ప్రదర్శన


కొనుగోలుదారుల సందడి

అల్వాల్: చేనేత వస్త్రాలు, హస్తకళలు, గృహాలంకరణ వస్తువులు చిన్నపిల్లల ఆట వస్తువులు అందరికీ అవసరమయ్యే వస్తువులను ఒకే చోట ఏర్పాటు చేసి వినియోగదారులను ఆకట్టుకుంటున్నారు. అల్వాల్‌లోని సాయి గార్డెన్‌లో కళా సిల్క్ పేరుతో ఏర్పాటు చేసిన చేనేత హస్తకళల ప్రదర్శనకు స్థానికుల నుంచి విశేష ఆదరణ లభిస్తుంది. గత నెల 28న ప్రారంభమైన ప్రదర్శన ఈ నెల 15 వరకు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

మహిళను వేధించిన వ్యక్తికి రిమాండ్

మల్కాజిగిరి: మహిళను వేధించిన ఘటనలో సురేశ్ అనే వ్యక్తిని మల్కాజిగిరి పోలీసులు రిమాండ్‌కు తరలించారు. జేఎల్ఎస్‌నగర్‌కు చెందిన కొత్తాడి సురేష్ (42) ఇంట్లో మూడు నెలల నుంచి ఓ మహిళ కుటుంబంతో అద్దెకు ఉంది. ఈ నెల 2న అర్ధరాత్రి సురేష్ మద్యం సేవించి మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఘటనపై మహిళ పోలీసులకు ఫిర్యాదు చేయ డంతో కేసు నమోదు చేసుకుని సురేశ్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని ఎస్సై రమేశ్ తెలిపారు.

తాగునీటి లీకేజీలకు మరమ్మతులు

సాక్షి ఎఫెక్ట్..

గౌతంనగర్: ఎట్టకేలకు తాగునీటి లీకేజీలకు జలమండలి అధికారులు మరమ్మతులు చేపట్టారు. డివిజన్ పరిధిలోని సాయినగర్ చౌరస్తాలో మంచినీరు సరఫరా అయిన ప్రతిసారి రోడ్డుపై నీరు గంటల తరబడి వృథాగా పారుతుందని 'సాక్షి' గత నెల 30న ''మంచినీటి లీకేజీలను అరికట్టాలి'' అనే శీర్షికతో వార్తను ప్రచురించింది. వార్తకు స్పందించిన జలమండలి అధికారులు బుధవారం సాయినగర్ చౌరస్తాలో పైపులైన్‌లకు మరమ్మతులు చేపట్టారు. సమస్య పరిష్కారానికి చొరవ చూపిన సాక్షి దినపత్రికకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.


పైపులైన్ పనులకు మరమ్మతులు చేపడుతున్న సిబ్బంది

దళితులపై దాడి హేయమైన చర్య



సైనిక్‌పురి అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్సీఆర్పీఎస్ నాయకులు

నేరేడ్‌మెట్: దళితులపై దాడి చేయడం హేయమైన చర్య అని షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంస్థ (ఎస్సీఆర్‌పీఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి పాకాల అశోక్‌కుమార్ విమర్శించారు. బుధవారం భీమ్‌కోరేగావ్‌లో దళితులపై దాడిని నిరసిస్తూ డివిజన్ పరిధిలోని సైనిక్‌పురి అంబేడ్కర్ విగ్రహం వద్ద దాడిలో మృతి చెందిన రాహుల్ ఫతంగలేకు నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాధ్యులపై చర్యలకు డిమాండ్ చేశారు. నాయకులు నాగేశ్వర్ రావు, ముకుంద్, ధరణ్, యోగేష్, ప్రతాప్, శ్యామ్ పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి



మల్కాజిగిరి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న విద్యార్థి



నేరేడ్‌మెట్ ప్రభుత్వ పాఠశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు

మల్కాజిగిరి: తొలి మహిళా ఉపాధ్యాయురాలైన సావిత్రిబాయి పూలే జయంతిని బుధవారం వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా జరుపుకున్నారు. నేరేడ్‌మెట్‌లోని ప్రభుత్వ పాఠశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద ఉపాధ్యాయులు, విద్యార్థులు నివాళి అర్పించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ మల్కాజిగిరి అధ్యక్షుడు రామేశ్వర్‌గౌడ్, ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి, ఉపాధ్యాయులు ఆశారాణి, శ్రీలత, విమల, బాలాజీ, శ్రీనివాస్, బాబు పాల్గొన్నారు. మల్కాజిగిరి ప్రభుత్వ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులను విద్యార్థులు సన్మానించారు. టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు ''చదువు యొక్క ప్రాముఖ్యత-సమాజంలో స్త్రీల పాత్ర'' పై మండల వనరుల కేంద్రంలో వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. జిల్లా, మండల నాయకులు ప్రసన్న, బాలాజీ, శివకుమార్, విద్యాసాగర్, దేవిజానాయక్, వనం భాస్కర్, తిరుపతయ్య, కనక దుర్గ, మూర్తి పాల్గొన్నారు.

మహా పడిపూజ



పూజలో పాల్గొన్న నందికంటి శ్రీధర్

అల్వాల్: మచ్చ బొల్లారంలో శేఖర్ స్వామి నివాసంలో నిర్వహించిన అయ్యప్ప మహాపడిపూజలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నందికంటి శ్రీధర్ పాల్గొన్నారు. అయ్యప్ప స్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గౌతంనగర్: అయ్యప్ప నామస్మరణలతో మల్లికార్జుననగర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ గ్రౌండ్ మార్మోగింది. గ్రౌండ్ ప్రాంగణంలో బుధవారం రమేష్ గురుస్వామి ఆధ్వర్యంలో 20వ అయ్యప్ప మహాపడిపూజ భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అయ్యప్ప స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నదానం జరిగింది.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

అల్వాల్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ అరెస్ట్‌ను నిరసిస్తు అల్వాల్ ఈ సేవ సెంటర్ వద్ద ఆందోళన నిర్వహించారు. ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ప్రభుత్వం మాదిగ పోరాటం పట్ల అణచివేత వైఖరి అలంబిస్తుందన్నారు.

5న బీజేపీ కార్యాలయం ముట్టడి

ఉస్మానియా యూనివర్సిటీ: ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు ఈ నెల 5న రాష్ట్ర బీజేపీ కార్యాలయాన్ని ముట్టడించనున్నట్లు ఏబిఎస్ఎఫ్ నాయకులు కాంపల్లి శ్రీనివాస్, రెహమాన్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

దొంగతనానికి విఫల యత్నం

పోతూ పోతూ సీసీ కెమెరాకు టాటా చెప్పిన దొంగ



దొంగతనానికి వచ్చిన యువకుడి చిత్రం

మల్కాజిగిరి: చెడ్డీ గ్యాంగ్ స్టైల్‌లో అర్ధరాత్రి దొంగతనం చేయడానికి ప్రయత్నించి ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు విఫలమయ్యారు. ఈ ఘటన మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలోని గోపాల్‌నగర్‌లో జరిగింది. డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ యాదయ్య కథనం ప్రకారం.. గోపాల్‌నగర్‌లో నివాసముంటున్న డాక్టర్ కె.రామ్మోహన్ మొయినాబాద్‌లోని భాస్కర మెడికల్ కాలేజీలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఆయన భార్య హిమబిందు కింగ్‌కోఠిలోని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యురాలిగా పనిచేస్తోంది. మంగళవారం అర్ధరాత్రి వారు ఉంటున్న డ్యూప్లెక్స్ హౌజ్ వద్దకు గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు చేరుకున్నారు. వారిలో ఇద్దరు కింద కాపలా ఉండగా ఒకరు ఇంటి మొదటి అంతస్తుకు వచ్చి తలుపు తట్టాడు. ఎంత సేపటికి రాకపోవడంతో ముగ్గురు తిరిగి వెళ్లిపోయారు. ఇందులో ఒక దొంగ పోతూ పోతూ సీసీ కెమెరాకు టాటా చెప్పి వెళ్లాడు. హిమబిందు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. యువకుడి గురించి సమాచారం తెలిసిన వారు 8331013243 నంబర్‌కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

ముదిరాజ్‌లు ఐక్యంగా ఉండాలి



సమావేశంలో పాల్గొన్న ముదిరాజ్ సంఘం నాయకులు



నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

గౌతంనగర్: ముదిరాజ్ కులస్తులు ఐక్యమత్యంతో ఉంటూ సమస్య పరిష్కారానికి పాటుపడాలని పలువురు ముదిరాజ్ సంఘం నాయకులు పేర్కొన్నారు. బుధవారం మల్కాజిగిరి ముదిరాజ్ సంఘం భవనంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీ ఏలోకి మార్చాలన్నారు. ముదిరాజ్‌లు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ఎదగాలన్నారు. అనంతరం మల్కాజిగిరి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. వీకే. మహేష్, నర్సింగ్‌రావు, పిట్ల మోహన్ రాజ్, ఎస్.రాంచందర్, సత్యనారాయణ, మల్లన్న, యాదగిరి, శోభన్‌బాబు, నర్సింగ్, రాందాస్ సంతోష్, కృష్ణ, లక్ష్మీనారాయణ, వెంకట్, గణేష్, శ్రీనివాస్, వాసు, గోపాల్, ఆంజనేయులు పాల్గొన్నారు.

స్కాలర్స్ ఫోరం ఆవిర్భావం

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ అర్థశాస్త్రం విభాగం ఆధ్వర్యంలో స్కాలర్స్ ఫోరం ఆవిర్భవించింది. బుధవారం జరిగిన కార్యక్రమంలో వీసీ ప్రొ.రాంచంద్రం ఫోరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఎకనమిక్స్ హెడ్ ప్రొ. వాసుదేవచారి నేతృత్వంలో ఫోరం పని చేయనుంది. ఓయూ వీసీ రూ.100 చెల్లించి ఫోరంలో తొలి సభ్యునిగా చేరారు. శంకర్, రంజిత్, జగన్, ప్రవీణ్ పాల్గొన్నారు.

టౌన్‌ప్లానింగ్ అధికారుల పర్యటన

మౌలాలి: ముంపుకు కారణమవుతున్న నాలాలను గుర్తించి తొలగించే కార్యక్రమంలో భాగంగా ఇటీవల జీహెచ్‌ఎంసీ అధికారులు చేపట్టిన చర్యలు వేగవంతం అయ్యాయి. మౌలాలి డివిజన్‌లోని ద్వారకామయి కాలనీలో బుధవారం జీహెచ్‌ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు పర్యటించి నాలా ఆక్రమణలను పరిశీలించారు. సర్వే పూర్తి అయిన అనంతరం తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఆస్పత్రి ప్రహరీ నిర్మాణానికి చర్యలు

లాలాపేట: లాలాపేట ఆస్పత్రి ప్రహరీ నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని కార్పొరేటర్ ఆలకుంట సరస్వతి పేర్కొన్నారు. లాలాపేటలోని పట్టణ ఆరోగ్య కేంద్రానికి ఒక వైపు ప్రహరీ లేకపోవడం తో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సిబ్బంది, ఉద్యోగుల అభ్యర్థన మేరకు బుధవారం కార్పొరేటర్ ఆస్పత్రిని సందర్శించారు. ప్రహరీని పరిశీలించారు. మంత్రి పద్మారావు దృష్టికి, సంబంధిత అధికారులతో మాట్లాడి గోడ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. కార్పొరేటర్ వెంట స్థానిక నాయకులు హరి, నాగేశ్వర్ రావు, సునీల్, మహేశ్, సంతోష్, చంద్రశేఖర్ తదితరులున్నారు.

ఎస్టీల ఐక్యతకు కృషి



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ నెహ్రూనాయక్

ఉస్మానియా యూనివర్సిటీ: రాష్ట్రంలో ఎస్టీల ఐక్యతకు కృషి చేస్తూ 12 శాతం రిజర్వేషన్లకై పోరాడుదామని తెలంగాణ గిరిజన విద్యార్థి సంఘం (టీజీవీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ నెహ్రూనాయక్ పేర్కొన్నారు. ఈనెల 5న బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో జరిగే టీజీవీఎస్ 11వ వార్షికోత్సవ మహాసభల వాల్ పోస్టర్‌ను బుధవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట ఆవిష్కరించారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తున్న సీఎం కేసీఆర్ ఎస్టీల అభ్యున్నతికి కూడా కృషిచేస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. మధు నాయక్, రవినాయక్, సురేష్‌నాయక్, చంద్రునాయక్, బాలునాయక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఓయూకు చేరిన రజకుల మహా పాదయాత్ర



మాట్లాడుతున్న చాకలి ఎస్సీ సాధన సమితి కన్వీనర్ శ్రీలక్ష్మి

ఉస్మానియా యూనివర్సిటీ: రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ కొత్తకొండ శ్రీలక్ష్మి గత ఏడాది జూలై 2న భద్రాచలం నుంచి చేపట్టిన మహాపాదయాత్ర బుధవారం ఓయూకు చేరుకుంది. శ్రీలక్ష్మి బృందానికి ఆర్ట్స్ కళాశాల ఎదుట రజక విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. అనంతరం శ్రీలక్ష్మి మాట్లాడుతూ అన్ని రంగాలలో వెనుకబడిన రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ నెల 7న సరూర్‌నగర్‌లో జరిగే చాకలి పోరు గర్జన సభను విజయవంతం చేయాలని కోరారు. ఎంబీసీ, డీఎస్‌టీ విద్యార్థి, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దత్తాత్రేయ, శ్రీనివాస్, పోశెట్టి, వెంకటప్పయ్య, మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీఎంఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

సికింద్రాబాద్: భాగ్యనగర్ మున్సిపల్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను బుధవారం జీహెచ్‌ఎంసీ కార్యాలయం ఆవరణలో ఆవిష్కరించారు. బీఎంఎస్ అధ్యక్షుడు కె.శంకర్, నార్త్‌జోన్ కార్యదర్శి కొడారి రాజుతోపాటు యూనియన్ నాయకులు హన్మంతు, ప్రకాశ్, ఎల్లయ్య, సాయిబాబా, జంగయ్య, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టీవీలో ఇవ్వదలచుకుంటే సంప్రదించండి. 9912220571
సాక్షి క్లాసిఫైడ్స్
రియల్ ఎస్టేట్, ఎడ్యుకేషన్, ఆటోమొబైల్స్, సర్వీసెస్, బిజినెస్ ఆఫర్, హెల్త్‌కేర్, జాబ్స్ మొదలగు అన్ని రకముల క్లాసిఫైడ్స్ ప్రకటనల కొరకు సంప్రదించండి 9505507562

మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..
మేడ్చల్: 98491 37477
మేడ్చల్ రూరల్: 99125 61272
కీసర: 98480 45565
ఘట్‌కేసర్: 92462 08881
ఘట్‌కేసర్ టౌన్: 93900 05133
శామీర్‌పేట్: 96669 22234
జవహర్‌నగర్: 97053 47206



గ్రంథాలయాల అభివృద్ధికి కృషి

కీసర: కీసర గ్రంథాలయాన్ని బుధవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భాస్కర్‌యాదవ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కీసర గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. మండల కేంద్రాల్లో ఉన్న గ్రంథాలయాల్లో పాఠకుల సౌకర్యార్థం అన్ని రకాల పుస్తకాలను అందుబాటులో ఉంచుతామని తెలిపారు. ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రంథాలయంలో నెలకొన్న పలు సమస్యలను గ్రంథపాలకుడు మల్లయ్య ఆయన వివరించారు. అదనపు అంతస్తు నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని ఆయనకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బండారు రమాదేవి, ఎంపీపీ సుజాత, సర్పంచ్ గణేష్, ఎంపీటీసీ సభ్యులు జంగయ్యయాదవ్, రమేష్‌గుప్తా, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మోర రవికాంత్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


గ్రంథాలయంలో స్థానిక నాయకులు, గ్రంథపాలకుడితో మాట్లాడుతున్న భాస్కర్ యాదవ్

వృథాగా ప్రభుత్వ భవనాలు

- మండలంలో ఖాళీగా దర్శనమిస్తున్న కమ్యూనిటీహాళ్లు
- కొన్ని అసంపూర్తిగా ఉంటే.. మరికొన్ని శిథిలావస్థలో


శిథిలావస్థలో కీసర ఎస్సీ కమ్యూనిటీహాల్


చీర్యాల గ్రామంలో....


ధర్మారం గ్రామంలో....


చీర్యాల గ్రామలో శిథిలావస్థకు చేరుకున్న సామూహిక దుకాణ సముదాయ భవనం

కీసర: మండలంలోని గ్రామాల్లో ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం లక్షలాది రూపాయలను వెచ్చించి కమ్యూనిటీహాళ్లను నిర్మించారు. భవనాలు నిరుపయోగంగా మారిపోయాయి. గతంలో ఈ కమ్యూనిటీహాళ్లల్లో కొన్నేళ్ల పాటు గ్రంథాలయాలుగా, అంగన్‌వాడీ కేంద్రాలుగా వినియోగించేవారు. కొన్నేళ్ల క్రితం శిథిలావస్థకు చేరుకున్న కొన్ని భవనాలకు మరమ్మతులు చేయించారు. మరికొన్ని కమ్యూనిటీహాళ్లు శిథిలావస్థలోనే ఉన్నాయి. కానీ కొన్నింటికి మరమ్మతులు చేపట్టినా నేటికి అవి ఖాళీగా దర్శనమిస్తున్నాయి. తిమ్మాయిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ధర్మారం గ్రామంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.8లక్షల జెడ్పీ నిధులయ్యాయి. కానీ ఆ భవనాన్ని అసంపూర్తిగా నిర్మించి వదిలేశారు.

వీటి పరిస్థితీ అంతే...

చీర్యాల, నాగారం, భోగారం, రాంపల్లి దాయర, రాంపల్లి గ్రామాల్లో మహిళల కోసం నిర్మించిన డ్వాక్రా భవనాలు సైతం నిరుపయోగంగా తయారయ్యాయి. అదే విధంగా భోగారం, అంకిరెడ్డిపల్లి, కీసరగుట్టలో నిర్మించిన బస్ షెల్టర్లు కుడా నిరుపయోగంగా ఉన్నాయి. గ్రామాల్లో క్రీడలను ప్రోత్సహించేందుకు నిర్మించిన పైకా భవనాలు సైతం ఖాళీగా దర్శనమిస్తున్నాయి. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి అసంపూర్తిగా ఉన్న భవనాలను నిర్మించాలని, అదే విధంగా ఖాళీగా ఉన్న భవనాలను వినియోగంలోకి తీసుకురావాలని ఆయా గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

వినియోగంలోకి తీసుకురావాలి



ప్రస్తుతం అన్ని గ్రామాల్లో కమ్యూనిటీ హాళ్లు, అంగన్‌వాడీ భవనాలు నిరుపయోగంగా తయారయ్యాయి.లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన భవనాలను వినియోగంలోకి తీసుకురావాలి. శిథిలావస్థలో ఉన్న భవనాలకు మరమ్మతులు చేపట్టాలి. –జిల్లాల తిరుమల్‌రెడ్డి, చీర్యాల,

నిధుల మంజూరు కోసం విన్నవించాం



కీసర కమ్యూనిటీహాల్ మరమ్మతు పనుల కోసం నిధులు మంజూరు చేయాలని ఇటీవల జిల్లా కలెక్టర్ ఎంవీ రెడ్డికి వినతి పత్రం అందజేశాం. నిధులు మంజూరు కాగానే పూర్తి స్థాయిలో మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకొస్తాం. –చినింగని గణేష్, కీసర సర్పంచ్,

అసంపూర్తి నిర్మాణాలను పూర్తి చేస్తాం



అసంపూర్తిగా ఉన్న భవనాలను పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి, జిల్లా అధికారులకు నివేదిక అందజేస్తాం. నిధులు మంజూరైన వెంటనే భవనాలను పూర్తిగా నిర్మించి ప్రజలకు అందుబాటులో తీసుకొస్తాం. –ఎంపీడీఓ వినయ్‌కుమార్,

న్యూస్ బాక్స్

నేడు 104 వైద్య సేవలు

ఘట్‌కేసర్‌టౌన్: ఘట్‌కేసర్ క్లస్టర్ మేడిపల్లిలో గురువారం 104 వైద్య సేవలు అందించనున్నట్లు జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి నారాయణ్‌రావ్ తెలిపారు. వైద్య పరీక్షలతో పాటు అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేస్తామన్నారు.

108 వాహనంలోనే ప్రసవం

శామీర్‌పేట్: లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన సుష్మకు పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 వాహనంలో తరలిస్తుండగా వాహనంలోనే ఆడశిశువుకు జన్మనిచ్చింది. అనంతరం తల్లి, బిడ్డలను శామీర్‌పేట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేర్పించారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం


సీసీరోడ్డు పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ మాధవి

మేడ్చల్: గౌడవెల్లి గ్రామంలో బుధవారం గ్రామ సర్పంచ్ మాధవి రాజు సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ స్వామి, వార్డు సభ్యులు రమణారెడ్డి, విష్ణు, శ్రీనివాస్, సింహాలు, సహదేవ్, నర్సింగ్‌రావు, పంచాయతీ కార్యదర్శి సునీత తదితరులు పాల్గొన్నారు.

కీసరగుట్ట ఆలయ చైర్మన్‌గా తటాకం రమేశ్



కీసర: జిల్లాలోని ప్రసిద్ధ శైవక్షేత్రమైన కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థాన చైర్మన్‌గా తటాకం రమేశ్ నియమితులయ్యారు. ఈ మేరకు దేవాదాయశాఖ ఉత్తర్వులు జారీ చేశారని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ నర్సింహమూర్తి తెలిపారు. ఈనెల 6వ తేదిన ఆలయ చైర్మన్‌గా ఆయన ప్రామాణ కారం చేయనున్నారు.

ఉచిత వైద్య శిబిరం


మందులు అందజేస్తున్న ఎంపీపీ బండారి శ్రీనివాస్, వైస్‌ఎంపీపీ

ఘట్‌కేసర్: కామినేని ఆసుపత్రి ఆధ్వర్యంలో మండలంలోని కొర్రెముల గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎంపీపీ బండారి శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఉచిత వైద్య శిబిరాలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ గ్యార లక్ష్మయ్య, జడ్పీటీసీ మంద సంజీవరెడ్డి, సర్పంచ్ నాగరాజు, గొంగళ్ళస్వామి, భాస్కర్‌రెడ్డి, ఉపసర్పంచ్ నాగార్జున, వార్డుసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఘట్‌కేసర్: యువజన సంఘాలు సామాజిక సేవ కార్యక్రమాలను నిర్వహించడంలో ముందుండాలని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని అన్నోజిగూడ శ్రీగాయత్రీపీఠంలో సూర్య యూత్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీగాయత్రీపీఠాధిపతి తత్వనందరుషి, తహసీల్దార్లు రాజేశ్వర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీపీ శ్రీనివాస్, సర్పంచ్ లక్ష్మీనారాయణ, సింగిల్ విండో చైర్మన్ గొంగళ్లస్వామి, సీఐ ప్రకాష్, ఉపసర్పంచ్ ఆకిటిబాల్‌రెడ్డిపాల్గొన్నారు.

అసైన్డ్ భూమిని పేదలకు ఇవ్వాలి

కీసరటౌన్: దుండిగల్–గండిమైసమ్మ మండల కేంద్రంలోని సర్వే నంబర్ 453, 454లోని భూమిని అక్రమంగా పట్టా చేసుకున్న వారి నుంచి విడిపించి పేదలకు ఇవ్వాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లారెడ్డి ప్రభుత్వాని కోరారు. బుధవారం ఆయన ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. 1973–74లో అప్పటి ప్రభుత్వం 453, 454లో 230 మంది పేదలకు 1.20 ఎకరాల చొప్పున భూమిని కేటాయించిందని తెలిపారు. అయితే 23 ఏళ్ల తర్వాత 1996–97 ప్రభుత్వ రికార్డుల్లో మార్పులు జరిగాయన్నారు. అందులో 12 మంది లావని పట్టాలు పొందారని తెలిపారు. ఆ తర్వాత అందులో దుండిగల్ గ్రామ పేద ప్రజలకు 60 గజాల చొప్పున పట్టాలు పంపిణీ చేసినా, పొజిషన్ చూపించలేదన్నారు. దీంతో సదరు భూమిని అక్రమార్కులు తమ పేరున రికార్డుల్లో నమోదు చేసుకున్నారని పేర్కొన్నారు. దీనిని రద్దు చేసి సదరు భూమిని తిరిగి పేద ప్రజలకు పంపిణీ చేయాలని కోరారు. జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి డి.విఘ్ణేశ్వర్, వేణుగోపాల్, శ్రీధర్ కలెక్టర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

సావిత్రిబాయి సేవలు మరువలేనివి


సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ జనార్దన్‌రెడ్డి


ఘట్‌కేసర్‌టౌన్‌లో సావిత్రిబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు


మేడ్చల్ పట్టణంలో...

కీసర: సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా కీసర మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని బుధవారం మేడ్చల్ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ జనార్దన్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహిళల విద్యాభివృద్ధికి ఆమె ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఇకపై ప్రతిఏటా సావిత్రిబాయి జయంతిని ఘనంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు రమేష్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి గోపాల్‌రెడ్డి, ఎంపీపీ సుజాత, జెడ్పీటీసీ రమాదేవి, ఎంపీడీఓ వినయ్‌కుమార్, సర్పంచ్ గణేష్, వైస్‌ఎంపీపీ స్వప్న వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్‌టౌన్: సావిత్రిబాయి పూలే జయంతిని బుధవారం ఘట్‌కేసర్ పట్టణంలోని టీమాస్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్పీ మేడ్చల్ నియోజకవర్గ అధ్యక్షుడు కూసపాటి పద్మారావు, టీమాస్ జిల్లా నాయకురాలు సబిత ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... భర్త సహకారంతో ఇంట్లోనే చదువుకుని, బాల్య వివాహాలు, సతి సహగమనానికి వ్యతిరేక పోరాటం, వితంతు పునర్‌వివాహం కోసం పోరాటం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్‌రావ్, లక్ష్మారెడ్డి, శ్రీరాములు, నాగరాజు, శోభన్‌బాబు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్: సావిత్రిబాయి జయంతిని వివిధ పార్టీల నాయకులు, ప్రజాసంఘాలు మేడ్చల్‌లో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదే విధంగా పాఠశాలల్లో ఆమె జయంతిని నిర్వహించారు.

వాటర్ ప్లాంటును ప్రారంభించిన ఎమ్మెల్యే


వాటర్ ప్లాంటును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కీసర: బాల వికాస్ స్వచ్ఛంద సంస్థ ప్రజలకు సురక్షితమైన మినరల్ వాటర్‌ను అందించేందుకు ముందుకు రావడం సంతోషించదగ్గ విషయమని మేడ్చల్ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి అన్నారు. బుధవారం రాంపల్లి దాయర గ్రామంలోని జేఎన్‌ఎన్‌ఎంయూఆర్ కాలనీలో బాల వికాస్ స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుజాత, జెడ్పీటీసీ రమాదేవి, సర్పంచ్ గంగి మల్లేష్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వంద శాతం పన్నులు వసూలు చేయాలి


మూడుచింతలపల్లిలో పర్యటిస్తున్న ఈఓపీఆర్‌డీ మలిఖార్జున్

శామీర్‌పేట్: ఆస్తి పన్నులు చెల్లించి అందరూ గ్రామాల అభివృద్ధికి సహకరించాలని శామీర్‌పేట మండల ఈఓపీఆర్‌డీ మల్లిఖార్జున్ అన్నారు. మండలంలోని లాల్‌గాడి మలక్‌పేట్, జగన్‌గూడ, కేశవరం, మూడుచింతలపల్లి, లక్ష్మాపూర్ గ్రామాల్లో బుధవారం ఆయన పర్యటించారు. 100 శాతం ఆస్తి పన్నులు వసూలు చేయాలని గ్రామ కార్యదర్శులకు ఆయన సూచించారు. పన్నులు వసూలు చేయడంలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అనుమతి లేని వసతి గృహంపై చర్యలు తీసుకోండి

ఘట్‌కేసర్‌టౌన్: విద్యాశాఖ అనుమతి లేకుండా విద్యార్థుల వసతి గృహాన్ని నిర్వహిస్తున్న జీసవ్ వే ఇంటర్‌నేషనల్ స్కూల్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని రాజీవ్ గృహకల్పకు చెందిన సారగండ్ల రమేష్‌కుమార్‌ముదిరాజ్ బుధవారం జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారికి ఫిర్యాదు చేశారు. విద్యాభ్యాసాన్ని గాలి కొదిలేసి మత మార్పిడికి పాల్పడుతున్నారని లేఖలో పేర్కొన్నారు. వసతి గృహంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు


కోదండరాంకు శుభాకాంక్షలు తెలుపుతున్న మేడ్చల్ జిల్లా జేఏసీ నాయకులు

జవహర్‌నగర్: తెలంగాణ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాంను బుధవారం మేడ్చల్ జిల్లా జేఏసీ చైర్మన్ చీమ శ్రీనివాస్, మేడ్చల్ నియోజకవర్గ చైర్మన్ మేడ రవిమాదిగ, జేఏసీ సభ్యులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు

బెదిరింపులకు పాల్పడుతున్న వ్యక్తిపై కేసు

ఘట్‌కేసర్: ఇంటిని కొనుగోలు చేసి బకాయి పడ్డ డబ్బులు ఇవ్వకుండా బెదిరింపులకు పాల్పడుతున్న వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నగరంలోని తార్నాకకు చెందిన ఎండీ అజీమ్ మండలంలోని కొండాపూర్ గ్రామంలో సిలికాన్ సిటీలో గృహాలు నిర్మించి విక్రయాలు చేస్తున్నాడు. సారంగపాణి ఒక ఇంటిని అజీమ్ నుంచి కొనుగోలు చేశాడు. ఇంటి విలువ రూ.32,25,000 ఉండగా సారంగపాణి రూ.29,90,954లను చెల్లించాడు. మిగితా డబ్బులు ఇవ్వాలని అజీమ్ సారంగపాణిని కోరడంతో బెదిరింపులకు పాల్పడుతున్నాడు. అంతేగాకుండా కాలనీలో పనిచేసే అజీమ్‌కు చెందిన సూపర్‌వైజర్ సుధాకర్, వేణులను బెదిరిస్తున్నారని అజీమ్ కోర్టును ఆశ్రయించాడు. దీంతో కోర్టు రీఫర్ ప్రకారం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

గ్రామసభల్లో సమస్యలపై గళమెత్తిన ప్రజలు

పెంచిన పన్నులను తగ్గించాలని నాగారం గ్రామస్తుల డిమాండ్



నాగారంలో జరిగిన గ్రామసభలో పాల్గొన్న గ్రామస్తులు


పోచారంలో జరిగిన గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచ్

కీసర: గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని బుధవారం మండలంలోని నాగారం, రాంపల్లిదాయర, తిమ్మాయిపల్లి, భోగారం, అంకిరెడ్డిపల్లి గ్రామాల్లో బుధవారం ఆయా గ్రామాల పంచాయతీ పాలకులు, అధికారులు గ్రామసభలను నిర్వహించారు. నాగారం గ్రామంలో సర్పంచ్ కౌకుట్ల చంద్రారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో గ్రామస్తులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలో ఈ ఏడాది ఒక్కసారిగా 300శాతం మేర ఇంటి పన్నులను పెంచి చెల్లించాలని నోటీసులు పంపడంపై మండిపడ్డారు. దీంతో గ్రామ సభలో పెంచిన పన్నులను తగ్గించాలని తీర్మాణించారు. గ్రామాల్లో నెలకొన్న వివిధ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్లు ఆయా గ్రామాల సర్పంచ్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కౌకుట్ల చంద్రారెడ్డి, రాజలింగం, గంగి మల్లేష్, మానస, పండుగ రాజమణి, గ్రామాల ఎంపీటీసీ సభ్యులు, గ్రామ కార్యదర్శులు, రెవెన్యూ కార్యదర్శులు, వివిధ పార్టీల నేతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తాం

ఘట్‌కేసర్: మండలంలోని పోచారంలో బుధవారం నిర్వహించిన గ్రామసభలో సర్పంచ్ లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామంలోని లక్ష్మీనరసింహకాలనీలో ప్రాథమిక పాఠశాల చుట్టూ ప్రహరీని నిర్మించి బోరు వేయనున్నట్లు తెలిపారు. గ్రామంలోని సర్వేనంబర్.62లో వ్యాయామశాలను నిర్మిస్తామన్నారు. గ్రామాన్ని ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉపసర్పంచ్ ఆకటి బాల్‌రెడ్డి, గ్రామకార్యదర్శి శ్రవన్‌కుమార్, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కొండల్‌రెడ్డి, వార్డుసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ చేపట్టాలి


నిరసన తెలుపుతున్న ఎమ్మార్పీస్ నాయకులు

ఘట్‌కేసర్‌టౌన్: ఎస్సీ వర్గీకరణపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నాన్చుడి ధోరణిని అవలంభిస్తూ మాదిగల అభివృద్ధిని అణచి వేస్తున్నారని ఎమ్మార్పీఎస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి ఏనుతుల నాగేష్‌మాదిగ అన్నారు. శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఎమ్మార్పీఎస్ చేపడుతున్న నిరసనలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేసి మాదిగలకు న్యాయం చేయాలని తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.

మేడ్చల్: ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ మాదిగ జేఏసీ ఇన్‌చార్జీ గణేశ్ తెలిపారు. 6వ తేదిన జిల్లాలో దీక్షలు, 7వ తేదిన తహసీల్దార్ కార్యాలయల వద్ద దీక్షలు, 8వ తేదిన నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

ఊరెళ్లొచ్చేసరికి ఇల్లు గుల్ల

జవహర్‌నగర్: దమ్మాయిగూడలోని ప్రగతినగర్‌లో నివసించే ఉపేందర్‌గౌడ్ డిసెంబర్ 29న జనగామలోని నవాబుపేటకు కుటుంబ సభ్యులతో వెళ్లారు. తిరిగి బుధవారం ఇంటికి వచ్చి చూసే సరికి తలుపులకు వేసిన తాళాలు విరగొట్టి ఉన్నాయి. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. రెండున్నర తులాల బంగారం, 40 తులాల వెండి ఆభరణాలను అపహరించుకుపోయినట్లు బాధితులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని జవహర్‌నగర్ పీఎస్ క్రైమ్ ఎస్సై నేతాజీ తెలిపారు.

PUBLICATION NOTICE

Be it know to all that my client Mrs. Y. Manjula Reddy is the absolute owner of land admeasuring Ac.9.26 gts., out of total extent of Ac.12.39 gts., in Sy. No.1101 situated at Medchal village and Mandal, Ranga Reddy District by virtue of registered Release Deed bearing document No.4255/1999 dated 16th July, 1999 executed by other owners in the capacity of Releasers relinquished their respective shares in favour of my client in the above said property, which my client and others jointly purchased under registered sale deed bearing document No.7174 of 1996 dated 23rd November,1996 such two registered documents pertaining to the above property were misplaced in the transit and in spite of my client best efforts could not trace the said documents and could not lay her hands and could not trace them . If any person had able to lay his hand and if they found the said documents they are requested either to handover the said documents to my client or to me the undersigned

Sd/- M. LAKSHMA REDDY, Advocate
Flat No.308, Sai Datta Arcade, 3-6-517,
Street No. 6 Himayatnagar, Hyderabad - 500 029 Ph. 9391009199
Date : 01.01.2018

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టివీలో ఇవ్వదలుచుకుంటే సంప్రదించండి.
శివ 9912220387

సాక్షి
హైదరాబాద్
గురువారం | జనవరి | 4 | 2018
6
మెహిదీపట్నం

మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..

మెహిదీపట్నం: 91335 56107
గోల్కొండ: 97008 84989
విజయనగర్‌కాలనీ: 98496 39047
లంగర్‌హౌస్: 88853 51555



బుల్కాపూర్ నాలా అభివృద్ధికి ప్రతిపాదనలు

కార్పొరేటర్ ఫరాజ్

గోల్కొండ: షేక్‌పేట్ డివిజన్‌లోని బుల్కాపూర్ నాలా అభివృద్ధికి ప్రతిపాదనలు పంపామని కార్పొరేటర్ మహ్మద్ రాషెద్ ఫరాజుద్దీన్ అన్నారు. బుధవారం ఆయన అధికారులు, నాయకులతో కలిసి బుల్కాపూర్ నాలాను పరిశీలించారు. ఈ సందర్భంగా రాషెద్ మాట్లాడుతూ నాలా రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామన్నారు. నాలా పూడిక తీత పనులను త్వరలో ప్రారంభిస్తామన్నారు. స్థానికులు చెత్తాచెదారం తదితర వ్యర్థాలను నాలాలో వేయవద్దని, దీనివల్ల నాలాలో నీరు ముందుకు కదలడం లేదన్నారు. నాలాలో చెత్త వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత స్థానికులేదేనన్నారు. స్థానికంగా ఉన్న చెత్త డబ్బాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయన వెంట ఏఈ మోహన్‌రావు, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్యామ్, మజ్లిస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బుల్కాపూర్ నాలాను పరిశీలిస్తున్న కార్పొరేటర్ తదితరులు

భయం.. భయం..

- గుబులు పుట్టిస్తున్న ట్రాన్స్‌ఫార్మర్లు
- కంచె వేసేదెన్నడో..
- ప్రమాదాల బారిన మూగజీవాలు
- పట్టించుకోని అధికారులు



మల్లేపల్లి ఐటీఐకి వెళ్లే దారిలో ఇలా..



ఆసిఫ్‌నగర్ పాత పీఎస్ వీధిలో..



ఆసిఫ్‌నగర్ హుడా కాలనీ పార్కు వద్ద ..

విజయనగర్‌కాలనీ: కంచె లేని ట్రాన్స్‌ఫార్మర్లతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఎప్పుడు ఎటువంటి ప్రమాదం ముంచుకొస్తుందోనని ఆందోళన చెందుతున్నారు. కార్వాన్, నాంపల్లి నియోజకవర్గాల్లోని ప్రధాన రహదారులు, బస్తీలు, కాలనీల్లో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్లకు కనీసం కంచె ఏర్పాటు చేయకపోవడంతో స్థానికులు తరచుగా ప్రమాదాలకు గురవుతున్నారు. అంతేకాకుండా మూగ జీవాలు మృత్యువాత పడుతున్నాయి. ప్రమాదాలు జరిగినపుడే మాత్రం విద్యుత్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని హడావుడి చేసి చేతులు దులుపుకుంటున్నారే తప్ప శాశ్వత పరిష్కారం చూపడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్లకు కంచె ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజా ప్రతినిధులకు, అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకునే వారే కరువయ్యారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలు, మూగజీవాల ప్రాణాలు గాలిలో కలిసిపోయే ప్రమాదం ఉందన్నారు. ఆసిఫ్‌నగర్, కార్వాన్, గుడిమల్కాపూర్, మందులగూడ, విజయనగర్ కాలనీ, శాంతి నగర్, అహ్మద్‌నగర్, అయోధ్య నగర్ కాలనీ, భోజగుట్ట వివేకానంద నగర్, శారదా నగర్, మురాద్ నగర్, మహావీర్ నగర్‌లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లకు కంచె లేకపోవడంతో స్థానికులు ప్రమాదాలకు గురవుతున్నారు. విద్యుత్ అధికారులు, ఎప్పటికప్పుడు ట్రాన్స్‌ఫార్మర్లను పర్యవేక్షించాల్సిన సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతోనే విద్యుత్ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ప్రమాదాలు జరగకుండా కంచెలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ కంచె వేయాలి..



బస్తీలు, కాలనీల్లోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు త్వరితగతిన కంచె ఏర్పాటు చేయాలి. పాఠశాలకు వెళ్లి వచ్చే సమయాల్లో విద్యార్థులు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద నుంచి నడిచి వెళ్లాలంటే భయపడుతున్నారు. అధికారులు ఈ సమస్యపై దృష్టిసారించాలి. **–షేర్ల యాదగిరి, ఆసిఫ్‌నగర్**

మూగ జీవాలు బలవుతున్నాయి..



విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ రక్షణ కోసం కంచె ఏర్పాటు చేయకపోవడంతో నిత్యం ఏదో ఒక చోట మూగ జీవాలు విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందుతున్నాయి. ఈ సమస్య వర్షాకాలంలో మరింత తీవ్రంగా ఉంటోంది. విద్యుత్‌శాఖ అధికారులు ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ కంచె ఏర్పాటు చేసి మనుషులకు, జంతువులకు ఎటువంటి ప్రమాదం వాటిల్లకుండా చూడాలి. *– కల్లూరి శ్రీవాణి, విజయనగర్‌కాలనీ*

రైతుబజార్‌లో కూరగాయల ధరలు

మెహిదీపట్నం: రైతు బజార్‌లో బుధవారం కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. ఈ ధరలు గురువారం ఉదయం 9 గంటల వరకు అందుబాటులో ఉంటాయి. కిలో టమాటా రూ.13, వంకాయ రూ.13, బెండకాయ రూ.34 పచ్చిమిర్చి రూ.31, కాకరకాయ రూ.31, బీరకాయ రూ.31, క్యాబేజి రూ.13 బీన్స్ రూ.38 క్యారెట్ రూ.48, క్యాలిఫ్లవర్ రూ.31, దొండకాయ రూ.13, చిక్కుడు రూ.38, గోరుచిక్కుడు రూ.31, బీట్‌రూట్ రూ.19, క్యాప్సికం రూ.38 ఆలుగడ్డ రూ.15, ఉల్లిగడ్డ రూ.35, దోస రూ.15, ఆనపకాయ రూ.19 పొట్లకాయ రూ.11, కందగడ్డ రూ.25, కీర రూ.9,

న్యూస్ బాక్స్

మహిళలకు రంగోలీ పోటీలు

గోల్కొండ: సంక్రాంతి సందర్భంగా మహిళలు, యువతుల కోసం రంగోలీ పోటీలు నిర్వహిస్తున్నామని కోవెల రంగనాయక స్వామి ఆలయ నిర్వాహకులు ఎం. నర్సింహా, సోమారపు జనార్దర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఫ్లోర్‌మిల్ ఎదురుగా ఉన్న తిరుపల్లిగడ్డ వద్ద గల దేవాలయ ప్రాంగణంలో ఈ నెల 13వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు రంగోలీ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. విజేతలకు రాష్ట్ర దేవాదాయశాఖ అధికారుల చేతులమీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేస్తామన్నారు. ఇతర వివరాలకు సెల్ నం. 98663 25486, 92473 22082లో సంప్రదించాలన్నారు.

డిప్యూటీ సీఎం కడియంను కలిసిన పూస వేణుగోపాల్



గోల్కొండ: ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ అన్ని విధాల అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి అన్నారు. షేక్‌పేట్ టీఆర్ఎస్ నాయకుడు పూస వేణుగోపాల్ బుధవారం ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఉపాధ్యాయులకు వక్తృత్వ పోటీలు

గోల్కొండ: ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయుల కోసం వక్తృత్వ పోటీలను నిర్వహిస్తున్నామని ఆల్ ఇండియా ఐడియల్ టీచర్స్ అసోసియేషన్ గోల్కొండ మండల అధ్యక్షుడు ముజ్తాబా హుస్సేన్ ఎజాజ్ తెలిపారు. బుధవారం ఆయన ఓ ప్రకటనలో ఈ పోటీల వివరాలను వెల్లడించారు. 'ప్రాఫెట్ మహ్మద్ – యాజ్ టీచర్' అనే అంశంపై ఈ నెల 6వ తేదీన గోల్కొండ అల్ ఖైర్ కాంప్లెక్స్‌లో ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు, మదర్సా ఉపాధ్యాయులకు విడివిడిగా పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు ఇంగ్లీష్, హిందీ, తెలుగు భాషల్లో మాట్లాడవచ్చని ఆయన అన్నారు. రెండు విభాగాలలో విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు ఇస్తామని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు. పోటీలు ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతున్నాయన్నారు. ఇతర వివరాలకు సెల్ నం.99485 52129లో సంప్రదించాలని సూచించారు.

విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీయాలి

ఎమ్మెల్యే కౌసర్

గోల్కొండ: విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీస్తే వారు మంచి శాస్త్రవేత్తలుగా ఎదిగే అవకాశం ఉంటుందని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ అన్నారు. బుధవారం ఆయన గోల్కొండలోని ప్రభుత్వ తెలుగు ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి సయ్యద్ సైఫ్ తయారు చేసిన వినూత్న ప్రాజెక్టును ఆయన ఆసక్తిగా పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సైఫ్ గత సంవత్సరం నవంబర్ 14న ఎంపీ అసదుద్దీన్ ఒవైసీని కలిసి తాను తయారు చేసిన ప్రాజెక్టును వివరించాడన్నారు. ఆ విద్యార్థికి సరైన దిశా నిర్దేశనం చేయాలని ఎంపీ ఆదేశించారన్నారు. ఇందులో భాగంగా విద్యార్థి సైఫ్ తయారు చేస్తున్న ప్రాజెక్టుకు మౌలానా ఆజాద్ యూనివర్సిటీతో పాటు సీనియర్ ప్రొఫెసర్లు, గోల్కొండ జూనియర్ కళాశాల లెక్చరర్లు పరిశీలించి సలహాలు, సూచనలు ఇస్తున్నారన్నారు. ఫ్యాక్టరీల నుంచి విడుదలయ్యే విషయవాయువులను ట్యాంకర్లలోకి మళ్లించి వాటితో ఇంధనం తయారు చేయడంపై తాను ఈ ప్రాజెక్టు తయారు చేస్తున్నానని సయ్యద్ సైఫ్ ఎమ్మెల్యేకు వివరించాడు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాథోడ్ లక్ష్మి, ఉపాధ్యాయులు సునీల్ కుమార్, ఆనంద్, ఎస్. సుబ్బారావు, శైలజ, కార్పొరేటర్ అజీజ్‌ఖాన్ పఠాన్, వజీ ఉజ్జమా, షేక్ మునావర్, సమీ అహ్మద్ తదితరులున్నారు.



విద్యార్థి ప్రాజెక్టును ఆసక్తిగా తిలకిస్తున్న ఎమ్మెల్యే కౌసర్

సావిత్రి బాయి పూలే సేవలు చిరస్మరణీయం



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ కేవీ రమణమూర్తి



సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో ఓబీసీ మోర్చా నాయకులు

విజయనగర్‌కాలనీ: భారత దేశ మొట్టమొదటి ఉపాధ్యాయులు సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయమని విజయనగర్ కామర్స్ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేవీ రమణమూర్తి అన్నారు. బుధవారం విజయనగర్‌కాలనీలోని విజయనగర్ కామర్స్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన సావిత్రి బాయిపూలే జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై సావిత్రిభాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... సావిత్రిబాయి పూలే మహిళా అభ్యుదయానికి చేసిన సేవలు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఆడపిల్లలను చదివించే మహాయజ్ఞం ఆ కాలంలోనే ఆలోచించడం, ఆచరించడం భారత జాతికి ఎంతో మేలుచేసిందన్నారు. కార్యక్రమంలో కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అజయ్ కుమార్ మాట్లాడుతూ... ప్రతి మహిళ చదువుకున్నప్పుడే ఆ ఇంటి ఆర్థిక పరిస్థితి మెరుగుపడటంతో పాటు వారి పిల్లలు విద్యావంతులవుతారన్నారు. నేటి బాలిక చదువే రేపటి ప్రపంచానికి వెలుగవుతుందన్నారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన వక్తత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిత, మంగ, పద్మజ, అర్చన, నవీన, రాకేష్, మధు, కోమల్, రవీనాథ్‌తో పాటు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

సంఘసంస్కర్త..

మెహిదీపట్నం: సావిత్రిబాయి పూలే 187వ జయంతి వేడుకలు బుధవారం కార్వాన్ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిద కుల సంఘాల ప్రతినిధులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్వాన్ గుడిమల్కాపూర్‌లోని జ్యోతిరావుపూలే విగ్రహం వద్ద బీజేపీ ఓబీసీ మోర్చ, కార్వాన్ బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో పలువురు నాయకులు ఆమె దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు.

ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో..

గుడిమల్కాపూర్ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి అశోక్‌కుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో బీజేపీ నగర అధికార ప్రతినిధి డిజ్వర్‌సింగ్, గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవిశంకర్, ఓబీసీ కార్వాన్ ఇన్‌చార్జ్ నామయాదగిరినేత, నాయకులు కామ్లేకర్ కరణ్ కుమార్, మురళీకృష్ణగౌడ్, సుధాకర్‌యాదవ్, సందేశ్‌యాదవ్, గురజాల కిషోర్‌యాదవ్, సుదర్శన్, శ్యాంరావు, శ్రీశైలం, శంకర్‌యాదవ్ పాల్గొన్నారు.

బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో..

కార్వాన్ బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని గుడిమల్కాపూర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, గుడిమల్కాపూర్ కార్పొరేటర్ బంగారి ప్రకాశ్, టీఆర్‌ఎస్ కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జి జీవన్‌సింగ్, బీసీ ఐక్యవేదిక అధ్యక్షుడు కాచి ప్రకాశ్ ముఖ్య అతిథులుగా హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలు వేశారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ ట్రేడ్‌యూనియన్ సెల్ రాష్ట్ర సెక్రటరీ వరుస తిరుమలేష్, అడికి మల్లికార్జున్, అనిల్, ప్రహ్లాద్‌యాదవ్, సోమని వెంకటేష్, పంబి శ్రీనివాస్, నాని, నర్సింగ్‌రావు, దేవేందర్‌చారి, క్రిష్ణ, గోవింద్‌చారి, చారి పాల్గొన్నారు.

జీవితంపై విరక్తితో యువకుడి ఆత్మహత్య

నాంపల్లి:

జీవితంపై విరక్తి చెందిన ఓ గుర్తు తెలియని యువకుడు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నారు. ఈ సంఘటన నాంపల్లి రైల్వే పోలీసు స్టేషన్ పరిధిలోని లింగంపల్లి–చందానగర్ రైల్వే స్టేషన్ల మధ్య చోటుచేసుకుంది. ఎస్సై మల్లారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. సుమారు 25 సంవత్సరాల వయస్సు గల ఓ గుర్తు తెలియని యువకుడు బుధవారం లింగంపల్లి–చందానగర్ రైల్వే స్టేషన్ల మధ్యలో అటుగా వచ్చిన ఓ గుర్తు తెలియని రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నారు. స్థానికులు అందించిన సమాచారంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించి భద్రపరిచారు. మృతుడి ఒంటిపై నీలం రంగు బనియన్, నలుపు రంగు ప్యాంటు ధరించినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. సంబంధీకులెవరైనా ఉంటే నాంపల్లి రైల్వే పోలీసులను లేదా 040–23202238 ఫోన్ నంబరులో సంప్రదించవచ్చును.

హజ్రత్ గౌస్ బోధనలు ఆచరణీయం

మౌలానా గఫూర్



ఖురాన్‌ను పఠిస్తున్న మదర్సా విద్యార్థి

గోల్కొండ: హజ్రత్ సయ్యద్న మహబూబ్ సుబానీ గౌస్ ఏ పాక్ బోధనలు నేటికి ఆచరణీయమని అఖిల భారత ఖీరత్ కమిటీ అధ్యక్షుడు మౌలానా ఖారీ సయ్యద్ మతీన్ అలీషా ఖాద్రి అన్నారు. బుధవారం గోల్కొండ రిసాల బజార్‌లోని మదర్సా రహమతుల్ ఉలూమ్‌లో జరిగిన యౌమ్ ఏ గౌస్ హే ఆజమ్ దస్తగీర్ గ్యార్వీ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మహాప్రవక్త మహ్మద్ బోధనలను మరింత భక్తిశ్రద్ధలతో వ్యాపింపజేసిన ఘనత జిలానీ మహబూబ్ సుబానిదేనన్నారు. మానవతా విలువలకు అద్దంపట్టే ఆయన బోధనలు అన్ని మతాల వారికి ఆచరణీయమన్నారు. భారతదేశంలో గ్యార్వీ ఉత్సవాలు గౌస్ ఏ ఆజమ్ దినంగా జరుపుకుంటారని ఆయన అన్నారు. గ్యార్వీ పండుగకు ఎంతో ప్రత్యేకతలు ఉన్నాయన్నారు. అనంతరం ఆయన ఆధ్వర్యంలో భారతదేశం అభివృద్ధి చెందడమే కాకుండా అగ్రదేశంగా రూపొందాలని ప్రార్థనలు జరిగాయి. కార్యక్రమంలో జామియాన్ నిజామియా తజ్‌వీద్ విభాగాధిపతి డాక్టర్ మౌలానా షేక్ అబ్దుల్ గఫూర్, అబుద్ ఫిదా ఇస్లామిక్ రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ మౌలానా సయ్యద్ షా హుసేన్ షహీదుల్లా హుస్సేన్ నక్సబంది, మదర్సావిద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఇంగ్లిష్‌తో బహుళ ప్రయోజనాలు



ప్రశంసా పత్రాలతో విద్యార్థులు



తాతతో వచ్చి ప్రశంసా పత్రం అందుకుంటున్న బాలుడు

గోల్కొండ: ఇంగ్లిష్ వల్ల బహుళ ప్రయోజనాలు ఉన్నాయని రవీంద్రభారతి టోలిచౌకి శాఖ ప్రధానోపాధ్యాయురాలు లుబ్నా అమూది అన్నారు. బుధవారం పాఠశాలలో ఇంగ్లిష్ క్లబ్ వారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ... 1 నుంచి 9వ తరగతి విద్యార్థుల కోసం ఇంగ్లిష్ క్లబ్‌ను ఏర్పాటు చేశామన్నారు. దీనిద్వారా విద్యార్థులకు ఆంగ్ల భాషపై ఏ విధంగా పట్టు సాధించాలో మెలకువలు నేర్పిస్తామన్నారు. మాతృభాషతో పాటు ఇంగ్లిష్ భాష మాట్లాడేవారిలో ఆత్మస్థయిర్యం మెండుగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల మెహిదీపట్నం జోన్ డీన్ ప్రియా మనీష్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రాండ్ పేరెంట్స్ హాజరయ్యారు.

ఎస్సీ వర్గీకరణకు ప్రభుత్వం కృషి చేయాలి



ఆసిఫ్‌నగర్ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నేతలు

విజయనగర్‌కాలనీ: ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని ఎమ్మార్పీఎస్ హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎద్దుల బాలయ్య అన్నారు. ఈ మేరకు బుధవారం ఆసిఫ్‌నగర్ మండల తహసీల్దార్ నర్ర శ్రీనివాస్‌రెడ్డికి ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ బిల్లుకు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు సానుకూలంగా ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ఆమోదించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అఖిల పక్షాన్ని ఏర్పాటు చేసి అన్ని పార్టీల నాయకులతో పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశపెట్టే విధంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకు రావాలన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు అమలైతేనే ఎస్సీలలోని అన్ని కులాల వారు అభివృద్ధి చెందుతారన్నారు. అనంతరం బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే విధంగా ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందించిన వారిలో జి. శివకుమార్, జె. బాలరాజు,వెంకటేష్, శ్రీనివాస్, ఇరికి శంకర్, జె. రవితో పాటు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలున్నారు.

బడుగుల సంక్షేమమే టీఆర్‌ఎస్ ధ్యేయం



ఠాకూర్ జీవన్‌సింగ్‌ను సన్మానిస్తున్న కార్మిక సంఘం నాయకులు

మెహిదీపట్నం: బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని టీఆర్‌ఎస్ కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ జీవన్‌సింగ్ అన్నారు. బుధవారం నగర కార్మిక సంఘం, జలమండలి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఠాకూర్ జీనవ్‌సింగ్‌ను ఆయన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం ముఖ్య మంత్రి కేసీఆర్ ఆనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారని, వాటిని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్మికుల సంక్షేమం కోసం కోట్లాది నిధులను ఖర్చు చేస్తున్న ఘనత టీఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. సన్మానించిన వారిలో నగర కార్మిక సంఘం అధ్యక్షులు రామారావు, ప్రధాన కార్యదర్శి సు బ్బారావు, అబ్బనపురి సోమాచారి, రవిచారి, జలమండలి ఉద్యోగుల సంఘం నాయకులు లక్ష్మినారాయణ, నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

భోజగుట్ట వాసులకు పట్టాలివ్వాలి



జేసీకి వినతి పత్రం ఇస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మెహిదీపట్నం: గుడిమల్కాపూర్ భోజగుట్టలో నివాసముంటున్న పేద ప్రజలకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దండు సురేందర్ మాదిగ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ జిల్లా జాయింట్ కలెక్టర్ నిఖిలను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా బోజగుట్టలో తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలనుంచే కాకుండ ఇతర రాష్ట్రాల నుంచి పేద ప్రజలు నగరానికి వచ్చి బోజగుట్టలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారని, వారు గత 30 సంవత్సరాలుగా అక్కడే ఉంటూ కూలిపని చే స్తూ జీవనం కొనసాగిస్తున్నారని వివరించారు. బోజగుట్ట శివాజీనగర్, శ్రీరాంనగర్, వివేకానందనగర్‌లలో 1800 కుటుంబాలు పేద ప్రజలు నివాసం ఉంటున్నారన్నారు. వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూంల పేరుతో ఇండ్లను ఖాళీ చేయమడం సమంజసం కాదన్నారు. వారి ఇండ్ల పట్టాలు ఇచ్చిన తరువాతనే ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. అప్పుడే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. వినతి పత్రం అందించిన వారిలో ఇరికి శంకర్, ఎం. నర్సింహులు, యం. శ్రీనివాస్, బి. హరికృష్ణ, బి. బాల్‌రాజ్, శాంతమ్మ తదితరులున్నారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టీవీలో ఇవ్వదలచుకుంటే సంప్రదించండి. 9553955684

సాక్షి క్లాసిఫైడ్స్
రియల్ ఎస్టేట్, ఎడ్యుకేషన్, ఆటోమొబైల్స్, సర్వీసెస్, బిజినెస్ ఆఫర్, హెల్త్‌కేర్, జాబ్స్ మొదలగు అన్ని రకముల క్లాసిఫైడ్స్ ప్రకటనల కొరకు సంప్రదించండి 9912225468

ముషీరాబాద్

మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..
ముషీరాబాద్, రాంనగర్, అడిక్‌మెట్ : 97053 47212
చిక్కడపల్లి: 97053 47215
దోమలగూడ: 97053 47209
కవాడిగూడ: 99496 41644
సుందరయ్య విజ్ఞాన కేంద్రం: 97053 47210
హిమాయత్‌నగర్: 95055 90393, వివేక్‌నగర్: 97053 47214



బీసీ మహిళలకు మంత్రి వర్గంలో
27 శాతం రిజర్వేషన్ కల్పించాలి


మాట్లాడుతున్న ఎర్ర సత్యనారాయణ

ముషీరాబాద్: బీసీ మహిళలకు నామినేటెడ్ పోస్టుల్లో, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో, మంత్రి వర్గంలో 27శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ డిమాండ్ చేశారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో జరిగిన మహిళా సమావేశం జరిగింది. సమావేశంలో ఎర్ర సత్యనారాయణ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం మహిళా బిల్లులో 50శాతం బీసీ మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని, ట్రిపుల్ తలాక్‌లోని క్రిమినల్ ప్రొసిజర్ కోడ్‌ను ప్రతిపాదిత మహిళ విడాకుల పరిరక్షణ అంశంలో విధిగా ఉంచాలని, అదే విధంగా విదేశీ కోర్టులు హిందూ మహిళ పరిరక్షణ చట్టాలను అమలు చేసే విధంగా క్లాజులను రూపొందించాలని డిమాండ్‌చేశారు. తెలంగాణ బీసీ మహిళ సంక్షేమ సంఘం అధ్యక్షురాలు శారద గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రమ్య, లక్ష్మి, భిక్షపతి, సతీష్, జీవిత, అంజి, అశోక్, రాంబాబు, శివశంకర్, నరసింహారావు, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కష్టపడితే ఏదైనా సాధ్యమే...

- నా జీవితమే అందుకు ఒక ఉదాహరణ
- కీస్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ వ్యవస్థాపకురాలు జ్యోతిరెడ్డి


కుట్టుమిషన్లు అందజేస్తున్న హోం మంత్రి నాయిని, జ్యోతిరెడ్డి, కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

ముషీరాబాద్: కుట్టుమిషన్‌తో తన జీవితానికి అవినవభావ సంబంధం ఉందని, తాను కుట్టుమిషన్‌పైనే ఆధారపడి ఇంతదాన్ని అయ్యానని ఎన్‌ఆర్‌ఐ, కీస్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ వ్యవస్థాపకురాలు జ్యోతిరెడ్డి అన్నారు. డెట్రాయిట్‌కు చెందిన ఫోర్డ్ కంపెనీలో ఐటీ మేనేజర్ వెంకట్ ఎక్కా బుధవారం రాత్రి రాంనగర్ డివిజన్ హరినగర్‌లో పేద మహిళలకు 15 కుట్టుమిషన్లు హోం మంత్రి నాయిని, కార్పొరేటర్ వి. శ్రీనివాస్‌రెడ్డిల చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమానికి హాజరైన జ్యోతిరెడ్డి మాట్లాడుతూ.... 1985 నుంచి 1991 వరకు తాను 5 రూపాయల వ్యవసాయ కూలీనని చెప్పడానికి గర్విస్తున్నానన్నారు. 16 ఏళ్ల వయసులోనే వివాహం జరగడం, 22 ఏళ్లకే ఇద్దరు అమ్మాయిలతో జీవనం సాగిస్తూ ఎన్నో కష్టాలు అనుభవించానని తెలిపారు. 1990లో 10వ తరగతి చదువుతూనే మిషన్‌పై పెట్టీకోట్ కుట్టడం నేర్చుకున్నానని, అప్పట్లో ఒక పెట్టీకోట్‌కు రూపాయి చొప్పున ఇచ్చేవారని, రోజుకు 20 పెట్టీకోట్‌లు కుట్టి రూ. 20.. నెలకు రూ. 600 సంపాదించి వాటిని ఓపెన్ యూనివర్సిటి డిగ్రీలో చేరడానికి ఫీజు కట్టానని చెప్పుకొచ్చారు. ఆ తర్వాత ఆ డిగ్రీతో చిన్న ఉద్యోగం సంపాదించి సాఫ్ట్‌వేర్ స్కిల్స్ నేర్చుకుని అమెరికా వెళ్లానని ప్రస్తుతం తానే వందల మందికి ఉద్యోగాలు ఇచ్చే సాఫ్ట్‌వేర్ కంపెనీని స్థాపించానని తెలిపారు. కష్టపడితే సాధించలేనిదేమి లేదని అనడానికి తానే ఒక ఉదాహరణ అన్నారు. భవిష్యత్‌లో వంద కుట్టు మిషన్‌లను ఏర్పాటుచేసి మహిళలకు ఉపాధి కల్పిస్తానని, దీనిని ఒక పరిశ్రమ లాగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. హోం మంత్రి నాయిని నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేస్తున్న ప్రభుత్వం కేసీఆర్‌దేనని, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌ల హామీలు ఇవ్వకున్నా అమలు చేస్తున్నామన్నారు. అలాగే 24 గంటల కరెంట్ సరఫరా చేస్తున్న ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానిదేనన్నారు. ఇందిరాపార్కు నుంచి వీఎస్టీ వరకు 426 కోట్లతో స్టీల్ బ్రిడ్జి, నగరంలో 50 చౌరస్తాల వెడల్పు వంటి కార్యక్రమాలు ఎన్నో జరుగుతున్నాయని వివరించారు.

అనుచరుణ్ని అల్లుడిగా మారా : శ్రీనివాస్‌రెడ్డి

తాను చిన్నప్పటి నుంచే హోం మంత్రి నాయిని నర్సింహారెడ్డి అనుచరుడినని కార్పొరేటర్ వి. శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఒకసారి బాగ్‌లింగంపల్లి పార్కు నుంచి తాను నడుచుకుంటూ వెళ్తున్న క్రమంలో నాయిని బుల్లెట్‌పై వెళ్తూ లా చదివి ప్రాక్టీస్ ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారని, ప్రాక్టీస్ చేయమని ఇచ్చిన సలహాతోనే తాను ప్రాక్టీస్ మొదలు పెట్టానని తెలిపారు. ఆ తర్వాతే తాను ఆయనకు అల్లుడిగా మారానని, భవిష్యత్‌లో ఆయనకంటే మంచిపేరు తేలేకున్నా.. చెడ్డ పేరు మాత్రం తీసుకురానని హామీ ఇచ్చారు. అనంతరం హరినగర్‌కు 5, అంబేద్కర్ నగర్‌కు 10 చొప్పున కుట్టుషన్‌లను పంపిణీ చేశారు. దీనిని చూసి మరి కొంతమంది కుట్టుమిషన్‌లను అందచేయడానికి ముందుకొచ్చారు. కార్యక్రమంలో పలువురు టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

ఆంజనేయ ఆలయ హుండీ లెక్కింపు

చిక్కడపల్లి: వివేక్‌నగర్ ఆంజనేయస్వామి ఆలయంలో హుండీని బుధవారం లెక్కించారు. 53 రోజుల ఆదాయం రూ.4,22,401 వచ్చింది. హుండీ లెక్కింపులో చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఈఓ హేమంత్‌కుమార్, తుల్జాభవన్ ఈఓ మోహన్‌రెడ్డిల పర్యవేక్షణలో నిర్వహించారు. కార్యక్రమంలో ధర్మకర్తలు చిట్టిబోయిన ప్రభాకర్‌యాదవ్, రమేష్ గాంధీ, ప్రభూషా, నరేష్‌రెడ్డి, సిబ్బంది ఆచారి, భక్తులు పాల్గొన్నారు.

రాజ్యాధికారం దిశగా బీసీలు సంఘటితం కావాలి

కాచిగూడ: సమాజంలో వెనుక బడిన వర్గాలు రాజకీయంగా ఎదగాలని, అప్పుడే సమసమాజం ఏర్పాటుకు అవకాశాలు ఉంటాయని ప్రజా స్వరాజ్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు కట్టెల సుభాష్ తెలిపారు. బుధవారం కాచిగూడలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. జనాభాలో 92శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లింలు సంఘటితమై రాజ్యాధికారం దిశగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. బీసీలకు రాజకీయంగా అన్యాయం జరుగుతోందని, పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల కోసం త్వరలోనే గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అన్ని నియోజకవర్గాలకు తమ పార్టీ అభ్యర్థులను ప్రకటిస్తామన్నారు.

ఎల్‌ఈడీ బల్బులు చోరీ

కాచిగూడ: నెహ్రూనగర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టోరేజీ చేసిన 4 ఎల్ ఈడీ బల్బులు చోరీకి గురయ్యాయి. కాచిగూడ ఇన్‌స్పెక్టర్ కె.సత్యనారాయణ కథనం ప్రకారం. అంబర్‌పేటలోని వివిధ ప్రాంతాల్లో బి గించేందుకు తీసుకొచ్చిన ఎల్‌ఈడీ బల్బులను నెహ్రూనగర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉంచారు. వాటిలో నాలుగు బల్బులు చోరీకి గురైనట్టు సూపర్‌వైజర్ మన్సూర్ అహ్మద్ కాచిగూడ ఠాణాలో ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉంది.

చలపతిరావుకు శోభన్‌బాబు పురస్కారం


నటులు చలపతిరావును సత్కరిస్తున్న అతిథులు

వివేక్‌నగర్: మల్లెల కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ టూరిజం సహకారంతో బుధవారం సాయంత్రం శ్రీ త్యాగరాయ గానసభలో ప్రముఖ సినీ నటుడు శోభన్‌బాబు జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ నటుడు టి.చలపతిరావును శోభన్‌బాబు–మల్లెల 2018 పురస్కారంతో సత్కరించారు. సభలో లయన్.ఎ.విజయకుమార్, వంశీ రామరాజు, కళా జనార్ధనమూర్తి, వై.రాజేంద్రప్రసాద్, కమలాశాస్త్రి, గాయని మల్లెల వసుంధర తదితరులు ప్రసంగించారు. సభకు ముందు గాయనీ గాయకులు వసుంధర, కమలాశాస్త్రి, రామకృష్ణ, టి.లలిత, టీవీ రావు, కె.మోహన్, శివరామకృష్ణ, రేణుక, వీణ, లక్ష్మీపద్మజ, సాయి పావని, రమ తదితరులు శోభన్‌బాబు నటించిన చిత్రాల్లోని సినీ గీతాలను మధురంగా ఆలపించారు.

ఘనంగా ‘మైలపోలు’



కవాడిగూడ: భోలక్‌పూర్ డివిజన్ బాకారం భ్రమరాంబ మల్లికార్జున స్వామి (మల్లన్న) ఆలయంలో బుధవారం మైలపోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బాబు యాదవ్ ఆధ్వర్యంలో ఒగ్గుకథ చెప్పారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుడు నల్లబెల్లి అంజిరెడ్డి మాట్లాడుతూ.. మల్లన్న ఆలయంలో జనవరి 14 నుంచి 16 వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో సభ్యులు ఎల్లుబాయి, రవీందర్‌గౌడ్, సత్యనారాయణ, రాజు, మాజీ చైర్మన్ ఊర్మిల, సంజీవరెడ్డి, భాస్కర్, నరేందర్, రామానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహారాష్ట్ర సీఎం రాజీనామా చేయాలి

దళిత సంఘాల డిమాండ్



నిరసన తెలుపుతున్న దళిత సంఘాల నాయకులు

కవాడిగూడ: మహారాష్ట్రలోని కోరే గావ్ ఘనటకు బాధ్యులను కఠినంగా శిక్షించాలని, ముఖ్యమంత్రి ఈ ఘటనకు పూర్తి బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం లోయర్‌ట్యాంకు బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద దళిల సంఘాలు నిరసన చేపట్టాయి. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దళితులపై దాడులు, హత్యలు పెరిగాయన్నారు. దాడుల వెనుక బీజేపీ,ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో ఉన్నారని ఆరోపించారు. నిరసన కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడా వెంకటరెడ్డి, సీపీఎం నాయకులు రాములు, మాజీ ఎమ్మెల్యే మల్లు రవి, శంకర్, ఓ.సాంబశివరావు, వెంకట్, వినోద్, జాన్‌వెస్లీ తదితరులు సంఘీభావం తెలిపారు.

అణగారిన మహిళా అక్షరజ్యోతి..

- సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి
- వాడవాడలా జయంతి వేడుకలు

ముషీరాబాద్: దళితులు, అణగారిన వర్గాల మహిళల అక్షరాస్యత కోసం ఎంతో కృషి చేసిన మహోన్నత వ్యక్తి సావిత్రిబాయి పూలే అని పలువురు కొనియాడారు. భారతదేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 187వ జయంతి వేడుకలు ముషీరాబాద్ నియోజకవర్గంలో వివిధ సంఘాలు ఘనంగా నిర్వహించాయి.

ముషీరాబాద్‌లో..

ఓం శివగంగ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముషీరాబాద్ ప్రభుత్వ పాఠశాలలో జయంతి వేడుకలు నిర్వహించారు. మహిళా ఉపాధ్యాయులకు నగదు బహుమతి అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో బాబూరావు, అశోక్, శ్రీనివాస్, ప్రభాకర్, రాకేశ్, శంకర్, నాగులు, కృష్ణంరాజు, వీరేశ్, షేర్, రాజేశ్ పాల్గొన్నారు. ముషీరాబాద్‌లో నిర్వహించిన జయంతి వేడుకల్లో స్టాండింగ్ కమిటీ సభ్యులు వి. శ్రీనివాస్‌రెడ్డి హాజరై ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించారు.

అడిక్‌మెట్‌లో.......

జై భీం సేన, మహిళా ఎంపవర్‌మెంట్‌ల సంయుక్త ఆధ్వర్యంలో అడిక్‌మెట్‌లో నిర్వహించిన వేడుకల్లో జైం భీంసేన వ్యవస్థాపకుడు బల్వంత్ రావు, చంద్రన్న, రమాదేవి, అనురాధ పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో.........

పీడీఎస్‌యూ సెంట్రల్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో ఎస్‌వీఈఎస్ జూనియర్ కళాశాలలో గణేష్ అధ్యక్షతన సావిత్రిబాయి జయంతి ఘనంగా జరిగాయి. పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరశురాం, నాగరాజు, కె. వంశీ, ధన్‌రాజు, మహేష్, ఐశ్వర్య, రజిని, ఉమ పాల్గొన్నారు.

జవహర్‌నగర్‌లో.....

జవహర్‌నగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గాంధీనగర్ ఎంబీసీ సంఘం అధ్యక్షుడు జి. నరేష్, మెరుగు శ్రీనివాస్‌యాదవ్‌ల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం జమునను శాలువాతో సన్మానించారు. గాంధీనగర్ డివిజన్ బీసీ, ఎస్సీ, ఎస్టీ చైతన్యవేదిక అధ్యక్షులు వెంకటేష్‌యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు బోనం ఉర్మిళ పాల్గొని సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బోనం బన్ని, అమరానాథ్, పిల్లి శ్రీను, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

అచ్చయ్యనగర్‌లో......

అచ్చయ్యనగర్‌లో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ పాఠశాల టీచర్‌ను ఘనంగా సన్మానించారు. జి.రాములు, వెంకటమ్మ, వెంకటస్వామి గౌడ్, రమేష్ పాల్గొన్నారు.

సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో......

సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో టీపీఎస్‌కే ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. జి.రాములు, భూపతి వెంకటేశ్వర్లు, చంద్రన్న తదితరులు సావిత్రిబాయి చిత్రపటానికి నివాళులర్పించారు.



చిత్రనగర్ పాఠశాలలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు



ముషీరాబాద్ ప్రభుత్వ పాఠశాలలో..,



అడిక్‌మెట్‌లో ...



పీడీఎస్ కార్యాలయంలో...

బలహీన వర్గాల ఆశాజ్యోతి ...



వివేక్‌నగర్: దేశంలోనే మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే గొప్ప మానవతా వాది అని వక్తలు కొనియాడారు. బడుగు బలహీన వర్గాల వారి చదువు కోసం అహర్నిశలు కృషి చేసిన గొప్ప విద్యావేత్త అని వివరించారు. విద్యావేత్త సావిత్రి బాయి పూలే 187వ జయంతి సందర్భంగా ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్, ఆత్మీయ సాంస్కృతిక సమితి, శ్రీ త్యాగరాయ గానసభల ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతి సభ బుధవారం సాయంత్రం కళాదీక్షితులు కళా వేదికలో జరిగింది. నిత్య జీవితంలో ఎన్ని అవమానాలు, ఒడిదుడుకులు ఎదురైనా తన అనుకున్న లక్ష్యాన్ని సాధించిన ధీరవనిత సావిత్రి నేటి మహిళలకు ఆదర్శప్రాయురాలన్నారు. సభలో తెలంగాణ బిసి కమీషన్ సభ్యులు డా.వకుళాభరణం కృష్ణమోహన్, కళా జనార్దనమూర్తి, ఎన్. మల్లేష్, ఆత్మీయ నిర్మల, బడే సాబ్, పి.శంకర్ తదితరులు ప్రసంగించారు.



జవహర్‌నగర్ ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎంను సన్మానిస్తున్న దృశ్యం



సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో...



అచ్చయ్యనగర్‌లో అంబేద్కర్ పాఠశాల టీచర్‌ను సన్మానిస్తున్న దృశ్యం



గాంధీనగర్‌లో సావిత్రబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బోనం ఊర్మిళ తదితరులు

పార్టీ పటిష్టతకు కృషి చేయండి..



చిక్కడపల్లి: పార్టీ పటిష్టత కోసం అహర్నిషలు కృషి చేయాలని హోం మంత్రి నాయిని నర్సింహారెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శ్రీ లక్ష్మీగణపతి ఆలయ చైర్మన్ బీఎన్ శ్రీనివాస్‌రావు యాదవ్, టీఆర్‌ఎస్ నాయకుడు పున్న సత్యనారాయణ తదితరులు బుధవారం హోం మంత్రి నివాసానికి వెళ్లి ఆయనకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపి శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు పాశంరవి, ప్రధాన కార్యదర్శి జీవైగిరి, విఠల్, జి.చంద్రశేఖర్‌యాదవ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

పెళ్లి చేసుకుంటానని మోసం: యువకుడి అరెస్టు



చిక్కడపల్లి: యువతిని పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసిన యువకుడిని చిక్కడపల్లి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ భీంరెడ్డి కథనం ప్రకారం... సంగారెడ్డి జహీరాబాద్‌కు చెందిన ఎల్.సుధీర్ (26) జవహర్‌నగర్ ఎస్సార్టీలో నివాసముండే యువతి (24) ఏడాది కాలంగా ప్రేమించుకుంటున్నారు. పెళ్లి చేసుకుంటానని నమ్మించడమే కాకుండా ఆమెకు పెళ్లి సంబంధాలు చూడొద్దని యువతి తండ్రికి చెప్పాడు. యువతి కుటుంబ సభ్యులు అతడి ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులతో మాట్లాడి పెళ్లి కుదుర్చుకున్నారు. గతేడాది డిసెంబర్ 27 నిశ్చితార్థం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. అయితే, నిశ్చితార్థానికి రెండు రోజుల ముందు సుధీర్ తనకు ఆ యువతితో పెళ్లి ఇష్టం లేదని, బలవంతంగా పెళ్లి చేస్తే ఆత్మహత్య చేసుకుంటానని ఉత్తరం రాసి ఇంటి నుంచి వెళ్లిపోయాడు. అంతేకాకుండా ప్రేమించిన యువతిపై ఇతరులకు వాట్సప్‌లో అసభ్యకర మెసేజ్‌లు పంపాడు. పోలీసులకు ఫిర్యాదు చేస్తే పెట్రోల్ పోసి నిప్పు పెడుతానని హెచ్చరించారు. ఈ విషయంపై సుధీర్ ఇంటికి వెళ్లి ప్రశ్నించగా కుటుంబసభ్యులు దాడి చేశారు. దీంతో యువతి తల్లిదండ్రులు మంగళవారం చిక్కడపల్లి పోలీసులకు వెళ్లి ఫిర్యాదు చేశారు. పోలీసులు నిందితుడిని బుధవారం ఉదయం అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించాడు. పోలీసులు అతడిపై ఐపీసీ 420, 506, 509 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టీవీలో ఇవ్వదలచుకుంటే సంప్రదించండి.
9912220383
సాక్షి క్లాసిఫైడ్స్
రియల్ ఎస్టేట్, ఎడ్యుకేషన్, ఆటోమొబైల్స్, సర్వీసెస్, బిజినెస్ ఆఫర్, హెల్త్‌కేర్, జాబ్స్ మొదలగు అన్ని రకముల క్లాసిఫైడ్స్ ప్రకటనల కొరకు సంప్రదించండి
9010188892



పటాన్‌చెరు:బీహెచ్ఈఎల్‌లోని ఎల్ఐజీ నుంచి మాయాబజార్ వెళ్లే గేట్ వద్ద చెత్తతో నిండిపోయింది.దీంతో వాహనదారులు, స్థానికులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించాలి. -పంపిన వారు అఖిల్(9966036514)

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9550408956

మినీ ట్యాంక్‌బండ్‌లు కలేనా!

- చెరువుల్లో పేరుకుపోయిన గుర్రపుడెక్క
- పట్టించుకోని అధికారులు
- అమలుకు నోచుకోని ప్రభుత్వ హామీ

చెరువులను మినీ ట్యాంకుబండ్లుగా మారుస్తానన్న ప్రభుత్వ హామీలు ఆచరణలో అమలు కావడంలేదు. చెరువులన్నీ గుర్రపుడెక్కతో తేలియాడుతున్నాయి. వ్యర్థాలు నీటిపై తేలుతూ దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

పటాన్‌చెరు టౌన్:పట్టణంలోని తిమ్మక్క చెరువు,సాకి చెరువుల్లో కుప్పలుతెప్పలుగా పేరుకుపోయిన గుర్రపుడెక్కను తొలగించని రాష్ట్ర ప్రభుత్వం చెరువుల ఆధునీకరణ చేస్తామంటూ మాటలకే పరిమితమయిందా...? ఈ దుస్థితిని చూస్తే నిజమే అనిపిస్తోంది.పట్టణంలోని చెరువులన్నీ పట్టించుకోకపోవడంతో గుర్రపుడెక్కలు, పిచ్చిమొక్కలతో నిండిపోయాయి. చెరువులను మీనీ ట్యాంకుబండ్లుగా మారుస్తామని సీఎం కేసీఆర్ పలుమార్లు చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటై మూడున్నరేళ్లు దాటినా పట్టణ పరిధిలోని ఏ ఒక్క చెరువు కూడా ఆధునీకీ కరణకు నోచుకోలేదు.పట్టణంలోని సాకి చెరువు, తిమ్మక్క చెరువులో పూర్తిగా గుర్రపు డెక్కతో నిండిపోయింది.చెరువుకు సమీపంలో ప్రాంత ప్రజలు ఈ వాసనతో శ్వాసకోస వ్యాధులతో అనారోగ్యం పాలవుతున్నారు.అధికారులు లక్షల రూపాయలు కేవలం వినాయక నిమజ్జనాల కోసం కొంతభాగం మాత్రమే గుర్రపు డెక్కను తాత్కాలికంగా తొలగించారని స్థానికులు ఆవేదన చెందుతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి గుర్రపు డెక్కలను పూర్తిగా తొలగించి చెరువులను ఆధునీకరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



తిమ్మక్క చెరువులో పేరుకపోయిన గుర్రపు డెక్క

గుర్రపుడెక్కను తొలగించాలి



తిమ్మక్క చెరువులో ని గుర్రపు డె క్కను తొలగించాలి. రాత్రిళ్లు దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. విషజ్వరాలు వచ్చే ప్రమాదం ఉంది.
-శివతేజ,గోన్నెమ్మబస్తీ వాసి

దోమలతో ఇబ్బంది



తిమ్మక్క చెరువులో పెరిగిన గుర్రపు డెక్కతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. దోమలు చుట్టు ఉన్న కాలనీలను చుట్టు ముట్టి ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.రాత్రి పూట దోమలతో చాలా ఇబ్బంది పడాల్సి వస్తోంది.
-నాగరాజు, జేపీ కాలనీ

న్యూస్ బాక్స్

భూములు సర్వే చేయించాలి



వినతిపత్రం ఇస్తున్న సర్పంచ్ తదితరులు

జిన్నారం(పటాన్‌చెరు):మండలం లోని ఊట్ల గ్రామ శివారులోని 859 సర్వేనంబర్‌గల భూమిలో అక్రమాలు జరుగుతున్నాయని, భూములను సర్వే చేయించాలని సర్పంచ్ శివరాజ్, ఎంపీటీసీ సభ్యురాలు శ్రీదేవి, తహసీల్దార్ శివకుమార్‌కు వినతి పత్రం అందజేశారు. తహసీల్దార్ శివకుమార్ మాట్లాడుతూ ఫిర్యాదు మేరకు భూమిని సర్వే చేయించి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

ఘనంగా ప్రకాశ్‌చారి జన్మదిన వేడుకలు



ప్రకాశ్‌చారితో నాయకులు

జిన్నారం(పటాన్‌చెరు): పులిగిళ్ల ఫౌండేషన్ చైర్మన్, గడ్డపోతారం మాజీ సర్పంచ్ పులిగిళ్ల ప్రకాశ్‌చారి జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. జిన్నారం, గుమ్మడిదల మండలాలకు చెందిన టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రకాశ్‌చారితో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు చెప్పారు.ఇలాంటి పుట్టిన రోజులు మరిన్ని జరుపుకోవాలని పలువురు నాయకులు ఆకాంక్షించారు.

ఎస్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

రామచంద్రాపురం(పటాన్‌చెరు):ఎస్‌టీయూ టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఇన్‌చార్జీ ఎంఈఓ వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 7వ పేజీలో..

మైనార్టీల సంక్షేమానికి కృషి: ఎమ్మెల్యే



షాదీఖానాను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే తదితరులు

పటాన్‌చెరు :మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని షాదీఖానాను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్నేళ్లుగా షాదీఖానా శిథిలావస్థలో ఉందన్నారు. దీనిని కూల్చేసి దీని స్థానంలో నూతన హంగులతో మరొక్క షాదీఖానాను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే రామచంద్రాపురం, పటాన్‌చెరు పట్టణాల పరిధిలో జీహెచ్ఎంసీ నిధులతో అందమైన ఫంక్షన్ హాళ్లను నిర్మిస్తున్నామన్నారు. పటాన్‌చెరులో సైతం మైనార్టీలకు అందుబాటులో ఉండేలా ఆధునిక ఫంక్షన్ హాలు నిర్మించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో షాదీఖానా పునర్‌నిర్మాణ పనులను చేపడుతామని వివరించారు. ప్రభుత్వం ఎప్పటికప్పుడు సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కరించడంలో తన వంతు కృషి చేస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం చేస్తున్న ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



స్థలాన్ని పరిశీలిస్తున్న ప్రభాకర్ తదితరులు

జిన్నారం(పటాన్‌చెరు):గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించే విధంగా తన వంతు కృషిచేస్తున్నానని జిన్నారం జెడ్పీటీసీ సభ్యుడు ప్రభాకర్ తెలిపారు. బుధవారం జిన్నారం మండంలోని కొర్లకుంట గ్రామంలో రూ.1.50లక్షల జెడ్పీ నిధులతో చేపట్టనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు స్థల పరిశీలన చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభాకర్ మాట్లాడుతూ తన ద్వారా మంజూరైన జెడ్పీ నిధులను జిన్నారం, గుమ్మడిదల మండలాల్లోని వెనకబడిన గ్రామాలకు కేటాయిస్తున్నామన్నారు. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టేందుకు స్థల పరిశీలన పూర్తి చేశామన్నారు. త్వరలోనే ఇందుకు సంబంధించిన పనులను ప్రారంభిస్తామన్నారు. గ్రామాలను అభివృద్ధి చేసే విధంగా తనవంతు కృషి ఎప్పటికీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రవీందర్‌గౌడ్, హరిశంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

చెత్తను తొలగించాలి



పటాన్‌చెరు:అమీన్‌పూర్ పంచాయతీ పరిధిలోని ఎన్ఎస్ఎల్, సాయి భగవాన్ కాలనీల్లో ఏ మూల చూసినా చెత్తే కనిపిస్తోంది. సంత జరిగే చోటు మాత్రం శుభ్రం చేస్తున్నారు. కాని చాలా ఖాళీ జాగాల్లో చెత్తను పడేస్తున్నారు. దాంతో ఎక్కడ చూసినా ప్లాస్టిక్ వ్యర్థాలు కనిపిస్తున్నాయి.
-ఎం.అశోక్, స్థానికుడు

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టీవీలో ఇవ్వదలుచుకుంటే సంప్రదించండి.
ఎమ్. చంద్రారెడ్డి
9912220353

మన పటాన్‌చెరు

సాక్షి

హైదరాబాద్

గురువారం | జనవరి | 4 | 2018



వెండితెర



ఒక్క క్షణం:
రుక్మిణి 70ఎం.ఎం
(పటాన్‌చెరు)
11.15, 2.15, 6.15, 9.15

ఎంసీఏ మిడిల్ క్లాస్‌అబ్బాయి:
ఎస్‌వీ సినీ స్క్వేర్
11.00,2.00,6.00,9.00

ఎంసీఏ మిడిల్ క్లాస్ అబ్బాయి:
సంగీత(రామచంద్రాపురం)

హలో:
జ్యోతి 70ఎం.ఎం.

ఎంసీఏ మిడిల్ క్లాస్ అబ్బాయి :
జ్యోతి(బొల్లారం)
11.00,2.00,6.00,9.00



ఔట్‌పోస్టును తెరిపించరూ..

రామచంద్రాపురం(పటాన్‌చెరు): ఎల్‌ఐజీ కాలనీ బస్టాండు వద్ద ఐదేళ్ల కితం ఔట్ పోస్టును ఏర్పాటు చేశారు. ఏఎస్‌ఐ స్థాయి అధికారి కానిస్టేబుల్ ఈ ఔట్‌పోస్టులో బాధ్యతలు చేపట్టేవారు. మూడేళ్లుగా ఈ ఔట్‌పోస్టు నిరూపయోగంగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి తెరిపించాలి.

సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి





రామచంద్రాపురం, జిన్నారంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



పటాన్‌చెరుటౌన్: బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో..



మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న శ్రీకాంత్‌గౌడ్

రామచంద్రాపురం(పటాన్‌చెరు): మండలంలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. రామచంద్రాపురం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ యాదగిరియాదవ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె చేసిన సేవలను ఆయన కొనియాడారు. భారతీనగర్ డివిజన్‌లో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెల్లాపూర్ గ్రామంలో వడ్డె నర్సింలు, జనార్ధన్‌ల ఆధ్వర్యంలో జరిగిన సావిత్రిబాయి పూలే జయంతిలో గ్రామ సర్పంచ్ మల్లేపల్లి సోమిరెడ్డి, సొసైటీ చైర్మన్ బుచ్చిరెడ్డి, ఎంపిపి ఉపాధ్యక్షులు చిలకమర్రి ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కుమార్‌గౌడ్, మాజీ ఉప సర్పంచ్ కృష్ణలు పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళి అర్పించారు. నాయకులు రసూల్, మహ్మద్, ప్రకాశ్, ప్రసాద్‌లున్నారు.

పటాన్‌చెరు టౌన్:మహిళాలోకానికి ఆదర్శం సావిత్రిబాయి పూలే అని జెడ్పీటీసీ సభ్యుడు గడీల శ్రీకాంత్ గౌడ్ అన్నారు. నిమ్న వర్గాల అభ్యున్నతికి, స్త్రీ విద్యావ్యాప్తి కోసం కృషి చేసిన సంఘ. సంస్కర్త జ్యోతిరావ్ పూలే సతీమణి సావిత్రిబాయి జయంతిని ప్రతి ఏటా జనవరి 3న మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామన్నారు. సావిత్రిబాయి పూలేచిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. చిట్కుల్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మహిళ ఉపాధ్యాయురాలను జెడ్పీటీసీ సభ్యుడు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మహిళ ఉపాధ్యాయురాలు, చిట్కుల్ సర్పంచ్ రవీందర్, సుగుణ,గోవర్ధన్ రెడ్డి,నిజాముద్దిన్ బాబా,సాయి కుమార్,షకీల్,దీపక్ గౌడ్,డిడి సాయి తదితరులు పాల్గొన్నారు.

బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో..

దేశంలో మహిళలకు విద్య అవసరమని గుర్తించి కృషి చేసింది సావిత్రీబాయి పూలే అని బీసీ విద్యార్థి సంఘం నియోజకవర్గం అధ్యక్షులు బలారాం అన్నారు.బుధవారం పట్టణంలో సావిత్రీబాయి పూలే జయంతి పురస్కరించుకుని బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో శ్రీరాంనగర్ కాలనీలో నిర్వహించారు.ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఉపాధ్యక్షుడు అనిల్, శ్రీనివాస్, రాజశేఖర్,మల్లేష్ ఆశోక్, విజయ్, రమేష్, నాగరాజు, కిట్టు, దత్తు తదితరులు పాల్గొన్నారు.

జిన్నారం(పటాన్‌చెరు): ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సావిత్రీబాయి పూలే 187వ జయంతి నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు జ్ఞానమాల, ఎలీన్‌రాణి, నాయకులు పుట్టి భాస్కర్, స్వామి, ప్రవీణ్, వినయ్‌లున్నారు.

న్యూస్ బాక్స్

ఇన్‌చార్జి ఎంఈఓగా వెంకటేశ్వర్లు



రామచంద్రాపురం(పటాన్‌చెరు): ఇన్‌చార్జి ఎంఈఓగా హత్నూర ఎంఈఓ వెంకటేశ్వర్లు బుధవారం బాధ్యతలు చేపట్టారు. నాలుగు రోజుల క్రితం ఎంఈఓగా పని చేసిన వీరాగౌడ్ ఉద్యోగ విరమణ చెందడంతో ఆయన స్థానంలో వెంకటేశ్వర్లు బాధ్యతలు వెంకటేశ్వర్లు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని పాఠశాలలను సందర్శించి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

ఆలయానికి ఆర్థిక సాయం

జిన్నారం(పటాన్‌చెరు): మండలంలోని అండూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు కాటా శ్రీనివాస్‌గౌడ్ రూ.1.50లక్షల ఆర్థికసాయాన్ని అందించారు. ఈ సందర్భంగా కాటా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ఆలయ నిర్మాణంలో తాను కూడా భాగస్వామ్యం కావటం సంతోషంగా ఉందన్నారు. ఆలయ నిర్మాణ పనులను వేగంగా చేపట్టాలని, ఎలాంటి సహకారం కావాలన్నా చేయడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, నాయకులు పెంటాగౌడ్ పాల్గొన్నారు.

దేవాలయానికి వితరణ

జిన్నారం(పటాన్‌చెరు): జిన్నారంలో హనుమాన్ దేవాలయ పునర్‌నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. దేవాలయంలో రూ.2లక్షల విలువైన గ్రానైట్‌ను వేయించేందుకు పులిగిళ్ల ఫౌండేషన్ చైర్మన్ ప్రకాశ్ చారి ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా ప్రకాశ్‌చారి మాట్లాడుతూ దేవాలయ నిర్మాణంలో తన వంతుగా గ్రానైట్ వేయిస్తున్నానన్నారు. హనుమ కృపతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఫౌండేషన్‌ద్వారా అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడేలా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

Zone Guide

ఆస్పత్రి సమాచారం

పటాన్‌చెరు పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో గురువారం డాక్టర్ అరుణకుమారి విధులు నిర్వర్తించనున్నారు.ఉదయం 9 నుండి శుక్రవారం ఉదయం 9 గంటల వరకు అందుబాటులో ఉంటారు.రోగులు సద్వినియోగం చేసుకోవాలి.

భూసార పరీక్షలు తప్పనిసరి

జిన్నారం(పటాన్‌చెరు):రైతులు భూసార పరీక్షలనుతప్పక చేయించుకోవాలని ఏఈఓ మనోజ సూచించారు. బుధవారం జిన్నారం మండలంలోని అండూర్ గ్రామంలో రైతుల పంట పొలాల నుంచి మట్టి నమూనాలను సేకరించారు. ఈ సందర్భంగా మనోజా మాట్లాడుతూ ప్రతి రైతు సాగు భూమికి సంబంధించిన మట్టి పరీక్షలను తప్పక చేంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అండూర్ రైతులు పాల్గొన్నారు.

గుమ్మడిదలలో గ్రామసభ

జిన్నారం(పటాన్‌చెరు): గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడానికి ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఎంపీడీఓ సుమతి సూచించారు. బుధవారం గుమ్మడిదల గ్రామంలో సర్పంచ్ సురేందర్‌రెడ్డి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఎంపీడీఓ సుమతి మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి చాలా వేగంగా జరుగుతోందన్నారు. తహసీల్దార్ గోపాల్, నాయకులు దేవేందర్‌రెడ్డి, కుమార్‌గౌడ్, భాస్కర్‌రెడ్డి ,పంచాయతీ సిబ్బంది , గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



అంశం: ధాన్యం సేకరణ
పి.రాఘవేందర్‌రెడ్డి
పీఏసీఎస్ చైర్మన్



పటాన్‌చెరు:

ప్రశ్న:ధాన్యం ఇతర కొనుగోళ్లకు ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు?

జవాబు:ధాన్యం కొనుగోలు కోసం పటాన్‌చెరు పీఏసీఎస్ కార్యాలయంలో అన్ని రకాల ఏర్పాట్లు చేశాం. తూకాల్లో మోసం లేకుండా, రైతులకు ఇతర ఇబ్బందులేవి లేకుండా బస్తాలతో పాటు తాగునీరు, వసతి సౌకర్యాలను ఏర్పాటు చేశాం

ప్రశ్న: ధాన్యం కొనుగోలు తర్వాత బిల్లు పొందడంలో రైతులు ఇబ్బందులు ఎవైనా పడుతున్నారా?

జవాబు: అలాంటిదేమీ లేదు. నేరుగా నగదు ఇవ్వడం లేదు. రైతులు వారు తెచ్చిన వరి లేదా ఇతర ఏ ఉత్పత్తులకైనా మార్కెట్ రేటు ప్రకారం ఆ రోజు కొనుగోలు చేసిన మొత్తాన్ని లెక్క కట్టి రసీదులు ఇస్తాం. అదే రోజున లేదా ఆ తరువాత రోజు ఆ సొమ్ము రైతుల ఖాతాల్లో చేరుతుంది.

ప్రశ్న: ప్రతి ఏటా ఎంత మేర వరి ధాన్యం సేకరిస్తున్నారు? ఆ ధాన్యాన్ని ఎక్కడ నిల్వ చేస్తున్నారు? తెలపగలరు?

జవాబు: ప్రతి ఏటా 120 టన్నుల ధాన్యం వస్తుంది. నిలవ్వకు ఏలాంటి ఇబ్బంది లేదు. తాజాగా మార్కెటింగ్ శాఖ గిడ్డంగులు కూడ అందుబాటులోకి రానున్నాయి.

ప్రశ్న: ఈ ప్రాంతంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో కూరగాయల మార్కెట్‌ను అందుబాటులోకి తెస్తామన్నారు.? ఇప్పటి వరకు ఆ ప్రతిపాదనకు ఎలాంటి కదలిక కనపడటం లేదు?

జవాబు: త్వరలోనే నిర్ణయం తీసుకుంటాం.

ప్రశ్న: .మీ సొసైటీ తరపున రైతులకు రానున్న రోజుల్లో ఎలాంటి సేవలను కొత్తగా అందిస్తారు?

జవాబు:త్వరలోనే పటాన్‌చెరులో రైతులకు ఇతర వినియోగదారుల కోసం జిల్లా సహకార బ్యాంకు శాఖను ఏర్పాటు చేయనున్నాం. జీహెచ్‌ఎంసీ అనుమతుల కోసం వేచి ఉన్నాం. పటాన్‌చెరు పీఏసీఎస్ ఆవరణలోనే బ్యాంకు శాఖ భవనాన్ని కూడా నిర్మించనున్నాం.

మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..

కుత్బుల్లాపూర్:	97053 47192
జగద్గిరిగుట్ట:	95530 22224
సుభాష్‌నగర్:	79893 83158
దుండిగల్:	93908 40390
సూరారం:	98493 50144
గాజులరామారం:	99516 16081
చింతల్:	98666 59286
జీడిమెట్ల:	99085 05819
రంగారెడ్డినగర్:	98666 59286
నిజాంపేట్:	97053 48167



ఓటర్ల గల్లంతుపై కాంగ్రెస్ కన్నెర్ర

- సర్కిల్ కార్యాలయం ముట్టడి
- అధికారుల తీరుపై మాజీ ఎమ్మెల్యే కూన ఆగ్రహం



సర్కిల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కుత్బుల్లాపూర్: అనుభవం లేని వ్యక్తులతో ఇష్టానుసారంగా సర్వే నిర్వహించి కాంగ్రెస్ కార్యకర్తలతో పాటు సామాన్య ప్రజల ఓట్లను తొలగించడం ఎంతవరకు సమంజసమని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయానికి కార్యకర్తలతో పెద్ద ఎత్తున తరలివచ్చి ఓటర్ల తొలగింపుపై ఆందోళన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఏకంగా మూడు లక్షల ఓట్లను తొలగించడం వెనుక రాజకీయ దురుద్దేశం ఉందని ఆరోపించారు. కేవలం కాంగ్రెస్ కార్యకర్తల ఓట్లనే తొలగించడం వెనుక ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. ఈ విషయంపై న్యాయ పోరాటం చేస్తామని అన్నారు. ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశామని, బాధ్యులపై చర్యలు తీసుకునే వరకు విశ్రమించేదిలేదన్నారు. అనంతరం ఎన్నికల అధికారి, కుత్బుల్లాపూర్ ఉప కమిషనర్ సుధాంశ్‌కు వినతి పత్రం అందజేశారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి యూత్ అధ్యక్షుడు బండి శ్యాంగౌడ్, గుబ్బల లక్ష్మినారాయణ, భాస్కర్‌గౌడ్, అవిజె జేమ్స్, రాజేందర్‌రెడ్డి, ఇందుకూరి సూర్యప్రభ, ఆర్.లక్ష్మి, సుంకరి సాయిప్రతాప్, వెంకటేష్ యాదవ్ పాల్గొన్నారు.



నేటి నుంచి ఆసరా పింఛన్ల రీ వెరిఫికేషన్

కుత్బుల్లాపూర్: ఆసర పింఛన్ లబ్ధిదారులను గురువారం నుంచి రీ వెరిఫికేషన్ చేస్తున్నట్లు కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ల ఉప కమిషనర్లు సుధాంశ్, విజయ్ కుమార్ ఓ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఆధార్ కార్డులో ఉన్న చిరునామాలో అందుబాటులో ఉండాలని, ఓటర్ కార్డు, బ్యాంక్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డులు దగ్గర ఉంచుకోవాలని, ఎవరైనా సంబంధిత చిరునామాల్లో లేకుండా వారిపేర్లు తొలగిస్తామన్నారు.

గ్రామాభివృద్ధే ధ్యేయం

సర్పంచ్ కొమ్ము మంగమ్మ

దుండిగల్: గ్రామ పంచాయతి పాలక వర్గం, గ్రామస్తుల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకు వెళతామని బౌరంపేట సర్పంచ్ కొమ్ము మంగమ్మ అన్నారు. బౌరంపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం సర్వసభ్య సమావేశం జరిగింది. ప్రస్తుతం గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులతో పాటు గ్రామంలోని పలు బస్తీలు, వార్డుల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, సీసీ రోడ్ల ఏర్పాటు, ఎస్టీపీ ప్లాంట్ నిర్మాణం చేపట్టాలని పలువురు వార్డు సభ్యులు సూచించారు. అనంతరం మంగమ్మ మాట్లాడుతూ గ్రామంలో మిగిలి పోయిన పనులను త్వరగా పూర్తి చేస్తామన్నారు. గ్రామ కార్యదర్శి పర్వతాలు, వార్డు సభ్యులు ఉన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 7, 14 ,18 పేజీల్లో
















శ్రీ శంభీపూర్ రాజు గారికి జన్మదిన శుభాకాంక్షలు.
ADVT. SPL.



నిరంతర ప్రజాసేవకుడు,
మా శ్రేయోభిలాషి
శ్రీ శంభీపూర్ రాజు గారికి
మా హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు.
సరుగారి రామ లక్ష్మి క్రిష్ణారెడ్డి
23 యం.పి.టి.సి., భౌరంపేట
శ్రీ శంభీపూర్ రాజు గారు
ఎమ్మెల్సీ, రంగారెడ్డి జిల్లా
తెలంగాణ రాష్ట్ర టీఆర్‌యస్
యువజన విభాగం అధ్యక్షులు
వారు ఇలాంటి జన్మదిన వేడుకలు
మరెన్నో జరుపుకోవాలని మనసారా
కోరుకుంటూ...శుభాకాంక్షలతో....
సరుగారి ధర్మారెడ్డి
వార్డు మెంబర్, భౌరంపేట


జన్మదిన శుభాకాంక్షలు
అందరి మన్ననలను
పొందిన
మా ఆప్తులు
శ్రీ శంభీపూర్
రాజు గార్కి
జన్మదిన
శుభాకాంక్షలు
శ్రీ శంభీపూర్ రాజు గారు
ఎమ్మెల్సీ, రంగారెడ్డి జిల్లా
తెలంగాణ రాష్ట్ర టీఆర్‌యస్
యువజన విభాగం అధ్యక్షులు
ఈ.చంద్రశేఖర్ గౌడ్
129 డివిజన్ వార్డు మెంబర్
పి.వి.రాజు
డిపి కాలనీ మాజీ అధ్యక్షులు
సూరారం డివిజన్


తెలంగాణ రాష్ట్ర యువనాయకులు, రంగారెడ్డి జిల్లా M.L.C
శ్రీ శంభీపూర్ రాజు గారికి
జన్మదిన శుభాకాంక్షలు
కావలి గణేష్
దుండిగల్ సర్పంచ్
అధ్యక్షులు మండల సర్పంచ్‌ల ఫోరం


మా శ్రేయోభిలాషి
శ్రీ శంభీపూర్
రాజు గార్కి
జన్మదిన
శుభాకాంక్షలు
శ్రీ శంభీపూర్ రాజు గారు
ఎమ్మెల్సీ, రంగారెడ్డి జిల్లా
తెలంగాణ రాష్ట్ర టీఆర్‌యస్
యువజన విభాగం అధ్యక్షులు
జనార్ధనరెడ్డి
కొండకల్ల శ్రీనివాసరెడ్డి
విశ్వకర్మ కాలనీ ప్రెసిడెంట్,
సూరారం


జన్మదిన
శుభాకాంక్షలు
నిరంతర ప్రజాసేవకుడు
మా శ్రేయోభిలాషి,
మార్గదర్శి
శ్రీ శంభీపూర్
రాజు గార్కి
జన్మదిన
శుభాకాంక్షలు
శ్రీ శంభీపూర్ రాజు గారు
ఎమ్మెల్సీ, రంగారెడ్డి జిల్లా
తెలంగాణ రాష్ట్ర టీఆర్‌యస్
యువజన విభాగం అధ్యక్షులు
జెమ్మి నాగమని దేవేందర్
కొంపల్లి సర్పంచ్


రవీందర్ నాయక్
శ్రీ శంభీపూర్ రాజు గారు
ఎమ్మెల్సీ, రంగారెడ్డి జిల్లా
తెలంగాణ రాష్ట్ర టీఆర్‌యస్
యువజన విభాగం అధ్యక్షులు
యువకెరటం, మా అన్న
శ్రీ శంభీపూర్ రాజు గారికి
జన్మదిన శుభాకాంక్షలు
శంకర్ చౌహాన్
టీఆర్‌యస్ నాయకులు


జన్మదిన
శుభాకాంక్షలు
మాకు ఆత్మీయులు, ప్రజా బంధువు
శ్రీ శంభీపూర్ రాజు గారికి
జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ శంభీపూర్ రాజు గారు
ఎమ్మెల్సీ, రంగారెడ్డి జిల్లా
తెలంగాణ రాష్ట్ర టీఆర్‌యస్
యువజన విభాగం అధ్యక్షులు
MIRCHI DEVELOPERS
Narsapur Road,
Near Gandimaisamma
Ph : 83096 80117
HUDA LAYOUT
మిద్దెల బాల్‌రెడ్డి
సీనియర్ టీఆర్‌యస్ నాయకులు.


పేదల పెన్నిధి
జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ శంభీపూర్ రాజు గారికి
జన్మదిన
శుభాకాంక్షలు
శ్రీ శంభీపూర్ రాజు గారు
ఎమ్మెల్సీ, రంగారెడ్డి జిల్లా
తెలంగాణ రాష్ట్ర టీఆర్‌యస్
యువజన విభాగం అధ్యక్షులు
పి. మల్లేష్
డి.పోచంపల్లి
శ్రీశైలం ముదిరాజ్
5 వార్డు సభ్యులు
కె.రాజు
12 వార్డు సభ్యులు
భాస్కర్
13 వార్డు సభ్యులు
బి. హేమంత్ రెడ్డి
మండల ఉపాధ్యక్షుడు

ట్రాఫిక్ సమస్యపై ఎమ్మెల్యే సమీక్ష


అధికారులతో చర్చిస్తున్న వివేకానంద్

కుత్బుల్లాపూర్: ట్రాఫిక్ నియంత్రణలో అధికారులు పక్కా ప్రణాళికతో వ్యవహరించాలని, వివిధ జంక్షన్‌ల వద్ద జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులు రాకపోకలకు ఇబ్బంది కలుగకుండా త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ట్రాఫిక్ సమస్యలపై బుధవారం ఎమ్మెల్యే సర్కిల్, ట్రాఫిక్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. సుచిత్ర జంక్షన్ వద్ద జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులు, చర్మాస్ కంపెనీ వద్ద చేపడుతున్న కల్వర్ట్ నిర్మాణం, ఐడీపీఎల్ చౌరాస్తా వద్ద ట్రాఫిక్, సూర్యానగర్ నుంచి పద్మానగర్ రింగ్ రోడ్డు, చింతల్ ఫాంటూష్ నుంచి పద్మానగర్ చౌరస్తా వరకు ఉదయం, సాయంత్రం వేళల్లో రద్దీపై చర్చించారు. కార్యక్రమంలో బాలానగర్ ట్రాఫిక్ ఏసీపీ వినోద్, ట్రాఫిక్ సీఐలు అశోక్, రాములు, సత్యనారాయణ, ఎస్ఐ శ్రీనివాస్, జీహెచ్ఎంసీ ప్రాజెక్ట్ ఈఈఎం వెంకట్‌రెడ్డి, డిప్యూటీ ఈఈ కె.అరవింద్, జెడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా గాజులరామారం డివిజన్ చంద్రగిరినగర్‌లో బోరు పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్పొరేటర్ రావుల శేషగిరి, వార్డు మెంబర్లు లాల్ మహ్మద్, సింగారం మల్లేష్, మసూద్, నవాబ్, విజయరెడ్డి, స్థానికులు ఉన్నారు.

పలు గ్రామాల్లో గ్రామ సభలు

దుండిగల్: గ్రామాల్లో చేపట్టబోయే పలు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రస్తుతం కొనసాగుతున్న పనులు, నెలకొన్న సమస్యలు తదితర అంశాలపై గ్రామ సభల్లో ప్రస్తావించారు. పలు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో బుధవారం సర్పంచ్‌ల అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించారు. గ్రామ సభలో చేసిన తీర్మానాలు, నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని సర్పంచ్‌లు హామీ ఇచ్చారు.

డి.పోచంపల్లిలో..

డి.పోచంపల్లి గ్రామ సర్పంచ్ ముడిమాల రాముగౌడ్ అధ్యక్షతన గ్రామ సభ జరిగింది. ఇందులో గండిమైసమ్మ చౌరస్తాలో సీసీ కెమెరాల ఏర్పాటు, చెరువుల అలుగులకు మరమ్మతులు, కుడికుంట చెరువు అలుగు వంతెన నిర్మాణం, డ్వాక్రా గ్రూపు భవన నిర్మాణం, మండల పరిషత్ నిధుల నుంచి మేడ్చల్ రోడ్డు నుంచి నర్సాపూర్ రోడ్డు వరకు సీసీ రోడ్డు ఏర్పాటు, సాయిపూజ కాలనీలో విద్యుత్ స్తంభాల ఏర్పాటు, మినీ ట్యాంకుల మరమ్మతులు, వివిధ కాలనీల్లో ఎల్ఈడీ లైట్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది వేతనాలను 30 శాతం పెంచాలని గ్రామ సభలో తీర్మానించారు.


మల్లంపేట గ్రామసభలో ప్రసంగిస్తున్న సర్పంచ్ అనంతస్వామి

మల్లంపేటలో..

మల్లంపేటలో సర్పంచ్ అనంతస్వామి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహంచారు. గ్రామంలోని రెండు శ్మశాన వాటికలకు ప్రహరీల నిర్మాణంతో పాటు మౌలిక వసతుల కల్పన, వివిధ బస్తీలు, కాలనీల్లో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, ఇందిరమ్మ కాలనీలో నీటి పైపులైన్ల ఏర్పాటు తదితరాలపై చర్చించారు.

దూలపల్లిలో..

దూలపల్లి గ్రామంలో బుధవారం సర్పంచ్ చింతల లక్ష్మి అధ్యక్షతన గ్రామ సభ జరిగింది. ప్రధాన కూడళ్లలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని, గ్రామంలో తమ ఇళ్లలో ఉండే పాత పుస్తకాలను తెచ్చి గ్రంథాలయంలో పెట్టాలని తదితర విషయాలపై తీర్మానించారు. కార్యక్రమంలో అధికారులు, ఎంపీటీసీలు సభ్యులు పాల్గొన్నారు.





రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

నిజాంపేట: నిజాంపేట గ్రామంలోని చిల్డ్రన్స్ ప్రైవేటు ఆసుపత్రిని బుధవారం ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, సర్పంచ్ శనిగల ప్రమీల సాయిలు ప్రారంభించారు. అనంతరం వారు ఆసుపత్రిలోని సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యానికి వచ్చిన పేషెంట్లకు సిబ్బంది మంచి వైద్యసేవలు పేరు తెచ్చుకోవాలని సూచించారు. టీఆర్‌యస్ సీనియర్ నాయకుడు కొలన్ శ్రీనివాసరెడ్డి, నాగేష్ చారి, నాగరాజు యాదవ్, జగన్ యాదవ్, డాక్టర్లు కిరణ్ తదితరులు ఉన్నారు.


ఆసుపత్రి ప్రారంభోత్సవంలో ఎమ్మెల్సీ రాజు, సర్పంచ్ ప్రమీల యాదవ్ తదితరులు



నియామకం


మంజులరావు నుంచి నియామకపత్రం అందుకుంటున్న పుల్లూరి సరిత

సుభాష్‌నగర్: తెలంగాణ ప్రైవేటు ఉద్యోగుల సంఘం మహిళా విభాగం గ్రేటర్ ప్రధాన కార్యదర్శిగా కుత్బుల్లాపూర్‌కు చెందిన పుల్లూరి సరిత నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం నగరంలో ఆ సంఘం రాష్ట్ర అడ్వైజర్ జూపల్లి మంజులరావు ఆమెకు నియామకపత్రాన్ని అందుకున్నారు. కార్యక్రమంలో సంఘం గ్రేటర్ మహిళ ఉపాధ్యక్షురాలు అలివేలు మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.







యువతి ఆత్మహత్య

జీడిమెట్ల: కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ యువతి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన జీడిమెట్ల పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. నెహ్రూనగర్‌కు చెందిన సుష్మాదేవి కుమార్తె జ్యోతికిరణ్ (17) చింతల్‌లోని రెయిన్‌బో జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతోంది. మంగళవారం ఇంట్లో సోదరుడితో జరిగిన చిన్న వివాదంతో కలత చెంది అదే రోజు రాత్రి బెడ్‌రూమ్‌లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. గమనించిన కుటుంబ సభ్యులు యువతిని కిందకు దించగా అప్పటికే మృతి చెందింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





హైదరాబాద్ | గురువారం | జనవరి | 4 | 2018 సాక్షి

హిందీ



టైగర్ జిందా హై: ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) మ.1.45, రా.10.35; ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) ఉ.10.30, మ.1.40, సా.4.40, రా.7.30, 10.40; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) ఉ.10.35, మ.1.30, సా.4.30, రా.7.35, 10.25; బీవీకే మల్టీప్లెక్స్ (ఎల్బీనగర్) మ.1.40, రా.7.45, 10.45; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) ఉ.11.00, మ.1.00, సా.4.30, రా.7.20, 10.35; సినీపొలీస్ (అత్తాపూర్) ఉ.9.00, 10.50, మ.12.15, 3.30, సా.6.45, రా.7.10,10.30; సినీపొలీస్ (మల్కాజ్‌గిరి) ఉ.9.30, మ.1.10, సా.4.15, రా.7.10, 10.50; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) మ.1.25, సా.4.40, రా.10.45; సినీపొలీస్ (కూకట్‌పల్లి) ఉ.10.30; పి.వి.ఆర్. సినీప్లెక్స్ (బంజారాహిల్స్) మ.1.05, సా.4.20, రా.11.00; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.20, మ.1.00, 2.05, సా.4.45, 6.45, రా.7.20, 10.00, 10.45; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.9.15, మ.12.30, 3.45, సా.6.25, రా.7.00, 9.40, 10.20; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) ఉ.10.15, మ.1.15, రా.7.30, 10.30; ముక్తా ఎ2 రామకృష్ణ (అబిడ్స్) 11.30, 2.30, 6.00, 9.15; పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ ఉ.10.45, మ.1.30, సా.4.45, రా.7.25, 10.40, 11.00; ప్రసాడ్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) ఉ.10.30, మ.1.30, సా.4.30, రా.7.30, 10.30; ప్రసాడ్స్ లార్జ్‌స్క్రీన్ సా.5.00, రా.8.00, 11.00; ప్రియ (మల్లేపల్లి) 12.00, 3.00, 6.45, 9.45; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.10.00, మ.1.00, సా.4.30, రా.7.25, 11.00; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.10.10, 11.15, మ.1.00, 2.10, సా.4.35, రా.7.05, 7.25, 10.30, 11.00; ఆసియన్ రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) మ.1.25, సా.4.25, రా.10.25; షా (హెచ్.ఎం.టి. చింతల్) రా.9.45; సంధ్య (ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్) 11.00, 2.00, 6.00, 9.00; శ్రీరామ (బహదూర్‌పుర) 11.30, 2.30, 6.00, 9.00; శ్రీసాయిరాజ (ముషీరాబాద్) 11.30, 2.30, 6.00, 9.00; స్వప్న (కాటేదాన్) రా.9.00; శివగంగ (దిల్‌సుఖ్‌నగర్) రా.9.15; తారకరామ (కాచిగూడ) 11.15, 2.15, 5.45, 9.00; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) ఉ.11.00, మ.2.15, రా.9.15;

ఫక్రీ రిటర్న్స్: టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) ఉ.11.00;

ఇంగ్లిష్

జుమాంజీ: వెల్కమ్ టు ద జంగిల్: బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) మ.2.20, సా.5.00, రా.10.20; సినీపొలీస్ (అత్తాపూర్) ఉ.11.40, మ.2.05, సా.4.55, రా.7.50, 10.35; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.11.05, మ.2.45, రా.7.40, 10.10; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) మ.12.10, 2.45, రా.7.40, 10.10; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) ఉ.11.25, సా.4.30, రా.7.00, 10.00; ప్రసాడ్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) ఉ.10.00, మ.2.35, సా.6.15; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.11.20, మ.2.00, సా.4.40, రా.10.40; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.11.15, మ.2.00, 2.40, సా.5.20, రా.8.00, 10.40; పి.వి.ఆర్. సినీప్లెక్స్ (బంజారాహిల్స్) ఉ.10.20, సా.4.30, రా.7.40; పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ ఉ.11.10, మ.1.50, సా.5.05, రా.7.50, 10.30;

ద గ్రేటెస్ట్ షోమ్యాన్: బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) రా.7.40; సినీపొలీస్ (అత్తాపూర్) సా.5.30, రా.11.00; సినీపొలీస్ (మల్కాజ్‌గిరి) సా.4.50, రా.10.55; సినీపొలీస్ (కూకట్‌పల్లి) రా.10.15; పి.వి.ఆర్. సినీప్లెక్స్ (బంజారాహిల్స్) సా.4.40; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.40, రా.8.10; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.10.45, సా.5.20; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) మ.2.00; పి.వి.ఆర్. సెంట్రల్ మ.2.45, రా.8.30; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) మ.1.50, రా.8.05; పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ మ.2.20, రా.8.15;

వండర్: పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ సా.4.45; ఐనాక్స్ (బంజారాహిల్స్) మ.1.00; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) సా.5.35;

స్టార్ వార్స్: ఐనాక్స్ (బంజారాహిల్స్) సా.4.45; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) రా.10.50;

కోకో: పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ మ.2.15; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) సా.5.05;

ధీర మహిళ సావిత్రిబాయి పూలే

సూరారం: దేశంలోనే మొట్టమొదటి ఉపాధ్యాయురాలిగా సావిత్రి బాయి పూలే విధులు నిర్వహించారని, మహిళల పట్ల ఆనాడు నెలకొన్న సాంఘిక దురాచారాలపై పోరాడిన ధీర మహిళ సావిత్రి బాయి పూలే అని హెచ్ఎం బాలబుచ్చమ్మ అన్నారు. బుధవారం షాపూర్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో ఐద్వా ఆధ్వర్యంలో డివిజన్ కార్యదర్శి ఆర్.లక్ష్మి అధ్యక్షతన సావిత్రి బాయి పూలే 187వ జయంతి ఉత్సవాలు జరిగాయి.



బాక్సింగ్ క్రీడాకారిణి సాయిశ్రీకి చెక్కు అందజేస్తున్న దృశ్యం

జగద్గిరిగుట్టలో...

జగద్గిరిగుట్ట: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని టీఎంజేఏసీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కమ్మెట భూపాల్ అన్నారు. బుధవారం సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా బాక్సింగ్ జాతీయ స్థాయి క్రీడాకారిణి సాయిశ్రీకు రూ. 5 వేల చెక్కును అందజేశారు. అలాగే బాచుపల్లి ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు అంబేడ్కర్, జ్యోతిరావు, సావిత్రి బాయి పూలే జీవిత చరిత్రల పుస్తకాలను పంపిణీ చేశారు.

చింతల్‌లో...

చింతల్: సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించాలని జాతీయ మహిళా ఉపాధ్యాయ ఫోరం కన్వీనర్ ప్రసన్నకుమారి అన్నారు. రంగారెడ్డినగర్ డివిజన్ గాంధీనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం సావిత్రిబాయి పూలే 187వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చలో 'నేరెళ్ల'ను విజయవంతం చేయండి

జగద్గిరిగుట్ట: నేరెళ్ల ఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఐలయ్య అన్నారు. బుధవారం గుబురు గుట్ట నుంచి ఆస్‌బెస్టాస్ కమాన్ వరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ దళిత హక్కుల పోరాట సమితి ప్రధాన కార్యదర్శి కత్తుల దుర్గయ్య ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. జనవరి 6న చలో నేరెళ్ళ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇసుక మాఫియాకు ప్రభుత్వం పూర్తిగా అండగా నిలిచిందన్నారు. దళితులపై తెలంగాణ ప్రభుత్వ హయంలోనే దాడులు ఎక్కువయ్యాయని ఆరోపించారు. కార్యక్రమంలో ఏసురత్నం పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు

దర్గా అభివృద్ధికి భూమిపూజ

సుభాష్‌నగర్: కులమతాలకు అతీతంగా బతుకమ్మబండ వాసులు నిలుస్తున్నారని కార్పొరేటర్ రావుల శేషగిరి అన్నారు. బుధవారం గాజులరామారం డివిజన్ బతుకమ్మబండలో పెద్దగుట్ట షాదుల్లా హుస్సేనీ బాబా దర్గా అభివృద్ధి పనుల కోసం బస్తీ అధ్యక్షుడు చెట్ల వెంకటేష్ ఆధ్వర్యంలో బస్తీవాసులు చందాలు వేసుకుని పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ శేషగిరి ముఖ్య అతిథిగా హాజరై భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు సురేష్, సంగయ్య, మునీర్, యాదుల్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



బతుకమ్మబండలో భూమి పూజ చేస్తున్న కార్పొరేటర్ శేషగిరి

ఆకట్టుకున్న ఇంద్రజాల ప్రదర్శన

సూరారం: పద్మశాలి కులస్తుల ఆధ్వర్యంలో సాధనాసురుల ఇంద్రజాల ప్రదర్శనను బుధవారం సూరారం డివిజన్ సంజయ్‌గాంధీనగర్‌లో నిర్వహించారు. ఈ ప్రదర్శన కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సాధనాసురులు రాళ్లతో దేవుళ్లను చేయడం, మనుషులను మాయం చేయడం, ముక్కులో నుంచి పైపు ద్వారా నీటిని బయటకు తీయడం వంటివి ప్రదర్శించి ప్రజలను ఆకట్టుకున్నారు.



సంజయ్‌గాంధీనగర్‌లో ఇంద్రజాల ప్రదర్శన

మందకృష్ణ మాదిగను విడుదల చేయాలి

సుభాష్‌నగర్: ఎస్సీవర్గీకరణ కోసం ఉద్యమిస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగను అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీనివాస్ మాదిగ అన్నారు. మందకృష్ణ మాదిగను తక్షణమే విడుదల చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ నాయకులు బుధవారం కుత్బుల్లాపూర్ ఆర్ఐ సుధాకర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రవి, శ్రీను, యాదగిరి, మురళి తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల అభ్యున్నతికి పాటుపడాలి

చింతల్: రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ మహ్మద్ ఖమ్రుద్దీన్ తెలంగాణ రాష్ట్ర మైనారిటీ చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా చింతల్ డివిజన్ అధ్యక్షుడు మహ్మద్ రఫీ బుధవారం మర్యద పూర్వరంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మైనార్టీల అభివృద్ధికి పాటుపడాలని కోరినట్లు రఫీ తెలిపారు. మహ్మద్ యాసిన్ అయ్యుబీ, మహ్మద్ హాఫీజ్ ఉన్నారు.



మైనారిటీ చైర్మన్‌ను కలిసిన మహ్మద్ రఫీ తదితరులు

మర్యాదపూర్వక కలయిక

కుత్బుల్లాపూర్: గవర్నర్ నరసింహన్‌ను తెలంగాణ జాగృతి హైదరాబాద్ అధికార ప్రతినిధి, జర్నలిస్ట్ శోభన్ మర్యాద పూర్వకంగా కలిసారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



గవర్నర్‌ను కలిసిన శోభన్

అభినందనలు



కలెక్టర్‌ను కలిసిన సర్పంచ్ నాగమణి

కుత్బుల్లాపూర్: కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ నిర్వహించిన ఆన్‌లైన్ సర్వేలో దేశంలో 19వ ర్యాంక్ వచ్చిన సందర్భంగా కొంపల్లి సర్పంచ్ జెమ్మి నాగమణి దేవేందర్ దంపతులు మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఎం.వి రెడ్డి, జాయింట్ కలెక్టర్ ధర్మారెడ్డిలను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. జిల్లాలో నంబర్ వన్‌గా వచ్చిన సందర్భంగా కలెక్టర్ వారిని అభినందించారు. రానున్న రోజుల్లో సైతం ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తూ ముందుకు సాగాలని కోరారు. అనంతరం సర్పంచ్ దంపతులు వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు చాపల పంపిణీ

చింతల్: లార్డ్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో తొమ్మిది అంగన్‌వాడీ కేంద్రాలకు బుధవారం చాపలు పంపిణీ చేశారు. వ్యవస్థాపకుడు లయన్ సురేష్‌కుమార్ ఆయా అంగన్‌వాడీ కేంద్రాల్లో సిబ్బందికి చాపలు అందించారు. కార్యక్రమంలో లయన్ పేరి వెంకటరమణ, వెంకటేశ్వరరావు, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ మహేందర్‌రెడ్డి, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు స్వర్ణ, లలిత, నర్సమ్మ ఉన్నారు.



చాపలు పంపిణీ చేసిన దృశ్యం

'కేబుల్' మరింత ప్రియం

రూ.300కు పెంచేందుకు ఆపరేటర్ల నిర్ణయం



వినతి పత్రం అందజేస్తున్న కేబుల్ ఆపరేటర్లు

కుత్బుల్లాపూర్: కేబుల్ కనెక్షన్ ఇక మరింత ప్రియం కానుంది. కేబుల్ ఆపరేటర్లు తాజాగా సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నారు. జనవరి నెల నుంచి రూ.300 చొప్పున వసూలు చేయాలని నిర్ణయించారు. కేబుల్ టీవీ ఆపరేటర్ల కార్యవర్గ సమావేశం చింతల్‌లో నిర్వహించారు. 25 సంవత్సరాలుగా కేబుల్ ఆపరేటర్లకు సహకరించిన వినియోగదారులకు కృతజ్ఞతలు ముందుగా తెలిపారు. అనంతరం 2017 మార్చి నుంచి డిజిటలైజేషన్‌తో తమ పరిస్థితి మారిపోయిందని, టెక్నీషన్లకు జీతాలు, కరెంటు బిల్లులు కట్టుకోలేని పరిస్థితి ఏర్పడిందని, తమ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పెంచిన రేట్లను ఆమోదించాలని కోరుతూ కేబుల్ ఆపరేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సదానంద్, తెలంగాణ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు వి.శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఆపరేటర్లు లక్ష్మణ్‌గౌడ్, ప్రదీప్‌రెడ్డి, కె.శ్రీనివాస్‌రెడ్డి, వి.వి.రమణ, మోహన్‌రావు, సాంబయ్య పాల్గొన్నారు.

మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..

రాజేంద్రనగర్:	97053 47225
శంషాబాద్:	90103 99901
మణికొండ:	99485 33226
అత్తాపూర్:	90105 33786
శంషాబాద్ రూరల్:	98483 63688
మైలార్‌దేవ్‌పల్లి:	95339 62966



అందని ద్రాక్షగా రాజీవ్‌గృహకల్ప ఫ్లాట్లు

డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డి.రమేష్‌ముదిరాజ్

మైలార్‌దేవ్‌పల్లి: దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ గృహకల్ప(ఆర్‌జీకే) మైలార్‌దేవ్‌పల్లిలో మొట్టమొదటిగా ప్రారంభించి లబ్ధిదారులకు అందించారు. ఫేస్–2లో 950 మంది లబ్ధిదారులకు లక్ష్మీగూడలో నిర్మాణాలు పూర్తి చేశారు. అప్పటి హోంమంత్రి సబితాఇంద్రారెడ్డి ప్రత్యేకమైన శ్రద్ధతో నిర్మాణాలను పూర్తి చేయించారు. లబ్ధిదారులకు కేటాయించిన గృహ సముదాయాలను వారికి అందించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైయిందని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డి.రమేష్‌ముదిరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. పూర్తి చేసిన గృహ నిర్మాణాలను అందించడంలో స్థానిక నాయకులు, అధికారులు ఘోరంగా విఫలమవుతున్నారని ఆరోపించారు. పూర్తయిన నిర్మాణాలు శిథిలావస్థకు చేరకుండా ఉండాలంటే వెంటనే లబ్ధిదారులకు గృహసముదాయాలను అందించాలని ఆయన డిమాండ్ చేశారు.



లక్ష్మీగూడలోని రాజీవ్ గృహకల్ప ఫ్లాట్లలను పరిశీలిస్తున్న రమేష్‌ముదిరాజ్

మత్తు వదిలించారు

రికార్డు స్థాయిలో డ్రంకెన్‌డ్రైవ్ కేసులు
- ద్విచక్ర వాహనదారులే అధికం
- రెండో స్థానంలో ఆటో డ్రైవర్లు
- రూ.18.32లక్షల చలాన్ల వసూలు

2017 జనవరి1 నుంచి డిసెంబర్ 31 వరకు రికార్డు స్థాయిలో డ్రంకెన్‌డ్రైవ్ కేసులు నమోదయ్యాయి. గతంలో వీకెండ్స్‌లో మాత్రమే నిర్వహించే డ్రంకెన్‌డ్రైవ్ 2017లో ప్రతిరోజు నిర్వహించారు. పట్టుబడ్డవారి కుటుంబసభ్యులతో సహా కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇందులో అత్యధికంగా 1,400 మంది ద్విచక్రవాహనదారులు, రెండో స్థానంలో 270మంది ఆటో డ్రైవర్లు పట్టుబడగా, కార్లు, డీసీఎం, లారీ డ్రైవర్లపై కూడా కేసులు నమోదు చేశారు. *- రాజేంద్రనగర్:*



ఆరాంఘర్ వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్న పోలీసులు

రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో 2017 జనవరి1 నుంచి డిసెంబర్ 31 ఉదయం వరకు రికార్డు స్థాయిలో కేసులను నమోదు చేశారు. గతంలో ఎన్నడు లేని విధంగా 2,168 కేసులను నమోదు చేశారు. బండ్లగూడ, సాయిబాబానగర్, ఆరాంఘర్ చౌరస్తా, ఈశ్వర్ థియేటర్, శివరాంపల్లి చౌరస్తా, రాజేంద్రనగర్ ప్రాంతాలలో ఎక్కువగా కేసులను నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడిస్తున్నారు. గత సంవత్సరం 1,100 కేసులు నమోదు కాగా ఈ ఏడాది 2,168 కేసులు నమోదయ్యాయి.

557 మందికి జైలు శిక్ష...

డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వారిపై ట్రాఫిక్ పోలీసులు కేసులు నమోదు చేసి కౌన్సిలింగ్‌తో పా టు కోర్టుకు పంపిస్తున్నారు. 557 మందికి జైలు శిక్ష విధించారు. న్యాయమూర్తి ఒక్క రోజు నుంచి ఐదు రోజుల వరకు జైలు శిక్షనువిధించారు. నమోదైన 2,168 కేసుల్లో 557 మందికి శిక్ష పడడం గమనార్హం.

భారీగా ఛలాన్లు వసూలు...

పట్టుబడ్డ మందుబాబుల నుంచి పెద్ద ఎత్తున ఛలాన్ల రూపంలో వసూలు చేశారు. న్యాయమూర్తి ముం దు హాజరుపరచగా జైలు శిక్షతో పాటు జరిమానా, మరికొంత మందికి జరిమానా విధించారు. గత సంవత్సరం రూ.18.32లక్షలను మందుబాబుల నుంచి వసూలు చేయడం రికార్డు. గతంలో ఎప్పుడు ఇంత జరిమానా వసూలు చేయలేదు.

రోజూ తనిఖీలు చేస్తున్నాం



రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో డ్రంకెన్‌డ్రైవ్ పకడ్బందీగా నిర్వహిస్తున్నాం. గతంతో కేవలంలో వీకెండ్స్‌లో తనిఖీలు చేపట్టే వాళ్లం. ఉన్నతాధికారుల సూచనల మేరకు ప్రతిరోజు తనిఖీలు చేస్తున్నాం. సమయంతో సబంధంగా లేకుండా రోజుంతా డ్రైవ్‌లు చేపట్టాం.

– అశోక్, రాజేంద్రనగర్ ట్రాఫిక్ సీఐ

న్యూస్ బాక్స్

నెక్నాంపూర్‌లో ఘనంగా ఉర్సు

మణికొండ: గండిపేట మండల పరిధిలోని నెక్నాంపూర్ గ్రామంలో బుధవారం సుల్తాన్ ఉల్ అరెఫీన్ సయ్యద్ ఉల్ సదాత్ హజ్రత్ సయ్యద్ అసదుల్లా షా ఖాద్రి ఉర్సు ఉత్సవాలను గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మద్యా హ్నం ప్రార్థనల అనంతరం పెద్ద ఎత్తున ఏర్పాట్ల మధ్య ఉర్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జరే సర్‌పార్స్తి, జరే నిగ్రానీ సభ్యులు, మైనార్టీలు పాల్గొన్నారు.

హోటల్ ప్రారంభం



హోటల్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్

మైలార్‌దేవ్‌పల్లి: మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని పల్లె చెరువు వద్ద కొత్తగా ఏర్పాటు చేసిన హోటల్ హయాత్ కేఫ్‌ను డివిజన్ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. స్వామి, దాసు, రవీందర్, మహేందర్, శ్రీనులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అండగా ఉంటా

స్థానిక సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని గ్రీన్ విచ్ అకాడా మీ స్కూల్ విద్యార్థులు కార్పొరేటర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

పంచాయతీ కార్యదర్శి బదిలీ

మణికొండ: గండిపేట మండలం నార్సింగి గ్రామపంచాయతీ కార్యదర్శి పవన్‌కుమార్‌ను ఆమన్‌గల్ గ్రామపంచాయతీకి బదిలీ చేశారు. ఈమేరకు జిల్లా కలెక్టర్ రఘునందన్‌రావు మంగళవారం సాయంత్రం ఆదేశాలు జారీ చేయగా బుధవారం అతనికి అందాయి. ఆయన స్థానంలో ఎవరికీ పోస్టింగ్ ఇవ్వకపోవటంతో కొన్ని రోజుల పాటు ఇతర పంచాయతీల కార్యదర్శులకు ఇంచార్జి బాధ్యతలు అప్పగించే అవకాశం ఉన్నట్టు అధికార వర్గాలు తెలిపాయి.

‘షీటీం’ అవగాహన సదస్సు



మోడల్ స్కూల్‌లో అధ్యాపకులతో ‘షీటీం’ సభ్యులు

శంషాబాద్ రూరల్: పాల్మాకుల మోడల్ స్కూల్‌లో విద్యార్థినులకు ‘షీటీం’ ఆధ్వర్యంలో ఆత్మరక్షణ, ఈవ్‌టీజింగ్‌పై అవగాహన కల్పించారు. బుధవారం పాఠశాల ఆవరణలో శంషాబాద్ జోన్ ఎస్సై డెబోరా విద్యార్థినులకు వివిధ అంశాలపై వివరించారు. మహిళలు, విద్యార్థుల ఆత్మరక్షణకు ‘షీటీం’ అండగా ఉంటుందన్నారు. బాధితులు ఫోన్ ద్వారా ‘షీటీం’కు సమాచారం అందించాలని, వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ విష్ణుప్రియ, పోలీసు సిబ్బంది పంకజ, నిర్మల, జ్యోతి, నవీన్ పాల్గొ న్నారు.

ప్రభుత్వ కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేయాలి

శంషాబాద్ రూరల్: రైతులకు స్థానికంగా ప్రభుత్వం కూరగాయాల మార్కెట్‌ను ఏర్పాటు చేయాలని జిల్లా జేఏసీ చైర్మన్ వి.చల్మారెడ్డి డిమాండ్ చేశారు. రైతు అధ్యయన యాత్ర నాల్గోరోజు బుధవారం మండలంలోని సుల్తాన్‌పల్లి గ్రామానికి చేరుకుంది. ఈ సందర్భంగా రైతులు వారి సమస్యలను వివరించారు. మండలంలోని కూరగాయాల రైతులకు ప్రభుత్వ మార్కెట్ సౌకర్యం లేక నష్టపోతున్నారని చల్మారెడ్డి అన్నారు. ప్రైవేటు మార్కెట్‌లో రైతులు దళారుల చేతిలో మోసపోతున్నారని చెప్పారు. ఇక్కడ మార్కెట్ ఏర్పాటు కోసం మంత్రులకు విన్నవించినా ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం వెంటనే స్పందించాలని లేదంటే శంషాబాద్‌లో రైతులతో కలిసి దర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జి.వెంకట్‌రెడ్డి, జేఏసీ జిల్లా కో–ఆర్డినేటర్ రవి, నాయకులు శ్యాంసుందర్ రెడ్డి, సత్యం, టీవీఎస్ అధ్యక్షుడు శ్యాం, భీంరావు, రైతు సంఘం నాయకులు ఆగిరెడ్డి, అంజయ్య, రైతులు పాల్గొన్నారు.



రైతు అధ్యయన యాత్రలో మాట్లాడుతున్న చల్మారెడ్డి

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టీవీలో ఇవ్వదలచుకుంటే సంప్రదించండి.
9010221230
సాక్షి క్లాసిఫైడ్స్
రియల్ ఎస్టేట్, ఎడ్యుకేషన్, ఆటోమొబైల్స్, సర్వీసెస్, బిజినెస్ ఆఫర్, హెల్త్‌కేర్, జాబ్స్ మొదలగు అన్ని రకముల క్లాసిఫైడ్స్ ప్రకటనల కొరకు సంప్రదించండి
9951602993

సావిత్రీబాయిపూలే కృషి మరువలేనిది

ఘనంగా జయంతి వేడుకలు

రాజేంద్రనగర్/మైలార్‌దేవ్‌పల్లి: సావిత్రిబాయిపూలే జయంతిని బుధవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లోని సావిత్రిబాయి విగ్రహాలతో పాటు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.

శంషాబాద్: స్త్రీ జనోద్ధరణ కోసం సావిత్రి బాయి పూలే చేసిన కృషి మరువలేనిదని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ సెవెళ్ల మహేందర్ అన్నారు. అక్షరాస్యతతో మహిళా సాధికారత సాధ్యమని గుర్తించిన మహనీయురాలని కొనియాడారు. సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగా ఇటీవల ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బుధవారం బహుమతులు ప్రదానం చేశారు. ఏబీవీపీ నాయకులు మనోహర్, హరీష్‌లు పాల్గొన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో..

ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో బుధవారం సావిత్రిబాయి పూలే జన్మదిన సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రణయ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



సేవా అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



మైలార్‌దేవ్‌పల్లిలో పాల్గొన్న నియోజకవర్గ టీఆర్‌ఎస్ కన్వీనర్ స్వర్ణలత



శంషాబాద్ : విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఏబీవీపీ నాయకులు



దళిత సేనా ఆధ్వర్యంలో శివరాంపల్లి పాఠశాలలో పాల్గొన్న సామెల్‌రాజ్



బండ్లగూడలో మాట్లాడుతున్న కస్తూర్బా ట్రస్ట్ నిర్వహకురాలు పద్మావతి



మణికొండ : గండిపేట పాఠశాలలో ....

Zone Guide

నేడు ఉప ముఖ్యమంత్రి 'కడియం' రాక

మణికొండ: గండిపేట మండలం నార్సింగి రెవెన్యూ పరిధిలో ఉన్న అక్షయపాత్ర మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా కొత్తగా విరుధాన్యాల తినుబండారాలను తయారు చేసే కేంద్రాన్ని ప్రారంభించేందుకు గురువారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి హాజరవుతారని అక్షయపాత్ర ఫౌండేషన్ తెలుగురాష్ట్రాల అధ్యక్షుడు సత్యగురుచంద్రదాస ఒక ప్రకటనలో తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

రాజేంద్రనగర్: ఇబ్రహీంబాగ్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పెద్దమంగళారం ఫీడర్‌లో గురువారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ తిరుపతయ్యగౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఈ కోత ఉంటుందన్నారు. భాగ్యనగర్, హీరానగర్, కపిల్‌నగర్, హైదర్షాకోట్, గంధంగూడ, కె.కె–2, శ్రీనివాసనగర్, మాధవినగర్, శాంతినగర్, ఇందిరమ్మకాలనీ, గృహాల ప్రాంతాలలో ఈ కోత ఉంటుందన్నారు.

6న నెక్నాంపూర్‌లో కైట్‌ఫెస్టివల్

మణికొండ: హైదరాబాద్ నగరశివారు గండిపేట మండలం నెక్నాంపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఇబ్రహీంచెరువు పరిసరాలలో ఈనెల 6న శనివారం కైట్‌ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్నట్లు చెరువుపరిరక్షణ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ ఉత్సవాలు ఉదయం 7.30గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు కొనసాగుతాయన్నారు. హైదరాబాద్ కైట్స్ అసోసియేషన్ వారు ఈకార్యక్రమంలో పాల్గొని పెద్ద, వింత గాలిపటాలను ఎగరవేసి అలరిస్తారని తెలిపారు.

జన్మదిన శుభాకాంక్షలు



శుభాకాంక్షలు తెలుపుతున్న శ్రీనివాస్

రాజేంద్రనగర్: ఆల్ ఇండియా షెడ్యూల్ క్యాస్ట్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ అధ్యక్షుడు ముత్తన్న జన్మదినం సందర్భంగా పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. నేషనల్ ఎడ్యూకేషన్ వింగ్ అధ్యక్షుడు పచ్చ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ టీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ

శంషాబాద్ రూరల్: పీఆర్‌టీయూ టీఎస్ క్యాలెండర్‌ను బుధవారం ఎమ్మెల్సీ జనార్దన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నకేశవరెడ్డి, ఆవిష్కరించారు. మండలంలోని నర్కూడలో జడ్పీహెచ్‌ఎస్ బయోసైన్స్ ఉపాధ్యాయురాలు విమలాదేవి పదవీ విరమణ కార్యక్రమానికి హాజరైన వారు అనంతరం క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా బాధ్యులు నారాయణగౌడ్, జగన్‌మోహన్, గోవర్ధన్‌యాదవ్, మండల బాధ్యులు బాల్‌రెడ్డి, వెంకటరమణ, లక్ష్మారెడ్డి, దత్తురెడ్డి, ఎంఈఓ రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతాం

ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

అత్తాపూర్: డివిజన్‌ను ఆదర్శవంతమైన డివిజన్‌గా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. బుధవారం ఆయన డివిజన్‌లోని భరత్‌నగర్ కాలనీలో మంచినీటి పైపులైన్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను స్థానికులు సన్మానించారు. అనంతరం సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ డివిజన్‌లో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ రావుల విజయాజంగయ్య, రంగారెడ్డి జిల్లా సీనియర్ టీఆర్‌ఎస్ నాయకుడు మిద్దెల సురేందర్‌రెడ్డి, వార్డు కమిటీ సభ్యుడు సురేష్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, హైదరాబాద్ టీఆర్‌ఎస్‌వీ ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి, కార్మిక విభాగం అధ్యక్షుడు చెన్నయ్య, వనం మోహన్‌రెడ్డి, శ్రీకాంత్, శివారెడ్డి, మల్లేష్, నరేష్, నందురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సగరులు ఐక్యంగా ఉండాలి

మణికొండ: సగరులంతా(ఉప్పరులు) కలసికట్టుగా ఉండి రాణించాలని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. బుధవారం మణికొండ గ్రామ సగర సంఘం క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సగరులు తప్పనిసరి సమావేశం కావటంతో పాటు క్రమం తప్పకుండా క్యాలెండర్ ఆవిష్కరించుకుంటూ కలసిమెలిసి ఉండటం సంతోషదాయకమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

తలారి మల్లేశ్, సర్పంచ్ కె.నరేందర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు కె.రామకృష్ణారెడ్డి, ఎం.రాఘవరెడ్డి, మాజీ సర్పంచ్ యాలాల నరేశ్, సగరసంఘం అధ్యక్షుడు జి.మహాదేవ్‌సాగర్, నాయకులు ఆర్.వెంకటేశ్‌సాగర్, జి.వెంకటేశ్‌సాగర్, అశోక్‌సాగర్, శివసాగర్, హనుమంతుసాగర్, పి.విజయ్, ఆర్.నర్సింహ, రఘు, రవిలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్, శాస్త్రీపురం డివిజన్ల పరిధిలో బుధవారం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. శివరాంపల్లిలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొరని శ్రీలతామహాత్మ, కె.ఎస్.దయానంద్, పోరెడ్డి ధర్మారెడ్డి, ముర్తుజా అలీ, పలుగుచెరువు మహేష్, బండారి శంకర్, పడమటి శ్రీధర్‌రెడ్డి, సుజాతగౌడ్, రాజు, విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

రైతులు ఫసల్ బీమా యోజనను ఉపయోగించుకోవాలి

ఖానాపూర్ సర్పంచ్ నర్సింహ

మణికొండ: రైతులు ప్రతి ఒక్కరి తమ పంటలకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఫసల్‌బీమా చేయించుకోవాలని ఖానాపూర్ సర్పంచ్ ఆర్.నర్సింహ పేర్కొన్నారు. బుధవారం గ్రామంలో ఆయన అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో రైతు భీమా చెక్కులను ఆయన వ్యవసాయ విస్తరణాధికారి శ్రీనివాస్‌గౌడ్కు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం



ఫసల్ బీమా డీడీలందజేస్తున్న సర్పంచ్ నర్సింహ

రావటంతో వారికి ఎంతో మేలు జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వెంకటేశ్‌యాదవ్, పీఏసీఎస్ డైరెక్టర్ కృష్ణ, వార్డుసభ్యులు, రైతులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణతోనే అభివృద్ధి సాధ్యం

టీఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి నర్సింహ

రాజేంద్రనగర్: ఎస్సీ వర్గీకరణతోనే మాదిగ, మాదిగ ఉపకులాలు అభివృద్ధి చెందుతాయని టీఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి నర్సింహ వెల్లడించారు. ఈ మేరకు సమితి ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి హాజరైన నర్సింహ మాట్లాడుతూ.. ఏబీసీడీ వర్గీకరణ జరిగితేనే మాదిగ ఉపకులాలు అభివృద్ధి చెందుతాయన్నారు. వర్గీకరణ జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకుంటుందని ఆరోపించారు. ఉపకులాలు అభివృద్ధి అయ్యేంత వరకు తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఉద్యమం ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాదగిరి, రవికుమార్, శాంతికుమార్, ఇంద్రసేన, నర్సింగ్‌రావు, శేఖర్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నాయకుల మౌనప్రదర్శన

శంషాబాద్: ఎస్సీ వర్గీకరణకు పార్లమెంటులో చట్టబద్ధత కల్పించాలని దీక్ష చేపట్టిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ అరెస్ట్‌కు నిరసనగా బుధవారం ఎమ్మార్పీఎస్ నాయకులు మౌనప్రదర్శన చేపట్టారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నల్లెల్ల చెన్నకేశవులు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం ఎదుట నోటికి నల్లగుడ్డలను కట్టుకుని నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నేతలు అంజయ్య, శంకర్‌రావు, చిట్టిబాబు,రమేష్, రత్నం, యాదయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మార్పీఎస్ నాయకుల నిరసన

గుడిసెల తొలగింపుతో గిరిజనుల ఆందోళన

శంషాబాద్ రూరల్: మండలంలోని గచ్చుబాయితండాల్లో గిరిజనులకు కేటాయించిన ఇళ్ల స్థలాల్లో వేసుకున్న గుడిసెలను రెవెన్యూ అధికారులు తొలగించడంతో బాధితులు బుధవారం ఆందోళన చేపట్టారు. మదన్‌పల్లి పంచాయతీ పరిధిలో ఉన్న గచ్చుబాయితండాలోని సర్వే నంబరు 63లో ప్రభుత్వం కొన్నేళ్ల కిందట గిరిజనులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసింది. ఈ స్థలాల్లో ఇటీవల కొందరు తాత్కాలిక నివాసం కోసం గుడిసెలు వేసుకున్నారు. రెవెన్యూ సిబ్బంది వీటిని తొలగించడంతో ఆందోళన చెందుతున్నారు. వీఆర్‌ఓ చంద్రమోహన్ దురుద్దేశ్యంతోనే గుడిసెలను తొలగించారని గిరిజనులు ఆరోపిస్తున్నారు.

సాక్షి
హైదరాబాద్
గురువారం | జనవరి | 4 | 2018
6
సనత్‌నగర్

మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..

సనత్‌నగర్, బేగంపేట్:	97053 47194
అమీర్‌పేట్, బల్కంపేట్:	97053 47231
రాంగోపాల్‌పేట్:	97053 47181
బన్సీలాల్‌పేట్, పద్మారావునగర్:	97053 47183
గాంధీ ఆస్పత్రి:	95055 04787



గ్రంథాలయం ప్రారంభం

సనత్‌నగర్: బేగంపేట పాటిగడ్డలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బ్రెడ్ (బేసిక్ రీసెర్చ్ ఎడ్యుకేషన్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయం బుధవారం ప్రారంభమైంది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీవీ. ప్రవీణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి బ్రెడ్ సంస్థ ప్రతినిధి శశిభూషణ్ కాబే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రవాస భారతీయుడు డాక్టర్ అశోక్ కాబే ఆర్థిక సహాయంతో పాఠశాలకు ఒక అల్మరా, 649 పుస్తకాలను అందించారు. గత విద్యా సంవత్సరంలో జాతీయ స్థాయి పోటీ పరీక్షలు, స్కాలర్‌షిప్ టెస్ట్‌లో ఆరుగురు విద్యార్థులు ఈ పాఠశాల నుంచి ఎంపికైన సందర్భంగా మరింత మంది చిన్నారులకు పుస్తక పరిజ్ఞానాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో గ్రంథా లయం ఏర్పాటు చేసినట్లు వివరించారు. పుస్తక పఠనం వల్ల జ్ఞానాన్ని సముపార్జించాలన్నారు. ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని, తద్వారా విషయ పరిజ్ఞానం పెంపొందుతుందన్నారు. ఉపాధ్యాయులు రఘు సతీష్‌కుమార్, అశోక్‌కుమార్, విజయ్‌భాస్కర్, సునిల్ పాల్గొన్నారు.



గ్రంథాలయం ప్రారంభిస్తున్న ఉపాధ్యాయులు

ప్రతి ఇంట్లో యోగా గురువు ఉండాలి

- యోగా గురు నరేంద్ర బంధూజీ
- ప్రతి ఒక్కరికీ సాధన అవసరం
- నిర్మల్ సాధన జ్యోతి మందిర్ ఆధ్వర్యంలో నగరంలో పలు యోగా సెంటర్లు



నిర్మల్ సాధన జ్యోతి మందిర్‌లో యోగాలో శిక్షణ ఇస్తున్న దృశ్యం

సనత్‌నగర్: ప్రతి ఇంట్లో యోగా గురువు ఉండాలన్న నియమంతో ముందుకుసాగుతున్న నిర్మల్ సాధన జ్యోతి మందిర్ ఎందరికో ఆరోగ్య ప్రదాయినిగా మారింది. శిక్షణ ఇవ్వడం ఒక వంతు..అదే శిక్షణలో వారిని గురువులుగా మార్చడం మరోవంతు.. అదే పనిని ఇప్పుడు ఆ సంస్థ సవాల్‌గా తీసుకుని వేలాది మంది యోగా టీచర్లను తయారు చేసింది. ఇంకా తయారు చేస్తూనే ఉంది. రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే అంతర్జాతీయ యోగా ఫర్ గ్లోబల్ హెల్త్, ఎడ్యుకేషన్, పీస్‌పై జరిగే సదస్సుకు ఇక్కడి వారికి పదుల సంఖ్యలో ఆహ్వానాలు అందుతాయి. ఇక్కడ శిక్షణ పొందిన వారు నగరంలోని వివిధ ప్రాంతాలతో పాటు దేశంలోని పలు రాష్ట్రాల్లో యోగా సెంటర్లను ఏర్పాటు చేసి యోగా అవసరాన్ని చాటిచెబుతూ మరోవైపు ఉపాధిగా మలచుకుంటున్నారు.

నాలుగు దశాబ్దాల క్రితమే..

యోగా గురు నరేంద్ర బంధూజీ భాగ్యనగరంలో యోగా అవసరాన్ని 40 ఏళ్ల క్రితమే గుర్తించారు. యోగ సాధన ద్వారా శారీరక ఆరోగ్యం, మానసిక శాంతి, మనస్సుకు ప్రేరణనిచ్చి జీవితాన్ని ప్రశాంతంగా గడపగలిగే విధంగా నిర్మల్ సాధన జ్యోతి మందిర్‌ను నెలకొల్పారు. అయితే యోగా శిక్షణ తీసుకున్న వారు కొంతకాలం యోగా చేసి మానేయడమో.. లేక తమవరకే పరిమితమవుతుండడాన్ని గుర్తించారు. యోగా అనేది నిరంతరం సాగాల్సిన ప్రక్రియ. అందుకోసం టీచర్లను తయారు చేయడం ద్వారా యోగాను మరింతగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని భావించి వైటీసీసీ (యోగా టీచర్ ట్రైనింగ్ కోర్సు)ను ప్రవేశపెట్టారు. దీని ద్వారా ఏడాదికి మూడు బ్యాచ్‌ల్లో టీచర్లుగా వారికి ఉపాధి కల్పిస్తూనే... మరోవైపు యోగాను విస్తృతం చేస్తున్నారు. ఈ ట్రైనింగ్‌కు వచ్చేవారిలో 25 సంవత్సరాల యువకుల నుంచి 70 సంవత్సరాల వృద్ధుల వరకు పాల్గొంటున్నారు.

ఎన్నో సెంటర్ల ఏర్పాటుకు వెన్నుదన్నుగా..

నిర్మల్ సాధన జ్యోతి మందిరంలో ఇప్పటివరకు 7వేల మంది యోగా టీచర్స్ ట్రైనింగ్ పూర్తి చేశారు. వీరిలో శిక్షణ తీసుకున్న వారిలో సనత్‌నగర్, ఎస్‌ఆర్‌నగర్, కల్యాణ్‌నగర్, కూకట్‌పల్లి తదితర ప్రాంతాలతో పాటు విజయవాడ, బిహార్, మహారాష్ట్ర, చెన్నై, నాగ్‌పూర్‌లతో బాటు విదేశాల్లో సైతం యోగా సెంటర్ల ఏర్పాటుకు తోడ్పాటునందించింది. కాగా ఇక్కడ శిక్షణ తీసుకున్న వారు జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో బంగారు పతకాలను సైతం సాధించారు. ప్రస్తుతం ఎస్‌ఆర్‌నగర్‌లోని నిర్మల్ జ్యోతి మందిరం, సనత్‌నగర్ కంజర్ల లక్ష్మీనారాయణ పార్కు, బాలానగర్ సాయినగర్ కాలనీ, కూకట్‌పల్లి ఆల్విన్‌కాలనీ, మూసాపేటలోని ఆంజనేయనగర్‌కాలనీ, ప్రశాంత్‌నగర్‌లోని వెంకటేశ్వరస్వామి పార్కులతో పాటు పలు స్కూళ్లలో యోగా సాధన ప్రక్రియను నిర్వహిస్తున్నారు.



నరేంద్ర బంధూజీ, నిర్వాహకుడు

ప్రతిరోజూ ఉచిత తరగతులు...

ప్రతిరోజూ ఉదయం 5.30 నుంచి 7.30 గంటల వరకు సనత్‌నగర్ హిందూ పబ్లిక్ స్కూల్‌లో ఉచితంగా మెడిటేషన్ తరగతులు నిర్వహిస్తున్నారు. అలాగే బ్రహ్మ సాధన (వరల్డ్ బెస్ట్ మెడిటేషన్ టెక్నిక్స్), డివోషనల్ సెషన్స్ (భజనలు), సత్సంగ్ (హెల్త్ టెక్నిక్స్), హ్యాపీ అసెంబ్లీ, యోగిక్ గేమ్స్ తదితర సేవలను ఉచితంగా అందిస్తున్నారు.

న్యూస్ బాక్స్

నేడు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శంకుస్థాపన

బన్సీలాల్‌పేట్: డివిజన్‌లో గురువారం పలు ప్రజాభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పలు పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని కార్పొరేటర్ కె.హేమలత లక్ష్మీపతి ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు బోయిగూడ రైల్వే బ్రిడ్జి ముందు బీటీ రోడ్డు, పద్మారావునగర్ సాయిబాబా దేవాలయం వద్ద, అభినవనగర్ కాలనీలో డ్రైనేజీ పైపులైన్, వెంకటాపురంలో మంచినీటి పైపులైన్, పంచశీల కాలనీలో బీటీ రోడ్డు పనులకు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ శంకుస్థాపనలు చేస్తారని చెప్పారు. జీహెచ్‌ఎంసీ, జలమండలి, విద్యుత్, రెవిన్యూ విభాగాలకు చెందిన అధికారులు పాల్గొంటారని వివరించారు.

నేడు పారిశ్రామికవేత్తలకు ఉచిత కౌన్సిలింగ్

సనత్‌నగర్: బేగంపేట్ మోతీలాల్‌నెహ్రూనగర్‌లోని భారతీయ యువశక్తి ట్రస్ట్ (బీవైఎస్‌టీ) ఆధ్వర్యంలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు గురువారం మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల వరకు ఉచిత కౌన్సిలింగ్ నిర్వహించనున్నారు. వివరాలకు 040–2776 5774 నంబర్‌లో సంప్రదించవచ్చు.

శుభాకాంక్షలు

అమీర్‌పేట: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని బల్కంపేట ఎల్లమ్మ దేవాలయం ధర్మకర్తల మండలి సభ్యులు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు మంత్రికి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందించి ఆశీర్వదించారు. తలసాని మాట్లాడుతూ పార్కింగ్ అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభమవుతాయని తెలిపారు. ఆలయ పరిసరాల్లో భక్తులకు మెరుగైన సౌకర్యాలను కల్పించేందుకు కావలసిన నిధులు మంజూరు చేస్తామన్నారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎం.వి. శర్మ, ఫౌండర్ సభ్యులు, చైర్మన్ సాయిబాబా కమిటీ సభ్యులు అశోక్‌యాదవ్, నారాయణరాజు, శ్రీనివాస్‌గౌడ్, రమేశ్, హేమలత తదితరులు పాల్గొన్నారు.

నేడు కరెంటు సరఫరా ఉండని ప్రాంతాలు

సనత్‌నగర్: గ్రీన్‌ల్యాండ్స్ సబ్‌డివిజన్ బేగంపేట, మోతీనగర్ సబ్‌స్టేషన్ల పరిధిలోని విద్యుత్ ఫీడర్ లైన్ల మరమ్మతుల కారణంగా గురువారం పలు ప్రాంతాల్లో కరెంటు సరఫరా ఉండదని ఏడీఈ రాఘవేందర్ తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అమీర్‌పేట శాంతిబాగ్ ఫీడర్ పరిధిలోని శాంతిబాగ్, శివబాగ్, కేకేజోన్ హోటల్, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 వరకు బాపునగర్, జస్టిస్ రమణ ఇంటి నివాస లేన్, అప్పర్ వాటర్ ట్యాంక్, ఆంధ్రాబ్యాంక్ లేన్, ఉదయం 10 నుంచి సాయంత్రం 5 వరకు మోతీనగర్ గౌతమ్‌పురికాలనీ, మిడ్‌ల్యాండ్ బేకరీ, బీఎస్‌పురి కాలనీ, నటరాజ్‌నగర్, రాజీవ్‌నగర్, మోతీనగర్, సిండికేట్ బ్యాంక్, ఎన్‌ఆర్‌ఆర్‌పురం సైట్–1, డిప్యూటీ మేయర్ ఇంటి నివాస ప్రాంతం, బబ్బుగూడ, మోతీనగర్, కబీర్‌నగర్, అవంతీనగర్, హనుమాన్ టెంపుల్, గణేష్‌నగర్, స్నేహపురికాలనీ, కల్యాణ్‌నగర్, రాజీవ్‌నగర్, సర్వెల్ కో ఆపరేటివ్ ఏరియా, జయంతినగర్, శ్రీరామ్‌నగర్, పీఆర్‌నగర్, మోతీనగర్ ఎక్స్‌టెన్షన్, అవంతినగర్ ఈస్ట్ ప్రాంతాల్లో విద్యుత్ కోత ఉంటుందని ఇందుకు వినియోగదారులు సహకరించాలని కోరారు.

వర్గీకరణ బిల్లు చట్టబద్ధతకు కృషి చేయండి

సనత్‌నగర్: శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించేందుకు కృషి చేయాల్సిందిగా టీఎమ్మార్పీఎస్ నాయకులు బుధవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె.లక్ష్మణ్‌కు వినతిపత్రం చేశారు. టీఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇటుక రాజుమాదిగ ఆధ్వర్యంలో ఆయనకు వినతిపత్రం సమర్పించారు. బీజేపీ అధికారంలోకి వస్తే ఎస్సీ వర్గీకరణకు పరిష్కారం చేస్తామని గత ఎన్నికల సమయంలో మాట ఇచ్చారని ఆయనకు గుర్తు చేశారు. 25 ఏళ్ల ఉద్యమాన్ని గుర్తించి వర్గీకరణకు బీజేపీ అండగా ఉండాలన్నారు. అధ్యక్షులు గడ్డ యాదయ్య, జాతీయ మహిళా అధ్యక్షురాలు పెబ్బె జీవమాదిగ, హైదరాబాద్ అధ్యక్షులు ఈరంగారి రాములుమాదిగ, టీఎమ్మార్పీఎస్ యువసేన అధ్యక్షులు నల్ల శివ మాదిగ, అనిల్, ఇటుక గోపి, జాన్సన్, ఉషారాణి ఉన్నారు.



బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్‌కు వినతిపత్రం అందజేస్తున్న టీఎమ్మార్పీఎస్ నాయకులు

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో క్యాంపస్ డ్రైవ్

సనత్‌నగర్: బేగంపేటలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం ఇనిస్టిట్యూట్ ఆఫ్ లాంగ్వేజ్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ (ఐఎల్‌ఎం) ఆధ్వర్యంలో క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో కళాశాలకు చెందిన 175 మంది విద్యార్థినులు పాల్గొనగా 61 మంది ఉద్యోగ అర్హత సాధించారు. విద్యార్థినులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కృషి చేసిన టీఎస్‌కేసీ కో ఆర్డినేటర్ శ్రీదేవి, ఫుల్‌టైమ్ మెంటర్స్ వాజిద్, చరిష్మాలను కళాశాల ప్రిన్సిపాల్ డా. రజని అభినందించారు.



విద్యార్థినులతో అధ్యాపకులు, ఐఎల్‌ఎం ప్రతినిధులు

సావిత్రిబాయి ఆశయ సాధనకు కృషి చేయాలి

గాంధీఆస్పత్రి: దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గాంధీ ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రవణ్‌కుమార్ అన్నారు. అసోషియేషన్ ఆఫ్ ఉమెన్ రైట్స్ యాక్టివిటీస్ తెలంగాణ మెడికల్ (ఔరా) ఆధ్వర్యంలో బుధవారం ఆస్పత్రిలో సావిత్రిబాయి జయంతిని నిర్వహించారు. సావిత్రిబాయి పూలే జయంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని ఔరా అధ్యక్షురాలు ప్రమీల ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశా రు. మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ బీఎస్వీ మంజుల, ఔరా ప్రతినిధులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆస్ట్రేలియా నర్సింగ్ విద్యార్థులకు శిక్షణ..

ఆస్ట్రేలియాకి చెందిన 19 మంది నర్సింగ్ విద్యార్థినులు శిక్షణ కోసం బుధవారం గాంధీ ఆస్పత్రికి వచ్చారు. ఆస్ట్రేలియా ఎంబసీ సూచన మేరకు వీరంతా తెలంగాణ డీఎంఈ రమేశ్‌రెడ్డిని కలిసి శిక్షణ పొందేందుకు అనుమతి తీసుకున్నారు. వీరికి ఆరునెలల పాటు వివిధ విభాగాల్లో శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ అందిస్తామని గాంధీ నర్సింగ్ సూపరింటెండెంట్ బి. మంగమ్మ తెలిపారు.


సావిత్రిబాయి చిత్ర పటానికి నివాళి అర్పిస్తున్న వైద్యులు

ఆటోవాలాల ఆగడాలకు కళ్లెం..

గాంధీ ఆస్పత్రి ప్రాంగణాన్ని అడ్డాగా చేసుకుని ఆటోవాలాలు పలు అవాంఛనీయ ఘటనలకు పాల్పడుతున్నట్లు ఆస్పత్రి పాలనా యంత్రాగానికి పలు ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రవణ్‌కుమార్ బుధవారం ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఆస్పత్రి ప్రాంగణంలో ఆటోలను నిలిపితే రూ.500 జరిమానా, పోలీస్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

కర్టెన్లు వితరణ..

రోగికి మెరుగైన వైద్యసేవలు అందించిన గాంధీ వైద్యులను అభినందిస్తూ రాంకోఠికి చెందిన రోగి


సావిత్రిభాయి పూలేకి నివాళి అర్పిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

కుటుంబ సభ్యులు ఆస్పత్రికి కర్టెన్లు, ఎమర్జెన్సీ లైట్లను అందించారు. రాంకోఠికి చెందిన బద్రీవిశాల్ బజాజ్ భార్య అన్నపూర్ణదేవి అస్వస్థతకు గురికావడంతో గాంధీ ఆర్ఐసీయూలో చేర్పించారు. మెరుగైన వైద్య సేవలతో ఆమెకు స్వస్థత చేకూరింది. కొన్ని నెలల తర్వాత ఆమె మృతి చెందడంతో అన్నపూర్ణదేవి జ్ఞాపకార్థం రూ.50 వేల విలువగల కర్టెన్లు, ఎమర్జెన్సీ లైట్లను ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రవణ్‌కుమార్‌కు బుధవారం అందించారు. కార్యక్రమంలో దాతలు బద్రీవిశాల్‌బజాజ్, నితీష్‌బజాజ్, అనస్టీషియా హెచ్‌ఓడీ వేంకటేశ్వర్లు, ఆర్ఐసీయూ ఇన్‌ఛార్జి సురేష్ చందర్, డా. శ్రీదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

పరామర్శ..


శ్రీనివాస్‌కు నివాళి అర్పిస్తున్న తలసాని

సనత్‌నగర్: సుభాష్‌నగర్‌కు చెందిన టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ ఇటీవల మరణించారు. మంత్రి తలసాని శ్రీనివాస్ బుధవారం ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. శ్రీనివాస్ చిత్రపటానికి మంత్రి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం శ్రీనివాస్ కుమారులు శ్రావణ్, శ్రీధర్, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. కొలను బాల్‌రెడ్డి, వార్డు సభ్యులు పూర్మానీ మల్లారెడ్డి, షమీవుల్లా ఉన్నారు.

స్వచ్ఛ దూత్ మహిళలతో సమావేశం


మాట్లాడుతున్న శానిటరీ ఇన్స్‌పెక్టర్ దేవేందర్

అమీర్‌పేట: నగరాన్ని వ్యర్థ రహితంగా తీర్చిదిద్దేందుకు జీహెచ్ఎంసీ ద్వారా ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ దూత్ కార్యక్రమానికి ఎంపికైన మహిళలతో బుధవారం అధికారులు సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా శానిటరీ ఇన్స్‌పెక్టర్ దేవేందర్ మాట్లాడుతూ తడి, పొడి చెత్తను వేరు చేసి కార్మికులకు అందించే విధంగా ప్రజలను చైతన్య పరచాలని స్వచ్ఛ దూత్ మహిళలకు సూచించారు. వ్యర్థాలను ఉపయోగించి సేంద్రీయ ఎరువుల తయారీ విధానంపై కూడా అవగాహన కల్పించాలన్నారు.

వేర్వేరు కేసుల్లో 13 మందికి రెండు రోజుల జైలు

అమీర్‌పేట: వేర్వేరు సంఘటనల్లో 13 మందికి కోర్టు రెండు రోజుల పాటు జైలు శిక్ష విధించింది. ఎస్ఆర్‌నగర్ ఇన్స్‌పెక్టర్ వహీదుద్దీన్ వివరాల ప్రకారం నూతన సంవత్సరం రోజున రాత్రి మధురానగర్‌లో మద్యం సేవించి ప్రజలకు ఇబ్బందులు కలిగించిన 6 మందితో పాటు యూసుఫ్‌గూడ చౌరస్తాలో అర్ధరాత్రి వరకు టిఫిన్ సెంటర్లను నడుపుతున్న నలు గురు, మద్యం సేవించి ఇతరులతో గొడవకు దిగిన మరో ముగ్గురు మేస్త్రీలపై కేసులు నమోదు చేశారు. మంగళవారం నాం పల్లి కోర్టులో జార్జిషీట్ దాఖలు చేయగా జడ్జి అల్తాఫ్ హుస్సేన్ నిందితులకు జైలు శిక్ష విధిస్తూ తీర్పును వెలువరించారని ఇన్స్‌పెక్టర్ తెలిపారు.

కార్పొరేటర్ పర్యటన


లీలానగర్‌లో పర్యటిస్తున్న కార్పొరేటర్, అధికారులు

అమీర్‌పేట: డివిజన్‌లో కార్పొరేటర్ జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పర్యటించారు. బుధవారం ఉదయం లీలానగర్, బేగంపేట రైల్వేస్టేషన్‌లో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నామన శేషుకుమారి మాట్లాడుతూ.. స్టేషన్‌కు రైళ్లు వచ్చే సమయంలో ప్రయాణికులను ఎక్కించుకునేందుకు వచ్చే ఆటోలను రోడ్లపై నిలుపుతున్న కారణంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. దీనిపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో స్థానిక పుట్‌పాత్‌ను అభివృద్ధి చేసి ఆటోలు నిలిపేందుకు వీలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఇందుకోసం నిధులు మంజూరు అయ్యాయని, త్వరలో పనులను ప్రారంభిస్తామని చెప్పారు. టౌన్‌ప్లానింగ్ అధికారులు అజీజ్, ఇంజనీరింగ్ విభాగం అధికారి మోహన్ టీఆర్ఎస్ నాయకులు నర్సింహ, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

మహంకాళి అమ్మవారి ఆభరణాల పరిశీలన

రాంగోపాల్‌పేట: సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి దేవాలయంలో బుధవారం అమ్మవారి బంగారు, వెండి ఆబరణాల పరిశీలన జరిగింది. ఆలయ ధర్మకర్తల మండలి సమక్షంలో జ్యూవెల్లరీ వెరిఫికేషన్ ఆఫీసర్, ఈవో అన్నపూర్ణ, కార్పొరేటర్ అరుణగౌడ్, ఆలయ ప్రధాన అర్చకులు ఆభరణాలను పరిశీలించారు. రాబోయే బోనాల జాతరలోపు అమ్మవారివి బంగారు చీర, బంగారం బోనం తయారు చేయించాలని ధర్మకర్తల మండలి నిశ్చయించిందని ఈవో అన్నపూర్ణ తెలిపారు. దీని కోసం అమ్మవారికి రోజు వారి, ఉత్సవాల్లో అలంకరించే ఆభరణాలను తప్ప మిగతా వాటితో అమ్మవారికి చీర, బంగారం బోనం తయారు చేయిస్తామని చెప్పారు. ధర్మకర్తలు మహేష్ యాదవ్, మహేష్, పిల్లి సుశీల్‌కుమార్, ప్రేమ్ చౌదరి, రామ్మోహన్ యాదవ్, జగదీశ్ ప్రసాద్ వర్మ పాల్గొన్నారు.

ధన్యవాదాలు

అమీర్‌పేట: తెలంగాణ ఉద్యమకారుడికి తగిన గుర్తింపు లభించింది. అమీర్‌పేటకు చెందిన సురేందర్‌సింగ్‌కు తెలంగాణ ప్రభుత్వం తొలిసారిగా ఏర్పాటు చేసిన మైనారిటీ కమిషన్‌లో సభ్యుడిగా నియమించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు పదవి రావటానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు.







సాక్షి మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టీవీలో ఇవ్వదలచుకుంటే సంప్రదించండి. 9912220379

సాక్షి క్లాసిఫైడ్స్ రియల్ ఎస్టేట్, ఎడ్యుకేషన్, ఆటోమొబైల్స్, సర్వీసెస్, బిజినెస్ ఆఫర్, హెల్త్‌కేర్, జాబ్స్ మొదలగు అన్ని రకముల క్లాసిఫైడ్స్ ప్రకటనల కొరకు సంప్రదించండి 9010890022

సాక్షి
హైదరాబాద్
గురువారం | జనవరి | 4 | 2018

సికింద్రాబాద్

మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..

సికింద్రాబాద్: 90105 01046
తార్నాక: 94919 41153
చిలకలగూడ: 95055 04787
బౌద్ధనగర్: 95021 26738
లాలాపేట: 97019 22136
ఉస్మానియా యూనివర్సిటీ: 78934 75635
అడ్డగుట్ట: 90594 03922



తెలుగు బుక్ ఆఫ్ రికార్డులో చోటు



వరప్రసాదరావుకు ధ్రువీకరణ పత్రాన్ని అందజేస్తున్న వెంకటాచారి

లాలాపేట: మహబూబ్‌నగర్ జిల్లా విద్యుత్ శాఖలో లైన్‌మెన్‌గా ఉద్యోగం చేస్తున్న దాసరి రాజ వరప్రసాదరావు అరుదైన వస్తువుల సేకరణ విభాగంలో తెలుగు బుక్ ఆఫ్ రికార్డులో స్థానం సంపాదించుకున్నారు. అతను తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం (17–02–54) ఒక రూపాయి నోటు నుంచి 100 రూపాయల నోటు వరకు అన్ని నోట్లపై ఒకే నంబర్ 170254 ఉన్న కరెన్సీని సేకరించి పదిలపరిచారు. దీంతో పాటుగా 193 దేశాలకు చెందిన నాణాలు, పురాతన చరిత్ర పుస్తకాలు, తాళపత్ర గ్రంథాలు తదతర వాటిని సేకరించిన వాటిలో ఉన్నాయి. బుధవారం లాలాపేటలోని తెలుగు బుక్ ఆఫ్ రికార్డు కార్యాలయంలో వరప్రసాదరావుకు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డా .చింతపట్ల వెంకటాచారి రికార్డు దృవీకరణ పత్రాన్ని అందజేశారు.

తక్కువ ధరకే ఇంటి భోజనం..

- నిత్యం క్యూ కడుతున్న వినియోగదారులు
- ప్రజల ఆకలి తీరుస్తున్న రోడ్డుసైడ్ హోటల్స్



తార్నాక-మెట్టుగూడ మార్గంలో వెలసిన రోడ్‌సైడ్ హోటళ్లు



సికింద్రాబాద్: అవి పేరుకే రోడ్ సైడ్ హోటల్స్. అయితే వాటికి భలే డిమాండ్ ఉంది. తార్నాక చౌరస్తా నుంచి మెట్టుగూడ చౌరస్తా వరకు ప్రధాన రహదారికి ఆనుకుని ఇరువైపులా సుమారు 20 హోటళ్లు ఉన్నాయి. రోడ్డు పక్కన ఉన్నాయి అని వీటిపై చిన్న చూపు చూడాల్సిన పనిలేదు. వీటికి ఏళ్ల తరబడి రెగ్యులర్ కస్టమర్లు ఉన్నారు. ఒక్కో హోటల్‌లో రోజుకు వంద మంది వరకు భోజనాలు చేస్తున్నారంటే అతిశయోక్తి కాదు. సరసమైన ధరలకు పసందైన భోజనం అందుబాటులో ఉంటుండడంతో ఆటో డ్రైవర్లు, చిరువ్యాపారులే కాదు పలువురు ఉద్యోగులు కూడా మధ్యాహ్నం భోజనం కోసం ఇక్కడకు వస్తుంటారు.

ధరలు స్వల్పం...

మూడు కిలోమీటర్ల దూరంలోని తార్నాక–మెట్టుగూడ రహదారికి ఇరువైపులా సుమారు పలు హోటళ్లు వెలిశాయి. ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ హోటళ్లలో భోజనం అందుబాటులో ఉంటుంది. ఇంటి వద్దే శుభ్రంగా వంటలు చేసి ఇక్కడికి తీసుకువచ్చి విక్రయిస్తుంటారు. దాల్ రైస్ విత్ చట్నీ రూ.40, చికెన్ రైస్, బోటీ రైస్ రూ.60, బగార రైస్ చికెన్ కర్రీ రూ.70 ధరలకు విక్రయిస్తున్నారు.

పదేళ్లుగా ఇక్కడే....

మెట్టుగూడ–తార్నాక రహదారిపై భోజన వ్యాపారాలకు పదేళ్లు గడిచిపోయింది. సుమా రుగా 35 మంది ఈ వ్యాపారాన్నే జీవనంగా సాగిస్తున్నారు. సికింద్రాబాద్ పరిసర ప్రాంతాలకు చెందిన పలువురు ఈ వ్యాపారంతోనే కుటుంబ పోషణ చేసుకుంటున్నారు. ఆలుమగలు ఇరువురు కష్టపడి పది మంది కస్టమర్ల వద్ద మంచిపేరు తెచ్చుకోవడంతోపాటు నాలుగురాళ్లు వెనకేసుకుంటున్నారు. ఉప్పల్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే వచ్చే ఆటో డ్రైవర్లు, చిరు ఉద్యోగులు, వ్యాపారులు, ద్విచక్ర వాహనదారులకు ఇక్కడి భోజన వ్యాపారులు సుపరిచితులు కావడం గమనార్హం.

రుచిగా ఉంటుంది



ఇక్కడి భోజనాలు రుచికరంగా ఉంటాయి. ఈ మార్గంలో ప్రయాణించినప్పుడు ఇక్కడే భోజనం చేస్తుంటాను. రూ.60 ధరకు మాంసాహారం అందిస్తారు. చాలాకాలంగా మధ్యాహ్నం ఇక్కడే భోజనం చేస్తున్నాను.

–ఎన్.రాములు, చిరువ్యాపారి

ఇంటి భోజనంలా..



ఇంట్లో వండుకుని తెస్తారు. ఇక్కడ భోజనం చేస్తే ఇంట్లో తిన్నట్టుగా తృప్తి కలుగుతుంది. మధ్యాహ్నం సమయంలో ఇక్కడ తినేందుకే ఆసక్తి చూపిస్తా. భోజనం ధర మినహా ఎటువంటి పన్నులు ఉండవు. –రాజు, ఆటో డ్రైవర్

మొదటి నుంచి ఇదే వ్యాపారం



పదేళ్లుగా ఇదే వ్యాపారం. ఇక్కడే చేస్తున్నాం. ఇంటి వద్ద వంటలు చేసుకుని ఇక్కడికి వచ్చి విక్రయిస్తాం. రోజుకు వంద మందికిపైగా మా వద్ద భోజనం చేస్తారు. పది మందికి ఆకలి తీర్చడం ఎంతో తృప్తి కలుగుతోంది.

–పద్మ, హోటల్ నిర్వాహకురాలు

ప్రజా సమస్యల పరిష్కారానికే బస్తీబాట



అధికారులతో కలిసి బస్తీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ హేమ

చిలకలగూడ: సీతాఫల్‌మండి డివిజన్‌లో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించేందుకే బస్తీబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు స్థానిక కార్పొరేటర్ సామల హేమ తెలిపారు. పలు విభాగాలకు అధికారులతో కలిసి బుధవారం ఆమె డివిజన్‌లోని మహ్మద్‌గూడ, షాబాద్‌గూడ, మోహన్‌రెడ్డినగర్, శ్రీనివాసనగర్ తదితర ప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహించి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. తన దృష్టికి తెచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఆయా బస్తీల్లో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. జీహెచ్‌ఎంసీ డీఈ పరమేష్, ఏఈ లౌక్య, వాటర్ వర్క్స్ మేనేజర్ కృష్ణ, వార్డు సభ్యుడు జకీర్‌లతో పాటు టీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ



మారుతీ సేవాసమితి ఆధ్వర్యంలో పడిపూజ

సికింద్రాబాద్: సీతాఫల్‌మండి డివిజన్ మధురానగర్‌లోని మారుతీ సేవా సమితి వ్యవస్థాపకుడు లక్ష్మీకాంత్‌శర్మ అధ్వర్యంలో బుధవారం అయ్యప్ప పడిపూజ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కార్పొరేటర్ సామల హేమ, మధురానగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పవన్‌కుమార్‌గౌడ్, చిలకలగూడ ఇన్‌స్పెక్టర్ కావేటి శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

శబరిగిరికి పయనం

బౌద్ధనగర్: 41రోజుల పాటు కఠోర దీక్షలు చేసిన అయ్యప్ప భక్తులు బుధవారం శబరిమలకు తరలి వెళ్ళారు. వినోద్‌కన్నా గురుస్వామి నేతృత్వంలో మండల దీక్ష చేపట్టిన భక్తులు లలిత నగర్ శివాలయంలో ఇరుముడులు కట్టుకొని స్వామి దర్శనానికి తరలివెళ్ళారు. కార్యక్రమంలో రాజుగురుస్వామి, పాకసాయి, విజయ్, బాబు, రాకేష్, సరీన్, బాబన్ స్వాములు ఉన్నారు.

బీజేపీ నేత జన్మదిన వేడుక



అరవింద్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

సికింద్రాబాద్: సికింద్రాబాద్ నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ కనకట్ల అరవింద్‌హరిగౌడ్ జన్మదిన వేడుకలను స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నగర నాయకులు రవిప్రసాద్‌గౌడ్, కుమారస్వామి, వినోద్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

5న బీజేపీ కార్యాలయం ముట్టడి: ఏఐఎస్‌ఎఫ్

ఉస్మానియా యూనివర్సిటీ: ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు ఈ నెల 5న రాష్ట్ర బీజేపీ కార్యాలయాన్ని ముట్టడించనున్నట్లు ఏఐఎస్‌ఎఫ్ నాయకులు కాంపల్లి శ్రీనివాస్, రెహమాన్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అధికారం చేపట్టిన వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని ప్రకటించిన బీజేపీ ఇంతవరకు పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశ పెట్టక పోవడం మాదిగలను మోసగించడమేనన్నారు.

గాంధీ ఆస్పత్రి నుంచి మహిళ అదృశ్యం



లత (ఫైల్)

చిలకలగూడ: చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి వచ్చిన మహిళ అదృశ్యమైంది. చిలకలగూడ పోలీసులు తెలిపిన వివరాలు.. కస్తూరిబా గాంధీ నేషనల్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గౌలిపురలో నిర్వహిస్తున్న రెస్క్యూ హోంలో జూబ్లీహిల్స్ పోలీసులు నంది లత (35)అనే సెక్స్ వర్కర్‌ను ఆరునెలల క్రితం చేర్పించారు. ఆమెకు ప్రాణాంతకమైన వ్యాధి ఉండడంతో ప్రతినెల గాంధీ ఆస్పత్రి ఏఆర్‌టీ సెంటర్‌కు వచ్చి వైద్య సేవలు పొందుతోంది. ఈ క్రమంలో ఈనెల 2న హోం కౌన్సిలర్ శ్రీధరణీ చికిత్స నిమిత్తం ఆమెను గాంధీకి తీసుకువచ్చింది. వైద్య పరీక్షల అనంతరం లత కనిపించలేదు. దీంతో హోం కౌన్సిలర్ ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని చిలకలగూడ పోలీసులు తెలిపారు.

ఆస్పత్రి ప్రహరీ నిర్మాణానికి చర్యలు

లాలాపేట: లాలాపేట ఆస్పత్రి ప్రహరీ నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని కార్పొరేటర్ ఆలకుంట సరస్వతి పేర్కొన్నారు. లాలాపేటలోని పట్టణ ఆరోగ్య కేంద్రానికి ఒక వైపు ప్రహరీ లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సిబ్బంది, ఉద్యోగుల అభ్యర్థన మేరకు బుధవారం కార్పొరేటర్ ఆస్పత్రిని సందర్శించారు. ప్రహరీని పరిశీలించారు. మంత్రి పద్మారావు దృష్టికి, సంబంధిత అధికారులతో మాట్లాడి గోడ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. కార్పొరేటర్ వెంట స్థానిక నాయకులు హరి, నాగేశ్వర్‌రావు, సునీల్, మహేశ్, సంతోష్, చంద్రశేఖర్ తదితరులున్నారు.

స్కాలర్స్ ఫోరం ఆవిర్భావం

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ అర్థశాస్త్రం విభాగం ఆధ్వర్యంలో స్కాలర్స్ ఫోరం ఆవిర్భవించింది. బుధవారం జరిగిన కార్యక్రమంలో వీసీ ప్రొ.రాంచంద్రం ఫోరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఎకనమిక్స్ హెడ్ ప్రొ. వాసుదేవచారి నేతృత్వంలో ఫోరం పని చేయనుంది. ఓయూ వీసీ రూ.100 చెల్లించి ఫోరంలో తొలి సభ్యునిగా చేరారు. పరిశోధన విద్యార్థులు ఆర్‌ఎన్ శంకర్, రంజిత్, జగన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సావిత్రి బాయి పూలే కృషి చిరస్మరణీయం

ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్

సికింద్రాబాద్: మహిళలను విద్యావంతులను చేయడం కోసం సావిత్రి బాయిపూలే చేసిన కృషి చిరస్మరణీయమైందని తెలంగాణ ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ అన్నారు. బుధవారం మెట్టుగూడ చౌరస్తాలో తెలంగాణ రజక సంఘం ఆధ్వర్యంలో జరిగిన సావిత్రి బాయి జయంతి వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు విద్యావంతులు కావడం ద్వారా మాత్రమే అన్ని రంగాల్లో సమానత్వం సాధ్యం అవుతుందన్నారు. తెలంగాణ రజక సంఘం మహిళా అధ్యక్షురాలు ఎం.రాజేశ్వరి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు ర్యాల మహేందర్‌యాదవ్, టాక్సీబాబు, పలు మహిళా సంఘాలు, యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

మొదటి మహిళా ఉపాధ్యాయురాలు

బౌద్ధనగర్: దేశంలో మొదటి మహిళ ఉపాధ్యాయురాలుగా భారతీయ సంఘ సంస్కర్త సావిత్రి బాయిపూలే నిలుస్తారని బౌద్ధనగర్ కార్పొరేటర్ ధనుంజనగౌడ్, నేతాజీ పాఠశాల కరస్పాండెంట్ కోట్ల నిరంజన్ రెడ్డి అన్నారు. బుధవారం బౌద్ధనగర్ కమ్యూనిటీ హలులో, నేతాజీ పాఠశాలలో సావిత్రి బాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గంగపురం ఆంజనేయులుగౌడ్, అంజుర్, రాజేష్, సుమలత, సుజాత తదితరలు పాల్గొన్నారు.

ఓయూలో వేడుకలు...

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూలో సావిత్రి బాయిపూలే జయంతిని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. బుధవారం ఆర్ట్స్ కళాశాల ఎదుట ఏర్పాటు చేసిన చిత్రపటానికి తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంజియాదవ్ పూలమాల వేసి నివాళులర్పించారు. నరేష్, రామారావు, సురేష్, శ్రీకాంత్, పాండు, సురేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఇంజినీరింగ్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్, ఆర్ట్స్ కళాశాల ఎదుట టీఎస్‌యూ, బీఎస్ఎఫ్, అంబేడ్కర్ యువజన సంఘం, టీవీయూవీ తదితర విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.



అడ్డగుట్టలో మాట్లాడుతున్న డీఎస్ఎస్ జాతీయ నాయకుడు నల్లా రాధాక్రిష్ణ



సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలకు హాజరైన తెలంగాణ ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్

ఇందిరానగర్‌లో..

అడ్డగుట్ట: భారతదేశ మొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నార్త్ లాలాగూడలోని ఇందిరానగర్‌లో ఘనంగా జరిగాయి. దళిత సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా టీఎస్ఎస్ జాతీయ కో–ఆర్డినేటర్ నల్లా రాధాక్రిష్ణ, టీఎస్ఎస్ రాష్ట్ర నాయకురాలు సుధారాణిలు హాజరై సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీఎస్ఎస్ నాయకులు వెంకటేశ్వర్, రవీంద్రనాథ్, విక్కుర్తి పోచయ్య, వి. వెంకటేష్, కనకమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆకాంక్ష మానసిక వికలాంగుల కేంద్రంలో..

లాలాగూడ ఆకాంక్ష మానసిక వికలాంగుల కేంద్రంలో దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ మహిళా కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా సంఘ్ లాలాగూడ బ్రాంచ్ కార్యదర్శి ఎం.అరుణ్‌కుమార్ హాజరై మానసిక వికలాంగులకు ఆటల పోటీలు నిర్వహించి గెలిచిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. సావిత్రి బాయి పూలే జీవిత చరిత్ర కరపత్రం విడుదల చేశారు.

అడ్డగుట్టలో...

అడ్డగుట్ట: పేద మహిళలకు విద్యాహక్కు కల్పించిన భారతదేశ మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయ్ పూలే అని తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ ప్రతినిధులు అన్నారు. బుధవారం సావిత్రి బాయ్ పూలే జయంతి వేడుకలను అడ్డగుట్టలోని బాబూ జగ్జీవన్‌రామ్ కమ్యూనిటీ హాలులో ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ సభ్యులు లక్ష్మి ఆనంద్, మాణిక్ ప్రభు, రామప్పచారి, సంపత్, బిక్షపతి, సుదర్శన్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

లాలాపేటలో..

లాలాపేట: సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను బుధవారం లాలాపేటలో దళిత బహుజన సంఘాల నేతలు ఘనంగా నిర్వహించారు. కార్తీక్ గార్డెన్ ఫంక్షన్ హాల్ వద్ద ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సావిత్రి బాయిపూలే చిత్రపటానికి పలువురు నేతలు పూలమాలతో నివాళులర్పించారు. దళిత బహుజనుల చదువుల తల్లి సావిత్రిబాయి అని కొనియాడారు. రామ్‌చందర్, పరమేష్, నవీన్, అశోక్, లల్లు, కుమార్‌షాను ఉన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

అడ్డగుట్ట: అనుమానాస్పదంగా ఓ వ్యక్తి సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన తుకారాంగేట్ పీఎస్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... మహేంద్రాహిల్స్‌లోని రోడ్ నెం. 4 ప్రాంతానికి చెందిన వి.ఎన్. రాజు(32) ప్రైవేటు ఉద్యోగి. మంగళవారం రాత్రి ఇంట్లో ఎవరూలేని సమయంలో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకున్నాడు. విషయం తెలుసుకున్న భార్య వెంటనే స్థానిక స్టేషన్‌కు సమాచారం అందజేసింది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వెంటనే చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. అయితే మార్గం మధ్యలోనే రాజు మృతి చెందినట్లు వైద్యులు పేర్కొన్నారని పోలీసులు తెలిపారు.

మాదిగ విద్యార్థుల నిరసన

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట మాదిగ విద్యార్థులు ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ అరెస్ట్‌ను నిరసిస్తూ వినూత్న నిరసన తెలిపారు. తాళ్లతో చేతులు కట్టుకొని, నోటికి నల్ల రిబ్బన్ ధరించారు.

ఇళ్ల వద్దే లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

వినూత్న ప్రక్రియకు శ్రీకారం చుట్టిన మంత్రి పద్మారావు

చిలకలగూడ: కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను నేరుగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి అందించే వినూత్న కార్యక్రమాన్ని ఆబ్కారీ మంత్రి తీగుళ్ల పద్మారావు బుధవారం శ్రీకారం చుట్టారు. చిలకలగూడ గాంధీచౌక్ వద్ద లబ్ధిదారుని ఇంటి వద్దకు వెళ్లి సీఎం సహాయ నిధి చెక్కును అందించారు. స్థానిక కార్పొరేటర్ సామల హేమ, టీఆర్ఎస్ నాయకులు కరాటే రాజు, సుందర్, కాసరబాద వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అడ్డగుట్టలో...

అడ్డగుట్ట: అర్హులైన పేద ప్రజలందరికీ ఇక నుంచి ఇంటికే వచ్చి ప్రభుత్వ పథకాల చెక్కులను అందజేస్తామని మంత్రి పద్మారావుగౌడ్ తెలిపారు. బుధవారం అడ్డగుట్ట డివిజన్‌లోని ఏ సెక్షన్, తుకారాంగేట్, శాంతినగర్, లాలాగూడ ప్రాంతాల్లో కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పంపిణీ చేశారు. సుమారు 13 మందికి చెక్కులు అందజేశారు. అదే విధంగా ఇటీవల మరణించిన కార్యకర్త కర్త కుటుంబాన్ని పరామర్శించి ప్రమాద బీమా కింద రూ. 2 లక్షలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ నూతన సంవత్సరం నుంచి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం సహాయ నిధి చెక్కులను ఇళ్ల వద్దకు వచ్చి అందజేస్తామన్నారు. కార్యక్రమంలో మారేడుపల్లి ఎమ్మార్వో సుగుణ, హైదరాబాద్ గ్రంథాలయ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్, పాలకూర శ్రీనివాస్‌గౌడ్, కైరంకొండ, పి.గణేష్, సత్తయ్యగౌడ్, మనోహర్, హంసరాజ్, నక్క మధు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను మంత్రి దృష్టికి తెచ్చారు. డ్రైనేజీ, లో ప్రెషర్ నీటి సమస్యతో అనేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. బుద్ధానగర్‌లో నీటి సమస్య అధికంగా ఉందని తెలిపారు. వెంటనే మంత్రి జలమండలి ఏఈ రమణకు ఫోన్ చేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైతే నూతన పైప్‌లైన్ వేస్తామని తెలిపారు.



కళ్యాణ లక్ష్మి చెక్కును అందజేస్తున్న మంత్రి పద్మారావు

ఎస్టీల ఐక్యతకు కృషి



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ నెహ్రూనాయక్

ఉస్మానియా యూనివర్సిటీ: రాష్ట్రంలో ఎస్టీల ఐక్యతకు కృషి చేస్తూ 12 శాతం రిజర్వేషన్లకై పోరాడుదామని తెలంగాణ గిరిజన విద్యార్థి సంఘం (టీజీవీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ నెహ్రూనాయక్ పేర్కొన్నారు. ఈనెల 5న బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో జరిగే టీజీవీఎస్ 11వ వార్షికోత్సవ మహాసభల వాల్ పోస్టర్‌ను బుధవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట ఆవిష్కరించారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తున్న సీఎం కేసీఆర్ ఎస్టీల అభ్యున్నతికి కూడా కృషిచేస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. మధునాయక్, రవినాయక్, సురేష్‌నాయక్, చంద్రునాయక్, బాలునాయక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఓయూ చేరిన రజకుల మహా పాదయాత్ర

ఉస్మానియా యూనివర్సిటీ: రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ కొత్తకొండ శ్రీలక్ష్మీ గత ఏడాది జూలై 2న భద్రాచలం నుంచి చేపట్టిన మహాపాదయాత్ర బుధవారం ఓయూకు చేరుకుంది. శ్రీలక్ష్మీ బృందానికి ఆర్ట్స్ కళాశాల ఎదుట రజక విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. అనంతరం శ్రీలక్ష్మీ మాట్లాడుతూ అన్ని రంగాలలో వెనుకబడిన రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ నెల 7న సరూర్‌నగర్‌లో జరిగే చాకలి పోరు గర్జన సభను విజయవంతం చేయాలని కోరారు. ఎంబీసీ, డీఎన్‌టీ విద్యార్థి, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దత్తాత్రేయ, శ్రీనివాస్, పోశెట్టి, వెంకటప్పయ్య, మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీఎంఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న బీఎంఎస్ నాయకులు

సికింద్రాబాద్: భాగ్యనగర్ మున్సిపల్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను బుధవారం జీహెచ్ఎంసీ కార్యాలయం ఆవరణలో ఆవిష్కరించారు. బీఎంఎస్ అధ్యక్షుడు కె.శంకర్, నార్త్‌జోన్ కార్యదర్శి కొడారి రాజుతోపాటు యూనియన్ నాయకులు హన్మంతు, ప్రకాశ్, ఎల్లయ్య, సాయిబాబా, జంగయ్య, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పరిశోధన విద్యార్థినులకు సావిత్రిబాయి పూలే అవార్డులు



ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిశోధన విద్యార్థినులకు సావిత్రి బాయిపూలే మెమోరియాల్ అవార్డులు ప్రదానం చేశారు. బుధవారం సావిత్రిబాయిపూలే అధ్యయన వేదిక ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల న్యూసెమినార్ హాలులో సావిత్రిబాయి జయంతి కార్యక్రమం జరిగింది. సావిత్రిబాయిపూలే అధ్యయన వేదిక అధ్యక్షురాలు పిడుగు మంజుల అధ్యక్షత వహించగా ఓయూ ఎస్సీ, ఎస్టీ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ రోజారాణి, జూపాక సుభద్ర ముఖ్యఅతిథులుగా హాజరై సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఓయూ జనటిక్స్ విభాగంలో పీహెచ్‌డీ చేస్తున్న దేవులపల్లి కృష్ణవేణి, కామర్స్ విభాగంలో పీడీఎఫ్ చేస్తున్న రాధారాణి, కెమిస్ట్రీలో పీహెచ్‌డీ చేస్తున్న రేష్మ, ప్రిన్సిపాల్ కొమ్ము విజయలను ఘనంగా సన్మానించి అవార్డులను అందచేశారు. స్త్రీ విద్య, సాధికారత కోసం సావిత్రిబాయి ఆలోచనలతో ముందుకు సాగాలని పలువురు వక్తలు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు
మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టీవీలో ఇవ్వదలచుకుంటే సంప్రదించండి.
9912220378
సాక్షి క్లాసిఫైడ్స్
రియల్ ఎస్టేట్, ఎడ్యుకేషన్, ఆటోమొబైల్స్, సర్వీసెస్, బిజినెస్ ఆఫర్,
హెల్త్‌కేర్, జాబ్స్ మొదలగు అన్ని రకముల క్లాసిఫైడ్స్ ప్రకటనల కొరకు సంప్రదించండి
9912225476

మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..

గచ్చిబౌలి:	97053 47188
రాయదుర్గం:	99511 72608
చందానగర్:	96188 98789
శేరిలింగంపల్లి:	97053 47196
మాదాపూర్:	90100 57528
ఆల్విన్‌కాలనీ:	90102 02317
భాగ్యనగర్‌కాలనీ:	90100 13692



చినజీయర్ స్వామి మంగళ శాసనాలు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం పునఃనిర్మాణ పనులు వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం రామాలయం గర్భాలయం పనులు నూతనంగా చేపట్టేందుకు పరమహంస పరివ్రాజకులు శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీన్నారాయణ రామానుజ చినజీయర్ స్వామివారు విచ్చేసి మంగళశాసనాలు అందజేశారు. మహిళా భక్తులు సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్నారు. కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, ఆలయ చైర్మన్ మొలుగు ఆనందరావు, సూర్యారావు, యాదగిరి రావు పాల్గొన్నారు.




మంగళశాసనం అందజేస్తున్న చినజీయర్ స్వామి, పూజల్లో పాల్గొన్న భక్తులు

తవ్వారు వదిలేశారు




శ్రీరాంనగర్‌లో మరమ్మతులు చేయకుండా వదిలేసిన రోడ్డు

- శ్రీరాంనగర్‌లో అభివృద్ధి పనుల కోసం తవ్విన రోడ్లు ధ్వంసం
- కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం.. పట్టించుకోని అధికారులు

చందానగర్: డివిజన్ పరిధిలోని శ్రీరాంనగర్‌లో కేబుల్ వైర్ల కోసం రోడ్లను తవ్వి మరమ్మతులు చేపట్టకపోవడంతో ప్రజలకు ఇక్కట్లు తప్పడం లేదు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా పనులు పూర్తి చేసి వెళ్లిపోతున్నారు. దీంతో నెలలు గడుస్తున్నా ధ్వంసమైన రోడ్లకు మరమ్మతులు చేయకపోవడంపై స్థానికులు మండిపడుతున్నారు.

అధ్వానంగా రోడ్లు..

అభివృద్ధి పనుల కోసం వాటర్ పైపులైన్, డ్రైనేజీ, కేబుల్ వైర్ల కోసం తవ్విన రోడ్లు గుంతలతో అధ్వానంగా మారాయి. ఫైబర్ కేబుల్స్ వేయడానికి రోడ్లను ఎక్కడబడితే అక్కడ ఇష్టారాజ్యంగా తవ్వకాలు జరిపి వాటిని అడ్డదిడ్డంగా పూడ్చివేసి చేతులు దులుపుకున్నారు. రోడ్డు పక్కనే మట్టి కుప్పలు, కంకర రాళ్లు వదిలేసి వెళ్తున్నారు. భారీ వాహనాలు వెళ్లేటప్పుడు దుమ్ము, ధూళి ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. రోడ్లను అడ్డదిడ్డంగా తవ్వకాలు జరుపుతున్నారని అడిగితే జీహెచ్ఎంసీకి డబ్బులు చెల్లించి అనుమతులు తీసుకున్నామని సమాధానం చెబుతున్నాని స్థానికులు అంటున్నారు. మట్టి, రాళ్లు, రప్పలు రోడ్డు మీదనే ఉండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు వాపోతున్నారు. అధికారులు కాలనీలో పర్యటించి రోడ్లను పరిశీలించి సత్వరమే సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

రోడ్లను ఛిద్రం చేశారు..



కాలనీలో వాటర్ పైపులైన్, డ్రైనేజీ, కేబుల్ వైర్ల కోసం రోడ్డును అడ్డదిడ్డంగా తవ్వి మంచిగా ఉన్న రోడ్లను ఛిద్రం చేశారు. తవ్వకాలు జరిపి మట్టి కుప్పలను రోడ్డు పక్కనే వదిలేయడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు వెంటనే రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి.

– త్రినాథ్, కాలనీ జనరల్ సెక్రెటరీ

న్యూస్ బాక్స్

నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

రాయదుర్గం: రాయదుర్గంలో రూ.88 లక్షల వ్యయంతో చేపట్టే అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా నేడు శంకుస్థాపన చేయనున్నారు. రాయదుర్గంలో రూ.49 లక్షల వ్యయంతో రోడ్ల మరమ్మతుల పనులు, రూ.39 లక్షల వ్యయంతో రేణుకా ఎల్లమ్మ దేవాలయం నుంచి పెట్రోల్ పంపు వరకు 900 ఎంఎం డయా డ్రైనేజీ పైపులైన్ నిర్మాణ పనులను గురువారం సాయంత్రం 4 గంటలకు ప్రారంభిస్తారు.

ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా శ్రీనివాసరావు



రాయదుర్గం: మధురానగర్‌లోని రాయదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా అదనపు బాధ్యతలతో సీహెచ్ శ్రీనివాసరావు నియామకమయ్యారు. ఇక్కడి ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వనజ ఇటీవల పదవీ విరమణ చేయడంతో నూతన నియామకం జరిగింది. ప్రస్తుతం ఇదే కళాశాలలో శ్రీనివాసరావు సీనియర్ ఆర్థిక శాస్త్రం బోధిస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం శ్రీనివాసరావు మాట్లాడుతూ కళాశాలలో అత్యుత్తమ ఫలితాలు రాబట్టేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామని, ఆ దిశగా విద్యార్థులను తీర్చిదిద్దుతామన్నారు.

6న శతకోటి నామ జప యజ్ఞం

రాయదుర్గం:

షిర్డీసాయిబాబా శతకోటి నామ జప యజ్ఞాన్ని గచ్చిబౌలిలోని శివసాయిక్షేత్రంలో ఈనెల 6న నిర్వహిస్తామని ఆలయ మేనేజింగ్ ట్రస్టీ వాసిరెడ్డి పార్వతి ఓ ప్రకటనలో తెలిపారు. ఆలయ ప్రాంగణంలో 500 మందితో ఒకేసారి ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 'ఓం శ్రీ సాయినాథాయ నమహ' అనే నామాన్ని కోటిసార్లు జప యజ్ఞంగా చేస్తామని.. సాయిభక్తులంతా కార్యక్రమంలో పాల్గొనాలని ఆమె కోరారు.

గచ్చిబౌలి ట్రాఫిక్ పీఎస్ ఆవిర్భావం..!

గచ్చిబౌలి: ఐటీ కారిడార్‌లో మరో ట్రాఫిక్ పీఎస్ ఆవిర్భవించింది. కొత్తగా గచ్చిబౌలి ట్రాఫిక్ పీఎస్‌ను ప్రారంభిస్తున్నట్లు సైబరాబాద్ కమిషనర్ సందీప్ శాండిల్య ఇన్‌స్పెక్టర్ల బదిలీ ఉత్తర్వులతో స్పష్టమైంది. మాదాపూర్ ట్రాఫిక్ పీఎస్ ఎస్‌హెచ్‌ఓగా విధులు నిర్వహిస్తున్న నర్సింగరావును గచ్చిబౌలి ట్రాఫిక్ పీఎస్ ఎస్‌హెచ్‌ఓగా నియమించారు. మాదాపూర్ ట్రాఫిక్ పీఎస్ పరిధిలో మాదాపూర్, రాయదుర్గం, గచ్చిబౌలి పీఎస్ పార్ట్, నార్సింగి పీఎస్ ప్రాంతాలు ఉండేవి. ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్ సమస్య పెరుగుతుండటంతో మరో ట్రాఫిక్ పీఎస్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన కొంత కాలం క్రితమే వచ్చింది. గచ్చిబౌలి ట్రాఫిక్ పీఎస్ ఎస్‌హెచ్‌ఓగా ఇన్‌స్పెక్టర్ నర్సింగరావును నియమించడంతో కొత్త ట్రాఫిక్ పీఎస్ ఆవిర్భవించినట్లయ్యింది. మాదాపూర్, రాయదుర్గం పీఎస్ ప్రాంతాలు మాదాపూర్ ట్రాఫిక్ పీఎస్ పరిధిలోకి, గచ్చిబౌలి, నార్సింగి పీఎస్ పరిధిలోని ప్రాంతాలు గచ్చిబౌలి ట్రాఫిక్ పీఎస్ పరిధిలోకి రానున్నాయి. అంతే కాకుండా ట్రిపుల్ ఐటీ, గచ్చిబౌలి స్టేడియం, గోపన్‌పల్లి, హెచ్‌సీయూ ప్రాంతాలు మియాపూర్ ట్రాఫిక్ పీఎస్ పరిధిలో ఉండేవి. ఆ ప్రాంతాలు ఇక నుంచి గచ్చిబౌలి ట్రాఫిక్ పీఎస్ పరిధిలోకి రానున్నాయి. ట్రిపుల్ ఐటీ జంక్షన్‌లో పాత గచ్చిబౌలి స్టేషన్‌లోనే ట్రాఫిక్ పీఎస్ ఏర్పాటు చేసేందుకు పోలీసు అధికారులు యోచిస్తున్నట్లు సమాచారం.

సిల్వర్ జూబ్లీ వేడుకలు



న్యూ ఎరా హైస్కూలులో సిల్వర్ జూబ్లీ వేడుకల్లో చిన్నారులు

ఆల్విన్‌కాలనీ: కూకట్‌పల్లి వివేకానందనగర్‌లోని న్యూ ఎరా హైస్కూలు సిల్వర్ జూబ్లీ వేడుకలు బుధవారం స్కూలు ప్రాంగణంలో నిర్వహించారు. దేశభక్తి గేయాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, దేశ స్వాతంత్య్ర సమరయోధుల వేషధారణలతో చిన్నారులు అలరించారు. కరస్పాండెంట్ ఎ.వేణుగోపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అదే విధంగా పాఠశాల వ్యవస్థాపకురాలు, స్ఫూర్తిదాత శివకుమారి పుట్టిన రోజు వేడుకలను వేదమంత్రాల మధ్యన ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పాదాభివందనం చేసి ఆశీర్వాదం పొందారు.



సన్మానం

భాగ్యనగర్‌కాలనీ: ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా నియామితులైన ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను కూకట్‌పల్లి సర్కిల్ ఆల్విన్‌కాలనీకి చెందిన టీఆర్‌ఎస్ యువ నాయకుడు నిమ్మల సంతోష్ రావు బుధవారం సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు


అంబేద్కర్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు టూత్ పేస్టులు, బ్రష్‌లు పంపిణీ చేస్తున్న రామస్వామి యాదవ్

మియాపూర్: మహిళా చదువు కోసం పోరాడిన ధీర వనిత సావిత్రి బాయి పూలే అని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ టి.రామస్వామియాదవ్ కొనియాడారు. బుధవారం సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా బుధవారం ఆమె చిత్ర పటానికి పూలమాలలు నివాళులర్పించారు. అనంతరం స్మిత దంత వైద్యశాల సౌజన్యంతో మియాపూర్‌లోని అంబేద్కర్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు టూత్ పేస్టులు, బ్రష్‌లు పంపిణీ చేశారు. డాక్టర్ శ్రీధర్ దంత పరీక్షలు నిర్వహించి పలు సూచనలు, సలహాలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.అశోక్‌కుమార్, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

సావిత్రి సేవలు అమోఘం..

రాయదుర్గం: స్త్రీజాతి జనోద్ధరణకు సావిత్రిబాయి పూలే చేసిన కృషి అమోఘమని టీఎస్‌డబ్ల్యూఆర్ (ఐఐటీ/మెడికల్) కళాశాల ప్రిన్సిపాల్ వివేకానంద కొనియాడారు. సంఘసేవకురాలు సావిత్రిబాయిపూలే జన్మదిన వేడుకలను గౌలిదొడ్డిలోని ఎస్‌డబ్ల్యూఆర్(ఐఐటీ/మెడికల్) కళాశాలలో నిర్వహించారు. ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు సావిత్రబాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి జోహర్లు అర్పించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శ్రీనివాస్, విజయ కుమార్, రజిత, విజయలక్ష్మి, శేషగిరి, శ్యామల, సురేష్ పాల్గొన్నారు.

మహిళలు ఆదర్శంగా తీసుకోవాలి..

ఆల్విన్‌కాలనీ: మహిళా చదువు కోసం నిరంతరం పాటు పడిన మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సేవకురాలు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని మహిళా సంరక్షణ సమితి వ్యవస్థాపకురాలు శ్రావణిరెడ్డి సూచించారు. కూకట్‌పల్లి సర్కిల్ వివేకానందనగర్ డివిజన్ వెంకటేశ్వరనగర్‌లో సావిత్రి బాయి జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రైవేటు ఉద్యోగ సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు గంధం రాములు, రంగారెడ్డి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ డైరెక్టర్ మాచర్ల భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.


టీఎస్‌డబ్ల్యూఆర్(ఐఐటీ/మెడికల్) కళాశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ప్రిన్సిపాల్ వివేకానంద


సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న శ్రావణిరెడ్డి, గంధం రాములు, భద్రయ్య

సమస్యల పరిష్కారానికే 'మన నగరం'

ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ


సీసీ కెమెరాలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్

చందానగర్: దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు ఈ నెల 6న మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ 'మన నగరం' కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ తెలిపారు. చందానగర్ అంబేద్కర్ కల్యాణ మండపంలో చందానగర్, మాదాపూర్, మియాపూర్, హాఫీజ్‌పేట్ డివిజన్లలో 'మన నగరం కార్యక్రమం'పై బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. నగర వ్యాప్తంగా కాలనీలలో సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ శాఖ మంత్రి 6న మియాపూర్‌లోని జేపీనగర్‌లో జరిగే మన నగరం కార్యక్రమానికి హాజరు కానున్నారని తెలిపారు. కాలనీలలో నెలకొన్న సమస్యలను ప్రణాళికను రూపొందించుకొని మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకువెళ్దామని సూచించారు. అన్ని రకాల మౌలిక వసతులు కల్పించేందుకు అధికారులు, కార్పొరేటర్లు సమన్వయంతో పెండింగ్‌లో ఉన్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి భారీగా నిధులను మంజూరు చేసేందు కృషి చేద్దామని తెలిపారు. జడ్సీ హరిచందన, డీసీ వెంకన్న, కార్పొరేటర్లు బొబ్బ నవతారెడ్డి, మేకా రమేష్, పీవో వాత్సల్య, ఇంజనీరింగ్ ఈఈ వెంకటేశ్వర్లు, డీఈలు శ్రీనివాస్, మణిపాల్, ఏఈలు రాజ్యలక్ష్మి, స్రవంతి, వాటర్ వర్క్స్ మేనేజర్ సుబ్రహ్మణ్య రాజు, నాగప్రియ, టౌన్ ప్లానింగ్, శానిటేషన్, వాటర్ వర్క్స్, ఎలక్ట్రికల్ అధికారులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ప్రారంభం..

మియాపూర్: మాదాపూర్ డివిజన్ పరిధిలోని సుభాష్ చంద్రబోస్ నగర్‌లో న్యూ హాఫీజ్‌పేట్ వెల్ఫేర్ అసోసియేషన్ రూ.2.20 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన నిఘా నేత్రాను ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ వి.జగదీశ్వర్‌గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. హాఫీజ్‌పేట్ ఫ్లై ఓవర్ ప్రధాన రహదారి నుంచి చంద్ర రాజేశ్వర్ (సీఆర్) ఫౌండేషన్ వరకు 12 నిఘా నేత్రాలు ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు. ప్రతి కాలనీలో ఇలాంటి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంతో దొంగతనాలు, నేరాలు జరిగినప్పుడు పోలీసులకు నేరస్తులను గుర్తించడంలో ఉపయోగపడుతుందన్నారు. కాలనీ వాసులు నిఘా నేత్రాలు ఏర్పాటు చేయడం పట్ల ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో సీఐ హరిశ్చంద్రారెడ్డి, ఎస్ఐ సుమన్, టీఆర్ఎస్ నాయకులు ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాస్, సాంబశివరావు, రహమాన్, బృందరావు, ఖాదర్, కృష్ణయాదవ్, సాజీద్ పాల్గొన్నారు.

ఇందిరా ప్రియదర్శిని లోగో ఆవిష్కరణ


లోగో ఆవిష్కరిస్తున్న భిక్షపతియాదవ్

గచ్చిబౌలి: మాదాపూర్‌లోని ఇజ్జత్‌నగర్ కాలనీవాసులకు సంబంధించిన ఇందిరా ప్రియదర్శిని లోగోను మాజీ ఎమ్మెల్యే ఎం.భిక్షపతియాదవ్ బుధవారం ఆవిష్కరించారు. ఇందిరా ప్రియదర్శిని మహిళ సంఘం వారు రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన నివాసంలో లోగోను విడుదల చేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎం.రవికుమార్‌యాదవ్, మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ ఇంచార్జ్ రాధాకృష్ణయాదవ్, ఇజ్జత్‌నగర్ కాలనీవాసులు కేశవులు, రంగస్వామి, సరోజినీ, సుల్తాన్ బి.లక్ష్మి, భారతి, జయమ్మ, రాజేశ్వరి, చంద్రకళ, సువర్ణ, వెంకటమ్మ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

జడ్సీకి శుభాకాంక్షలు


శుభాకాంక్షలు తెలుపుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

గచ్చిబౌలి: శేరిలింగంపల్లి వెస్ట్ జోనల్ కమిషనర్ హరిచందనను వైఎస్సార్ సీపీ శేరిలింగంపల్లి ఇంచార్జ్ బసిరెడ్డి బ్రహ్మానందరెడ్డి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ గ్రేటర్ హైదరాబాద్ జాయింట్ సెక్రెటరీ ఇమామ్ హుస్సేన్, డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ సత్యనారాయణ, నాయకులు అజయ్‌బాబు, నర్సింహా, వంశీకృష్ణ, జనార్దన్‌రెడ్డి, విక్రమ్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, డాక్టర్ వెంకట్రామ్‌రెడ్డి, హరి పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో జైలు

భాగ్యనగర్‌కాలనీ: మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారికి బుధవారం మియాపూర్ కోర్టు జరిమానాతో పాటు జైలు శిక్ష విధించింది. మందుబాబులతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారికి కూడా శిక్షలు ఖరారు చేసింది. 30 మంది వాహనదారుల్లో 21 మందికి 38 వేల రూపాయల జరిమానా, ఇద్దరికి ఒక రోజు జైలు శిక్ష, అయిదుగురికి రెండు రోజులు, ఒకరికి మూడు రోజులు, మరొకరికి ఐదు రోజులు జైలు శిక్ష విధించినట్లు కూకట్‌పల్లి ట్రాఫిక్ సీఐ సత్తయ్య తెలిపారు.

ఉరి వేసుకుని యువకుడి మృతి

భాగ్యనగర్‌కాలనీ: అనారోగ్యంతో బాధపడుతూ ఓ యువకుడు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదర్‌నగర్‌కు చెందిన సదా సత్తయ్య కుమారుడు సదా కిరణ్ (30) గత కొంతకాలంగా చికెన్‌ఫాక్స్ (పొంగు) వ్యాధితో బాధపడుతున్నాడు. ఆర్థిక స్థోమత లేకపోవటం, వ్యాధి తగ్గకపోవటంతో మనస్తాపానికి గురై కిరణ్ బుధవారం ఉదయం సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవటం చూసి ఇంటిపై కప్పు హుక్‌కు లుంగీతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన తల్లి లక్ష్మి కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల క్రింది ఫోన్ నంబర్లకు ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
శేరిలింగంపల్లి
9705444016, 9705144495
టోల్‌ఫ్రీ నం. : 1800 270 1083 (7 A.M. - 8 P.M.)

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టీవీలో ఇవ్వదలచుకుంటే సంప్రదించండి.
9912225455

సాక్షి క్లాసిఫైడ్స్
రియల్ ఎస్టేట్, ఎడ్యుకేషన్, ఆటోమొబైల్స్, సర్వీసెస్, బిజినెస్ ఆఫర్, హెల్త్‌కేర్, జాబ్స్ మొదలగు అన్ని రకముల క్లాసిఫైడ్స్ ప్రకటనల కొరకు సంప్రదించండి
9705144457



మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..

ఉప్పల్:	97053 48172	నాచారం:	97054 44097
ఏఎస్‌రావునగర్:	99511 36595	కుషాయిగూడ:	98482 67088
కాప్రా:	99487 88266	మల్లాపూర్:	90100 15503
బోడుప్పల్:	97053 47203	హబ్సిగూడ:	9849460939
రామంతాపూర్:	90102 00203	మేడిపల్లి:	90100 15963

అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

ఏఎస్‌రావునగర్: సర్కిల్ పరిధిలోని పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నగర మేయర్ బొంతు రామ్మోహన్ అధికారులను ఆదేశించారు. బుధవారం సర్కిల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో డీసీ యాదగిరిరావు అధ్యక్షతన వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్ష జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన మేయర్ మాట్లాడుతూ..ఇంకా టెండర్లు పిలువని పనులకు తక్షణమే టెండర్లు పిలువాలని సూచించారు. సర్కిల్ పరిధిలోని జంక్షన్ల అభివృద్ధి గురించి చర్చించారు. సర్కిల్ పరిధిలోని సమస్యాత్మక భూముల వివారాలు సేకరించి వాటి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. స్వచ్ఛ భారత్‌మిషన్‌లో సర్కిల్‌ను ప్రథమస్థానంలో ఉంచేందుకు కృషి చేయాలని కోరారు. మల్లాపూర్, చర్లపల్లి, శాంతివనం శ్మాశన వాటికల కార్టూన్ సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. కార్పొరేటర్లు స్వర్ణరాజ్ శివమణి, పజ్జూరి పావనీరెడ్డి, గొల్లూరి అంజయ్య, పన్నాల దేవేందర్‌రెడ్డి, కీసర మండల రాజస్వధికారి హన్మంత్‌రెడ్డి, జలమండలి డీజీఎం అమరేందర్, కాప్రా తహసీల్దార్ గౌతమ్‌కుమార్, కుషాయిగూడ సీఐ చంద్రశేఖర్, ఈఈ కోటేశ్వర్‌రావు, ఏసీపీ మైఖేల్, డాకట్ర మైత్రేయి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మేయర్ రామ్మోహన్

ఆఖరి మజిలీ గోడలపై..

అందమైన ఆకృతులు

- తెలంగాణ సంస్కృతిని, సంప్రదాయాలను తలపిస్తున్న పెయింటింగ్‌లు
- చూపరులను ఆకట్టుకుంటున్న గ్రామీణ వాతావరణ బొమ్మలు

బోడుప్పల్: బోడుప్పల్ పురపాలక సంఘం పరిధిలో ఉన్న శ్మశాన వాటిక ప్రహరీలపై తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా పెయింటింగులు వేశారు. పల్లె వాతావరణం తలపించే వివిధ రకాల బొమ్మలతో ఆహ్లాదకరంగా, అందంగా బొమ్మలు గీయించారు. ఇటీవల బోడుప్పల్ పురపాలక సంఘాన్ని సందర్శనార్థం వచ్చిన భువనగిరి, సూర్యాపేట, పీర్జాదిగూడ, మెదక్ పురపాలక సంఘం కమిషనర్లు వాల్ ప్రాజెక్ట్ బొమ్మలను తిలకిస్తున్నారు. వారు తమ మున్సిపాలిటీల్లో కూడా అదే విధంగా ఆకృతులు ఉండేందుకు ప్రయత్నిస్తున్నారు.

గోడలపై అందంగా..

బోడుప్పల్ పురపాలక సంఘం పరిధిలో సిద్ధార్థ స్కూల్ గోడకు, యాదవ శ్మశాన వాటిక ప్రహరీ, ఎస్సీ శ్మశాన వాటికి గోడకు, ముదిరాజ్ కులం శ్మశాన వాటిక, గాయత్రీనగర్ ఉన్న శ్మశాన వాటిక, జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రహరీలు ఒకప్పుడు మొండి గోడలుగా కనిపించేవి. దీంతో ఆయా గోడల వద్ద మల, మూత్ర విసర్జన చేయడం, చెత్తాచెదారం వేయడంతో అపరిశుభ్రంగా కనిపించేది. స్వచ్ఛ బోడుప్పల్‌లో భాగంగా మున్సిపల్ అధికారులు సదరు గోడలకు తొలుత తెల్లటి సున్నం వేసి అనంతరం ఎరుపు రంగు కలర్‌వేసి సదరు గోడలపై పల్లె వాతావరణాన్ని, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా బొమ్మలు వేయించారు. వాటిలో పల్లె వాతావరణం తలపించే గుడిసె, వాటర్‌లో బోట్‌ను నడుపుతున్న మహిళలు, తడికలు అల్లుతున్న దృశ్యాలు, ఇంటి ఆవరణంలో పశువులు, అన్ని రకాల క్రీడలకు సంబంధించిన బొమ్మలు, పొలంలో నాట్లు వేయుట, నృత్యం చేస్తున్న కళాకండాలు, ఇంటి ముందు ముగ్గులు వేస్తున్న మహిళలు వంటి పల్లె వాతావరణం కలిగిన దృశ్యాలు వంటివి ఎన్నో దర్శనమిస్తున్నాయి.



ముదిరాజ్ శ్మశాన వాటిక గోడకు వేసిన బొమ్మలు

అందంగా కనిపిస్తున్నాయి



ఒకప్పుడు మొండి గోడలుగా కనిపించేవి. ప్రస్తుతం వివిధ రకాల కళాకృతు లతో ఆకర్షనీయంగా కనిపిస్తున్నాయి. చూపరులను ఎంతో ఆకర్షిస్తున్నాయి. అచ్చు తెలంగాణ వాతావరణం బోడుప్పల్‌లో కనిపిస్తోంది. దీంతో సదరు ప్రాంతంలోని పరిసరాలు పరిశుభ్రంగా కనిపిస్తున్నాయి. దీనికి తోడు మొక్కలు కూడా పెంచుతున్నారు.

–రాపోలు వీరారెడ్డి, బోడుప్పల్

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగస్వాములు కావాలి



కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ సర్వేక్షణ్ 2018లో అందరూ భాగస్వాములు కావాలి. స్వచ్ఛ భారత్, స్వచ్ఛ బోడుప్పల్‌లో భాగంగా శ్మశాన వాటిక ప్రహరీలపై అందమైన కళాకృతులను వేయించాం. దీంతో అందంగా గోడలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం ఎవరూ చెత్తా చెదారాన్ని గోడల పక్కన వేయకుండా, మల మూత్ర విసర్జన చేయకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం.

–ఉపేందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్

న్యూస్ బాక్స్

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో డ్రాయింగ్ పోటీలు

కుషాయిగూడ: తిరుమలనగర్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం తిరుమలనగర్ ప్రభుత్వ పాఠశాలలో డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రకృతి గూర్చి వేసిన డ్రాయింగ్స్ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రతినిధులు డాక్టర్ వైఎం ధర్, ఎండీ. రఫీక్, కృష్ణమూర్తి, నాగన్న, కళ్లెం కృష్ణారెడ్డి, శ్రీనివాసరావు, మల్లేశ్‌గౌడ్, సమ్మని మురళిచారి, కృష్ణమోహన్, హెచ్‌ఎం నర్సింగరావు పాల్గొన్నా రు.

సీసీ రోడ్డు, గ్రేవ్ యార్డు ఫ్లోరింగ్ పనులు ప్రారంభం



ఏఎస్‌రావునగర్: కాప్రా డివిజన్ పరిధిలోని అమ్ముగూడ గ్రేవ్‌యార్డులో బుధవారం కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి రూ. 35 లక్షల వ్యయంలో చేపట్టనున్న సీసీ రోడ్డు, గ్రేవ్ యార్డు ఫ్లోరింగ్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎంకె. బద్రోద్దీన్, గిల్‌బర్ట్, కొండల్‌గౌడ్, పవన్, కుమార్, శ్రీకాంత్‌గౌడ్, బబ్లూ, శ్రవణ్ పాల్గొన్నారు.

వ్యక్తి రిమాండ్

బోడుప్పల్: నకిలీ అగ్రిమెంట్ చేయించుకుని లేడీస్ హాస్టల్‌ను నడుపుతున్న ఓ వ్యక్తిని బుధవారం మేడిపల్లి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఎస్సై సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం..పీర్జాదిగూడ మున్సిపల్ పరిధిలోని బుద్ధానగర్ వీధి నంబరు 8లో ఓ అపార్టుమెంట్‌లో ముగ్గురు వ్యక్తులకు మూడు ఫ్లాట్స్ ఉన్నాయి. వాటిని వారి వద్ద నుంచి ఎలాంటి అగ్రిమెంట్ తీసుకోకుండా దర్గ సుధాకర్‌రెడ్డి అనే వ్యక్తి తుంబూరి సతీష్‌రెడ్డికి అగ్రిమెంట్ చేశారు. సతీష్‌రెడ్డి సదరు అపార్టుమెంట్‌లో శ్రీ హాస్య లేడీస్ హాస్టల్ పెట్టి నడుపుతున్నాడు. ఫ్లాట్స్ యజమానుల ఫిర్యాదు మేరకు గతంలో దర్గ సుధాకర్ రెడ్డిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించగా బుధవారం హాస్టల్ నడుపుతున్న నిర్వాహకులు సతీష్‌రెడ్డిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

పాఠశాల గ్రౌండ్‌ను అభివృద్ధి చేయాలి



డీసీకి వినతిపత్రం అందిస్తున్న ఏఐఎస్‌ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు

మల్లాపూర్: మల్లాపూర్ జిల్లా పరిషత్ హైస్కూల్ పాఠశాలలోని ఆట స్థలాన్ని అభివృద్ధి చేయాలని ఏఐఎస్‌ఎఫ్, ఎఐవైఎఫ్ విద్యార్థి నాయకులు బుధవారం కాప్రా సర్కిల్ ఇన్‌చార్జి డీసీ యాదగిరిరావుకు వినతిపత్రం అందజేశారు. ఆట స్థలంలో జీహెచ్‌ఎంసీ వార్డు కార్యాలయాన్ని, మల్టీ పర్పస్ బిల్డింగ్‌ను చేపట్టొద్దని డీసీని కోరారు. డీసీని కలిసిన వారిలో ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సత్యప్రసాద్, ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధర్మేంద్ర, దుర్గాప్రసాద్, అరవింద్, సౌరభ్ పాల్గొన్నారు.

పల్లె ప్యారడైజ్ సమస్యలు పరిష్కరించాలి



అపార్టుమెంట్ వాసులతో పావనీరెడ్డి

ఏఎస్‌రావునగర్: డివిజన్ పరిధిలోని పల్లె ప్యారడైజ్ ఎక్స్‌టెన్షన్ ఫైవ్ ఎలిమెట్ అపార్టుమెంట్ వద్ద అస్తవ్యస్తంగా ఉన్న రోడ్డును మరమ్మతు చేయాలని కార్పొరేటర్ పజ్జూరి పావనీరెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం అపార్టుమెంట్ వాసులతో సమావేశమైన కార్పొరేటర్ విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో సర్కిల్ డీఈ కేపీ.బాలకృష్ణ, ఏఈ సంతోష్‌కుమార్‌రెడ్డి, నాయకులు మణిపాల్‌రెడ్డి, మల్క రమాదేవి పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



ఉప్పల్ పాఠశాలలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో..



నాచారంలో సావిత్రిబాయిపూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ శాంతి

ఉప్పల్: సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఉప్పల్ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఏఐఎస్ఎఫ్మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడుసత్యప్రసాద్, నాయకులు సాయినాథ్, స్టీఫెన్, దుర్గాప్రసాద్, మహేష్ పాల్గొన్నారు.

చిలుకానగర్‌లో..

తెలంగాణ సామాజిక ప్రజా సంఘాల ఐక్య వేదిక (టీ మాస్ ఫోరం) ఆధ్వర్యంలో చిలుకానగర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. అశోక్, స్వామి, సాయిలు, రాజుగౌడ్, అంజయ్య పాల్గొన్నారు.

రామంతాపూర్‌లో..

రామంతాపూర్: వెంకట్‌రెడ్డినగర్‌లో టీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకుడు శివప్రసాద్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందీప్, గణేష్, శ్రావణ్, యాకుబ్, భరత్, ఉపాధ్యాయులు కల్యాణి, జాన్, మల్లీశ్వరీ పాల్గొన్నారు.

నాచారంలో..

మల్లాపూర్: నాచారం అంబేడ్కర్ విగ్రహం వద్ద హరిబాబు ఆధ్వర్యంలో జరిగిని సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలకు ముఖ్య అతిధిగా నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ హాజరయ్యారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేశారు. మల్లికార్జున్‌గౌడ్, పర్దీపూర్ నర్సింహ, రామకృష్ణ, ఈశ్వర్, అంజి, బుచ్చిగౌడ్, చంద్రశేఖర్, కిరణ్, సంతోష్, రాజు, యాదగిరి పాల్గొన్నారు.

కుషాయిగూడలో...

కుషాయిగూడ: కేంద్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలని జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు డిమాండ్ చేశారు. జనవిజ్ఞాన వేదిక కాప్రా మండల కమిటీ ఆధ్వర్యంలో కుషాయిగూడ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జనవిజ్ఞాన వేదిక మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, పాఠశాల హెచ్ఎం రాంరెడ్డి, సిబ్బంది, వేదిక ప్రతినిధులు రంగారెడ్డి, మంజుల, రజిత, వనజ, రాజ్యలక్ష్మి, రమాదేవి గీత, బసవపున్నయ్య, నాగరాజు, దుర్గ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పావనీరెడ్డి

ఏఎస్‌రావునగర్: కమలానగర్, టీఎస్ఐఐసీ కాలనీలోని శ్రీ సహస్ర లింగేశ్వర స్వామి ఆలయం 2018 క్యాలెండర్‌ను కార్పొరేటర్ పజ్జూరి పావనీరెడ్డి బుధవారం ఆలయ ప్రాగంణంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ ఉప్పల్ ఇన్‌చార్జి భేతి సుభాష్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ జ్ఞానేశ్వర్, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, మాజీ చైర్మన్లు కొత్త అంజిరెడ్డి, పజ్జూరి మణిపాల్‌రెడ్డి, నాయకులు కాసం మహిపాల్‌రెడ్డి, సజ్జా రామతులసీ, మల్క రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ప్రియాంకకు పూలే అవార్డు



కుషాయిగూడ: మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్‌కు చెందిన దంత వైద్యురాలు, టీఆర్ఎస్ వార్డుకమిటీ సభ్యురాలు డాక్టర్ ప్రియాంక సావిత్రి బాయి పూలే అవార్డును అందుకున్నారు. రాష్ట్ర బీసీ కమిషన్ ఆధ్వర్యంలో బుధవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సావిత్రి బాయి పూలే జయంతి వేడుకల సందర్భంగా బీసీ కమిషన్ చైర్మన్ రాములు, తులా ఉమా చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. డెంటిస్టుగా ఆమె చేస్తున్న సామాజిక కార్యక్రమాలకు గాను ఆమెను ఈ అవార్డుకు ఎంపిక చేశారు.

నియోజక అభివృద్ధికి సహకరించండి

హబ్సిగూడ: నియోజకవర్గంలోని పలు సంక్షేమ పథకాల అమలుకు సహకరించాలని టీఆర్ఎస్ ఇన్‌చార్జి భేతి సుభాష్‌రెడ్డి డిప్యూటీ సీఎం మహమూద్ అలీని కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన వినతిపత్రం అందజేశారు. అనంతరం డిప్యూటీ సీఎంను ఘనంగా సన్మానించారు. నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, శివ, సుధాకర్, ముస్తాఖ్, గోపాల్‌రెడ్డి, మురళి, రెహమాన్ పాల్గొన్నారు.



డిప్యూటీ సీఎంని కలిసిన సుభాష్‌రెడ్డి తదితరులు

వేధింపుల భర్త రిమాండ్

బోడుప్పల్: అదనపు కట్నంతోపాటు వేధింపులకు గురి చేస్తున్న ఓ భర్తను బుధవారం మేడిపల్లి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఎస్సై సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం..బోడుప్పల్ మున్సిపల్ పరిధిలోని చెంగిచర్ల కాకతీయనగర్‌కు చెందిన సీహెచ్ ఆనంద్‌కుమార్(34) యామిని భార్య భర్తలు. వీరికి 2015లో వివాహం అయ్యింది. కొంత కాలంగా ఆనంద్‌కుమార్ భార్యను అదనపు కట్నం తీసుకురావాలని మానసిక వేధింపులకు గురి చేస్తున్నాడు. దీంతో యామిని మేడిపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని ఆనంద్‌కుమార్‌ను రిమాండ్‌కు తరలించారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి



బోడుప్పల్: విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని న్యూటన్ గ్రామర్ హైస్కూల్ కరస్పాండెంట్ రాంచంద్రారెడ్డి అన్నారు. బోడుప్పల్ ఇందిరానగర్ కాలనీలో న్యూటన్ గ్రామర్ హైస్కూల్‌లో బుధవారం జీవన నైపుణ్యం (లైఫ్ స్కిల్) పేరుతో నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..చిన్నారి విద్యార్థుల్లో దాగి ఉన్న అంతరంగిక సృజనాత్మక ద్వారా వివిధ రకాల నమూనాలను తయారు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు తయారు చేసిన నమూనాల గురించి అనర్గళంగా వివరించారన్నారు. కార్యక్రమంలో ఇగ్నిస్ మేనేజర్ డెంజిల్ జోసెఫ్, ట్రైనర్ మానల్ దోష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాకీ డబ్బులు ఇవ్వడం లేదని..
పెట్రోల్‌తో దాడికి యత్నం

కుషాయిగూడ: బాకీ డబ్బులు ఇవ్వడం లేదన్న కోపంలో ఓ వ్యక్తి మరో వ్యక్తిపై పెట్రోల్ పోసి దాడి చేసేందుకు యత్నించిన సంఘటన బుధవారం కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో వెలుగుచూసింది. ఈ ఘటనలో తండ్రి, కొడుకుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుతో పాటుగా హత్యాయత్నం కింద కేసులు నమోదయ్యాయి. ఎస్సై అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. గోకుల్‌నగర్‌లో నివాసం ఉండే శేషయ్య ఆలియాస్ బుజ్జి నేతాజీనగర్‌లో ఉంటున్న నారాయణకు ఏడాదిన్నర క్రితం లక్ష రూపాయాలు అప్పుగా ఇచ్చాడు. అప్పుగా తీసుకున్న డబ్బులు ఇవ్వడంలో ఆలస్యం కావడంతో ఆగ్రహనికి గురైన శేషయ్య మంగళవారం రాత్రి మద్యం తాగి అతని ఇంటికి వెళ్లాడు. మాటా మాట పెరగడంతో శేషయ్య అప్పటికే తన వెంట తీసుకు వచ్చిన పెట్రోల్ నారాయణపై పోసేందుకు యత్నించాడు. అక్కడ నుంచి తప్పించుకున్న ఆయన కుషాయిగూడ పోలీసులను ఆశ్రయించి విషయం తెలిపాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

టీఆర్ఎస్వీ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మేయర్



కుషాయిగూడ: టీఆర్ఎస్వీ నాయకులు బాబు గంగపుత్ర ఆధ్వర్యంలో బుధవారం గ్రేటర్ మేయర్ బొంతు రామ్మోహన్ కుషాయిగూడలో టీఆర్ఎస్వీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. టీఆర్ఎస్వీ నాయకులు సందీప్, శివగౌడ్, ధర్మాచారి, వేణుగౌడ్, భరత్ ముదిరాజ్, శివకుమార్, శ్రీకాంత్, కరుణ్ పాల్గొన్నారు.

చర్లపల్లి జైల్‌లో న్యూ ఇయర్ వేడుకలు



కేక్ కట్ చేస్తున్న తెలంగాణ జైళ్లశాఖ డీజీ

కుషాయిగూడ: చర్లపల్లి కేంద్ర కారాగారంలో బుధవారం న్యూ ఇయర్ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ జైళ్లశాఖ డీజీ నర్సింహ హాజరై జైల్‌లో సీనియర్ ఖైదీలతో కలిసి కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో చర్లపల్లి జైల్ పర్యవేక్షణాధికారి ఎంఆర్ భాస్కర్, ఉప పర్యవేక్షణాధికారి చింతల దశరతం, సిబ్బంది పాల్గొన్నారు.

TO WHOMSOEVER IT MAY CONCERN

It is brought to the Notice of General Public that my client SRI. MOHD. JAFFAR KHAN S/o SRI. BADE KHAN, AGED 53 YEARS, OCC: BUSINESS R/O H.NO.5-1-136/2, ANNAPURNA COLONY, MALLAPUR, UPPAL MANDAL, MEDCHAL DIST is the absolute owner of Residential House No. 3-12-218/3/A on Plot NO.68part & 69 in Sy.No.133 & 134, admeasuring 199Sq.yards, situated at Block No.13, Gokul Nagar, Mallapur, under GHMC, Uppal Mandal, Medchal.Dist.,having acquired the same by virtue of a Registered Sale Deed bearing document No.3808/1999, Dt.25-05-1999 registered before S.R.O. Uppal, R.R.Dist.. Whereas my client has one wife (Smt. Shaheen Banu, aged 43years, 3 sons Aalamkhan, Nusrathkhan, Abbaskhan and a daughter Fatima Banu who are the only legal heirs, and there are no other legal heirs to him. My client intends to sell the said property to third parties. Anybody having objection in this matter may kindly bring to the notice of the undersigned with relevant records failing which it is presumed that there are no claims and my client will proceed further.

Sd/- **D. GOPAL KRISHNA PRASAD,** B.Com; BL
Advocate & Notary
Flat No. 104, Sai Venkat Apartments
Tirumala Nagar, Moula-Ali, Hyderabad-40
Cell No.: 9885998018

IN THE COURT OF THE HON'BLE 8th ADDL SENIOR CIVIL JUDGE R.R.DIST AT. L.B.NAGAR
O.S.No. 372 of 2017

Between:
Nomula Mohan Reddy ...Plaintiff
AND
Appidi Srinivas Reddy ... Defendant

To,
Appidi Srinivas Reddy S/o. A. Sathi Reddy Aged about 42 years Occ: Business.
R/o. H.No.2-6-294, Jaipuri Colony, Nagole, Uppal Mandal, R.R.Dist.


Please take summons in the above case the plaintiff has filed the above suit for Recovery of Amount of Rs.3,79,000/- against you before this Hon'ble Court and the same is coming up for your appearance foe which the plaintiff has deposited process in several times against you in the above suit as well as in **I.A.No.95 of 2017,** but where as you have intentionally and deliberately avoided to receive the same, in view of the same this Hon'ble court pleased to order summons/notices in the paper publication by way of substituting service of summons/notices against you in this paper publication and posted the matter for your appearance on **23/02/2018 at 10.30 AM** either in person or through counsel on the said date, place and time and the matter will be decided accordingly.

// By Order of the Court //
M/S. S.BHASKER REDDY, Advocate
H.No. 3-5-1089/1H, Metro Pillar 18,
Narayanaguda,Hyd-29

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టీవీలో ఇవ్వదలచుకుంటే సంప్రదించండి. 9912220376

సాక్షి క్లాసిఫైడ్స్
రియల్ ఎస్టేట్, ఎడ్యుకేషన్, ఆటోమొబైల్స్, సర్వీసెస్, బిజినెస్ ఆఫర్, హెల్త్‌కేర్, జాబ్స్ మొదలగు అన్ని రకముల క్లాసిఫైడ్స్ ప్రకటనల కొరకు సంప్రదించండి 9912225472

మెయిన్ రోడ్.. కిల్లర్ హోల్..



బోడుప్పల్ శ్రీసాయినగర్ కాలనీ ప్రధాన రహదారిలో పైప్‌లైన్ మరమ్మతుల నిమిత్తం వారం రోజుల క్రితం తవ్వారు. పనులు పూర్తి చేయకుండా అలాగే వదిలేశారు. దీంతో ప్రమాదం పొంచి ఉంది. అధికారులు స్పందించిన మరమ్మతులు చేపట్టి తవ్విన గుంతను వెంటనే పూడ్చాలి.

– సూర్యనారాయణ, శ్రీసాయినగర్ (బోడుప్పల్ మున్సిపల్ వాట్సప్ గ్రూప్)



మంత్రికి శుభాకాంక్షలు

తెలంగాణ ఉద్యమంలో ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని మంత్రి తన్నీరు హరీష్‌రావు స్పష్టం చేశారు. టీఆర్‌ఎస్ కాప్రా సర్కిల్ ప్రధాన కార్యదర్శి కాసం మహిపాల్‌రెడ్డి మంత్రి తన్నీరు హరీష్‌రావు నివాసంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

– కాసం మహిపాల్‌రెడ్డి, భవానీనగర్ (ఏఎస్‌రావునగర్ డివిజన్ గ్రూప్)

కుక్కల స్వైర విహారం





మల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు బస్తీలు, కాలనీల్లో వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. దీంతో రాత్రి వేళలో బయటకు వెళ్లాలంటే భయంగా ఉంది. తెల్లవారుజామున వాకింగ్ వెళ్లేవారు బయటకు వెళ్లాలంటే జంకుతున్నారు.

– నాని, ఓల్డ్ మల్లాపూర్ (మల్లాపూర్ వాట్సప్ గ్రూప్)

ఓ అభిమాని సత్కారం



సినీ హీరో బెల్లంకొండ శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం హెచ్‌బీకాలనీకి చెందిన శ్రావణ్‌కుమార్‌గౌడ్, రఘు ఆయనను కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి ఆయనను సత్కరించారు.

– శ్రావణ్‌కుమార్‌గౌడ్ (హెచ్‌బీకాలనీ వాట్సప్ గ్రూప్)

నిధులివ్వండి..



మల్లాపూర్ అశోక్‌నగర్ పీపుల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్సీ మైనంపల్లి హన్మంత్‌రావును కలిశారు. అశోక్‌నగర్‌లో వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాలుకు నిధులు కేటాయించాలంటూ వినతి పత్రాన్ని అందజేశారు. అశోక్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కౌకుట్ల రూపేందర్‌రెడ్డి, ప్రవీణ్, ఆయూబ్ తదితరులు ఉన్నారు.

(మల్లాపూర్ వాట్సప్ గ్రూప్)



ఫకీర్ కులస్తులకు రుణాలివ్వాలి

ముస్లింలలో అత్యంత వెనుకబడిన కులమైన ఫకీర్ కులస్తుల ఆర్థికాభివృద్ధికి ఎంబీసీ కార్పొరేషన్ నుంచి రుణాలను అందజేయాలని ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్‌కు వినతిపత్రం సమర్పించారు.

(ఏఎస్‌రావునగర్ డివిజన్ గ్రూప్)

నవీన్‌గౌడ్ బర్త్‌డే..



ఓల్డ్ మల్లాపూర్‌కు చెందిన నవీన్‌గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో నెల్లుట్ల శ్రీనివాస్‌గౌడ్, లంబూ శ్రీను, శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

(మల్లాపూర్ వాట్సప్ గ్రూప్)

నాలా ఆక్రమించి నిర్మాణాలు



ఓపెన్ నాలాను ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదు. రెండుసార్లు అధికారులకు ఫిర్యాదు చేశాం. అయినా అధికారుల నుంచి ఎలాంటి స్పందన లేదు. నాలాను ఆక్రమించి నిర్మాణం చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి.

– నాగిరెడ్డి, న్యూవిజయపురి కాలనీ (ఉప్పల్ వాట్సప్ గ్రూప్)

నూతన కమిటీ ఎన్నిక



బోడుప్పల్, పీర్జాదిగూడ మున్సిపాలిటీల నాయీ బ్రాహ్మణ సంఘం నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వయ్యావుల సంతోష్ నాయీ ఎన్నికయ్యారు. నాయీ బ్రాహ్మణ నాయకులు సత్యనారాయణ, బి.శ్రీనివాస్, ఆంజనేయులు, వెంకటేశ్, నర్సింహ, సాయిబాబా పాల్గొన్నారు.

అభినందనలు



బోడుప్పల్ మున్సిపల్ కమిషనర్ ఆర్.ఉపేందర్ రెడ్డిని బోడుప్పల్ విశ్వ బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు అభినందించారు. బోడుప్పల్ మున్సిపాలిటీ స్వచ్ఛ సర్వేక్షణ్ 2018 పోటీల్లో పాల్గొనేలా చేసినందుకు అభినందనలు తెలిపారు. అధ్యక్షుడు దేవరకొండ వీరాచారి, ప్రధాన కార్యదర్శి కిషన్‌చారి, సభ్యులు గుంటోజి భిక్షమాచారి, నర్సింహచారి, నాగభూషణంచారి, కృష్ణబ్రహ్మచారి, టి.శ్రీనివాస్‌చారి ఉన్నారు.

(బోడుప్పల్ మున్సిపల్ వాట్సప్ గ్రూప్)

కుమ్మరుల ఆత్మీయ సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ



కుమ్మరుల ఆత్మీయ సమ్మేళనం పోస్టర్ తెలంగాణ ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ నెల 7వ తేదీన ఉస్మానియాలో జరగనున్న సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కుమ్మర విద్యార్థి విభాగం నాయకులు శ్రీనివాస్, శంకర్ కోరారు.

– తాడూరి శ్రీనివాస్, ఎంబీసీ చైర్మన్

డివిజన్ గ్రూప్‌లో చేరండి...

మీ సమస్యలు, ప్రజోపయోగకర సూచనలు ఇతర అంశాలను
మా డివిజన్ గ్రూప్‌లో షేర్‌చేసుకోండి.
వివరాలకు 97053 48172 నంబర్‌లో సంప్రదించండి.